సంపుటి–IV
15వ శాసన సభ - సమావేశము–III
సంచిక 6

వెల : రూ.19–00
13 డిసెంబరు, 2019
శుక్రవారం (ఐదవ రోజు)
(శక సంవత్సరము–1941
మార్గశిర – 17)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00 లకు)	....	01–01
2.	సభలో ప్రభుత్వ తీర్మానం ప్రవేశం, ఆమోదం (ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆవరణలో నిన్న (12.12.2019) జరిగిన సంఘటనలో ప్రవేయమున్న శాసనసభ సభ్యులు మరియు ఇతరులందరిపైన సముచితమైన చర్యలు తీసుకొని సభ్యుల గౌరవాన్ని మరియు సిబ్బంది భద్రతను పరిరక్షించే అధికారాన్ని సభాపతికి సంక్రమింపజేయడం గురించి)	....	01–45
3.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	45–51
4.	స్వల్ప వ్యవధి ప్రశ్నలు – సమాధానాలు	....	51–52
5.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	52–52
6.	గౌరవ సభాపతిచే ప్రకటన (జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో పనిచేయుటకు గాను ఒక సభ్యుడిని ఎన్నుకొనుట గురించి)	....	53–53
7.	వాయిదా తీర్మానం – తిరస్కరణ (రాష్ట్రంలో మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధుల దారి మళ్ళింపు మరియు పెండింగ్ బిల్లులను చెల్లింపు గురించి)	....	53–53
8.	ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టుట 1. The Andhra Pradesh State Commission for Scheduled Castes Bill, 2019 2. The Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2019	....	54–54

9. ప్రభుత్వ బిల్లులు ప్రవేశం, చర్చ, ఆమోదం 55-106

3. The Andhra Pradesh Disha Bill-Andhra Pradesh Special Courts for Specified Offences against Women and Children Bill, 2019
4. The Andhra Pradesh Disha Bill-Criminal Law (Andhra Pradesh Amendment) Bill, 2019.
5. The Andhra Pradesh Tourism, Culture and Heritage Board (Amendment) Bill, 2019.

10. స్వల్ప వ్యవధి చర్చ 106-153

(పారదర్శకత, అవినీతి నిర్మూలన, న్యాయబద్ధ, పూర్వ సమీక్ష రివర్స్ టెండరింగ్‌పై)

11. సభ వాయిదా (సాయంత్రం గం. 4.16 ని. లకు) 153-153

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	ః	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	ః	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శి	ః	శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీమతి ఆర్.ఎస్. శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

శుక్రవారం, డిశంబర్ 13, 2019

* * *

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

(సభ ప్రారంభం అయిన వెంటనే రవాణా, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పేర్ని వెంకట్రామయ్య మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

శ్రీ పేర్ని వెంకట్రామయ్య (పేర్ని నాని) **(SRI PERNI VENKATRAMAIAH) (PERNI NANI)**: (తేదీ:12.12.2019న అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సంఘటనకు సంబంధించిన కొన్ని ఫొటోలను తన చేతిలో పట్టుకుని మాట్లాడుతూ) అధ్యక్షా, నిన్న సభ ప్రారంభం కాగానే స్పీకర్‌గారి చైర్ మీదకు దాడికి అన్నట్టుగా గౌరవ ప్రతిపక్ష సభ్యులు కొంతమంది దురుసు ప్రవర్తనతో చేసినవని మనం అనుకున్నాం. కానీ ఇంతకంటే ఘోరంగా మన అసెంబ్లీ ప్రాంగణంలో దౌర్జన్యంగా శాసనసభలో పనిచేసే అధికారుల మీద బాధ్యత కలిగిన సభ్యులుగా ప్రవర్తించాల్సి ఉన్నా భిన్నమైన రీతిలో, సమాజంలో నేర ప్రవృత్తే వృత్తిగా ఉండే వ్యక్తుల తీరు ఏరకంగా ఉంటుందో అంతకంటే ఘోరంగా వారు ప్రవర్తించిన తీరు కనపడింది. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడైనా కనీసం వారించాల్సిందిపోయి, మనకున్న రూల్స్ ప్రకారం సభ జరుగుతున్నప్పుడు సభ్యులు తప్పితే వేరే ఎవరూ కూడా లోపలికి రావడానికి వీల్లేదు. కానీ సభ్యులెవరో, సభ్యులు కానివారెవరో తెలియకుండా ఒక యాభై, అరవైమంది సమూహంగా ఊరేగింపుగా వస్తున్నప్పుడు సహజంగా శాసనసభకు సంబంధించిన భద్రతాధికారులు గేటు మూసి ఎవరు సభ్యులైతే వారినే లోపలికి అనుమతించడమనేది రూల్. ఎవరి ప్రభుత్వం ఉన్నా, ఎవరు సభాపతిగా ఉన్నా కూడా పాటించాల్సిన రూల్ అది. దానికి గేటు వేస్తే అందులో ఉన్న కొంతమంది సభ్యులు *** ఇటువంటి పరుష పదజాలం మాట్లాడటం దురదృష్టం. ఎందుకంటే వారి నాయకుడే సభా మర్యాదను, సంస్కారాన్ని మర్చిపోయి మాట్లాడుతున్నప్పుడు సభ్యులు కూడా అంతే కదా! నిన్న జరిగిన తీరంతా, ఎవరికి వారు వారి నాయకుడి దగ్గర మార్కులు కొట్టేయలన్నంతగా బజారులో ప్రవర్తించినట్టుగా అధికారుల్ని నెట్టివేసి, చెయ్యిచేసుకోవడం వంటి కార్యక్రమాన్ని చేసినందుకు వారి మీద తక్షణమే చర్యలు చేపట్టమని కోరుతున్నాను. ఇందులో దీపక్‌రెడ్డి గారు అనే ఒక కౌన్సిల్ సభ్యులు, అలాగే ఇదే సభలో ముందుకీ, వెనక్కీ అటూ ఇటూ తిరుగుతుంటారాయన.

(అధికార పార్టీ సభ్యులు డ్రామానాయుడు అన్నారు)

డ్రామా నాయుడు కాదు, రామానాయుడు గారు అనే ఒకాయన...

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

*** Expunged as ordered by the Chair

అంటే, వారూ నేనూ కలిసి గతంలో పని చేయలేదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః మీరు చెప్పండి, మనం క్వశ్చన్ అవర్‌లోకి వెళ్లాలి. మీరు క్లోజ్ చేయండి.

శ్రీ పేర్ని వెంకట్రామయ్య (పేర్ని నాని) (SRI PERNI VENKATRAMAIAH) (PERNI NANI)ః సార్ వీళ్లు చేసిన దుర్మార్గం ఆఖరికి మామూలుగా అయితే కరణం బలరామ కృష్ణమూర్తి గారి వయస్సు పెద్దదైనా గానీ బయట దూకుడుగా ఉంటారని ఆయనకు పేరు ఉంది. వారు వీళ్లని బతిమలాడుతున్నారు. ఒక వీడియోలో నేను చూశాను. ఆయన తప్పు తప్పు వెళ్లకూడదు అని ఆయన వాళ్లని బతిమలాడుతున్నారు. తప్పు, వీడియోలు రికార్డు అవుతున్నాయి, తప్పు అని చెప్పి ఆయన బతిమలాడుతున్నారు. ఒకసారి కొట్టిందే కాకుండా, రెండవసారి కూడా కొట్టడానికి లోకేశ్ అనే ఎమ్మెల్సీగా ఉన్న ఆయన కూడా బాధ్యతాయుతంగా మళ్లీ రెండోసారి దూకుడుగా చీఫ్ మార్షల్ మీదకు కొట్టడానికి వెళ్లటం, ఒకరు పీక పట్టుకోవడం, (ఫొటోలను చూపిస్తూ) ఒకరు గోళ్లతో రక్కిన పరిస్థితి, ఒకరు నుదుటి మీద గుద్దిన పరిస్థితి, పిడిగుద్దులు ఎవరు ఎవరిని తోస్తున్నారో, ఎవరు ఎవర్ని కొట్టారో చూడండి అధ్యక్షా. సార్, వీళ్లందరి భావి నాయకుడు, భావి ముఖ్యమంత్రి, మా పార్టీని అతనే నడుపుతాడని కొంతమంది కలలు కంటున్నారు, కొంతమంది బాధపడుతున్నారు. అతగాడి చర్య చూడండి సార్ ఒకసారి. (బెల్) మార్షల్‌ని ఏ రకంగా*** పట్టుకుని నూకుతున్నాడో చూడండి. ఇంకొక దృశ్యం.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు గ్రాఫిక్స్ బాగానే ఉన్నాయన్నారు)

గ్రాఫిక్స్ అలవాటు అయినవాళ్లకి అన్నీ గ్రాఫిక్స్‌గానే కనపడతాయి. పచ్చకామెర్ల వారికి లోకమంతా పచ్చగానే కనపడతుంది. అధ్యక్షా, ఇది ఒకవేళ గ్రాఫిక్స్ అని వాళ్లు అంటే ఒకసారి మళ్లీ వీడియోలు వేద్దాం. మీరు అనుమతి ఇస్తే వీడియో ప్రొవిజన్ ఉంది వీడియో చూపిస్తాం.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

అధ్యక్షా, దాడిచేసిన వీళ్లందరిమీదా తక్షణమే క్రిమినల్ చర్యలు తీసుకోవాలనేది మా డిమాండ్. ఇవాళ అసెంబ్లీలో ఉన్న మన భద్రత పట్ల, అసెంబ్లీ గౌరవం పట్ల, నిరంతరం నిద్రాహారాలు, తిండితిప్పలు మాని కనీసం ఇక్కడ ఇంత రాష్ట్ర రాజధాని పేరును చెప్పిన వ్యక్తులు గుక్కెడు మంచినీళ్లు కూడా అసెంబ్లీలో దొరకని పరిస్థితిలో ఈ అసెంబ్లీ నిర్మాణం చేసిన పెద్దలు, ఇక్కడ అధికారులు ఉద్యోగాలు చేస్తుంటే వారి మీద ఈ రకంగా దాడిచేస్తే చర్యలు తీసుకోకుండా ఉండటమనేది ధర్మం కాదు. కచ్చితంగా వీళ్లమీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాను.

*** Expunged as ordered by the Chair

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః నిన్న జరిగిన ఎపిసోడ్ మీద నేను ఎగ్జామిన్ చేసి I will take action అని అన్నాను. నిన్న రామనారాయణరెడ్డిగారు ఇచ్చిన దానిమీద కూడా ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేద్దామని చెప్పాను. కాబట్టి కచ్చితంగా దీనిని కన్సిడర్ చేసి యాక్షన్ తీసుకుంటాను.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు డా.నిమ్మల రామానాయుడు నా పేరును ప్రస్తావించారని, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పాలకొల్లు)ః ధన్యవాదాలు అధ్యక్షా, నిన్న అసెంబ్లీకి వస్తున్నప్పుడు మీడియా స్వేచ్ఛను హరించే జీఓకు నిరసనగా మేము వస్తూ ఉంటే గేటు దగ్గర ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను అందులో ప్రత్యేకించి మహిళా ఎమ్మెల్సీలను, మహిళా ఎమ్మెల్యేను కూడా అడ్డగోలుగా అడ్డుకున్న పరిస్థితి. ఇవాళ పేర్ని నాని గారు ఏవో ఫోటోలు, గ్రాఫిక్స్ పెట్టుకుని ఆయనకు కావాల్సిన ఫోటోలు ఏవైతే ఉన్నాయో అవి ఎడిట్ చేసి చూపిస్తున్నారు. మేము కూడా స్పీకర్ గారిని ఏమి అడుగుతున్నామంటే, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు గారిని గేటు బయట నలభై నిమిషాలు ఒక చీఫ్ మార్షల్ చేతులు పెట్టి ఎట్లా నిలిపేస్తాడు? నిన్న మేము విజువల్స్‌లో, గేట్లు ఒక ఫీట్ గ్యాప్ ఉంటే ఆ ఒక్క ఫీట్‌లో చంద్రబాబునాయుడు గారి చేయి ఉంది. ఏమాత్రం గేటు కొంచెం తోయబడినా కూడా ఆ చేయి రప్చర్ అయ్యే పరిస్థితి. అంత దారుణమైన పరిస్థితి. మేము ఎక్కడా కూడా, కలెక్టరేట్ దగ్గరికి ధర్నా చేయటానికో, రాస్తారోకో చేయడానికో, ముట్టడి చేయడానికో వెళ్లడం లేదు. క్వశ్చన్ అవర్‌కు సంబంధించి లేదా మేము ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని మూవ్ చేయడానికి ఒక సభ్యునిగా నాకున్న హక్కు, నేను అసెంబ్లీకి వస్తుంటే చీఫ్ మార్షల్ గేటు దగ్గర ఉండి వాళ్ల మార్షల్స్‌తో చేతులు పెట్టి అడ్డుకోవలసిన పరిస్థితి ఏంటి? నిన్న 30నిమిషాల పాటు సభలోకి మమ్మల్ని రానీయకుండా అడ్డుకునే అవసరం వాళ్లకేముంది? (బెల్) మేము చేసింది ఏమైనా ధర్నా కార్యక్రమం కాదు కదా. మరి ఈ రకంగా...

ఉ. 9.10

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః మీ దగ్గర pictures ఏవైనా ఉంటే ఇవ్వండి.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) ః అందరిలాగానే మంత్రి పేర్ని నాని గారు కూడా రామానాయుడు గారా, డ్రామానాయుడు గారా! అని చెబుతున్నారు, పేర్ని నాని గారికి నేను చెబుతున్నాను. నేను ***ఉండలేదు, *** ఉండలేదు, నేను *** వెళ్లలేదు, *** తినలేదు. దానిని గుర్తుపెట్టుకోండి నానీ గారు. నేను *** తినలేదు, *** ఉండలేదు. *** తినలేదు. (బెల్)

*** Expunged as ordered by the Chair

(మైక్ కట్ చేయబడింది)

(కొంతమంది అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

శ్రీ అంజత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI):(మైక్ లేకుండా) ముఖ్యమంత్రి గారిని ఎలా సంబోధించాలో ప్రతిపక్ష సభ్యులకు తెలియదు, ఐదేళ్లు అదే మాట్లాడారు, దీనిపై యాక్షన్ తీసుకోవాలి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సభ్యులు రామానాయుడు గారు చేసిన అనవసర వ్యాఖ్యల్ని రికార్డుల నుంచి రిమూవ్ చేయండి.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ కొరముట్ల శ్రీనివాసులు (SRI KORAMUTLA SREENIVASULU): అధ్యక్షా, నిన్న జరిగిన పరిణామం బాధాకరం. ఎంతో అనుభవం ఉన్న నాయకుడు దాదాపు 13 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి చీఫ్ మార్షల్‌ను దుర్భాషలాడడం చాలా దారుణం. ఈ సెషన్ ప్రారంభమైనప్పటి నుంచి మేము చూస్తున్నాం. ఎంతో కష్టపడి, తిండి, నీరు లేకుండా విధులు నిర్వహిస్తూ మనందరికీ సేవలు అందిస్తున్న వాళ్లను, కనీసం Assembly Rules ఎక్కడా ఫాలో కాకుండా, అనుభవం ఉన్న నాయకుడు మార్షల్‌ను తిట్టడం, దొబ్బడం అనేది చాలా దారుణమైన విషయం. సభా సంప్రదాయాలు పాటించని వ్యక్తిని, అధికారులపై దురుసుగా వ్యవహరించిన సభ్యులపై ఈ సభ కఠిన నిర్ణయం తీసుకోవాలి.

వాళ్లు (ప్రతిపక్షం) క్షమాపణ చెప్పేవరకు ఈ సభ ముందుకు సాగరాదు. ఎందుకంటే ప్రతి ఒక్కరూ దీనిని గమనిస్తుంటారు. మనమే సభా నిబంధనలు, మర్యాదలు పాటించకుండా, సభా సంప్రదాయాల్ని గౌరవించకుండా ఉంటే వీటిని ఎవరు పాటిస్తారు? కచ్చితంగా వాళ్లు క్షమాపణ చెప్పాల్సిందే, క్షమాపన చెప్పిన తరవాతే సభా కార్యక్రమం చేపట్టాలని మిమ్మల్ని వేడుకుంటున్నాను.

(యాక్షన్ తీసుకోవాలని మైనారిటీ సంక్షేమ శాఖ ఉప ముఖ్యమంత్రి అంజత్ బాషా షేక్ బేపారి గారు అన్నారు)

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO) (NANI): అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్ష నాయకుడు. ఆయన శాసనసభకు రావడానికి ప్రత్యేకంగా గేటు ఉంది. ఆయన ఉద్దేశపూర్వకంగా రోడ్డుపై దిగిపోయి ఎమ్మెల్యేలు వచ్చే గేట్‌లో వెళ్లి 30 మంది ఎమ్మెల్సీలను, 20 మంది ఎమ్మెల్యేలను తీసుకుని, వీళ్లు కాకుండా తెలుగుదేశం పార్టీకి చెందిన 100 మంది కార్యకర్తలను తీసుకొని ప్లకార్డులు పట్టుకొని వచ్చారు. అక్కడ నేను ఉన్నాను. బ్యానర్స్ ప్రదర్శిస్తూ ఓపెన్ చేసిన గేట్ల ద్వారా వీళ్లందరూ మూకుమ్మడిగా లోపలికి వస్తున్నారు. వీళ్లల్లో ఎవరు

సభ్యులో, ఎవరు సభ్యులు కాదో సెక్యూరిటీ వాళ్లు గేట్లు వేసి ఒక్కొక్కరిని లోపలికి రమ్మన్నారు. నేను ప్రతిపక్ష నాయకుడ్ని, వీళ్ల సభ్యులు, మేమంతా లోపలికి వస్తాం, గేట్లు తీయండి అని చంద్రబాబు నాయుడు గారు, వాళ్ల అబ్బాయి లోకేశ్ గారు ఇద్దరూ కలిసి మార్షల్స్‌పై దుర్భాషలాడి, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌ను డైరెక్ట్‌గా రొమ్ములపై చంద్రబాబు చేయిపెట్టి తోశాడు. వీళ్లందరూ (ప్రతిపక్షం) అడ్డగోలుగా మార్షల్స్‌పై దాడిచేసి, మార్షల్స్‌కు దెబ్బలు తగిలితే వీళ్లు(ప్రతిపక్షం) సభలోకి వచ్చి డ్రామాలు ఆడుతున్నారు.

మార్షల్స్ వీళ్లను ఆపేశారని.. చంద్రబాబు నాయుడు గారిని ఎవరో రోడ్డుపై ఆపేశారని అంటున్నారు. చంద్రబాబునాయుడు గారు రోజూ కార్లో వచ్చి ముఖ్యమంత్రి గారు దిగే గేటు దగ్గర దిగే అవకాశం ఉంది. అక్కడే **Black Commandos** తో రోజూ దిగుతారు. సభకు ఎదురుగా, సభ తలుపు తీస్తే మీకు కనిపిస్తారు అధ్యక్షా.

ఉద్దేశపూర్వకంగా, కావాలని ఆ గేటులోనుంచి రాకుండా ఎమ్మెల్యేలు వచ్చే గేట్లోకి వెళ్లి, ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని, కార్యకర్తలతో అసెంబ్లీలోకి వస్తుంటే సెక్యూరిటీ రానిస్తారా? ఇద్దరో, ముగ్గురో వచ్చి సభ్యులపై దాడి చేస్తే వీళ్లు(ప్రతిపక్షం) సమాధానం చెబుతారా? వాళ్ల (సెక్యూరిటీ) ఉద్యోగాలు పోవా! ఇంత అనుభవం ఉన్న వ్యక్తి, ఇటువంటి ***లేని పనులు చేస్తారా?

జగన్మోహన్ రెడ్డి గారు 16 నెలలు జైల్లో ఉన్నారని ప్రతిపక్ష సభ్యులు రామానాయుడు గారు చెబుతారు. జగన్మోహన్ రెడ్డి గారు 16 నెలలు జైల్లో ఉన్నారన్న విషయం వీళ్లు చెప్పకపోతే ఈ రాష్ట్ర ప్రజలకు తెలియదా? నేను ఒకటే చెబుతున్నాను, నీతిగా, నిజాయితీగా జగన్మోహన్‌రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించాడు కనుక ఆయనపై అక్రమ కేసులు పెట్టి జైల్లో బంధించారు. ఆ తరవాత రాష్ట్ర ప్రజలు ఆయనకు గతంలో ప్రతిపక్ష హోదా ఇచ్చి, ఇప్పుడు 151 సీట్లతో ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టారు. ఆయన (సభా నాయకుడు) 35 సంవత్సరాల వయసులో మూడు నెలలు ఎంపీ పదవి చేసిన వ్యక్తి, ఒక పార్టీ పెట్టి, పార్టీని అధికారంలోకి తీసుకుని రావడానికి ఎంతో కష్టపడ్డారు. ఒక వ్యక్తిగా ప్రారంభమై, పార్టీని పెట్టి, ఒక వ్యవస్థను సృష్టించడం వల్ల ఈరోజు 151 సీట్లతో ఇంత పెద్దస్థాయికి ప్రజలు తీసుకొచ్చారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఆనాడు ఎన్.టి.రామారావు గారికి ఇది సాధ్యం అయింది. 35 ఏళ్ల వయసులో అలా చేస్తే ఈ రాష్ట్ర ప్రజలందరూ కూడా ఆయనకు మద్ధతు తెలిపితే *** లేని తెలుగుదేశం పార్టీ వాళ్లు జగన్మోహన్ రెడ్డి గారిని విమర్శిస్తారా? వీరు (ప్రతిపక్షం) ఎన్నో కేసుల్లో స్టే తెచ్చుకున్నారు.

*** Expunged as ordered by the Chair

ఒక్క విషయాన్ని చెప్పనీయండి అధ్యక్షా. 1974వ సంవత్సరంలో ఈనాడు పేపర్ పెట్టారు, మేము 1983వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ పెట్టామని నిన్న చంద్రబాబు నాయుడు గారు అన్నారు. ఎన్.టి.రామారావు గారు పార్టీ పెట్టినపుడు ఆయన (ప్రతిపక్ష నాయకుడు) పేపర్‌పై ఆధారపడ్డారని మేం చెప్పాం. ఈనాడు పేపర్‌లో రామారావు గారి బొమ్మలు వేసి 60,000 ఉన్న సర్క్యులేషన్ మూడు లక్షలకు తెచ్చుకున్నారు. రామారావు ఈనాడుకు ఉపయోగపడ్డారు గానీ, ఈయన(ప్రతిపక్ష నాయకుడు) కాదు, ఈనాడు పేపర్ రామారావు గారికి ఉపయోగపడలేదు. 10 మంది ఎమ్మెల్యేల సపోర్ట్ చంద్రబాబు నాయుడు గారికి లేకుండా వైస్రాయ్ హోటల్‌లో 165 ఎమ్మెల్యేలు ఉన్నారని ఈనాడు పేపర్‌లో వేయించుకున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ఈనాడు సంస్థలో చంద్రబాబు నాయుడు గారు ఒక ఉద్యోగి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

రామారావు గారిచే తప్పుడు పనులు చేయడానికి సాధ్యం కావడం లేదని చంద్రబాబు నాయుడు అనే వ్యక్తిని ఈనాడు సంస్థ ఒక ఉద్యోగిగా పెట్టుకున్నారు. తెలుగుదేశం పార్టీ అనే వ్యవస్థలో దూరి *** ఆ వ్యవస్థను నాశనం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు.

(అంతరాయం కొనసాగింపు)

జగన్మోహన్‌రెడ్డి గారు ఒక వ్యక్తిగా బయలుదేరి ఒక వ్యవస్థను క్రియేట్ చేశారు. కాబట్టి ఒళ్లు దగ్గరగా పెట్టుకొని మాట్లాడాలని, ఒళ్లు దగ్గర పెట్టుకొని ప్రవర్తించాలని కోరుతున్నాను.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది)

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి (SRI KOTAMREDDY SRIDHAR REDDY) (నెల్లూరు గ్రామీణం): ధన్యవాదాలు అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు, ప్రజా సమస్యలపై మాట్లాడే హక్కు ఉంది. గాంధీగిరి పద్ధతుల్లో నిరసన తెలియజేసే హక్కు ఉంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యభావాలు కలిగిన పార్టీ, వాటిని మా నాయకుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు ఎప్పుడూ స్వాగతిస్తారు. రాష్ట్రంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరవాత పథకాలు అమలుచేస్తున్న తీరు చూసి ఆసేతు ఆంధ్రప్రదేశ్ మొత్తం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి నీరాజనం పడుతున్న తీరు ఉంది. ఒక ముఖ్యమంత్రి ఎలా ఉండాలంటే జగన్ లాగా ఉండాలి అని భారతదేశం

*** Expunged as ordered by the Chair

మొత్తం భావించే పరిస్థితులను చూసి, అక్కసుతో, ఓర్వలేనితనంతో, అడ్డగోలుగా రోజూ ఆరోపణలు సాగిస్తూ, రోజుకో డ్రామా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆడుతున్నారు.

చంద్రబాబునాయుడు గారంటే నాకు చాలా గౌరవం ఉంది, ఎందుకంటే వారి విషయ పరిజ్ఞానం, పరిపాలనా చూసి కాదు, ఈ రాష్ట్ర శాసనసభలో నాకు తెలిసినంతవరకు అందరికంటే ఆయన సీనియర్ అని తెలుసు. మాలాగా ఒక్కసారి, రెండుసార్లు, మూడుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచిన వ్యక్తుల మాటలు కాస్తా అటూ ఇటూ అంటే అర్థం చేసుకోవచ్చు, ఈ రాష్ట్ర చరిత్రలో అత్యంత సీనియర్‌గా ఉన్న చంద్రబాబు నాయుడు గారు.. నాకు తెలిసి 1978 సంవత్సరం నుంచి ఇప్పటివరకు సభలో సభ్యుడు. 1983లో ఎన్.టి.రామారావు గార్పై నేను పోటీ చేస్తా, నాకు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమని పోటీచేసి తెలుగుదేశం పార్టీ చేతిలో చిత్తు చిత్తుగా ఓడిపోయిన సందర్భం, మరలా 1989 సంవత్సరంలో తప్ప, మిగతా కాలమంతా వారు సభ్యులు.

(1985లో అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) గారు అన్నారు)

1983లో పోటీ చేసి ఓడిపోయారు అన్నా. 1985లో ఎమ్మెల్యేగా పోటీ చేయలేదు. దొడ్డిదారిన కర్షక పరిషత్‌తో వచ్చి హైకోర్టుతో చివాట్లు తిని వెనక్కు వెళ్లాడు.

నిన్న చంద్రబాబునాయుడు గారు మార్షల్స్ పట్ల ప్రవర్తించిన తీరు, వాళ్లు (ప్రతిపక్షం) చెప్పాల్సిన పని లేదు, మేమూ చెప్పాల్సిన పనిలేదు అంతా వీడియో క్లిప్పింగ్‌లో ఉంది. అన్నింటికంటే ముఖ్యం ఈ శాసనసభకు మీరు సభాపతి అధ్యక్షా, మీరు ఎంత శక్తివంతులంటే 1989లో ఆంధ్రప్రదేశ్ శాసనసభలోకి కొంతమంది కార్యకర్తలు వచ్చి ఆనాడు గొడవ చేస్తే ఆనాటి స్పీకర్ నారాయణ రావు గారు 30 రోజులు శిక్ష వేస్తే, కోర్టుకు వెళితే, కోర్టు 29 రోజులు శిక్ష తగ్గిస్తే, చిట్టచివరికి కోర్టు కూడా శాసనసభకు స్పీకరే సుప్రీం అని ఆ ఒక్కరోజు శిక్ష కూడా అనుభవించారు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే ఈ శాసనసభలో మీరు సుప్రీం అధ్యక్షా. మిమ్ములను మేము కోరుకునేది ఒకటే అధ్యక్షా.

ఉ.9.20

శాసనసభ్యులు ఎవరైతే ఆ గొడవలో ఇన్వాల్వ్ అయ్యారో వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలి. మార్షల్స్ పట్ల దురుసుగా ప్రవర్తించి, దుర్భాషలాడిన వారిమీద, ఎమ్మెల్యేలతోపాటు ఏ కార్యకర్తలు వచ్చారో, ఆ కార్యకర్తలు కెమేరాల్లో చిత్రీకరించి ఉన్నారు కాబట్టి, వారందరినీ కూడా తక్షణం అరెస్టు చేయాలని, చట్ట బద్ధంగా కేసులు నమోదు చేయాలని అలా కాకుంటే శాసనసభ ప్రాంగణం పట్ల, శాసనసభ పట్ల, స్పీకర్‌గా మీపట్ల ప్రజల్లో గౌరవం తగ్గే అవకాశముంది కావున భయం, భక్తి రెండూ పోయే అవకాశ ముంది కాబట్టి దయచేసి రెండు చేతులు జోడించి సవినయంగా ప్రార్థిస్తున్నాను.

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శాసనసభ ప్రాంగణంలోకి వచ్చి మార్షల్స్ మీద దాడి చేశారంటే ఈ శాసనసభకు అవమానం. వారి మీద తక్షణం కేసులు నమోదు చేసి, 24గంటల్లో వాళ్లను అరెస్టు చేయాలి, ఎమ్మెల్యేలు గానీ, చంద్రబాబునాయుడుగారు గానీ చంద్రబాబునాయుడు గారు తప్పు చేస్తేనే స్పీకర్‌గారు చర్య తీసుకున్నారన్న భావన ప్రజల్లోకి వెళుతుంది. భవిష్యత్తులో మిగతా ఎమ్మెల్యేలు కూడా జాగ్రత్తగా ఉండే పరిస్థితి ఉంటుంది. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఏం చెబుతున్నారంటే, జగన్మోహన్‌రెడ్డిగారు జైలుకి వెళ్లి వచ్చారని, వారి మీద కేసులు సాగుతున్నాయని అంటున్నారు. కానీ, వారు జైలుకి వెళ్లి కడిగిన ముత్యంలాగా బయటికి వస్తారు, జగన్‌గారు తప్పు చేయలేదు కాబట్టే ధైర్యంగా, మగధీరుడిగా కేసులు ఎదుర్కొని జైలు పాలయ్యారు. ఇదే చంద్రబాబునాయుడుగారు కేసుల్లో అడ్డంగా దొరికారు కాబట్టి చీకట్లో చిదంబరం కాళ్లు పట్టుకున్నారు. అంతేకాదు కేసీఆర్‌కి అడ్డంగా దొరికి, కేసీఆర్ ఎక్కడ కేసులు నమోదు చేయిస్తారో అని తన సొంత ప్రయోజనాల కోసం ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి, 10ఏళ్ల ఉమ్మడి రాజధానిని వదిలిపెట్టి రాత్రికి రాత్రి హైదరాబాదు నుంచి వచ్చి కోట్లాది ప్రజల హక్కులను కాలరాశారు. వీళ్లు మాట్లాడుతున్న మాటలు ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను.

గౌరవ సభాపతి, తమ్మినేని సీతారాం గారికి ఈ రాష్ట్రంలో ఒక బ్రాండ్ వాల్యూ ఉంది. వారు చక్కటి వాగ్ధాటి, కఠోర నిర్ణయం తీసుకోగలుగుతారు. మీమీద నమ్మకం ఉంది. స్పీకర్ తమ్మినేని సీతారాం గారు ఆంధ్రప్రదేశ్ శాసనసభా ప్రాంగణంలో మార్షల్స్ మీద దాడి చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏ శిక్ష వేస్తారని ఈరోజు రాష్ట్రం మొత్తం ఎదురుచూస్తోంది. 1989లో హైదరాబాదులో నారాయణరావు గారు వేసిన శిక్షను మళ్లీ సీతారాం గారు వేస్తారని, మీడియాతోపాటు కోట్లాది మంది ప్రజలు ఎదురుచూస్తున్నారు. చంద్రబాబునాయుడుగారు మార్షల్స్‌ని దుర్భాషలాడితే స్పీకర్‌గారు ఏమాత్రం ఆలోచన చేయకుండా అందుకు తగిన శిక్ష వేయాలి. ఈరోజు మీరు తీసుకునే నిర్ణయం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో సువర్ణాక్షరాలతో ఉండాలి. భవిష్యత్తులో ఇదే సందర్భం వచ్చినప్పుడు ఆనాటి స్పీకర్ తమ్మినేని సీతారాం గారు ఏ చర్య తీసుకున్నారనేది చరిత్ర పుటల్లో మిగలుతుంది. దయచేసి మీరు ఆలోచన చేయమని సవినయంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి సర్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER)**: మీకు మాట్లాడేందుకు అవకాశమిస్తాను.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి సర్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని అన్నారు)

నో నో...ఆయన మాట్లాడిన తరవాత మీరు మాట్లాడండి.

(ఇష్యూ మీది, మాట్లాడటానికి మాకు మైకు ఇవ్వడం లేదని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

శ్రీ తొగురు ఆర్థర్ (SRI THOGURU ARTHUR)(నందికొట్కూరు): అధ్యక్షా, నిన్నటి దినం ఒక దుర్దినం. చీఫ్ మార్షల్ గారు ఒక పోలీసు డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చిన ఒక డిఎస్‌పి చీఫ్ మార్షల్ తన ఉద్యోగధర్మం నిర్వర్తిస్తాడు. నేను రూల్స్ బుక్‌లో ఉన్న వాటి గురించి వివరిస్తాను. ఏ సభ్యులు ప్లకార్డులు తీసుకురాకూడదు, గుంపులు గుంపులుగా రాకూడదు, అల్లరి మూకలుగా రాకూడదు, అసెంబ్లీ ఆవరణలో పదిమందితో మీటింగులు పెట్టకూడదు. స్పీకర్‌గారి ఆదేశానుసారం వారు విధులు నిర్వర్తిస్తారు. చీఫ్ మార్షల్ అంటే వీరికి (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) ఒక ***మాదిరిగా అనిపిస్తారు. కానీ వారు పోలీసు డిపార్ట్‌మెంట్ నుంచి డెప్యుటేషన్‌లో వచ్చిన ఒక డిఎస్పీ అధికారి అని వారికి తెలుసో తెలియదో.. నిన్నటి రోజు తెలుగుదేశం పార్టీ వాళ్లు అసెంబ్లీ ఆవరణలో విధులు నిర్వర్తిస్తున్న చీఫ్ మార్షల్‌ని దొబ్బి, వారి గొంతును పట్టుకోవడం మనం చూశాం. ఒకవేళ వారు బిపి పేషెంట్, హార్టు పేషెంట్ కానీ అయ్యుంటే (క్లిప్పింగ్‌ను సభకు చూపిస్తూ) వారు చేసిన అఘాయిత్యాలకు చీఫ్ మార్షల్ బలి అయ్యేవారు.

స్వర్గీయ డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డిగారి హయాంలో హైదరాబాదు అసెంబ్లీలో నన్ను చీఫ్ మార్షల్‌గా వేయడం జరిగింది. అప్పుడు రాజశేఖర్‌రెడ్డిగారు అధికారంలో ఉన్నంతవరకు ప్రతిపక్షం మంచి నడవడికతో నడవడికతో ఉన్నది కానీ రాజశేఖర్‌రెడ్డిగారి మరణం తరవాత వీరి ఆగడాలు మితిమీరిపోయాయి. పోడియంలో, లాబీలో ఎక్కడంటే అక్కడ అల్లరి చేయడం, లోపల కూర్చొని తలుపులు వేసుకొని మమ్మల్ని, రాత్రంతా జాగారం చేయించేవారు. లాబీలోనుంచి మేము బాత్‌రూంలో దాక్కునేవాళ్లం. వాళ్లు బాత్‌రూంకి వచ్చేటప్పుడు మేము బయటికి వచ్చి ఇక్కడ ఉన్న వాళ్లను బయటికి పంపించే వాళ్లం. మొదటి నుంచి ప్రతిపక్షం ఆగడాలు పక్కాగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదో ఒకటి చేయాలి. ఎవరి మీదో ఒకరి మీద దాడి చేయాలి. ఆ దారిని వారికి అనుకూలంగా మలచుకోవాలనే నినాదంతో ప్రతిపక్ష సభ్యులు రావడం, వారికి ఏదో జరిగిపోయింది, మమ్మల్ని చీఫ్ మార్షల్ పట్టుకున్నారు, దొబ్బేశారు, చంపేశారని మాట్లాడారు. కానీ అలాంటిది జరగకుండా మొత్తం సీన్ రివర్స్ అయింది. మీరు వీడియోలు చూసినా, ఫొటో క్లిప్పింగులు చూసినా వారు, మార్షల్స్‌పై దాడి చేశారు గానీ అక్కడున్న మార్షల్స్‌ను కానీ చీఫ్ మార్షల్ కానీ వారిపై ఎటువంటి దాడి చేయలేదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఆ ప్రభుత్వానికి, రూల్స్‌కి వ్యతిరేకంగా చీఫ్ మార్షల్ ఎటువంటి పని చేయరు. రూల్స్ ప్రకారం, స్పీకర్ గారి ఆదేశానుసారం, వారి విధులు నిర్వర్తించడం జరుగుతుంది. కానీ, ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న చీఫ్ మార్షల్ ఎప్పుడు ఏం జరుగుతుందో అనే ఆందోళనతో, అప్రమత్తతో విధులు నిర్వర్తిస్తున్నారు. విజయవాడ నుంచి ఇక్కడికి వచ్చేంతవరకు రోడ్డు పైనగానీ, ఇక్కడ గానీ వారి భద్రత

*** Expunged as ordered by the Chair

విషయంలో *** లాగా వారు విధులు నిర్వర్తిస్తుంటే ప్రతిపక్ష సభ్యులు చీఫ్ మార్షల్ పైన పడి వారిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడి, గొంతు పట్టుకొని చంపడానికి కూడా ప్రయత్నించారు. కాబట్టి, ఇటువంటి పరిస్థితుల్లో, మీరు ప్రతిపక్షంపైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఇంతకుముందు ఇలాంటి పరిస్థితే ఉమ్మడి రాష్ట్రంలో జరిగినప్పుడు, అప్పుడు అక్కడే కూర్చొని ఉన్నారు. అప్పట్లో చీఫ్ మార్షల్‌గా ఉన్న నన్ను స్పీకర్‌గా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి గారిని వారు ఇష్టానుసారం దూషించినప్పుడు ఇదే ప్రతిపక్ష నాయకుడు గారు వారి సభ్యులను ఆఫీసుకి పిలిపించి వారితో మాకు సారీ చెప్పించడం జరిగింది. కాబట్టి మా సభ్యులను, చీఫ్ మార్షల్ దగ్గర పనిచేస్తున్న వారిని రక్షించే బాధ్యత సభాపతిగా మీమీద ఉంది. ఆ సంఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించి, చీఫ్ మార్షల్ వ్యవస్థను పటిష్టంగా ఉండేలా చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (**SRI GORANTLA BUTCHAIAH CHOWDARY**) (రాజమండ్రి గ్రామీణం): అధ్యక్షా, తమరు రూల్ నెం.38 కింద క్వశ్చన్‌ని సస్పెండ్ చేశారా, లేక నిన్న జరిగిన సంఘటన మీద **special adjournment motion** లాగా సభలో డిబేట్ జరుగుతోందో మాకు తెలియాల్సిన అవసరం ఉంది. క్వశ్చన్ అవర్‌ని సస్పెండ్ చేశాను అని చెబితే, నిన్న జరిగిన సంఘటనపై డిబేట్ పెడతానంటే పెట్టండి. డిస్కస్ చేద్దాం. నిన్న జరిగిన సంఘటనకు సంబంధించి మిత్రులు చాలామంది మాట్లాడుతున్నారు. మాట్లాడుతున్న భాష, చేస్తున్న ఆరోపణలు మీరు చూస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామో, నియంత పరిపాలనలో ఉన్నామో తెలియని పరిస్థితిలోకి మనం వెళ్తున్నాం.

(అధికారపక్షసభ్యులచే అభ్యంతరాలు వ్యక్తం చేయబడ్డాయి)

ఈ శాసనసభలో ఉన్న మనం గౌరవంగా మాట్లాడుకోవలసిన అవసరం ఉంది.

(వయస్సుకి తగ్గ మాటలు మాట్లాడవయ్యా, నియంత ఏందయ్యా అని అధికారపక్షసభ్యులు
శ్రీ బి.మధుసూధన్‌రెడ్డి అన్నారు)

మిస్టర్ స్పీకర్ (**MR.SPEAKER**): మధుసూధన్ రెడ్డి........

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (**SRI GORANTLA BUTCHAIAH CHOWDARY**) : ఇంకొక యాభై సంవత్సరాలు పోయినా నాలాగా మాట్లాడటం నేర్చుకోలేవు.

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (**MR.SPEAKER**): మీరు మాట్లాడండి చౌదరి గారు.

*** Expunged as ordered by the Chair

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (**SRI GORANTLA BUTCHAIAH CHOWDARY**): ఇంతసేపు అధికారపక్షసభ్యులు మాట్లాడితే మేము ఒక్క కామెంట్ కూడా చేయలేదు. మేము అడిగేది శాసనసభ్యుల హక్కులకు సంబంధించిన అంశం. మా హక్కుల గురించి నిరసన వ్యక్తం చేసే అవకాశం మాకు ఉంది. శాసనసభలోకి రాకుండా అడ్డుకుని, ఈరోజు మమ్మల్ని సస్పెండ్ చేయమని చెబుతున్నారు. ఏకపక్షంగా 151 మంది ఎమ్మెల్యేల మద్దతుతో సస్పెండ్ చేస్తామంటే చేసుకోమనండి. నో ప్రాబ్లం. ప్రజాకోర్టు ఉంది. ఏం జరుగుతుందో ప్రజలు నిర్ణయిస్తారు.

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

నేను ఒకటే అడుగుతున్నా. నిన్న ముఖ్యమంత్రిగారు ఒక వీడియో ప్రదర్శన చూపించారు. మొన్నటి సంఘటనను తీసుకువచ్చి ఏదో కామెంట్ చేశామన్నారు. జగన్మోహన్‌రెడ్డిగారు ప్రతిపక్షనాయకుడిగా ఉన్నప్పుడు ఎన్నో కామెంట్లు చేశారు. *** వేయాలన్నారు. *** కొట్టాలన్నారు. రకరకాలుగా మాట్లాడారు. దానిమీద ఏమి యాక్షన్ తీసుకుంటున్నారో చెప్పమన్నాం. బయట జరిగే సంఘటనలను, బయట మాట్లాడే దాన్ని అసెంబ్లీలో జరిగే చర్చలకు ముడిపెట్టదలిస్తే పెట్టండి. నేను వద్దనట్లేదు. బయట జరిగే సంఘటనకి, బయట మాట్లాడే మాటలకి మీవాళ్లు మాట్లాడేది, మేము మాట్లాడేది ఒకసారి చర్చకు పెడదాం. మీరు రికార్డు చేయండి.

MR.SPEAKER: That incident has happened within the premises of the Assembly. అది మీరని కాదు. సభ్యులు ఎవరైనా కానీ ప్రాంగణంలో జరిగిన సంఘటనకి కచ్చితంగా బాధ్యత వహించాల్సిన అవసరం ఉంటుంది.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (**SRI GORANTLA BUTCHAIAH CHOWDARY**): శాసనసభ్యులని శాసనసభలోకి రాకుండా నిరోధించే అధికారం మార్షల్స్‌కి ఉందా ? (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ (**MR.SPEAKER**): ప్రాంగణంలోకానీ, ప్రాంగణం బయట కానీ మీరు మీ అభిప్రాయాలు చెప్పుకునే పరిస్థితికి ఎవరూ అడ్డు పెట్టడం లేదు. కానీ ప్లకార్డులు, బ్యానర్స్, ఫ్లెక్సీలు ఏమీ సభ లోపలకు తీసుకురావడానికి వీలు లేదని గడిచిన శాసనసభలో అప్పటి శాసనసభాపతి రూలింగ్ ఇచ్చారు. కొన్ని మనకు తెలుసు. **They are the members of the House. They have every right to come and participate in the Assembly proceedings.** సభలోకి వచ్చేటపుడు ప్లకార్డులు, బ్యానర్స్, ఫ్లెక్సీలను బయట విడిచిపెట్టి రండి. సమూహంగా వచ్చేటప్పుడు సెక్యూరిటీకి కూడా కన్ఫ్యూజన్ ఉంటుంది. సెక్యూరిటీ ఉన్నది మన భద్రత కోసమే కదా !

*** Expunged as ordered by the Chair

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, ఇది మన రూల్.

"In order to keep the premises of Andhra Pradesh Assembly free and open for Members without any obstruction, the following action or activities are prohibited within the premises of the Assembly. (a) Holding of any public meeting (b) Assembling of five or more persons, (c) Carrying of firearms, banners, placards, lathis, spears, swords, sticks, brickbats. Shouting of slogans, Processions or demonstrations, picketing or dharna or sitting in any place within the premises as a mark of protest, any other activity which may cause or tend to cause any hindrance to Members of the Assembly. The Chief Marshal or the Officer appointed by the Speaker, subject to the instructions or permissions of the Speaker seek the help of police to assist him in maintaining order in the premises of the Assembly as and when considered necessary. The Chief Marshal or the Officer appointed by the Speaker is empowered to apprehend any person subject to the orders of the Speaker for contravention of any of the directions mentioned above. The Chief Marshal shall report every breach of the directions of the Speaker through the Secretary for further orders. "

అధ్యక్షా, ఇది యనమల రామకృష్ణుడు గారు స్పీకర్‌గా ఉన్నప్పుడు ఇచ్చిన ఆర్డర్. ఈ ఆర్డర్‌నే మనం ఫాలో అవుతున్నాం.

MR.SPEAKER: I have gone through the Rule.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): వాళ్లకి మళ్లీ సభలో రూల్స్ చెప్పాల్సి వస్తోంది ఏంటి సార్? రూల్స్ బుక్‌ని ఒకసారి పంపిస్తాను. చదవండి.

(గత అసెంబ్లీలో మీరు సభ్యులుగా లేరు అని ప్రతిపక్షసభ్యులు అచ్చెన్నాయుడు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అచ్చెన్నాయుడు గారు రూల్స్ ఫ్రేమ్ చేసేటప్పుడు ఆ సభ్యుడు సభలో ఉండాలా? Rule is a rule. That is a rule for all. నేను అనేది రూల్స్ అనేవి అందరికీ వర్తిస్తాయి. నేను ఒకటి అంటున్నాను. ఇది శాసనసభ. పార్టీలు, మిగిలినవి తరవాత విషయాలు. సభ నడుస్తున్నప్పుడు సభను ప్రొటెక్ట్ చేయవలసిన బాధ్యత ఎంత ఉందో, మార్షల్స్ కూడా ఈ సభను సజావుగా జరపాలనుకున్నప్పుడు కొన్ని స్పష్టమైన సెక్యూరిటీ మెజర్స్ తీసుకుంటారు. ఇంతకుముందు కూడా వచ్చారు. కానీ ఎవరూ అడ్డుపెట్టలేదు. ఒక ర్యాలీగా వచ్చేటపుడు సెక్యూరిటీ కచ్చితంగా రిస్ట్రిక్ట్ చేసి తరవాత గౌరవసభ్యులను లోపలికి విడిచిపెట్టే ప్రయత్నం జనరల్‌గా చేయాలి. సభ్యులు ప్లకార్డులు లేదా ఇంకేదైనా తీసుకుని అందరూ వస్తున్నారు. గుంపులో ఎవరున్నారనేది మనకి తెలుస్తుందా? నిన్న అనుకోని సంఘటన ఏదైనా జరిగి ఉంటే who will be held responsible? సెక్యూరిటీ పరంగా మార్షల్స్‌నే మనం నిందిస్తాం. మనం కూడా మార్షల్స్ ఎందుకు చేస్తున్నారు? మన ప్రొటెక్షన్ కోసమే కదా అన్న ఆలోచన మనం చేయకపోతే ఈ విధంగానే ఉంటుంది. మీరు చెప్పిన తరవాత మొత్తం I have gone through entire records, TVs and mobiles మొత్తం అన్నీ

తెప్పించుకున్నాను. I will give decision on that. ఇప్పుడు మీరు మాట్లాడండి బుచ్చయ్యచౌదరి గారు.

(లోపలికి బాక్స్ ఎలా తెచ్చారు అని అధికారపక్షసభ్యులు బి.మధుసూదన్‌రెడ్డి అన్నారు)

మధుసూధన్‌రెడ్డిగారు ప్లీజ్... మీరు చెప్పండి చౌదరి గారు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): అధ్యక్షా, మిత్రులు కన్నబాబుగారు రూల్స్ బుక్ గురించి చెప్పారు. దాదాపుగా 37 సంవత్సరాలుగా రూల్స్ బుక్‌ని మేము కూడా అవపోసన పడుతూనే ఉన్నాం. వారు జర్నలిస్ట్‌గా కూడా పనిచేశారు. వారికి రూల్స్ ఎప్పటినుంచి ఉన్నాయో తెలుసు. గత శాసనసభలో రామకృష్ణుడు గారు స్పీకర్‌గా లేరు. ఆయన స్పీకర్‌గా ఉన్న సమయం వేరు. ఆ టైమ్‌లో ఫ్రేమ్ అయ్యింది. ఆరూల్స్ కొనసాగుతూనే ఉన్నాయి కదా ! గత ఐదు సంవత్సరాలు కూడా కొనసాగాయి. (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రూల్స్ అనేవి కొనసాగుతూనే ఉంటాయి. మీకోసం ఒక రూల్, మా కోసం ఒక రూల్ అనేది ఉండదు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): అధ్యక్షా, నేను ఏమంటున్నానంటే గత ఐదు సంవత్సరాల రికార్డులు, అసెంబ్లీ ప్రొసీడింగ్స్, ఇప్పుడు ఈ ఆరునెలల్లో జరిగినవి ఒక్కసారి మనం చూద్దాం. మేము సహకరిస్తున్నాం. మా హక్కులు హరించేటపుడు మేము మాట్లాడుతున్నాం. మాకు మైకు రానప్పుడు, మా భావజాలం చెప్పే అవకాశం రానప్పుడు, మైక్ రాకుండా కట్ అయినపుడు మేము మాట్లాడుతున్నాం. గౌరవ సభాపతి మీద మాకేమి కోపం లేదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): థాంక్యూ బుచ్చయ్యచౌదరిగారు. నామీద కోపం లేదని చెబుతున్నందుకు నేను థ్యాంక్స్ చెబుతూనే ఈ సభలో ఉన్న ఏ గౌరవసభ్యుల మీద నాకు ఏ difference of opinion, reservations కానీ లేవు.

(మీకు కోపం లేదు కానీ, అవకాశం ఇవ్వడం లేదు అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

అవకాశం అనేది...

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

పార్లమెంటరీ వ్యవస్థలో అవకాశాలనేవి సభలో ఉన్న సభ్యుల సంఖ్యను బట్టి ఉంటుంది.

(ఎప్పుడూ లేదు సార్ అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

ఎందుకు లేవు. చాలా ఉన్నాయి. కానీ నేను అలా పాటించడం లేదు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ఉ.9.40

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

మీరు మాట్లాడితే నేను ఊరుకుంటాను. నేను చెప్పేది వినండి. మనకు ప్రభుత్వం, ప్రతిపక్షం ఉన్నాయి. సభ్యుల సంఖ్యనుబట్టి సభలో సమయపాలన పాటిస్తాం. ప్రశ్నలను, మోషన్లను మేం పార్టీ సభ్యుల సంఖ్యనుబట్టి ఇస్తున్నాం. ఆ విధంగా సమయపాలన చేస్తాం. మాకు అవకాశం ఇవ్వడంలేదని మీరు అనకూడదు. మీరు దయచేసి కూర్చోవాలి. ముందు నేను చెప్పేది మీరు వినాలి. సమస్య తీవ్రతను, ప్రాధాన్యతను బట్టి అవకాశాలిస్తున్నాం. బుచ్చయ్య చౌదరిగారూ, ఒక్క నిమిషం ఆగండి, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రిగారు మాట్లాడతారు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) : అధ్యక్షా, ఈరోజు సభ ప్రారంభం కాగానే సభ్యులందరూ చాలా కన్సర్న్ ఎక్స్‌ప్రెస్ చేస్తున్నారు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి) : (మైక్ లేకుండా) నిన్న జరిగిన సంఘటనలకు క్షమాపణలు చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రికార్డులు డిస్‌ప్లే చేసిన తరవాత ఎవరికి ఎవరు క్షమాపణలు చెప్పాలో సభ నిర్ణయిస్తుంది. వారి చేత క్షమాపణ చెప్పిస్తాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) : అధ్యక్షా, ఈరోజు సభ ప్రారంభం కాగానే సభ్యులందరూ చాలా కన్సర్న్ ఎక్స్‌ప్రెస్ చేస్తున్నారు. నిన్న, మొన్న ఈసభకు వచ్చే సమయంలో ప్రధాన ప్రతిపక్షం ఏవిధంగా ప్రవర్తించిందో చూడాలి. నిన్న కౌన్సిల్‌లో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రిగా నన్ను అక్కడకు పిలవగా అక్కడకు వెళ్లి వారితో చర్చించడం జరిగినది. అటుపక్క వారి వాదన కూడా వినడం జరిగింది. ఆ తరవాత ఈ సభ సజావుగా జరగడానికి సహకరిస్తున్న సెక్యూరిటీ వారిని, ఆ ఆఫీసర్ల టీమ్‌ను పిలిచి మాట్లాడాను. అయితే అసలు నిన్న జరిగిన దానికి ఈరోజు ప్రధాన ప్రతిపక్షం ప్రజలకు ఏవిధమైన సంకేతం పంపించిందని చూస్తే దక్షిణధ్రువం, ఉత్తర ధ్రువానికి ఉన్నంత వ్యత్యాసం ఉంది. ప్రధాన ప్రతిపక్ష సభ్యులు సభకు వస్తుంటే వారు సహకరించలేదు, శాసనసభ ఆవరణలోనికి వచ్చేందుకు రానీయకుండా అడ్డగించారని చెప్పారు. అసలు విచారణ జరగగా, మామూలుగా ప్రతిరోజూ శాసనసభ్యులు వాహనాలలో వచ్చినవారు డ్రాప్ అవుతున్నారు ఇక్కడ పార్కింగ్ లేదు కాబట్టి. ఈ ఆవరణ డిజైన్ ఇంత అందంగా చేసినది వారే. ఈ ఆవరణలో ఒక్క కిటికీ కూడా లేదు.

ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులంతా ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నారు. అది కూడా వారివలనే. ఇంటర్నేషనల్ డిజైన్‌తో ఈ భవనాలను కిటికీలు లేకుండా కట్టారు. అందుకే ఉద్యోగులంతా ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నారు. ఈ ఆవరణ చాలా చిన్నది కాబట్టి పార్కింగ్ లేకపోవడంతో సభ్యులు దిగగానే ఆ వాహనాలను బయటికి పంపిస్తున్నారు. నేను కౌన్సిల్‌లో బీజేపీ సభ్యులను, ఉపాధ్యాయ సభ్యులను, ఇతర పార్టీల సభ్యులను కూడా అడిగాను. ఆవరణలోకి ప్రవేశించగానే బాంబ్ స్క్వాడ్‌వారు వాహనాలకు కింద ఏమైనా బాంబులున్నాయేమోనని చెకింగ్ చేస్తున్నారు.

నిన్న ఎందుకు గేట్లు మూసివేసి లిమిటెడ్ యాక్సెస్ పెట్టారంటే ఇంతకు ముందు గౌరవ మంత్రివర్యులు కొడాలి నాని గారు చెప్పినట్లుగా గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకుల వాహనం, తన జడ్ కేటగిరీ సెక్యూరిటీ, కాన్వాయ్ అందరూ కూడా లోపలికి వస్తున్నారు. తన బ్లాక్ క్యాట్ కమాండోలు బయట ఉంటున్నారు. సభ్యులు వచ్చేందుకు ఇబ్బంది ఏమీ లేదు. నిన్న యాక్సెస్ ఎందుకు కంట్రోల్ చేశారంటే, ప్రతిపక్ష సభ్యులందరూ బయట దిగి హర్తాల్, ధర్నాలాగా ప్రొసెషన్ మాదిరిగా భారీ సంఖ్యలో వస్తుంటే దానిలో ఎవరు సభ్యులు, సభ్యులు కానివారెవరు, పార్టీ కార్యకర్తలు, ఇతరులు ఎవరని నిర్ధారించేందుకు యాక్సెస్ కంట్రోల్ పెట్టి ఒక్కొక్కరిని గుర్తించి లోపలికి అనుమతిస్తున్నారు. దానికి విచ్చలవిడిగా హడావిడి చేసి, మ్యాన్‌హ్యాండిల్ చేసి, దుర్భాషలాడారు. ఆ వీడియో క్లిప్పింగ్‌లు చూస్తే మనకు ఆశ్చర్యం కలుగుతుంది. మనమింత గొప్ప స్థాయికి, పదవికి వచ్చిన తరవాత, ఇంత హోదాలో ఉన్న తరవాత ఈ విధంగానా మార్షల్స్, సిబ్బంది మీదా ప్రవర్తించేది? మార్షల్స్, స్టాఫ్ ఎవరికోసం ఉన్నారు? ఇక్కడున్న సెక్యూరిటీవారు వాహనాలను ఆపి బాంబులేమైనా ఉన్నాయా అని చెక్ చేస్తుంటారు. వారు అలా చేయడం మనకోసం చెస్తున్నారా, బయటివారికోసం చేస్తున్నారా? ఎవరంటేవారు లోపలికి వచ్చి అనుకోని సంఘటన ఏదైనా జరుగుతుందని యాక్సెస్ కంట్రోల్ పెడతారు. ఎవరైనా లోపలికి వస్తే ఆటోమేటిక్‌గా చీఫ్ మార్షల్‌ది, సిబ్బందిది బాధ్యత అవుతుంది. కాబట్టి వారు పూర్తిగా సెక్యూరిటీ డ్రిల్ మాత్రమే పెర్ఫార్మ్ చేస్తున్నారు. ఎపుడైనా చాలామంది గుమికూడి ప్రొసెషన్‌లాగా వస్తే యాక్సెస్ లిమిట్ చేసి సభ్యులను గుర్తుపట్టి అనుమతిస్తారు. ఆ వీడియో క్లిప్పింగ్‌లను చూస్తే మనకే అర్థమవుతుంది. సెక్యూరిటీ డ్రిల్ చేయడం వారిది తప్పు అవుతుంది అంటున్నారు. రూల్ బుక్ చూపిస్తే ఆరోజు రూల్ బుక్, ఈరోజు రూల్‌బుక్ ఒకటేనా అంటున్నారు. ఏదైనా ఒక రూల్ ఉంటే సవరించేవరకు అదే రూల్ కంటిన్యూ అవుతుందనే ఆలోచన కూడా లేకుండా వారు మాట్లాడుతున్నారు. అవి వారు చేసిన రూల్సే. రాజ్యాంగం మార్చేవరకు రాజ్యాంగం వర్తిస్తుందా, లేదంటే ఈ సంవత్సరం మారిందని జనవరి వచ్చిందని ఇంట్లో పెడతామా? చాలా ఆశ్చర్యకరంగా వారు మాట్లాడుతున్నారు. అయితే ఇక్కడ పనిచేసే సిబ్బంది జరిగిన సంఘటలను చూపించిన తరవాత శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా నాకు చాలా బాధ అనిపించింది. ఈవిధంగా లాలెస్‌నెస్ కంటిన్యూ అయి ఎవరిష్టం ప్రకారం వారు వచ్చి ఎవరిష్టం ప్రకారం వారు దుర్భాషలాడి ఎవరిష్టం ప్రకారం తోసుకొని, యాక్సెస్ కావాలని ఈవిధంగా చేస్తే పనిచేసేవారికి చాలా ఇబ్బంది కలుగుతుంది, రేపొద్దున సభకు,

మనకు, రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. కాబట్టి దయచేసి మీరు ఒక్కసారి సంబంధిత వీడియో సభలో ప్రదర్శిస్తే ఏమి జరిగిందో మనకు అర్థమవుతుంది. చూసిన తరవాత సభ ఒక నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నాను. కానీ ఇది ఇలా జరిగితే మనం సభను నడపాలన్నా చాలా కష్టం అవుతుంది. ఈరోజు సభలో చాలా ముఖ్యమైన బిల్లుపై చర్చ ఉంది. ఇటీవల తెలంగాణలో దిశ రేప్, హత్య జరిగిన తరవాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం **as quickly as possible to the extent of death punishment** వేయాలని బిల్లు తీసుకొచ్చి చట్టం చేయాలని ఉన్నా ఈరోజు ఇంత ఎక్కువ సమయం నిన్న జరిగిన సంఘటనవల్ల వెచ్చించాల్సి వస్తున్నది. కాబట్టి దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వీడియోను చూసిన తరవాత తగిన చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాను.

(తేదీ.12.12.2019న శాసనసభ ఆవరణలోకి సభ్యులు ప్రవేశించే సమయంలో జరిగిన తోపులాటకు సంబంధించిన వీడియోను సభలో ప్రదర్శించారు)

ఉ. 9.50

(శాసనసభలోని ఎంఎల్ఏలు ప్రవేశించే గేటు నందు తేది.12.12.2019న జరిగిన సంఘటనను సభలోని ఎల్ఇడి తెరలలో ప్రదర్శించసాగారు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(**SRI KINJARAPU ATCHANNAIDU**) (మైకు లేకుండా)ః వీడియోలో ఏముంది?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (**SRI NARA CHANDRA BABU NAIDU**) (మైకు లేకుండా)ః ఇదేమి ఆనందమండీ మీకు?

(టిడిపి సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి అభ్యంతరం వ్యక్తం చేశారు)

(సార్, మార్షల్ గొంతు పట్టుకున్నాడు యాక్షన్ తీసుకోండి వెంటనే లోకేశ్‌ని సస్పెండ్ చేయండి అని కొంత మంది అధికార పక్ష సభ్యులు అన్నారు)

(వీడియోను చూస్తూ వీధి రౌడీల్లాగా బిహేవ్ చేశారు అని కొంత మంది అధికార పక్ష సభ్యులు అన్నారు – లోకేశ్‌ను సస్పెండ్ చేయండి అని మరి కొంత మంది సభ్యులు అంటూ తమ స్థానాల ముందు నిలబడ్డారు)

(సార్, వెంటనే యాక్షన్ తీసుకోండి, వాళ్లను సస్పెండ్ చేయాలి అని కొంత మంది అధికార పక్ష సభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దయచేసి అందరూ కూర్చోండి. ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు.

(టిడిపి సభ్యులు తమ నాయకుడికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY) : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ఎంత దారుణంగా ప్రవర్తించారు అన్న దానికి ఇది నిదర్శనం. చంద్రబాబు నాయుడు గారు ప్రవేశించాల్సిన గేటు అది కాదు. ఆయన గేటు నెం.2 నుంచి మామూలుగా ప్రవేశించాలి. అలాంటిది గేటు నెం.2 నుంచి ప్రవేశించకుండా కాలినడకన ఊరేగింపుగా ఎంఎల్ఏలు, ఎంఎల్ఏలు కానివాళ్లు, పార్టీ కార్యకర్తలు, తన బ్లాక్ క్యాట్ కమేండోలు ఈవిధంగా అందరితో ఒక ప్రొసెషన్‌గా తాను గేటులో నుంచి ప్రవేశించడం, ఆ గేటులో ప్రవేశించేటప్పుడు నేచురల్‌గా ఒక ప్రొసెషన్‌గా వస్తున్నప్పుడు ఎవరు సభ్యులు, ఎవరు సభ్యులు కాదు, సభ్యులను మాత్రమే అనుమతించాలన్న నిబంధన ఉన్న నేపథ్యంలో పాపం మార్షల్స్ రెస్ట్రిక్టెడ్ ఎంట్రీ కింద సభ్యులను మాత్రమే అనుమతించే కార్యక్రమం ఏదైతే చేస్తున్నారో **as per protocol, as per drill whatever needs to be done,** పాపం వాళ్ల డ్యూటీ వాళ్లు చేస్తున్నారు. అధ్యక్షా, మొత్తం క్లిప్పింగుల్లో చూస్తే ఎక్కడా కూడా ఎవరు ఎవరి మీద దౌర్జన్యం చేశారన్నది క్లియర్‌గా అర్థమవుతున్నది. చంద్రబాబు నాయుడు గారి నోటిలో నుంచి వస్తున్న మాట ఏమిటి *** ..చంద్రబాబు నాయుడు గారూ మీరన్న మాట.. **you should be ashamed of yourself calling** ఒక ఉద్యోగిని....

(టిడిపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): ఆ క్లిప్పింగుని మరలా వేయండి. ఆ పదం మీరు వినండి.

(తలుపు తియ్యి, *** , నేను పోకూడదా, అసెంబ్లీకి పోకూడదా అని గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అంటున్న వీడియో క్లిప్పింగును మరలా సభలో ప్రదర్శించారు)

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY) (మైకు లేకుండా) : *** అని ప్రభుత్వ ఉద్యోగిని పట్టుకుని అంటారా?

*** Expunged as ordered by the Chair

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): ఒక ప్రభుత్వ ఉద్యోగిని పట్టుకుని *** అనడమంటే ఎంత దారుణమైన తిట్టు అది.

ఉ.10.00

*** అని చంద్రబాబు నాయుడు గారు తిట్టడమేమిటి, అంతటితో ఆగకుండా లోకేశ్ అనే వ్యక్తి నాలుగడుగులు ముందుకేసి ఏకంగా అధికారుల గొంతు పట్టుకోవడం ఏమిటి? ఇష్టమొచ్చినట్లు తిట్టడమేమిటి? ఎవరు ఎవరి మీద దౌర్జన్యం చేస్తున్నారు అధ్యక్షా?

(సభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వారి స్థానాన్ని విడచి ప్రతిపక్ష సభ్యులకు సమీపంలో కూర్చున్న నేపథ్యంలో వారి స్థానానికి వెళ్లి కూర్చోవాల్సిందిగా గౌరవ సభాపతి ఆదేశించారు, వెంటనే సదరు సభ్యులు వారి స్థానంలోకి వెళ్లి కూర్చున్నారు)

(ప్రధానప్రతిపక్ష నాయకుడితోబాటు మరి కొందరు గౌరవ టీడీపీ పార్టీ సభ్యులు మరియు అధికార పార్టీ సభ్యుల మధ్య వాగ్వాదం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు, వారి అభిప్రాయాలను ముందు వినండి తర్వాత మీ అభిప్రాయాలను కూడా చెప్పండి. దయచేసి కూర్చోండి. చంద్రబాబు నాయుడు గారు దయచేసి కూర్చోండి.

(ఈ దశలో ఈ క్రింది విధంగా వీడియో క్లిప్పింగును మరలా సభలో ప్రదర్శించారు)

"శ్రీ నారా లోకేశ్: ఎవరు నువ్వు చెప్పడానికి, ఎవరు నువ్వు చెప్పడానికి.. తమాషాగాఉందే.. ఎవరిచ్చారు నీకా ఆ రైటు..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ముందు తలుపు తీయ్.. తలుపు తీయ్.. you *** .. నేను పోకూడదా! అసెంబ్లీకి పోకూడదా! వెళ్లు.. మర్యాదగా చెబుతున్నా.. మర్యాదగా చెబుతున్నా.. ఎవరు చెప్పారు నీకు.. You are *** for CI .. ఒదులు.

డా. నిమ్మల రామానాయుడు: ఏయ్ నీకు బుర్ర అనేది ఉందా?

శ్రీ నారా లోకేశ్ : ఒరే నువ్వు ***? ***..

డా. నిమ్మల రామానాయుడు: ఏమనుకుంటున్నావ్ నువ్వు? సార్‌ని ఎందుకు ఆపుతున్నావు నువ్వు? నీకు ***?

*** Expunged as ordered by the Chair

శ్రీ నారా లోకేశ్ : *** ..

డా.నిమ్మల రామానాయుడు : ఏమనుకుంటున్నావ్ నువ్వు. సార్‌ని ఆపుతావేంటయ్యా నువ్వు.. సార్‌ని ఆపుతావేంటి? ఎందుకు ఆపుతున్నావు? నీది మరీ టూమచ్ అయిపోయింది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఏదో నువ్వు మనసులో పెట్టుకుని వచ్చావు, నువ్వు చీఫ్ మార్షల్‌వా You are *** for Chief Marshal.

(సభలో వీడియో ప్రదర్శన ముగిసింది)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU) (మైక్ లేకుండా) : మీ ఇంటికొచ్చామా అసెంబ్లీకి వచ్చాము. నీ దయాదాక్షిణ్యాలు అవసరం లేదు. నన్ను అవమానించినందుకు నీవు (గౌరవ ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి) *** పడాలి. మాకు సభ్యతాసంస్కారం ఉంది. ఏమిటి మేము బెగ్ చేయాలా.. ఇది మా రైటు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU) (మైక్ లేకుండా) : ప్రతిపక్ష నాయకుడ్ని మీరు ఆపుతారా? *** క్షమాపణ చెప్పాలి.

(ఈ దశలో ఇరు పక్షాల సభ్యుల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా వాస్తవంగా ఆ వీడియో క్లిప్పింగులను చూసినప్పుడు అంత క్లియర్‌గా సంభాషణ అనేది, భాష అనేది అర్థం కాలేదు. కానీ ఇప్పుడు సభలో చూస్తే ఎంత దారుణం అధ్యక్షా. ఒక ఛీప్ మార్షల్‌ను పట్టుకొని, ఎవరైతే మనకు భద్రతను కల్పిస్తున్నారో వాళ్లను పట్టుకొని, అంటే వాళ్లు చేసిన పాపం ఏమంటే సెక్యూరిటీ డ్రిల్ ఫాలో అవుతున్నారు అంతే. సెక్యూరిటీ డ్రిల్ ఏమంటుంది ఒక ప్రొసెషన్ గుమిగూడి వచ్చేటప్పుడు యాక్సెస్‌ని కంట్రోల్ చేసి, ఎవరు మెంబర్లుగా ఉంటారో వాళ్లను మాత్రమే లోపలికి అనుమతించాలనేది సెక్యూరిటి డ్రిల్. అది వదిలిపెట్టి అక్కడ వీడియోలో చూశారా – ఒరే ఎవడ్రా నువ్వు you are *** అక్కడితో ఆపలేదు, *** అని, *** అని మాట్లాడటం ఎంత దారుణం. ఒకరొచ్చేసి తోస్తే ఇంకొకరు వచ్చేసి కాలర్ పట్టుకుంటారు. అసలు ఏమైయ్యింది? What is happening? నాకు తెలిసి ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోలేదు. ఇంతకుముందు గత ఐదు సంవత్సరాల సభను చూశాము. ప్రతిపక్ష నాయకులకు ఎంత అవమానం జరిగినా లోపలకు రానివ్వకపోయినా హుందాగా బయట కూర్చున్నాము తప్ప ఏ రోజు కించిత్ మాట అనలేదు.

*** Expunged as ordered by the Chair

ఉ.10.10

చివరకు ప్రతిపక్ష నాయకునితోపాటు అందరినీ లోపలకు రానీయకుంటే బయట కూర్చున్నాము. ఎవరూ ఒక్క మాట కూడా అనలేదు. ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించామే తప్ప ఎవరినీ ఒక్క మాట అనలేదు. ఎవరినీ ఒరే అన్న మాట కూడా అనలేదు.

(తమ స్థానాల ముందు నిల్చొని ఉన్న ప్రతిపక్ష సభ్యులు లేని మాటలు మాట్లాడుతున్నందుకు క్షమాపణలు చెప్పించండి అధ్యక్షా అన్నారు)

(పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు తమ స్థానంలో కూర్చొని మాట్లాడుతూ తమకు సభ్యులు తక్కువగా ఉన్నారని సభ్యులు కాని వారిని, పార్టీ కార్యకర్తలను 50 మందిని వెంట పెట్టుకుని లోనికి రావాలని ప్రయత్నిస్తే ఎలా రానిస్తారు అధ్యక్షా అన్నారు.)

ఏంటి అధ్యక్షా, *** ఏంటీ, ***, you are *** ఏంటీ, *** ఏంటి ఇది. *** పట్టుకోవడం ఏంటి? నాకు తెలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంతవరకు అటువంటివి జరగలేదు. గతంలో మా సభ్యురాలు శ్రీమతి ఆర్.కె. రోజా గారిని అయితే నేమి, చెవిరెడ్డి భాస్కర రెడ్డి గారిని అయితేనేమి నెట్టి పడేశారు, వారు ఆసుపత్రిలో చేరారు. అయినప్పటికీ ఎప్పుడూ కూడా వాడిన భాష కాని పదజాలం కాని డెమోక్రటిక్‌గానే ఉన్నాయి.

(తమ స్థానాల ముందు నిల్చొని ఉన్న ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ, మీ పని బురద చల్లడమే, అసెంబ్లీకి రాకుండా నిలుపుదల చేసే హక్కు మీకు ఉందా అన్నారు.)

అప్పట్లో ఎన్ని అవమానాలు జరిగాయి. అధ్యక్షా, మార్షల్స్‌కు తగిలిన దెబ్బలు, తొయ్యడాలు, *** పట్టుకోవడాలు చూడండి. (తమ చేతిలో ప్లకార్డ్స్ గౌరవ సభాపతి గారి వైపు చూపించారు) ఇప్పటికీ వారేమంటున్నారు వారిలో పశ్చాతాపం కానీ, నిజాలు తెలుసుకోవడం కానీ, మార్పు కానీ ఏమీ లేవు. లేక పోగా ఎదురు దాడి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఈ రోజు పత్రికలు చూస్తే ఎంతటి అన్యాయం జరిగింది ప్రతిపక్షాన్ని లోనికి రానివ్వలేదు అన్నట్లుగా ధర్నా చేస్తూ చూపించారు. ప్రతిపక్ష నాయకులు తాను రావాల్సిన దారిలో రాకుండా ప్రజలను తీసుకుని సభ మీదకు వస్తుంటే సెక్యూరిటీస్ కేవలం వారి విధి వారు నిర్వహించినందుకు *** , *** , *** అని మాట్లాడటం, *** వంటివి చూసి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఏమనుకోవాలి అధ్యక్షా. అన్యాయంగా ప్రతి దానిని కన్వర్షన్. గత చరిత్రలో ఇటువంటివి ఉన్నాయా. వారికి జరిగిన విషయాలపట్ల ఎటువంటి పశ్చాత్తాపం లేదు.

(పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు తమ స్థానంలో కూర్చొని మాట్లాడుతూ ఈనాటికీ రామోజీ ఫిలిం సిటీలో చంద్రబాబు జీతగాడే అన్నారు)

*** Expunged as ordered by the Chair

మనకు భద్రత ఇవ్వాల్సిన వాళ్ల మీదే మనం చేయ్యిచేసుకోవడం what does it indicate? మన నుండి బయట ప్రపంచానికి ఎటువంటి మెసేజ్ వెళ్లుతుంది. House is very concerned. కచ్చితంగా the House is going to resolve. ఈ రోజు వారు ప్రవర్తించిన తీరు, దాడి కానీ, వీరు సభలోనూ, సభాపతి గారి మీదనూ జరిగిన సంఘటనలన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మీద జరిగినట్లే. the House is very concerned. నిబంధనల ప్రకారం ఎటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉందో అటువంటి చర్యలు వారిపై తీసుకోవాలి. సభాపతిగా తమకే ఆ నిర్ణయాన్ని వదలిపెడుతున్నాము. అన్నింటి కంటే సభా మర్యాదలే ముఖ్యం. ఇకపై ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడే ధైర్యం చేయకుండా కనీసం ఆ దిశగా ఆలోచన కూడా చేయకుండా ఉండే విధంగా కచ్చితమైన కఠినమైన చర్యను తమరు తీసుకోవాలని చెప్పి ఈ రోజు హౌస్ రిజాల్వ్ చేస్తున్నాం.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారు గత శాసనసభలోనూ సభ్యులుగా ఉన్నారు. సభకు వారు కొత్త కాదు. ఏమి జరిగిందో జగన్మోహన్ రెడ్డి గారికి తెలుసు, వారికీ తెలుసు. ఎప్పుడైనా శాసనసభ్యుడు సభలోకి రావడానికి హక్కు ఉందా లేదా? గేటుకు ఎందుకు తాళాలు వేశారు? ప్రతిపక్ష సభ్యులు, నాయకులు సభలోకి రాకుండా ఎందుకు తాళాలు వేశారు? పైగా అనని మాట *** అన్నట్లుగా ముఖ్యమంత్రి గారు ఆపాదిస్తున్నారు. ఇది ఎక్కడైనా ఉందా? ఈ రోజు లోకేశ్ గారు *** పట్టుకున్నట్లు చూపిస్తున్నారు. అక్కడకు ఆపారు. తోపులాటలో అక్కడకు ఆపారు, తండ్రిని ఎందుకు చూపించరు సార్? ఇది foul play కాదా ? కంటిన్యూ ఎందుకు చూపించరు? పైగా ఒక శాసనపరిషత్తు సభ్యుడి గురించి ఇక్కడ తరచూ మాట్లాడుతున్నారు. మీకు హక్కు ఎక్కడ ఉంది? ముఖ్యమంత్రి గారు వెళ్లి శాసన పరిషత్తులో లోకేశ్ గారి గురించి మాట్లాడవచ్చు. అక్కడ మాట్లాడాల్సింది పోయి ఇక్కడ ఎందుకు మాట్లాడుతారు. వాళ్లకు హక్కు ఉండాలి. శాసనపరిషత్తు సభ్యుని గురించి ఇక్కడ ఎందుకు మాట్లాడుతారు? ఇక మార్షల్స్ గురించి మాట్లాడుతున్నారు. నేను పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించిన రిప్రజంటేషన్ను మంత్రి గారికి ఇచ్చేందుకు తీసుకొని వస్తుంటే ఆ పేపర్ లాక్కున్నారు. నేను ఆ పేపర్ తీసుకురాకూడదా, రూల్స్ బుక్ తీసుకురాకూడదా? రిఫరెన్స్లు తీసుకురాకూడదా, ఎందుకు ఆపారు అని అడుగుతున్నాను. అక్కడ ఉన్నది శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులు దూరంగా ఉంటే కార్యకర్తలు, ఇతరులు ఉండొచ్చు కానీ గేట్లో ఉన్న వారంతా శాసనసభ్యులు, శాసన పరిషత్తు సభ్యులు, ప్రతిపక్ష నాయకులు. వారినిఎందుకు ఆపారు? జగన్మోహన్ రెడ్డి గారు మంచి పని చేశారు, ప్రజలంతా ఏమి జరిగిందో చక్కగా చూస్తున్నారు. ప్రతిపక్షాన్ని గొంతు నొక్కుదాము, బయటకు గెంటుదాము అంటున్నారు. ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం రాదు, మైకు ఇవ్వరు. అయినా కానీ మేము సహకరిస్తున్నాము. గతంలో మీరు సహకరించారా? గంటలు గంటలు పోడియం వద్ద చేరారు. ఈ రోజు మేము సహకరిస్తున్నాము. మా హక్కులు హరించుకుపోతున్నాయి అధ్యక్షా, ప్రతిపక్షాన్ని గౌరవించాలి. మార్షల్స్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికి వీలు లేదు.

శ్రీ కరణం ధర్మశ్రీ(SRI KARANAM DHARMASRI)(చోడవరం): అధ్యక్షా, నిన్న అసెంబ్లీ ప్రారంభించే సమయం అవుతుంది అని నేను కూడా ఆ గేటు నుంచే వస్తున్నాను. వీరు మూకుమ్మడిగా మందీ, మార్బలంతో ఒకాయన ఘటోత్కచునిలా, ఆ పక్కనే పెద్ద ఎత్తు మనిషి లావు మనిషి నడుస్తున్నాడు. ఒకాయన ఏదో నంబరు ఒన్‌కు వెళుతున్నట్లు ఇలా అంటారు. మరొకాయన నంబరు టూ కు వెళ్లుతున్నట్లు ఇలా అంటున్నారు. పక్కనే ఉన్నాను. వన్, టూ, మమ్మల్ని చూసే వస్తున్నట్లు ఇలా వస్తున్నారు. ఏదో ఒకటి గలాట సృష్టించి ప్రతిరోజూ అలా ఉబలాటం పడటమే వీరి తాలూకు ఆలోచన. అంతకుమించి ఏదో సాధించేద్దామని కాదు. నిజంగా అక్కడ సభ్యులు 20 మంది కూడా లేరు. మరొకాయన మధ్యలో వస్తూ ఒక కెమెరా కోసం చూస్తున్నట్లుగా మన కెమెరా రాలేదు ఆగండి, ఆగండి అన్నట్లుగా మన టైమ్ అయిపోతుందని కాదు, మన వాదనలు చెప్పాలని మరొకరు ఇంతలోపే పెదబాబు వచ్చారు, చినబాబు రాలేదు అని అక్కడ ఆగారు. ఎందుకు ఇలా ఆపుతారు మాకు వెళ్లేందుకు దారి ఎందుకు ఇవ్వరు అంటారు. వెనుక వారి కార్యకర్తలు కూడా ఉన్నారు దయచేసి అధ్యక్షా, ఆ వీడియో తెప్పించుకుంటే మంచిది. అవన్నీ తప్పించుకుని వచ్చేసరికి సభలో అప్పటికే ప్రశ్నోత్తరాలు జరుగుతున్నాయి. వారు వచ్చే విధానం కూడా మీరు చూశారు కదా అధ్యక్షా. వారికి మాట్లాడేందుకు అవకాశం కూడా ఇచ్చారు. వారు అంటున్న విధంగా ఏమీ జరగలేదు. ఒకాయన నేను పేషెంట్‌ను కాబట్టి ఇలా వస్తున్నాను అంటారు, మరొకాయన నేను పేషెన్సీగా వస్తున్నాను అని ఒకాయన నేను న్యూసెన్స్ చేద్దామని అనుకున్నానని పేషన్సీగా అన్నీ వారే ఇన్ని చేస్తూ కూడా ఇక్కడ మాట్లాడుతున్న భాష ఎలా ఉంది? ఒకాయన అక్కడ చూశారు, ఆ ఘోషలో, భాషలో ఏమి కనిపిస్తుందండీ అంటే ఎక్కడన్నారని ఇంకొకాయన అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ, ఈరోజే కాదు, ప్రతి రోజూ కూడా.. ఒక రోజు ఉల్లిపాయలంటూ ఏదో రకంగా ప్రజలను మభ్యపెట్టి సభను నడవనీయకుండా అలజడి సృష్టించి వారి ఆధిపత్యాన్ని చలాయించాలని చూస్తున్నారు. వారు ఎంతోమంది లేరు కానీ 151మందిని అరికట్టాలని చూస్తున్నారు. వారు ప్రజలను మభ్యపెట్టాలని చేస్తున్న ప్రక్రియ. వారిపై చర్యలు తీసుకోకపోతే కొత్తగా వచ్చిన వారు సభా సంప్రదాయాలు నేర్చుకోకపోగా వారు సృష్టించిన విధానాలు నేర్చుకోవాల్సి వస్తుంది. వారి విధానాలపై ఆర్థిక మంత్రి గారు మాట్లాడుతూ తల్లి తన బిడ్డకు ఉగ్గుపాలు పట్టించిన తరహాలో స్పష్టంగా వివరించి చెప్పారు. వారికి వారే పై చెయ్యి సాధించాలని చేస్తున్న చర్యలపై తమరు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఉ.10.20

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU)ః అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారికి సుదీర్ఘమైన అనుభవం ఉంది. 40సంవత్సరాల నుంచి ఆయన రాజకీయాల్లో ఉన్నారు. ఫార్టీ ఇయర్స్ ఇండస్ట్రీ అని వాళ్ల పార్టీ అంతా కూడా పెద్దయెత్తున ప్రచారం చేస్తున్నారు. అధ్యక్షా, ఒకే ఒక్కటి

అడుగుతున్నాను. ఇప్పుడు మీ సమక్షంలో సభలో ఇక్కడ ప్రదర్శన జరిగింది. దీంట్లో ఆయన *** అని ఎంప్లాయిస్‌ని తిట్టినట్టుగా కనిపిస్తోంది.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

ఒక సాధారణ ఉద్యోగి మీద ఆయన అనుచితమైన భాషను వాడారు. అంటే ఉద్యోగుల మీద ఆయనకు ఎంత చులకన భావం ఉందో, మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడుగారికి ఉద్యోగుల పట్ల ఎంత చులకన భావన ఉందో, ఉద్యోగులకు ఎంత గౌరవం ఇస్తారన్నదానికి ఇదే సాక్ష్యం. అదేకాదు...

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ మళ్లీ వేయండి, *** అని ఎక్కడుందో చూపించండి, సినిమా హిట్ అయింది మళ్లీ వేయండి అని ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు అన్నారు)

బుచ్చయ్య చౌదరిగారూ మీరు ఆగండి సార్, నన్ను మాట్లాడనీయండి. మీది కూడా ముప్పై ఏండ్ల ఇండస్ట్రీ ఆగండి. సార్, ఒకటే చెబుతున్నాను. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ***

అని అన్నారా లేదా? వారి తనయుడు ఎమ్మెల్సీ లోకేశ్‌గారు *** అని తిట్టారా లేదా?

(ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ గేట్లు వేస్తే మరి ఏం చేయాలన్నారు)

అసలు ఆ గేటులోంచి ఆయన రావలసిన అవసరం ఏముంది? ఆయనకు ప్రత్యేకమైన గేటు ఉంది, ఆ గేటులోంచి ఎందుకు రాలేదు? ఒకవేళ వాళ్లే నియంత్రిస్తే ఉదయం గం.9.15కే సభలోకి ఎలా వచ్చారు? ఉదయం 9.15కల్లా సభలోకి వచ్చారు కదా. అంటే ఉద్దేశపూర్వకంగా కావాలనే రెచ్చగొట్టడానికి సాక్షాత్తు ప్రతిపక్షనాయకుడే ప్రయత్నం చేస్తున్నారనే విషయం అర్థమవుతోంది. అదేకాదు, ఒక సీనియర్ నాయకుడిగా కుమారుడికి నేర్పించేది అదేనా? దగ్గరుండి ఈ పద్ధతా నేర్పించేది? మార్షల్స్‌ని ఎలా కొట్టాలి, గేట్లు ఎలా తోయాలి, ఎవరిని ఎలా తిట్టాలి, ఆ భాషా అధ్యక్షా నేర్పించేది? ఏమన్నా అంటే ఆ సభ్యుడి గురించి ఇక్కడ ఎందుకు మాట్లాడారని అంటారు. సభలో లేని సభ్యుల గురించి ఎన్నిసార్లు మాట్లాడారు? ఇప్పుడు కూడా రాజశేఖరరెడ్డి గారి గురించే మాట్లాడారు. అధ్యక్షా, నేను చెబుతున్నాను. నేరుగా ఆయన క్షమాపణ చెప్పాలి. ఎందుకంటే *** అని ఉద్యోగులను తిట్టారు. ఉద్యోగుల మనోభావాల్ని ఇవాళ ఆయన దెబ్బతీశారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగుల మనోభావాల్ని దెబ్బతీసిన గౌరవ ప్రతిపక్ష నాయకుడు క్షమాపణ చెబితే ఆయనకు గౌరవం ఉంటుంది. ఈ భాష చాలా తప్పు. ఎవరో మాలాంటి

*** Expunged as ordered by the Chair

జూనియర్ సభ్యులు వాడితే పర్వాలేదు. 40సంవత్సరాల నుంచి ఆయన శాసనసభ్యుడిగా ఉన్నారు, వివిధ హోదాల్లో పనిచేశారు, మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేశారు.

అధ్యక్షా, మరొకవిషయం కూడా అడుగుతున్నాను. గత శాసనసభలో ఏమి జరిగిందని గౌరవ సభ్యులు బుచ్చయ్య చౌదరిగారు అడుగుతున్నారు. నోరు ఎత్తితే సస్పెన్షన్లు చేసి బయటికి తోసేశారు. నిన్న గౌరవ శాసనసభ్యురాలు రోజాగారు, సభ్యులు చెవిరెడ్డి భాస్కరరెడ్డిగార్లకు ఎంత అవమానం జరిగిందనేది వాళ్లు కూడా చెప్పారు. ఈనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మైకు ఇవ్వకుండా ఎన్ని రకాల అవమానాలపాలు చేశారో ఆరోజు మొత్తం రాష్ట్రమంతా చూసింది కాబట్టే ఈ తీర్పు వచ్చింది.

(ప్రతిపక్ష సభ్యులు డా. రామానాయుడు కొన్ని పేపర్ కటింగ్స్‌ను గౌరవ సభాపతికి చూపించారు)

నేను నేరుగా మీద్వారా చంద్రబాబునాయుడుగారికి చెబుతున్నాను, సభా గౌరవాన్ని గాని, సభ్యుల గౌరవాన్ని గానీ నిలబెట్టేవిధంగా *** అని ఏ ఉద్యోగులను తిట్టారో అది రాష్ట్రంలో ఉన్న మొత్తం ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీస్తుంది. ఉద్యోగులను చాలా చులకనగా ఈ ప్రతిపక్షనాయకుడు మాట్లాడినా వారి ఆవేదన బయటకు చెప్పుకోలేరు. ఎందుకంటే వారు చిన్న చిన్న ఉద్యోగులు. కాబట్టి నేను చెబుతున్నాను కచ్చితంగా ఆయన క్షమాపణ చెప్పాలి. క్షమాపణ చెప్పడమనేది ఆయనకు గౌరవాన్ని పెంచుతుందనే విషయం అర్థం చేసుకోవాలి. అధ్యక్షా, ఎక్కడపడితే అక్కడ ఏదిపడితే అది మాట్లాడితే ఇక కుదరదు అనేది వాళ్లు అర్థం చేసుకోవాలి. ఈ శాసనసభ ఆవరణలో నియమావళి ఉంది. అంతకుముందు వారి స్పీకర్లే ఇచ్చిన డైరెక్షన్స్ ఉన్నాయి. వాటిని అమలుచేసే విధంగా, ఆయన కూడా చాలా శిక్షణాతరగతులు నిర్వహిస్తారు. కాబట్టి ఉన్న కొద్దిమంది శాసనసభ్యులకు శిక్షణ ఇస్తే మంచిదని సలహా ఇస్తున్నాను.

అధ్యక్షా, దయచేసి చంద్రబాబునాయుడుగారు క్షమాపణ చెప్పేవిధంగా మీరు ఆదేశాలు ఇవ్వాలి. సభా సంప్రదాయాలు గౌరవించాలి. చర్యలు తీసుకోండి. ఈ శాసనసభ ఆవరణలో రెండు సభలున్నాయి. లోకేశ్‌గారిగురించి ఇక్కడ ఎందుకు మాట్లాడుతున్నారని అంటున్నారు. ఇక్కడ మాట్లాడటం సరదా కాదు. ఇప్పుడు వేసిన సినిమాలో ఆయన కూడా ఉన్నారు. ఒక మార్షల్‌ను *** పట్టుకుని *** మీద చేయి వేసి తోస్తున్నారు. ముందు ఆయన *** అని తిట్టాడు, తర్వాత ఈయన వచ్చి *** అని తిడుతున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ మీరే ఎక్కువసార్లు అంటున్నారన్నారు)

*** Expunged as ordered by the Chair

అధ్యక్షా, దయచేసి అభ్యర్థిస్తున్నాను, మా రెస్క్యూకు రండి. సభాసంప్రదాయాలు, సభ గౌరవాన్ని కాపాడలేకపోతే ప్రమాదంలో పడతాము. ఆయన్ని చూసి మిగతా వాళ్లందరూ ఇలాగే ప్రవర్తించాలనుకుంటే కష్టం. దయచేసి మీరు స్పష్టమైన డైరెక్షన్స్ ఇవ్వాలి. ఆయన క్షమాపణ చెప్పేవిధంగా మీరు ఆదేశాలివ్వాలని కోరుతున్నాను.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH) (పెడన): అధ్యక్షా, 24 గంటలూ మనల్ని కంటిపాపలాగా చూసుకునే వ్యక్తులు. మన మనుగడకోసం అహర్నిశలూ శ్రమించే వ్యవస్థ పోలీసు వ్యవస్థ, మార్షల్స్. ఈరోజు నిజంగా ఆ వీడియోలను చూస్తుంటే ఒక మానసిక రోగులు ఏవిధంగా ప్రవర్తిసారో, అసలు ఏమి జరిగిపోతుందని చెప్పి...

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (ఆవేశంతో) మాట్లాడుతూ మీకే మెంటల్, మీరు మెంటల్ హాస్పిటల్‌కు వెళ్లండి, మీరు సిగ్గుపడాలన్నారు)

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య పరస్పరం వాగ్వాదం)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH) : 40సంవత్సరాల అనుభవం ఉంది, 40సంవత్సరాల ఇండస్ట్రీ ఉంది, 70 సంవత్సరాల వయస్సు ఉంది, ఎవరైనా మాలాంటి వాళ్లు ఏదైనా తప్పు చేస్తే ఇది తప్పు అని చెప్పవలసిన పరిస్థితిలో ఉన్న నారా చంద్రబాబునాయుడుగారు మార్షల్స్‌ని *** అని నెట్టేవిధంగా, గుద్దేవిధంగా వాళ్ల తనయుడు లోకేశ్‌బాబు మార్షల్స్‌ను దుర్భాషలాడుతూ గొంతుపట్టుకోవడం జరిగింది. వాళ్లేమైనా టెర్రరిస్టులా? లేకపోతే పాకిస్తాన్‌లో పుట్టి ఇక్కడికేమైనా వచ్చారా? ఇదేమైనా పాకిస్తానా? వాళ్లు మన అన్నదమ్ములు, మన భారతీయులు, మనవాళ్లు. మన భద్రత కోసం మనల్ని కాపాడడం కోసం ఉండే వ్యక్తులు. ఈరోజున మీచుట్టూ మీ భద్రత కోసం ఎవరుంటారు? బ్లాక్ కమాండోస్ ఉంటారు. వాళ్లు లేకపోతే మీరు ఎక్కడికైనా వెళ్లగలరా? వెళ్లలేరు. కానీ ఈరోజున అటువంటి మార్షల్స్‌ను గొంతుపట్టుకుని పీక పిసికే విధంగా మీరు ప్రవర్తిస్తే మీ అబ్బాయికి మీరు సమాధానం చెప్పుకోవద్దండి. వారించొద్దండీ, మందలించొద్దాండీ. అంటే ఒక తండ్రిగా మీరు మీ కొడుకుని ప్రోత్సహిస్తారా అండి. అసలు ఎక్కడికి వెళ్లిపోతున్నామండి. అధ్యక్షా, ఈరోజు వాళ్లు ప్రవర్తించిన ఆ వీడియోలను రాష్ట్ర ప్రజలందరూ చూస్తూ అసలు ఇటువంటి వ్యక్తినా 14సంవత్సరాల పాటు మనం ముఖ్యమంత్రిగా చేశామని చెప్పి ముక్కున వేలేసుకునే పరిస్థితి. దయచేసి మిమ్మల్ని అడుగుతున్నాను. మార్షల్స్ మన అన్నదమ్ములు. వాళ్లు మన కుటుంబసభ్యులు. వాళ్లు మన భారతీయులు. మార్షల్ వ్యవస్థ అంటే పోలీసు అధికారుల్ని దుర్భాషలాడి గొంతుపట్టుకుని *** అని చెప్పి సంభోదించిన ఇటువంటి ప్రతిపక్షనేతని మీరు స్వయంగా చూశారు. రాష్ట్రంలో ఉన్న 5కోట్ల మంది

*** Expunged as ordered by the Chair

తెలుగు ప్రజలు చూశారు. వారు *** అన్నారు, మీ *** చూస్తామన్నారు. గొంతు పట్టుకుని ***, కొట్టారు, గుద్దారు. ఇంతకన్నా ఏమి కావాలి? తప్పనిసరిగా ఈ వేదిక ద్వారా మీరు తగు న్యాయం చేయాల్సిందే, తప్పనిసరిగా ఈ నిండు సభలో నారా చంద్రబాబునాయుడుగారు మార్షల్స్ మీద ప్రవర్తించిన విధానానికి క్షమాపణ చెప్పాలి. నిన్న చూశాం, మొన్న చూశాం. మీ విజ్ఞతకే వదిలేస్తున్నానని అంటారు. ఆయనకు విజ్ఞత ఉంటే కదా. విజ్ఞత లేనివాళ్లకు విజ్ఞత ఎక్కడినుంచి వస్తుంది? మీరు ఇట్లా వదిలేయడం కరెక్టు కాదు. నూటికి నూరుపాళ్లు దీనిమీద మీరు చర్యలు తీసుకోవలసిందే. నారా చంద్రబాబునాయుడుగారు ఈ నిండు సభలో క్షమాపణ చెప్పవలసిందే. మా డిమాండ్‌ను మీరు అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

ఉ.10.30

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU)(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, ఈ శాసనసభ సమావేశాలు ప్రారంభమైన దగ్గరి నుంచి చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతున్న మాటలు, ఆయన ప్రవర్తన ఎవరికీ అర్థం కాని పరిస్థితి ఉంది. నిన్న *** అని మాట్లాడారు, ఈరోజు *** అని మాట్లాడతారు, ఇంకో రోజు స్పీకర్ గారి గురించి మర్యాద ఉండదని మాట్లాడుతారు, ఇంకో రోజు సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి గారిపై కాలుదువ్వుతారు. ఆయన ప్రవర్తన ఎవరికీ అర్థం కావడం లేదు. శాసనసభ హుందాతనాన్ని కాపాడవలసిన బాధ్యత ఈ శాసనసభపై ఉంది. దీనిపై ఒక కీలకమైన నిర్ణయం తీసుకోవాలి.

గేట్లు తోసేవిధానం గానీ, మార్షల్స్‌పై దాడి చేసిన ప్రయత్నాలు గానీ చూస్తే ఈ ప్రాంతం చుట్టుప్రక్కల ఉన్న రౌడీషీటర్లు కూడా వారితోపాటు (ప్రతిపక్ష నాయకుడు) కలిసి వచ్చినట్లు కనబడుతోంది. ఆ సంఘటనపై పూర్తి విచారణ చేయాలి. దానిపై క్రిమినల్ కేసును కూడా నమోదుచేయాలి. శాసనసభలో ఒక రూలింగ్ ఇచ్చి భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు, చర్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి): అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటనంతా ముఖ్యమంత్రి గారి సమక్షంలో కానీ, మంత్రులు కానీ, వీడియో అంతా క్లోజ్‌గా చూసి శాసనసభకు వచ్చారు.

(*** ను తెలుగులో ఏమంటారో ప్రతిపక్షం వాళ్లను చెప్పమనండి అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) అన్నారు)

ముందుగా నానీ గారు మాట్లాడారు. నేను అనుకున్నాను..

*** Expunged as ordered by the Chair

(ఏ నాని అయ్యా.. క్లియర్‌గా చెప్పు, సభలో ముగ్గురు నానీలు ఉన్నాం అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) గారు అన్నారు)

నిన్న జరిగిన సంఘటనను చూసిన తరవాత, నిన్న ప్రతిపక్ష నాయకుడిపైన, ప్రతిపక్ష శాసన సభ్యులు, శాసన పరిషత్ సభ్యులపై చాలా తప్పు జరిగింది, క్షమించమని అడుగుతారని నేను ఊహించాను.

(అబ్బా... అని కొంతమంది అధికారపక్ష సభ్యులు అన్నారు)

అధ్యక్షా, మీరు మైక్‌ను ఎవరికైనా ఇవ్వండీ, ఎంతసేపైనా మాట్లాడనివ్వండి. మైక్ మాకు ఇచ్చినపుడు మమ్మల్ని మాట్లాడనీయండి. నాలుగైదు పాయింట్స్ నేను ప్రభుత్వం దృష్టిలో పెడుతున్నాను. ఇందులో తప్పు ఉంటే మీరే డిసైడ్ చేయండి. ముందుగా తమకు ఒక సూచన చేస్తున్నాను అధ్యక్షా. శాసనసభలో సినిమా ట్రైలర్ వేశారు, సూపర్ డూపర్ హిట్ అయింది. ఈ సినిమా రాష్ట్రమంతా ప్రచారం చేయమని చేతులెత్తి కోరుతున్నాను.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

అనని మాట వీడియో ఉంది దానిని ఎవరూ ఏమీ చేయలేరు. నిన్న ముఖ్యమంత్రి గారిని ఏదో అన్నామని.. *** అని ఎవరికీ వినిపించలేదు.

(చేసిన తప్పులను వారు సమర్థించుకుంటున్నారు అని సభ్యులు కంబాల జోగులు గారు అన్నారు)

కానీ కోరస్‌లాగా అందరు శాసనసభ్యులు ***, *** , *** , *** అని చెబుతున్నారు సభలో వీడియో వేశారు. ఈ రోజు మా సభ్యులు లేచి *** ఉన్నారంటే, అది ఎవరికీ వినిపించలేదు వెంటనే మొత్తం మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి*** ఉన్నారు..*** ఉన్నారు.. అని అంటున్నారు.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ఈరోజు ముఖ్యమంత్రి గారు.. మేము అనని మాట.. నిన్న చూపించిన వీడియో... మేము ఏమి తప్పుమాట్లాడాం..

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): నిన్న చెప్పిన మాటను మళ్లీ రికార్డుల్లోకి తీసుకొస్తున్నారు. వాటినన్నింటినీ రికార్డుల్లోనుంచి తొలగించండి అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారిని పట్టుకొని నోటికి ఏంవస్తే అది చాలా అనుచితమైన భాషను మాట్లాడుతున్నారు. వాటని రికార్డుల్లోనుంచి తొలగించమని కోరుతున్నాను.

*** Expunged as ordered by the Chair

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సభ్యులు అచ్చెన్నాయుడు గారు ఏదైతే అన్‌పార్లమెంటరీ భాషను మాట్లాడారో వాటిని రికార్డులో నుంచి తొలగించండి.

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్) (SRI MUTTAMSETTI SRINIVASA RAO (AVANTHI SRINIVAS): అధ్యక్షా, రెండు రోజుల నుంచి ఈ డ్రామా చూస్తున్నాం. జగన్మోహన్ రెడ్డి గారికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని, మా నాయకుడు ప్రవేశపెట్టిన స్కీమ్స్ అన్నీ ఎక్కడ ప్రజల్లోకి వెళతాయోనని చూడలేకపోతున్నారు.

(గౌరవ ఉప సభాపతి గారు అధ్యక్ష స్థానాన్ని వహించారు)

నిన్న ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం గురించి చాలా చక్కగా ప్రజల్లోకి వెళ్లింది. చర్చ అయింది, వాళ్లు (ప్రతిపక్షం) 'యూ' టర్న్ తీసుకున్నారు. ఈరోజు కొన్ని మంచి బిల్స్ ఉన్నాయి. ఈయన (సభా నాయకుడు) వచ్చిన దగ్గర నుంచి రోజూ ఏదో ఒక మంచి పని చేసి ప్రజల్లో మంచి పేరు సంపాదించుకుంటున్నాడు, అది ఎట్టి పరిస్థితుల్లో ప్రజల్లోకి వెళ్లకూడదు, ఏదోవిధంగా గలాటా సృష్టించాలి, రచ్చ చేయాలి అని అనుకుంటున్నారు.

శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు ఏమంటున్నారంటే *** అనే పదం అన్‌పార్లమెంటరీ పదం కాదు అని స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. ఆ పదం అన్‌పార్లమెంటరీ కాకపోతే, మాకు కూడా చాలా పదాలు ఉన్నాయి, ప్రభుత్వం మీది (ప్రతిపక్షం) నడుస్తుందా, మాది నడుస్తుందా, అర్థం కావడం లేదు. మీరు బెదిరిస్తే మేం బెదిరిపోతామా?

ఏం అంటున్నారంటే, రాజశేఖర్ రెడ్డి గారిని చంపేశారు, నువ్వు ఎంతా అని అంటున్నారు, అంటే రాజశేఖర్ రెడ్డి గారిని వీళ్లే చంపేశారా? ఈయన (ప్రతిపక్ష నాయకుడు) ఏది చెబితే ప్రజలు అది నమ్ముతారని అనుకుంటున్నారు. 30, 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అని అంటారు, శాసనసభలో ఎలా ఉండాలి, బయట ఎలా ఉండాలి అనేది ఆయనకు తెలియదు. ఆయనతోపాటు ఉన్న బుచ్చయ్య చౌదరి గారికి, ఎమ్మెల్యేలకూ తెలియదు. ఏమండీ.. రోజూ ఇదేనా. ప్రజల ధనంతో వీళ్లు ఇష్టంవచ్చినట్లు పబ్లిసిటీ చేసుకుంటారా?

రోజూ శాసనసభకు రావడం, పనికిమాలిన విషయాలు తీసుకుంటూ, వారు వాడే అన్‌పార్లమెంటరీ భాష కాదండీ! ఆయన వాడే భాషేంటి, ఆయన 40 ఏళ్లు ఇండస్ట్రీ అంటారు, మాకు ఇంగ్లీష్ రాదండి, ఆయన్ను తెలుగులో చెప్పమనండి. ఆయన నిష్ణాతులు, ఏమైనా అంటే హైటెక్ సిటీ నేనే కట్టాను, ఐటీని నేనే తెచ్చాను, బిల్‌గేట్స్‌ను నేనే తెచ్చానంటారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది)

మనకు భద్రతను కల్పించే మార్షల్స్‌కు తక్షణమే క్షమాపణ చెప్పాలి. ఉద్యోగస్తులంటే ఆయనకు గిట్టదు. కాబట్టి తక్షణమే ఆయన క్షమాపణ చెప్పాలి.

(అవంతి అన్నా మార్కులు బాగా పడ్డాయి అని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

ఉ.10.40

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఇంత జరిగిన తరవాత కూడా కొద్దిగా పశ్చాత్తాపంతో పొరపాటు జరిగిందని చెప్పకపోగా మళ్లీ ఎదురుదాడి, ఎదురు మాటలు, పైగా *** అన్నారా లేదా *** అన్నారా లేదా ఇన్ని మాటలు... దయచేసి ఇంకొక్కసారి ప్లే చేద్దాం. గౌరవ సభ్యులు అచ్చెన్నాయుడు గారు మేము అనలేదని అంటున్నారు. దయచేసి సభ్యులందరూ నిశబ్దంగా వినండి. తరవాత సభ ఏం నిర్ణయం తీసుకోవాలనే దానిపైన తీర్మానం మూవ్ చేస్తాం. (సభలో వీడియోను ప్రదర్శించారు)

వీడియోలో "శ్రీ నారా చంద్రబాబునాయుడు ఎందుకు అలా చూస్తున్నావు,*** ముఖ్యమంత్రి అయితే ఇలాగే ఉంటుంది. మీరు కూడా *** అవుతున్నారా". అని అన్నారు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): ప్రతిపక్ష నాయకుడు గారు గౌరవ ముఖ్యమంత్రి గారిని ***, ఇక్కడున్న ప్రభుత్వ అధికారులను పట్టుకొని "మీరు కూడా *** అవుతున్నారా" అని అన్నారు. అచ్చెన్నాయుడు గారు దీనికి సమాధానం చెప్పాలి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): (మైకు లేకుండా) నన్ను చెప్పమన్నారు కదా సర్. నేను క్లారిటీ ఇస్తాను సర్.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, *** , ***, *** , ***అనడం కరెక్టా? అసలు *** అనే పదం తెలుగు అనువాదంలో ఏమి వస్తుంది. ఇవన్నీ వాడే మాటలేనా? మనిషిని తోయడం, కాలర్ పట్టుకోవడం, గొంతు పట్టుకోవడం కరెక్టా? వీటన్నింటికి ప్రతిపక్షనాయకుడుగారు సమాధానం చెప్పాలి. ఇవి అనడం కరెక్టా? తను అన్న మాట నిజమా కాదా, కాలర్ పట్టుకున్నారా లేదా, అన్నది రుజువు అయిపోయింది. అది కరెక్టా కాదా అన్నది ఒకవేళ అది కరెక్టు అయితే ఆయన పశ్చాత్తాపం ఏవిధంగా తెలియజేస్తారో ఒకసారి చెప్పమనండి.

(ప్రతిపక్ష నాయకుడిని చెప్పమన్నారు, వారు సమాధానం చెప్పడానికి అవకాశమివ్వండి సర్ అని గౌరవ సభాపతిని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

*** Expunged as ordered by the Chair

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, నేను అర్థమయ్యేటట్లు చెప్తాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, సభ్యులందరం చాలా క్లియర్‌గా విన్నాం. ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడుగారు క్లారిటీ ఇవ్వాలి. దాని తరవాత నెక్స్ట్ వీడియో ప్రదర్శిస్తాం. వారు మేమనలేదని అంటున్నారు. దయచేసి వినమనండి దాని తరవాత మేము నిర్ణయిస్తాం. (సభలో వీడియోను ప్రదర్శించారు)

"*** ముఖ్యమంత్రి అయితే ఇలాగే ఉంటుంది. మీరు కూడా *** అవుతున్నారా". ఎవరిచ్చారు మీకు ఈ అథారిటీ? "*** " అని మాట్లాడారు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, తలుపు తియ్యి, నో.., ***, అసెంబ్లీకి పోకూడదా అనే చాలా క్లియర్‌గా ఉన్నాయి. ఆ తరవాత తోయడం, లోకేశ్ బాబుగారు అయితే *** అని అనడం, *** , ఇంకొక సభ్యులు వచ్చి *** పట్టుకోవడం, ఇంకొకరు ***. ఇంత క్లియర్‌గా కనిపిస్తుంటే, వినిపిస్తున్నా కూడా సమర్థించుకొని ఎదురుదాడి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా అన్యాయం, దుర్మార్గం. దీనికి ప్రతిపక్షనాయకుడుగారు క్లారిటీ ఇవ్వాలి. ఈ పదజాలం వాడటం కరెక్టా? అసలు *** అనే మాటను అనువాదం చేస్తే ఎంత దూరం పోతుంది.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, ఓడిపోయినప్పుడు frustration ఉంటుంది. దాన్ని ఎవ్వరూ కాదనరు. ఆయన 2050 వరకు తరతరాలుగా సిఎంగా ఉంటారని పబ్లిక్ మీటింగుల్లోను, పార్టీ మీటింగుల్లోను చెబుతుండేవారు. బహుశా ఆ ఓటమి frustration లో ఆయన మాట్లాడినట్లున్నారు. దయచేసి విత్‌డ్రా చేసుకొని క్షమాపణ చెబితే అయిపోతుంది. *** అన్న పదంకి తప్పు కాదని వారికి అనిపిస్తే దానిని తెలుగులో అనువాదం చేయించి వారికి ఇవ్వండి. ప్రభుత్వ అధికారులను ఇంత దారుణంగా కించపరిచారు. ఇది చాలా తప్పు సర్. *** అనే మాట వాడటమేమిటి. మనం గత ఐదు రోజుల నుంచి చూస్తున్నాం. వారు frustration లో చాలా దారుణంగా వ్యవహరిస్తున్నారు. వారు 2050 వరకు అధికారంలో ఉంటామనే కలలుకని అది జరగకపోవడం వల్ల frustration లో ఉన్నారు. దయచేసి వారు సంయమనంతో ఉండాలని తెలియజేస్తున్నాను.

శ్రీ పోలుబోయిన అనీల్‌కుమార్ (SRI POLUBOINA ANILKUMAR) : అధ్యక్షా, ఇదే సభలో మా వాడుకభాషలో ఎవరైనా దొంగతనం చేస్తే *** అని అంటారు. నేను గతంలో నేను ఒక పదం

*** Expunged as ordered by the Chair

అన్నాను. అధికారంలో ఉన్న టిడిపి సభ్యులు అప్పట్లో దానికి మొత్తం రచ్చ చేశారు. మాజీ ముఖ్య మంత్రివర్యులు లేచి, వీరికి ఇది తెలియదు, అది తెలియదు అని అన్నారు. మాకు పదాలు తెలియదు మార్చమని అడిగాను. నేను రెండు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికైయ్యాను. నేను వయసులో చిన్నవాడిని. మా వాడుక భాషలో మేము మాట్లాడినందుకు ఇదే శాసనసభలో రంకెలు వేశారు. ఈరోజు 40సంవత్సరాల అనుభవం ఉన్న ఒక వ్యక్తి, ఒక గౌరవ ప్రధమైన అధికారిని పట్టుకొని *** అని ఒక ఆయన, *** అని మరొకరు అన్నారు. మంచి స్థాయిలో ఉద్యోగం సంపాధించిన ఒక అధికారిని పట్టు కొని *** అని అనడం ఈ రాష్ట్రమంతా కూడా చూస్తోంది. వారు *** , *** , *** అని మాట్లాడుతారు, అది కరెక్ట్ అని అంటారు. వీళ్లు ఏం మాట్లాడినా, ఏమి చేసినా, మాది 40సంవత్సరాల ఇండస్ట్రీ అని అంటారు. దేనికి *** దానికి తప్ప వీరు...

(నువ్వు *** అని సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు అన్నారు)

ఈరోజు ఎవరు ***, ***రన్నది మొన్న తెలిపోయింది స్వామి. ఎందుకు మీరు గింజుకుంటారు. మీరు గింజుకునే దానికి ఏమి లేదు. మా మంత్రిగారు చెప్పినట్టు ముఖ్యమంత్రిగారికి క్షమాపణ చెప్పమ నండి. హుందాతనంగా ఉంటుంది. మూడు సార్లు ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. వారు పెద్ద వాళ్లు, మాకు నేర్పించాల్సిన వాళ్లు, ముఖ్యమంత్రిగారిని పట్టుకొని ఆ మాట అనకూడదు. కనుక సారీ చెబితే సరిపోతుంది.

శ్రీ కొటారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYYA CHOWDARY)(దెందులూరు): అధ్యక్షా, కొత్తగా శాసనసభకి ఎన్నుకోబడ్డాం. ఎన్నో ఆశయాలతో, మా నియోజకవర్గ సమస్యలు ఇక్కడ ప్రస్తావించాలని అసెంబ్లీకి వచ్చాం. ఇక్కడ 40ఏళ్ల అనుభవం ఉన్న వ్యకులు ఉన్నారు. ఆయనకి తోడుగా అచ్చెయ్య, బుచ్చయ్యగారు ఉన్నారు. వారందరి దగ్గర నుంచి చాలా నేర్చుకోవచ్చని అనుకున్నాం. కానీ ఈ శాసనసభకి వచ్చిన దగ్గర నుంచి కూడా మొదటి రోజు చక్కటి మహిళా బిల్లుపైన చర్చిస్తుంటే *** ఎలా చేయాలని నేర్పించారు. రెండవ రోజు *** **అ**నే డైలాగులను నేర్పించారు. ఈరోజు చూస్తుంటే ఇంకా బాధేస్తోంది. ***, ***,***, *** అని ఇంకా చెప్పలేని విధంగా ***అనే పదాలు నేర్పి ంచారు. ఎంతో మంచి ఉద్యోగం చేస్తూ ఒక ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్న మార్షల్స్‌ని ఈవిధంగా వారు మాట్లాడటం చాలా బాధాకరం. యువతరమంతా వారిని చూసి నేర్చుకోవాల్సిన అవసరముంది కాబట్టి తప్పు చేసినప్పుడు తప్పుని ఒప్పుకుంటే వారి దగ్గర నుంచి మేము నేర్చుకునేందుకు అవకాశముంటు ంది. అదేవిధంగా లోకేశ్ గారు బాగా తినొచ్చినట్టునారు, వారు గేటుని ఎత్తేసేందుకు ప్రయత్నించారు, ఎత్తేస్తున్నారు. ఆయన కూడా అదేవిధంగా మాట్లాడుతున్నారు. ఆయన కూడా తోసేస్తున్నారు. తప్ప

*** Expunged as ordered by the Chair

కుండా దీనిపై చర్యలు తీసుకోవాలని అలాగే ఆయన క్షమాపణలు చెప్పి ఈ యువకులందరికీ పాఠాలు నేర్పించాల్సిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పినిపె విశ్వరూపు **(SRI PINIPE VISWARUPU)**(అమలాపురం): నిన్నటి నుంచి మనం చూస్తున్నాం.

ఉ. 10.50

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ **(SRI BUGGANA RAJENDRANATH)**: అధ్యక్షా, ఇది చాలా బాధాకరమైన సంఘటన. ఇప్పటికైనా గౌరవ ప్రతిపక్షనాయకులు ఒక్కసారి రాష్ట్రాన్ని పరిగణలోకి తీసుకుని నిన్న ఏ పొరపాటుకు అయితే తాను కారకులు అయ్యారో దానికి పశ్చాత్తాపంతో మీ ద్వారా సభకు, అదేవిధంగా ఎవరైతే మనకు రక్షణ కల్పిస్తున్నారో వాళ్లపట్ల ప్రవర్తించిన తీరుకు మీ ద్వారా క్షమాపణ చెబితే బాగుంటుందని మేమందరం ఆశిస్తున్నాం.

(ఒక సంవత్సరం సస్పెండ్ చెయ్యండి అని అధికారపక్షసభ్యులు అన్నారు)

తను అంగీకరించి క్షమాపణ చెప్పి ఇక మీదట ఎప్పుడూ ఈవిధంగా జరగకుండా ఉండేటట్లు తను బాధ్యత తీసుకుంటే బాగుంటుందని భావిస్తున్నాం. లేని పక్షాన **the House is ready to move a resolution.**

(చంద్రబాబునాయుడు గారు లేచి క్షమాపణ చెప్పాలి అని అధికారపక్షసభ్యులు అన్నారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు **(SRI NARA CHANDRABABU NAIDU)**: ప్రతీరోజు ముఖ్యమంత్రిగారు మమ్మల్ని బండబూతులు తిట్టడం ఇదే సభలో *** ఉందా అని ఆయన మాట్లాడడం.

(కరెక్టే కదా అని అధికారపక్షసభ్యులు అన్నారు)

నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చాలా దారుణంగా, ఎంత నీచంగా అంటే నడిరోడ్డులో ***, *** అనే మాటలు మాట్లాడారు.. నేనెప్పుడు కూడా ఒక పద్ధతి ప్రకారం వెళతాను. ఒక మంత్రి అయితే *** కట్టాడా అనడం, *** అని కొంతమంది సభ్యులు మాట్లాడడం, ఇంకా కొంతమంది సభ్యులు ఎన్ని విధాల అవమానించాలో అన్ని విధాల అవమానించారు. ఈ సభలోకి వచ్చినప్పటి నుంచి అన్నీ చూస్తున్నాను. కనీసం మైకు ఇవ్వకపోతే, బయట నుండి ప్రజా సమస్యలపైన మేము ఒక ధర్నా చేసి ప్రజల దృష్టికి తీసుకురావాలని వస్తుంటే, గేటు దగ్గర ఒక జైలులాగా మేము లోపలికి వస్తుంటే రానివ్వకుండా వెనక్కి నెట్టడం. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిని అన్న కనీస గౌరవం లేకుండా

*** Expunged as ordered by the Chair

ప్రవర్తించడంతో అప్పుడు ఎందుకయ్యా ఈ విధంగా చేస్తున్నారు అని గట్టిగా చెప్పాను. అంతకుముందు రోజు కాగితాలు తీసుకువస్తుంటే సభలోకి తీసుకురానివ్వకపోతే ఒక ముఖ్యమంత్రిగా ఉండే మీరు.. మీకు ఎప్పుడైనా ఇవన్నీ జరిగాయా? మీకు ఎప్పుడూ జరగలేదు.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మీరు అపోజిషన్లో ఐదు సంవత్సరాలు ఉంటే ఆరోజు మేము అధికారంలో ఉన్నప్పుడు ఈ విధంగా అనుకుని ఉంటే మీరు ఏవిధంగా పనిచేసేవాళ్లు.

(అధికారసభ్యులచే అంతరాయం)

అసెంబ్లీలోకి ప్లకార్డులు తెచ్చారు. మేము ప్లకార్డులు తేవడం కరెక్టు. మీరు ప్లకార్డులు తేవడం తప్పు అని మంత్రిగారు అంటారు. ఇది ఎక్కడి న్యాయం? మార్షల్స్‌ని పెట్టుకుని కావాలని మమ్మల్ని అవమానం చేసి, మళ్లీ కావాలని సభలో పెట్టి నానామాటలు అనడం కరెక్టేనా? నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. మేము ఒక సభ్యత ప్రకారం ప్రవర్తిస్తున్నాం. సభ్యత లేకుండా మీ ఇష్ట ప్రకారం మీరు ప్రవర్తిస్తున్నారు. మమ్మల్ని అవమానించి మీరు ఆనందపడాలి అనుకుంటున్నారు కానీ అది జరగదు. ప్రజలు మాకు ఏదైతే అవకాశం ఇచ్చారో ప్రజల కోసం నిరంతరం పోరాడతాం. మీరు ఎన్ని విధాలుగా ఇబ్బంది పెట్టినా ముందుకు పోతాం తప్ప ఇంకొకటి కాదని మరొక్కసారి మీకు తెలియజేసుకుంటూ ఈరోజు నేను చెబుతున్నాను. ఒక పరిపాలన అంటే ఎట్లా ఉండాలంటే ప్రతిపక్షాన్ని కూడా గౌరవించే పరిపాలన ఉండాలి. ఒక *** పరిపాలనగా ఉండకూడదని చాలా స్పష్టంగా చెప్పాను.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

నేను ఆ మాటే అన్నాను. దాంట్లో తప్పు ఏమీ లేదు. అక్కడ **what nonsense** అన్నాను. ఎందుకు ఈ విధంగా చేస్తున్నారు అన్నాను. మీరు ఎందుకు ఈ విధంగా అడ్డం పడుతున్నారన్నాను. నాకు హక్కు లేదా అని అడిగాను. గట్టిగా అడిగాను తప్ప ఇంకొకటి కాదు. ఆ విషయమే మీ దృష్టికి తీసుకువస్తున్నా. మాటలలో కూడా మీరు చూశారు. **What nonsense** అని అన్నాను. ఎందుకు మమ్మల్ని ఇలా చేస్తున్నారని అన్నాను. **I am very clear.** ఇప్పుడే కాదు ఎప్పుడూ కూడా పరుష పదజాలం మాట్లాడడం నాకు చేతకాదు. నేరాలు చేయడం అంతకన్నా చేతకాదు.

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

అవన్నీ మీకు అలవాటు. నేను చాలా స్పష్టంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ఒక పద్ధతి ప్రకారం పనిచేయడం కోసం నా జీవితాంతం పనిచేశాను. ఇప్పుడు కూడా మళ్లీ చెబుతున్నాను. నేను గట్టిగా మాట్లాడిన మాట వాస్తవం. దానికి కారణం లోపలికి వస్తామంటే రానివ్వకుండా అడ్డుపడ్డారు.

*** Expunged as ordered by the Chair

లోపలికి రానివ్వకపోతే ఎవరికైనా బాధ ఉంటుంది. 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని అసెంబ్లీకి రానివ్వకుండా చేస్తున్నారే అన్న బాధ ఎవరికైనా ఉంటుంది. అందుకని గట్టిగా చెప్పాను తప్ప ఇంకొకటి కాదు అని చెప్పి మీ ద్వారా ఈ సభకు, రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చంద్రబాబునాయుడు గారూ మొత్తం వీడియోస్ అన్నీ మనం చూశాం. సభ అంతా చూశారు. మీరూ చూశారు. అన్‌పార్లమెంటరీ లాగ్వేంజ్ అండ్ డెరోగేటరీ రిమార్క్స్ అయితే అందులో కొన్ని కచ్చితంగా ఉన్నాయి. One cannot bulldoze, దాన్ని ఎవరు కాదని అనరు.

(Is it inside the House or outside? అని ప్రతిపక్షసభ్యులు శ్రీగోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు)

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

Please let me complete. నేను అంటున్నటువంటిది. అది చూసిన తరవాత వారు నేను అనలేదు అన్నారు. Evidential గా ప్రూఫ్ అది. రెండవది ఇంకొక పదం నేను అనలేదు అన్నారు. అది కూడా మనం చూశాం. కాబట్టి సభ్యులందరూ వాళ్ల తాలూకు ఆవేదనని వెలిబుచ్చారు. ఇది పార్లమెంటరీ వ్యవస్థకు..... సీనియర్ లీడర్‌గా, మూడు సార్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనాయకుడిగా మీకు ఉన్న అనుభవంతో ఎవరికైనా సరే ఎమోషన్స్ వస్తాయి. ఎమోషన్‌లో మనం ఒకొక్కసారి slippery గా మాట్లాడతాం. వీడియోలు చూసిన తరవాత, సభ్యుల మనోభావాలను తెలుసుకున్న తరవాత, మనలాంటి స్థానాలలో ఉన్నటువంటి వాళ్లం ముఖ్యమంత్రిగారి స్థానంలో, మీ స్థానంలో, నా స్థానంలో ఉన్న వాళ్లు ఎంతో హుందాగా ఎమోషన్లో నేను అన్నాను, I am sorry for it అని ఒక మాట చెబితే బాగుంటుంది. అలా కాదు అని మీరు అనుకుంటే సభ ఇచ్చిన అభిప్రాయాలని మీరు కచ్చితంగా గౌరవించాల్సి ఉంటుంది. కాబట్టి దయచేసి ఒకసారి పశ్చాత్తాపాన్ని వెలిబుచ్చితే మంచిది. జరిగిందేదో జరిగిపోయింది అని. నిన్న సభకు వచ్చినపుడు శాసనసభ్యులు, శాసనపరిషత్ సభ్యులు అందరూ ఉన్నారు. వాళ్లని ఈజీగా వీడియోని బట్టి గుర్తిస్తాం. నేను పోలీసులకు, అలాగే ఎస్పీ గారికి, డీజీ గారికీ ఇక్కడ నుంచి కచ్చితంగా instructions ఇస్తున్నాను. Outers who have participated in that rally, అలాగే మార్షల్స్ కూడా ఎవరైతే outers ఉన్నారో వాళ్లని enlist చేయండి. సభ మీదకు వచ్చిన వాళ్లమీద క్రిమినల్ కేసులు ఫైల్ చెయ్యాలని చెప్పి ఈ సభ నుంచి డైరక్షన్ ఇస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఇది కొద్దిగా సెన్సిటివ్ ఇష్యూ. మీరు తీసుకున్న నిర్ణయాన్ని బట్టి నన్ను మీరు ఎంబరాసింగ్ సిట్యుయేషన్ నుంచి కూడా తప్పించాలి.

(ప్రతిపక్షసభ్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారిచే అంతరాయం)

సత్యప్రసాద్‌గారు నాకు ఎవరిమీద ఎటువంటి దురభిప్రాయంలేదు. ఇక్కడ జరిగినటువంటి దానిమీద నేను చెబుతున్నాను.

(మేము అడిగిన విషయానికి కూడా చెప్పాలి సార్ అని ప్రతిపక్షసభ్యులు డా. నిమ్మల రామానాయుడు అన్నారు)

రామానాయుడు గారు don't try to come across the voice of the Speaker. Please sit down.

(అధికార,ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

I will come to you. I will give you the opportunity. Please sit down.

(అధికార,ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

రామానాయుడు గారూ దయచేసి మీరు వినాలి.

(మాకు జరిగిన అవమానం గురించి వినడంలేదు అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

రామానాయుడు గారు కూర్చోవాలి.

(మేము కూడా సభ్యులమే కదా సార్ అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మీరూ సభ్యులే. వాళ్లూ సభ్యులే. అందరూ సభ్యులే.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

వింటారా. మీరు ఆగండి.

(వాళ్లు చెప్పిన దానిపై రూలింగ్ ఇస్తున్నారు అని ప్రతిపక్షసభ్యులు డా. నిమ్మల రామానాయుడు అన్నారు)

చెప్పిన దానిమీద కాదు. జరిగిన దానిమీద రూలింగ్ ఇస్తున్నాను.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ఉ.11.00

నేను చూశాను, మీరు చూడలేదా? నిన్న అక్కడ జరిగినది చూడండి.

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి నుంచి అంతరాయం)

బుచ్చయ్య చౌదరిగారూ, మీరు చెప్పింది సరైనది. మనమందరం శాసనసభ్యులుగా, ప్రజాప్రతినిధులుగా ఇక్కడకు వచ్చిన తరవాత ఎలా ప్రవర్తిస్తున్నామన్నది కచ్చితంగా ప్రజలు గమనిస్తుంటారు. ఏదో ఒక సమయంలో ప్రజలు తీర్పు ఇస్తారు. మన ఇద్దరిదీ ఒకే అభిప్రాయం. మొత్తం జరిగిన ఎపిసోడ్ గౌరవప్రదంగా ముగియాలన్నదే నా ఆలోచన.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మీరు వినండి. ఒక పనిచేస్తారా? నేను ఏమి జడ్జిమెంట్ ఇవ్వాలో రాసి ఇవ్వండి. నేను మాట్లాడతాను. మీరేమి మాట్లాడుతున్నారు? **Let me complete my statement**. నాకు ఎవరి మీదా రిజర్వేషన్లు, ద్వేషం లేదని మీరు గుర్తుపెట్టుకోవాలి. జరిగిన సంఘటను బేస్ చేసుకొని వాస్తవాల మీద నేను యాక్ట్ చేస్తాను. మార్షల్స్‌ను కూడా వారి రిపోర్టును ఇవ్వమన్నాను.

(శ్రీ టి.జె.ఆర్.సుధాకర్ బాబు నుంచి అంతరాయం)

సుధాకర్ బాబు గారూ, నన్ను డిస్టర్బ్ చేయవద్దు. వాచ్ అండ్ వార్డ్ సిబ్బంది గానీ, మార్షల్స్ గానీ, పోలీసులు గానీ మనల్ని రక్షించడానికి ఇక్కడికి వచ్చారు. సభకు, అరాచకశక్తుల ద్వారా మనకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదు. మన హక్కులకు, రక్షణకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడడంకోసం వారందరూ ఇక్కడ పనిచేస్తున్నారు. దీనిని ఇంతటితో గౌరవప్రదంగా ముగించాలంటే ఈ సభ తీసుకున్న నిర్ణయానికి చంద్రబాబు నాయుడుగారు కట్టుబడి వారు విచారాన్ని వ్యక్తం చేస్తే సంతోషం. లేదంటే సభ తీసుకున్న నిర్ణయానికి నేను బద్ధుడిని.

(ప్రధానప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

నాయుడుగారూ, కూర్చోవాలి. **When I am giving opportunity to the Leader of Opposition, there should not be running commentary**. మీరు మాట్లాడండి.

(మాకన్నా మీరే ఎక్కువ మాట్లాడుతున్నారు సార్ అని శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

అవును. మీరు కూడా కొద్దిగా హద్దుల్లో ఉండాలి. ఈరోజు ఈ స్థానంలో నేను ఉన్నాను, నిన్న ఒకరున్నారు, రేపు మరొకరు వస్తారు. గౌరవసభ్యుడిగా వ్యవహరించడం, సభాధ్యక్ష స్థానాన్ని గౌరవించడం నేర్చుకో. మీరైనా చెప్పండి సార్. నాకు చాలా తెలుసు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, నాకు జరిగిన అవమానానికి ఎవరు విచారం వ్యక్తం చేస్తారు? బయట జరిగిన సంఘటనకు నన్ను విచారం వ్యక్తం చేయమంటున్నారు. నాకు అవమానం జరిగిందో, లేదో కూడా చెప్పండి. దానికి కూడా ఎవరు విచారం వ్యక్తం చేస్తారో చేయండి. సభ ఎపుడూ ఒకవైపే ఉండదు. జరిగిన విషయాలకు ఎవరో ఒకరు బాధ్యులవుతారు. నన్ను మూడుసార్లు ముఖ్యమంత్రి అయ్యావని మీరు అన్నారు. అవును నేను

సమైక్యాంధ్రప్రదేశ్‌లో చాలాకాలం ముఖ్యమంత్రిగా పనిచేశాను. అదేవిధంగా ఎక్కువ కాలం ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా చేశాను. రాష్ట్ర విభజన తరవాత నేను మొట్టమొదటి ముఖ్యమంత్రిని. నేను నిన్న సభకు వచ్చినపుడు నన్ను అటకాయించి ఈవిధంగా అవమానించినపుడు నేను కూడా మనిషినే, నాకు కూడా బాధ ఉంటుంది కాబట్టి దానికి ఎవరు విచారం వ్యక్తం చేస్తారు? దానికి ఎవరు బాధ్యత వహిస్తారో ముందు చెప్పండి. మీరు ముందు దానికి సమాధానం చెప్పించండి, విచారం వ్యక్తం చేయండి. తరవాత నేను కూడా తప్పకుండా విచారం వ్యక్తం చేస్తాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, వారిలో ఇప్పటికి కూడా ఎటువంటి రిమోర్స్ లేదు. వారు ప్రొసెషన్‌లో వస్తే గేట్లు తెరిచి ఆహ్వానించాలా? వారి కోరిక ఏమిటో నాకు అర్థం కావడంలేదు. గుంపుగా 100 మంది, 150 మంది గుంపుగా వస్తే.............

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అసెంబ్లీకే వచ్చారు. ఆయన ఇంటికి వస్తే సమర్థుడైతే ఏమి చేయాలనుకుంటే అది చేసుకుంటారు. అది మనకు అనవసరం.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్(SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, 100 మంది, 150 మంది గుంపుగా వస్తే ఆహ్వానిస్తారా, గేట్లు వేస్తారా? రెండోది, కారాగారం మాదిరి అంటున్నారు. ఆ గేట్లు పెట్టినది ఎవరు? ఈ బిల్డింగ్, గేట్లు కట్టించింది, ఆ డిజైన్లు కూడా ఆయనవే కదా! అవే కారాగారం మాదిరిగా ఉన్నాయి, మరేమి చేయాలి? సభకు ప్లకార్డులు తేకూడదని అపుడు, ఇపుడూ రూల్స్ ఉన్నాయి. అప్పుడపుడు తెస్తుంటారు, కంట్రోల్ చేస్తుంటారు, సామాన్యంగా జరిగే పని అది. రూల్స్ ఎపుడూ ఉన్నాయి. గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి. సభ్యులు ప్లకార్డులు తెస్తుంటారు, తెచ్చిన సభ్యులను కంట్రోల్ చేయడం మార్షల్స్ బాధ్యత. ఇది కంటిన్యువస్ ప్రొసెస్. ఈరోజు కూడా వారిదగ్గర ప్లకార్డులున్నాయి, అవి ఎక్కడనుంచి వచ్చాయి? ట్రాఫిక్ కంట్రోల్ చేయడం ట్రాఫిక్ కానిస్టేబుళ్ల విధి. దానిని తప్పు అంటే ఎలా? గౌరవసభ్యులు రామానాయుడుగారు ఇప్పటికీ చూపిస్తున్నారు. అవి ఎక్కడనుంచి వచ్చాయి? వారు హ్యుమిలియేట్ చేస్తున్నారని అంటున్నారు. ఎవరు హ్యుమిలియేట్ చేస్తున్నారు? వారు చెప్పిన అంశాలలో మూడవ వంతు అంశాలు బిల్లుల రూపంలోనో, లఘుచర్చ రూపంలోనో, స్వల్పవ్యవధి ప్రశ్న రూపంలోనో తప్పకుండా తెస్తున్నాం. దానిని హుమిలియేషన్ అంటారా? సభలో సంఖ్యాబలాన్ని బట్టి మాట్లాడడానికి అవకాశం వస్తుంది. ఏదైనా చర్చలో పాలకపక్షం సంఖ్యనుబట్టి, ప్రతిపక్ష సభ్యుల సంఖ్యను బట్టి తమరు సమయం కేటాయిస్తారు. వారికి సమయం రాలేదంటే ఎవరు ఏమి చేయాలి? వారెందుకు హుమిలియేషన్ అనుకుంటున్నారో నాకు అర్థం కావడంలేదు. పౌరుషం గురించి మాట్లాడారు. ఇంతకు ముందు వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను చండశాసనుడిని, నేను తలచుకున్నానంటే అది చేస్తా, పాతేస్తా, తాట తీసేస్తా, గుండెల్లో నిద్రపోతా, అంతుచూస్తా అని అన్నారు. అవన్నీ పౌరుషమే కదా! ఇంతకు ముందు అధికారుల గుండెల్లో నిద్రపోతా

అంటే రోశయ్య గారు అసలు ఇంట్లో పడుకోవడం లేదేమో, ఎపుడూ అధికారుల గుండెల్లో నిద్రపోతున్నారని అన్నారు. వాస్తవానికి ఒకసారి జరిగింది.

Sir, I beg to move:

The House resolves to authorize the Hon'ble Speaker to take all necessary steps and action deemed fit against all the Members of A.P. Assembly and all other persons involved in the incident taken place yesterday in the premises of AP Legislature in order to protect the safety of the staff, Members and Honour and dignity of the Legislature.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆవరణలో నిన్న జరిగిన సంఘటనలో ప్రమేయమున్న శాసనసభ సభ్యులు మరియు ఇతరులందరిపైన సముచితమైన చర్యలు తీసుకొని సభ్యుల గౌరవాన్ని మరియు సిబ్బంది భద్రతను పరిరక్షించే అధికారాన్ని సభాపతికి సంక్రమింపజేస్తూ ఈ సభ తీర్మానిస్తుంది. **We all authorise you to take necessary action and steps to protect this House.**

శ్రీ జక్కంపూడి రాజా(**SRI JAKKAMPUDI RAJA**)(రాజానగరం): అధ్యక్షా, ధన్యవాదాలు. ఒక ఘోర రాక్షసుడు పరమశివుని దర్శనం కోసం తపస్సు చేస్తుంటాడు. పరమశివుడు దర్శనమిచ్చి నీకేమి వరం కావాలో కోరుకోమంటాడు. నేను తపస్సు చేస్తున్నాను గానీ మీరు వచ్చేస్తారని ఎక్స్‌పెక్ట్ చేయలేదు, నాకొక అయిదు నిమిషాలు సమయమిస్తే మిమ్మల్ని ఏమి వరం అడగాలో ఆలోచించుకుంటాను అని చెప్పాడు. అపుడు పరమశివుడు సమయం ఉంది కదా అని వేచి ఉండగా కొంతమంది దేవతలు వచ్చి అతను ఘోరమైన రాక్షసుడు, అతనికి ఎటువంటి వరం ఇవ్వవద్దని, ఇస్తే మేమందరం ఇబ్బంది పడతామని, లోకమంతా ఇబ్బంది పడుతుందని చెబుతారు. పరమశివుడు ఆలోచించుకుంటూ ఉండగా ఆ రాక్షసుడు రాగానే పరమశివుడు ముందుగా సముద్ర తీరాన ఉన్న ఇసుక రేణువులను లెక్కపెట్టుకొని వస్తే వరం ఇస్తానన్నారు. అవి లెక్క పెట్టుకొని వచ్చేసరికి చాలా సమయం పడుతుందని పరమశివున ఆలోచన.

ఉ.11.10

అధ్యక్షా, ఇసుక రేణువులను లెక్క పెట్టి వచ్చేసరికి చాలా సమయం పడుతుంది కదా అని శివుడి ఆలోచన. రాక్షసుడు వెంటనే వెళ్లి ఇసుక రేణువులన్నీ లెక్కపెట్టి తొందరగా వచ్చేస్తాడు. తరవాత శివుడు ఏమి చెయ్యాలా అని ఆలోచించి ఆకాశంలో ఉన్న చుక్కలన్నీ లెక్కపెట్టుకుని రా అంటాడు. ఈ రాక్షసుడు చుక్కలన్నీ లెక్కపెట్టుకుని మరలా తొందరగా వచ్చేస్తాడు. అప్పుడు ఏమి చేయాలా అని ఆలోచించి శివుడు కన్ఫ్యూజన్‌లో ఉంటే ఈలోపు ఒకతను వచ్చి శివుడికి ఒక ఐడియా ఇస్తాడు. రాక్షసుడు తొందరగా మీ దగ్గరకు రాకూడదు అంటే చంద్రబాబునాయుడు గారు మాట్లాడిన అబద్ధాలు లెక్కపెట్టుకుని రమ్మని అంటాడు. రాక్షసుడు మరలా ఎప్పుడూ పరమశివుడి దగ్గరకు రాడు. ఆయన అడిగే వరం కూడా అడగడానికి అవకాశం ఉండదు. చంద్రబాబు నాయుడు గారి అనుభవం ఏమిటంటే

అబద్ధాలు ఏ రకంగా చెప్పాలన్న దాంట్లో దిట్ట. నిన్న ఆయన మాట్లాడిన మాటల వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ సిగ్గుతో తలదించుకునే పరిస్థితి కనిపిస్తున్నది. చంద్రబాబు నాయుడు గారికి 70 సంవత్సరాలు వచ్చినా, 75 సంవత్సరాలు వచ్చినా పాతికేళ్లు లాగే ఉంటానని అంటున్నాడు. ఆయనకు మతిమరపు అయినా వచ్చి ఉండాలి. లేకపోతే ఇంత స్పష్టంగా ఆయన మాట్లాడిన మాటలు చూపిస్తుంటే కూడా నాకు వినిపించలేదంటే బహుశా చెవుల్లో ఏదైనా ఇబ్బంది ఉండి ఉండాలి. ఆయనను ఎవరైనా ఇఎన్‌టి డాక్టర్‌కి చూపించాలి.

అధ్యక్షా, ఇవాళ ముఖ్యంగా గమనించాల్సింది ఏమిటంటే చంద్రబాబు నాయుడు గారికి కొన్ని లక్షల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చిస్తూ బ్లాక్ క్యాట్ కమెండోలను సెక్యూరిటీగా ఇచ్చారు. ఆయన రావలసిన గేటు నుంచి రాకుండా ఇంకొక గేటు నుంచి వచ్చారు. నిజంగా ఆయన చేసిన ఈ పని వలన ..... ఆయనకున్న పబ్లిసిటీ పిచ్చి వలన పుష్కరాలలో 28 మంది ప్రాణాలను తీసుకున్నాడు. ఆయన రావలసిన గేటు నుంచి రాకుండా ఇంకొక గేటు నుంచి రావడం వలన 28 మంది ప్రాణాలు పోయాయి. ఆ కుటుంబాలు ఈరోజుకి కూడా రోడ్డు మీదనే ఉన్నాయి. ఈరోజు చంద్రబాబు నాయుడు గారు మరలా ఇంకోసారి రావలసిన గేటు నుంచి రాకుండా ఇంకో గేటు నుంచి వచ్చి మరలా ఎంత మంది ప్రాణాలు పొట్టనబెట్టుకుందామని ఆయన అనుకుంటున్నారు. ఇవాళ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ నాకు పౌరుషం లేదంటారు. బుగ్గన అన్న తెలియక ఆయనకు పౌరుషం ఉందని అంటారు. నిజానికి బుగ్గనన్న ఏ ఆలోచనతో అన్నారో తెలియదు గానీ ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎవరూ కూడా చంద్రబాబు నాయుడు గారికి *** అనేవి ఉన్నాయని అనుకోరు. ఎవరికైనా పౌరుషం ఉండాలి. దమ్ముండాలి. ఖలేజా ఉండాలి. అది మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారి దగ్గర ఉంది. అందుకే ఈరోజు దమ్ముంది, ఖలేజా ఉంది కాబట్టి ఆయన దగ్గర పౌరుషం ఉంది కాబట్టే ఈరోజున 151 సీట్లు వచ్చాయి. ప్రజలు రాజశేఖర్ రెడ్డి గారి కొడుకుగా ఈరోజు ఆయనను అసెంబ్లీకి పంపించారు.

అధ్యక్షా, బుచ్చయ్య గారికి ఒక మాట చెప్పాలి. పాపం బుచ్చయ్య చౌదరి గారికి మనందరి కంటే ఎక్కువ *** చంద్రబాబు నాయుడు గారి మీద ఉంటుంది. కానీ పాపం ఈ మధ్యనే సర్జరీ జరిగిందని అంటే ఇంటికి వెళ్లాను. ఏదో బ్యాక్‌బోన్ పెయిన్ అని చెప్పారు గానీ బయటకు వచ్చిన తరువాత తెలిసింది ఏమిటంటే చంద్రబాబు నాయుడు గారు పక్కనుంచి గిల్లుతుంటారట. పైకి లేవండి, అరవండి, కేకలు వేయండి,మీరు గట్టిగా మాట్లాడండి అని అరుస్తున్నారట. దాని గురించి సర్జరీ చేయాల్సిన పరిస్థితి వచ్చిందట.. బుచ్చయ్య చౌదరి గారికే మనందరి మీద కంటే ఎక్కువ చంద్రబాబు నాయుడు గారి మీద కోపం ఉంటుంది. (బెల్) అధ్యక్షా, చివరిగా ఒక మాట చెప్పి ముగిస్తాను. ఎప్పుడైనా కూడా ఒకటే వాస్తవం. ఒక పార్టీని నడిపించే అధి నాయకుడు (బెల్)... అధ్యక్షా, ఒక్క నిమిషంలో ముగిస్తాను.

*** Expunged as ordered by the Chair

అధ్యక్షా, పార్టీని నడిపించే అధి నాయకుడు తండ్రి స్థానంలో ఉంటాడు. ఇవేళ మా పార్టీకి నాయకుడు, అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గారు కాబట్టి ఆయన మాకు తండ్రి స్థానంలో ఉన్నారు కాబట్టి ఆయన బాటలో నడుస్తున్నాము. నేను ఒక ఉదాహరణ చెబుతాను. రామచంద్రాపురంలో నాగరాజు అనే ఎస్సై ఉన్నాడు. గతంలో నేను అప్పటికే జగన్మోహన్ రెడ్డి గారి ఆశీస్సులతో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా పనిచేస్తున్నాను. అటువంటి సమయంలో రోడ్డుమీద నన్ను లాఠీతో ఇష్టమొచ్చినట్లు కొడితే ఈరోజు అధికారంలోకి వచ్చిన తరువాత నేను ఎదురు వెళ్లి ఆ ఎస్సైని కౌగిలించుకున్నాను. అధికారమనేది శాశ్వతం కాదు. చంద్రబాబు నాయుడు గారు ఆయన జీవితాంతం ఆయన బ్రతికినంత కాలం ఆయనే ముఖ్యమంత్రి అనుకుంటున్నారు. ఆయన కొడుకు శాశ్వతంగా ఆయనే ముఖ్యమంత్రి కొడుకు అనుకునే పరిస్థితిలో ఆయన మాట్లాడుతున్న మాటలు *** ఏమిటి ఇది? ఏమి మెసేజ్ ఇస్తున్నారు. కనీసం వయసుకు తగ్గట్లుగా ఆయన ప్రవర్తిస్తున్న పరిస్థితి లేదు. సభలో మూవ్ చేసిన రెజల్యూషన్‌కి పూర్తిగా నేను మద్దతు తెలుపుతున్నాను. కచ్చితంగా చంద్రబాబు నాయుడు గారి మీద ఆయన వెనకాల నిన్న న్యూసెన్స్ క్రియేట్ చేసిన ప్రతి ఒక్కరి మీద సీరియస్‌గా యాక్షన్ తీసుకోవలసిన అవసరముంది. నేను ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

శ్రీ గొల్ల బాబూరావు(SRI GOLLA BABU RAO)(పాయకరావుపేట): సార్, ఒక్క నిమిషం మాట్లాడతాను. అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన నేను కళ్లారా చూశాను. నేను అక్కడే ఆ గేటు దగ్గర ఉన్నాను. ఎంత దారుణమంటే మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన ఒక పెద్ద మనిషి ఉద్యోగస్తులను పట్టుకుని ఎంత దారుణంగా... ఒళ్లంతా ఒక రకమైన పూనకం కూడా కాదు. ఒక రకమైన ఉన్మాదంతో మాట్లాడిన మాటలు నేను కళ్లారా చూసినప్పుడు అనుకున్నాను. అధ్యక్షా, నేను వైజాగ్ జిల్లాలో జిల్లాపరిషత్ సి.ఇ.ఒ.గా పనిచేస్తున్నాను. నేను సత్యదూరమైన మాటలు మాట్లాడను. ఈరోజు సత్యం చెబుతున్నాను. ఎందుకంటే వారికి మన ప్రభుత్వ ఉద్యోగులంటే చులకన. అందులోనూ మాలాంటి పేదవర్గాలకి చెందిన ఉద్యోగులంటే ఎంత చులకన అంటే I will suspend, I will dismiss అని కొన్ని వందలసార్లు అన్నారు. నేను కళ్లారా చూశాను. విన్నాను. అధ్యక్షా, నిన్న జరిగినది నిజంగా మన ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూడా ఒక అవమానంగా భావిస్తున్నాను. ఎందుకంటే వారికి వయసు పెరిగింది గానీ మనసు మాత్రం పెరగలేదు. వారికి జ్ఞానం ఏ మాత్రం కూడా భగవంతుడు ఇవ్వలేదు. సభ సాక్షిగా నేను ఈరోజు చెబుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఏరోజున కూడా అన్ని అవమానాలు, అన్ని కష్టాలు పడినా చంద్రబాబునాయుడు గారిని గానీ, ఎవర్నైనా సరే నేను చూస్తున్న ఈ పది సంవత్సరాల్లో ఎక్కడా కూడా ఒక్క దుర్భాష గానీ, అనరాని మాట గానీ మాట్లాడలేదు. ఎందుకంటే వారితోపాటు ఉన్న

*** Expunged as ordered by the Chair

ఎంఎల్ఏలు కూడా పూనకం కాదు, *** ప్రవర్తించి గౌరవ ముఖ్యమంత్రి గారిని పట్టుకుని *** లాంటి ముఖ్యమంత్రి గారు ఉంటే మీరందరూ ఈ రకంగా చేస్తారా అని అడుగుతున్నారు. ఇది నిజంగా విచారించదగ్గ విషయం. బాధాకరమైన విషయం.

అధ్యక్షా, ఈరోజున ప్రభుత్వ ఉద్యోగులే కాదు ఐదు కోట్ల మంది ప్రజలందరూ కూడా ఈ విషయం పట్ల ఎంత బాధపడుతున్నారో ఎప్పుడైనా ఆలోచించారా? వారికి ఆలోచన ఉందా, వారికి ఆలోచన ఉంటే నిజంగా ఈపాటికే నేను విచారం వ్యక్తం చేస్తున్నాను క్షమాపణ తెలియచేసుకుంటున్నాను అని చెప్పి ఉండాలి. కాబట్టి వారికి ఈ జన్మలో పేద వర్గాలను గానీ, పేద వర్గాల కోసం ఎంతో శ్రమిస్తున్న మా గౌరవ ముఖ్యమంత్రి గారిని గానీ ఏమన్నా కూడా ఈ రాష్ట్రంలో ఉన్న ఐదుకోట్ల మంది ప్రజల్లో సుమారు మూడున్నర కోట్ల మంది బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు మీకు కనీసం డిపాజిట్ కూడా రాకుండా చేసిన విషయం మొత్తం తెలుగుదేశం పార్టీ ఒకసారి గమనించాలని ఈ సభ సాక్షిగా కోరుతున్నాను. అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారికి 70 ఏళ్లు వస్తున్నాయి, ఇప్పటికైనా మారతాడేమో అని చూస్తున్నాను. ఏ రోజున కూడా వీకర్ సెక్షన్స్ అన్నా, బీసీలన్నా, ఎస్సీలన్నా ఆయనకు నిజంగా ఎంత చులకన భావమో కళ్లారా చూశాను. విన్నాను. ఒకే ఒక విషయం. ఇప్పటికైనా గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఒకసారి అర్థం చేసుకుని మీకు ఎప్పుడైనా 40 సంవత్సరాలకో, 50 సంవత్సరాలకో అవకాశం వస్తే వారిలాగా మీరు చేయాలని అనుకోవాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్న ఈ కార్యక్రమాలు రాష్ట్రంలోనే కాదు, దేశంలో, ప్రపంచంలో ఈరోజున ఎవరూ చేయనటువంటి ఒక సంస్కర్తగా రాజకీయ నాయకుడిగా ఈరోజు రాష్ట్రంలో వెలుగొందితే, సభ బయట ఎక్కడ మీటింగులోనైనా మీరు మా ముఖ్యమంత్రి గారిని, ప్రజలందర్నీ అవమానించవద్దని నేను సభా సాక్షిగా నేను వారిని హెచ్చరిస్తున్నాను. థ్యాంక్యూ.

ఉ.11.20

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU)(సత్తెనపల్లి): ధన్యవాదాలు అధ్యక్షా నా సీటు ఇక్కడ ఉండటం వలన గౌరవ ప్రతిపక్ష నాయకుల్ని దగ్గరగా పరిశీలించే అవకాశం నాకు కలుగుతుంది. గతంలో రెండు సెషన్స్ చూశాను. మళ్లీ ఈ సెషన్‌లో కూడా చూస్తున్నాను. చాలా సందర్భాల్లో హౌస్ డిజ్ఆర్డర్‌లోకి తీసుకురావడానికి ఇంతకు ముందు అచ్చెన్నాయుడు గారు తదితరులు ప్రయత్నించేవారు, ఈ సెషన్‌లో ఎందుకనో చంద్రబాబు నాయుడు గారే హౌస్ డిజ్ఆర్డర్‌లోకి తీసుకుని రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా దురదృష్టకరమైన పరిణామం. అదేమంటే ఆయన మొన్న మాట్లాడుతూ ఒక మాట అన్నారు. నన్నేదో 70 సంవత్సరాల వయసంటారా నేను పాతిక సంవత్సరాల వయస్సు మాదిరిగానే ప్రవర్తిస్తానని. నాకు అర్థమవుతుందేమంటే వారు పాతిక సంవత్సరాల వయసున్నవారిలాగా ప్రవర్తించడం కాదు, పదిపదిహేను సంవత్సరాల వయస్సులో

*** Expunged as ordered by the Chair

ఉన్న వ్యక్తుల్లాగా ప్రవర్తించే ధోరణిలో అనకూడని పదాలను అంటున్నారు. ఒక విధంగా చెప్పాలంటే అవి ఉచ్చరించడం సమంజసం కాదు. వారు ఉచ్చరించారు గానీ ఈ నిండు సభలో నేను ఉచ్చరించడం సమంజసం కాదు. 70 సంవత్సరాలు దాటిన తర్వాత ఆయన బూతులు నేర్చుకుంటున్నారు. నాకేంటో అర్థం కాలేదు. ఈ వయస్సులో ఆయన బూతులు నేర్చుకునే క్రమంలో..

(ట్రెజరీ బెంచీల సభ్యులు "ఏం బూతులో చెప్పండి " అన్నారు)

ఏం బూతులంటే నేను ఇందాక చెప్పాకదా! వీడియో క్లిప్పింగ్స్‌లో కూడా చూపించారు కదా! సరే గౌరవ సభ్యులు చెప్పమంటున్నారు కాబట్టి ఒక్క మాట చెబుతున్నాను. వారు ఏమన్నారంటే నేను ఒక ప్రెస్ మీట్‌లో చూశాను. అమరావతిలో నా కోసం అంతా వెతుకుతున్నారు వాళ్లు ఏమి *** అన్న మాట వారు మాట్లాడారు. కాదని అనమనండి చెబుతా నేను. సాక్షాత్తు మీడియా సమక్షంలో మాట్లాడిన పెద్ద మనిషి, ఇందాక ఏదో మాట ఇంగ్లీషులో మాట్లాడారట, దానిని తెలుగులో కూడా తర్జుమా చేస్తే వారికే అర్థమవుతుంది. తమరి ద్వారా నేను వారికి మనవి చేస్తున్నాను. మీకు కూడా మనవి చేస్తున్నాను. మీరు ఏమి కోరారు? నన్ను **embarrassing situation**లో పెట్టవద్దు, ఆ క్లిప్పింగ్స్‌లన్నీ మేము పరిశీలన చేశాము. సభ ఏదైతే అభిప్రాయపడిందో అవే మాటలు మీరు మాట్లాడారు. మీరు ఈ **opportunity** ని తీసుకుని విచారం వ్యక్తం చేయండని చెప్పారు.

అధ్యక్షా మొన్న గౌరవ సభ్యులు ఆనం రామనారాయణరెడ్డిగారు అన్నట్లుగా విచారం వ్యక్తం చేయడమనేది తప్పేమి కాదు. ఒకానొక సందర్భంలో స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య గారు సీటెక్కి ఏదో మాట్లాడితే తర్వాత ఆయన రిపెంటై నేను పొరపాటు చేశానని సభలో చెప్పారు. తప్పేమి కాదు. ఇప్పుడు 40 సంవత్సరాల అనుభవం కలిగిన వ్యక్తి మూడుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి 40 సంవత్సరాల ఇండస్ట్రీ ఉన్న వ్యక్తి, ఆయన విచారం వ్యక్తం చేస్తే అందరూ సంతోషపడతారు. మీరిచ్చిన ఆపర్చునిటీని కూడా ఆయన ఉపయోగించుకోకుండా ముందు నేను విచారం వ్యక్తం చేస్తే.. నాకు ఎవరు విచారం వ్యక్తం చేసారు అధ్యక్షా అని అన్నాడు. ఇవాళ నేను అడుగుతున్నాను మార్షల్స్ ఎవరు? మీరు అపాయింట్ చేస్తే వచ్చిన వారు. మీ ఆదేశాల ప్రకారం నడుచుకుంటున్న వారు. భద్రతను కాపాడాల్సిన వారు. వారు భద్రతను కాపాడే క్రమంలో ఒక్కొక్కరిని పంపించడానికి ప్రయత్నం చేస్తే తండ్రికొడుకులు ఇద్దరూ కుస్తీ పడతారేమిటి నాకర్థం కాలేదు. అక్కడ కుస్తీ పడతారా? కుస్తీ పట్టి బూతులు మాట్లాడే స్థాయికి దిగజారిపోయినప్పుడు ఏం చెప్పాలి నాకు అర్థం కాలేదు. అదేమంటే వారు ఏమంటారంటే నేను భయపడను, 150 మంది వచ్చినా భయపడను, నేను ధైర్యశాలిని అని ఆయనే అన్నీ చెప్పుకుంటారు. పాపం అచ్చెన్నాయుడు గారు చెప్పినా సంతోషిద్దాం. అంత భయపడని వారు అంత ధైర్యవంతులైన వారు మొన్న ఎప్పుడో మీరొచ్చి ఇటు చూస్తే పాపం అక్కడ వల్లభనేని వంశీ కనబడితే – వంశీ మాట్లాడు అనగానే అంత ధైర్యశాలి – ఆ ఒక్కడ్ని ఎదుర్కోలేక ఎందుకు తోక ముడిచి

*** Expunged as ordered by the Chair

పారిపోయారు? నేను అడుగుతున్నాను. ఆ రోజున మాత్రం మీకు ధైర్య సాహసాలు రావా ఇవాళ 150 మందిని ఎదుర్కొంటారా? ఏమిటి మీరు ఎదుర్కొనేదని అడుగుతున్నాను. నేను మనవి చేసేది ఒక్కటే మీరు ఒక మంచి అవకాశం ఇచ్చారు. అంతా పరిశీలన చేసిన తర్వాత మీరు తప్పు చేశారనే భావనను చెప్పకనే మీరు చెప్పారు. దానికి విచారం వ్యక్తం చేయమంటే విచారం వ్యక్తం చేయకుండా ఏవో కథలు చెప్పడం సమంజసం కాదు. నేను మనవి చేస్తున్నాను ఇప్పటికైనా గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు జరిగిన దానికి విచారం వ్యక్తం చేసే పరిస్థితుల్లో లేరు కాబట్టి ఇందాక లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారు తమరికి అధికారాన్ని ఇస్తూ తీర్మానం చేశారు కాబట్టి, దాని మీద మీరు యాక్షన్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక్కడ భద్రతను కల్పిస్తున్న ఉద్యోగులకు భద్రతలేని పరిస్థితుల్లో వాళ్లచేత బూతులు తిట్టించుకునే పరిస్థితి, ప్రధాన ప్రతిపక్ష నాయకుడి చేత బూతులు తిట్టించుకునే పరిస్థితి రావడమనేది సమంజసం కాదు. ఇది ఈ హౌసుకు కూడా చాలా బాధాకరమైన అంశం. ఇవాళ వారి మీద యాక్షన్ తీసుకోవడం మాకేమి సంతోషం కాదు. ఈ విధంగా మాట్లాడుతున్న వ్యక్తుల మీద, బూతులు మాట్లాడుతున్న వ్యక్తుల మీద, క్రమశిక్షణారాహిత్యంగా మాట్లాడుతున్న వారి మీద, సభా మర్యాదల మీద గౌరవం లేని వారి మీద యాక్షన్ తీసుకోకపోయినట్లయితే అందరూ హౌసును డిస్ఆర్డర్ చేసే పరిస్థితిలోకి వస్తారు కాబట్టి మీరు తక్షణమే వారి మీద యాక్షన్ తీసుకోవాల్సిందిగా తమరిని వినయపూర్వకంగా కోరుతున్నాను.

శ్రీ సీదిరి అప్పల రాజు(**SRI SEEDIRI APPALARAJU**)(పలాస): ధన్యవాదాలు అధ్యక్షా సభ మొదలై ఇంచుమించు రెండున్నర గంటలు అవుతుంది. ఈ రెండున్నర గంటల సమయం మొత్తం మన గౌరవ ప్రతిపక్ష నాయకుడి చుట్టూనే తిరుగుతోంది. ఇక్కడ ఒక విషయాన్ని మనం అర్థం చేసుకోవాలి. ఆయన లక్ష్యం కూడా ఇదే. ఆయన గురించి అందరూ మాట్లాడుకోవాలి. ఆయన గురించిన విషయాలను మాత్రమే మీడియా ద్వారా బయటకు వెళ్లాలన్నది ఆయన లక్ష్యం. ఇవన్నీ జరిగిన తర్వాత ఆయన మీద చర్యలు తీసుకోండని సభలో ఒక యునానిమస్ రెజల్యూషన్ తీసుకోవడం జరిగింది. మరికొద్దిసేపట్లో మీరు ఒక స్ట్రైకింగ్ డెసిషన్‌ని తీసుకుని వారిని బయటకు పంపిస్తారు.

(సభలో నవ్వులు)

అధ్యక్షా ఇది మనందరం అర్థం చేసుకోవాల్సిన అంశం, చాలా తీవ్రమైన అంశం కూడా. మళ్లీ వారు బయటకు వెళ్లి మొన్ననే చెప్పాను కదా! వంగోవడం–పడుకోవడం ఇవన్నీ చేస్తారు. దీనిని బట్టి నాకు అర్థమైన విషయమేమంటే – ఇదంతా ఒక డ్రామా – ఈ డ్రామాను మీడియలో కేవలం వాళ్ల వెర్షన్‌ని తీసుకుని వెళ్లడానికి చేస్తున్న ప్రయత్నం తప్ప ఇందులో మరొకటి లేదు. సానుభూతి కోసం సభను తప్పుత్రోవ పట్టించి ప్రజల్లో సానుభూతిని సంపాదించుకోవాలనే ఎత్తుగడ తప్ప మరొకటి కాదు. ముఖ్యంగా ఇక్కడ క్షమాపణ అడుగుతున్నది ఎవరో వ్యక్తులు కాదు. నాకు సారీ చెప్పండి, నాకు సారీ చెప్పండి అని ఎవ్వరూ అడగటం లేదు. శాసనసభా వ్యవస్థకు క్షమాపణ కాకపోయినా అలాంటిది

ఇంకేమైనా చెప్పి సభను ముందుకు తీసుకుని వెళ్లాలే తప్ప, కుక్కతోక వంకర అన్న పద్ధతిలో ముందుకెళ్లడం సరైన విధానం కాదు. ముఖ్యంగా మా లాంటి జూనియర్స్‌ని ఇది మరింత తప్పుత్రోవ పట్టిస్తుందని తమరి ద్వారా గౌరవ ప్రతిపక్షనాయకుడికి తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు(**SRI VELAGAPALLI VARAPRASAD RAO**)(గూడూరు): అధ్యక్షా చంద్రబాబు నాయుడు గారు దళితులను కూడా అవమానించారు. అవమానించకూడని విధంగా అవమానించారు. వారు చేసిన అవమానం తరతరాలు మేము ఎప్పటికీ మర్చిపోలేము. ఏ దళితుడు కూడా దళితుడిగా పుట్టాలని ఎవరు అనుకుంటారని అన్నారు. అది ఎంత బాధగా ఉందంటే వారు గనుక క్షమాపణ చెప్పకపోతే దళితులు తరతరాలు వారిని క్షమించరు. అలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండటానికి, ప్రజాసేవలో ఉండటానికి అర్హత లేదని తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఒక ముఖ్యమంత్రి పదవిని ఇచ్చినప్పుడు, దళితులకు, గిరిజనులకు జరిగిన అన్యాయాలకు చేతనైతే వారిని అభివృద్ధి చేసి వారికి మంచి చేసి ఉండొచ్చు. ఒక విధంగా వారికి చరిత్ర కూడా తెలియదు. పెద్దవాడ్ని కాబట్టి అంటున్నాను. ఏమీ అనుకోవద్దు. ఎందుకంటే చరిత్ర తెలిసిన వ్యక్తి అయి ఉంటే ఈ రోజు దళితులు ఎందుకు ఈ విధంగా దారిద్ర్యంలో ఉంటారనేది ఒక్కసారి ఆయన తెలుసుకోవాలి. స్వాతంత్ర్యం రాకముందు ఏ ఒక్క దళితుడు కూడా చదువుకోవడానికి అవకాశం లేదు. ఈ విషయం ఆ వ్యక్తి తెలుసుకోవాలి. తర్వాత ఉద్యోగం చేయడానికి అవకాశం లేదు. వారి పేరు మీద ఒక భూమిని కలిగి ఉండటానికి అవకాశం లేదు. ప్రభుత్వ ఉద్యోగం చేయడానికి అవకాశం లేదు. ఈ ఆంక్షలన్నీ ఉన్న తర్వాత ఏ దళితుడైనా ఏ విధంగా ధనాన్ని కలిగి ఉంటారన్న విషయం వారికి తెలియదా అధ్యక్షా.

ఉ.11.30

మమ్మల్నందరినీ బాధపెట్టారు కనుక మేము జీర్ణించుకోలేకపోతున్నాము. వారికి కనుక మానవత్వం తెలిసి ఉంటే .. ఒక జాతిని అవమానించడం ఎంత దురదృష్టకరం అధ్యక్షా. వారు చరిత్ర తెలియని వ్యక్తి పేదవారిని గౌరవించాలని తెలియని వ్యక్తి వారిని దళితులు కానీ, ఎస్సీలు కానీ క్షమించరు. ఒక విషయం తెలుసుకోవాలి అధ్యక్షా, చాలాసార్లుగా నేను అన్నమాటే అనకూడదు. నాకు తెలిసినంత వరకు పెద్దపెద్ద వారు కూడా నేర్చుకునేందుకు జీవితం సరిపోవడం లేదు నేను ఎప్పుడూ విద్యార్థిగానే మిగిలిపోవాలి అంటే ఇంకా నేర్చుకోవాలి, ఇంకా నేర్చుకోవాలని అందరూ తాపత్రాయపడుతుంటే ఈ వ్యక్తి ఏమి నేర్చుకున్నారో నాకు తెలియదు. ఎందుకంటే వారికి చరిత్ర తెలియలేదు. వారి మంత్రివర్గంలో పనిచేసిన ఆదినారాయణ రెడ్డి గారు దళితులను అవమానపరిస్తే ఇది తప్పు అని ముఖ్యమంత్రిగా ఉండి కూడా చెప్పలేదంటే దాని ఉద్దేశం ఏమిటి? ధైర్యం ఉంటే నీ సహ ఉద్యోగితో అనండి మిగిలిన అగ్రకులాలను అని ఉండాల్సింది. అణగద్రొక్కబడిన వారిని అనడం ఎంత దురదృష్టకరం? కనుక మాకు కూడా వారు క్షమాపణలు చెప్పాలని కోరుతున్నాము అధ్యక్షా, ధన్యవాదాలు.

(ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరి కొంత మంది ప్రతిపక్ష సభ్యులు తమ స్థానం నుండి లేచి మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరూతూ తమ తమ స్థానాల్లో నిలుచున్నారు. ప్రతిపక్ష నాయకులు అధ్యక్షా, నేను క్లారిఫికేషన్ ఇవ్వాలి, మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా అన్నారు.)

MR.SPEAKER: Government Resolution moved by the Minister for Legislative Affairs is before the House.

"The House resolves to authorize the Hon'ble Speaker to take all necessary steps and action deemed fit against all the Members of A.P. Assembly and all other persons involved in the incident taken place yesterday in the premises of AP Legislature in order to protect the safety of the staff, Members and Honour and dignity of the Legislature."

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆవరణలో నిన్న జరిగిన సంఘటనలో ప్రమేయమున్న శాసనసభ సభ్యులు మరియు ఇతరులందరిపైన సముచితమైన చర్యలు తీసుకొని సభ్యుల గౌరవాన్ని మరియు సిబ్బంది భద్రతను పరిరక్షించే అధికారాన్ని సభాపతికి సంక్రమింపజేస్తూ ఈ సభ తీర్మానిస్తుంది.

(PAUSE)

The motion was adopted and the Resolution was carried.

MR.SPEAKER: Question No. 474 (43) has been withdrawn. Remaining questions are deemed to have been answered. SNQ is also deemed to have been answered.

VIGILANCE ENQUIRY ON NOMINATION BASIS WORKS

LAQ No. 620(41)

SRI CHIRLA JAGGI REDDY, M.L.A

Will the Minister for Roads & Buildings be pleased to state:

a) Whether it is a fact that Vigilance Enquiry has been ordered into several works awarded on nomination basis during the years 2014-2019;
b) If so, whether the Vigilance Commission has submitted its report;
c) If so, the details of the said report; and
d) The action proposed to be taken on the basis of the said report

HON'BLE MINISTER FOR ROADS AND BUILDINGS (SRI DHARMANA KRISHNA DAS):

a) Yes, Sir. Vigilance and Enforcement Department is probing Neeru-Chettu works given on Nomination basis to Janmabhoomi – Maavooru Committees – Water users associations.
b) Enquiry is under progress.
c) Does not arise.
d) Does not arise.

GROUND WATER POLLUTION IN KADAPA DISTRICT

LAQ No. 520(42)

SARVA SRI PAYYAVULA KESHAV, ANAGANI SATYA PRASAD, ATCHNNAIDU KINJARAPU, ASHOK BENDALAM, VASUPALLI GANESH KUMAR, MLAs

Will the Minister for Energy, Forests, Environment, Science and Technology be pleased to state:-

a) Whether the Government have noticed that the people are facing severe hardships due to groundwater pollution caused by the Uranium Mining and Processing project of the Uranium Corporation of India Limited(UCIL) at Tummalapalle in Vemula Mandal of Kadapa District; and
b) The action taken by the Government in this matter?

HON'BLE MINISTER FOR ENERGY, FORESTS, ENVIRONMENT, SCIENCE & TECHNOLOGY (SRI BALINENI SRINIVAS REDDY):

a) Yes Sir, AP Pollution Control Board received complaints from the surrounding villagers regarding contamination of their borewells affecting crops due to discharge of processed waste in tailing pond of UCIL.
b) From the analysis of ground water in surrounding villages, the concentrations of uranium is observed to be on higher side. AP Pollution Control Board issued a show-cause notice to the Industry on 7-8-2019 and also constituted an Expert Committee to verify the affected areas and identify the causes. The Committee recommended for undertaking a detailed study by reputed institutes on groundwater contamination, crop damages and health effects.

Thereupon, APPCB has issued direction to the industry on 12-09-2019basede on Expert Commitee recommendations and also enttrusted the studies to the following Institutions and they are under progress—

i. To Iit, Chennai to conclusively establish the source fo ground water contamination in the neighbouring villages surrounding the tailing pound of M/s. UCIL;
ii. To SVIMs, Tirupati to study health effects in the area; and
iii. To Indian Council of Agricultural Research (National Research Centre for Banana) to study the low yield / stunted growth of agricultural crops in the surrounding villages of M/s. UCIL, Tailing pond. Action will be taken based on the study reports from the above institutions.

TENSE SITUATIONS IN VILLAGES

LAQ. No. 536(44)

SARVA SRI ATCHNNAIDU KINJARAPU, MADDALI GIRIDHARA RAO, KARANAM BALARAMA KRISHNA MURTHY, MANTENA RAMARAJU, DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY, MLAs

Will the Minister(Home) be pleased to state:

a) Whether it is a fact that tense situations have arisen in several villages after Elections in the State;
b) Whether it is also a fact that several innocent persons are being subjected to harassments by implicating them in false cases; and
c) If so, the steps taken by the Government to defuse tense situations in villages?

HON'BLE MINISTER FOR HOME & DISASTER MANAGEMENT (SMT. MEKATHOTI SUCHARITHA):

a) No Sir.
b) No Sir.
c) Government has issued necessary instructions to defuse tense situations in the villages by promulgating Sec.144 Cr.P.C and Sec.30 Police Act where tense situations likely to occur. Preventive arrests, posted pickets, patrolling, conducted awareness meetings and counselling with the village elders to dilute the prevailing tension in some of the villages of Guntur, Krishna, East Godavari and Kurnool Districts.

REVERSE TENDERING PROCESS IN THE STATE

LAQ No. 685(45)

SARVASRI THOPUDURTHI PRAKASH REDDY, JOGI REAMESH, CHIRALA JAGGI REDDY, KARUMURI VENKATA NAGESWARA RAO, MLA

Will the Minister for Irrigation(Water Resources) be pleased to state:

a) The quantum of amount saved by the Government from June, 2019 by Reverse Tendering; and
b) If so, the details thereof?
c)

HON'BLE MINISTER FOR IRRIGATION (WATER RESOURCES)(SRI ANIL KUMAR POLUBOINA):

a) Yes Sir. An amount of Rs.1007.80Crores has been saved by finalizing the Tenders called for in Reverse Tendering process (Tender cum Reverse Auction) in respect of seven works in the State (Three works in Water Resources Department and Four Works in MA&UD Department) and e-auction in respect of 108 Hired buses in APSRTC.

Further, an amount of Rs.91.449Crores will be saved in respect of four works in Water Resources Department for which Tenders have been received are being finalized.

b) The details are below:
   i. **Tenders Finalized:**

Sl. No	Department	Name of work	Amount Saved (Rs.in Crores)

1	2	3		4
1	WATER RESOURCES DEPARTMENT	(a)	Polavaram Irrigation Project Head Works – Package No.65 – Construction of Irrigation Tunnel about 919 M long, Left Flank Head Regulator, Navigation Lock, excavation of approach channels, exit channels and Navigation Channel	58.54
		(b)	Polavaram Irrigation Project Main Dam Package including Power House	779.97
		(c)	Tunnel -2 of Veligonda Project	61.76
			Total	**900.27**
2	MA & UD DEPARTMENT (AP TIDCO)	(a)	Construction of total 5808 EWS DUs/Flats in Chittoor District	40.85
		(b)	Construction of Total 2064 EWS DUs/Flats in Krishna District	14.35
		(c)	Construction of Total 3424 EWS DUs/Flats inGVMC & Narsipatnam	
		(d)	Construction of Total 3072 EWS DUs/Flats in Vizianagaram District	
			Total	**105.92**
3	TR&B DEPARTMENT (APSRTC)		Tenders of 108 Nos of Hire buses taken through e-Auction in September 2019	1.61
			Grand Total	**1007.80**

(ii) Tenders received and are under finalization:

Sl. No	Department	Name of work		Amount Saved (Rs.in Crores)
1	2	3		4
1	WATER RESOURCES DEPARTMENT	(a)	Improvements to Pothuraju Nala in Ongole Town	15.62
		(b)	Construction of Althrupadu Balancing Reservoir	67.81
		(c)	Somasila Project – Kavali Canal (BPR Canal) – Construction of Diversion Canal from KM48.559 to KM 523950 in foreshore of Chinnakraka Balancing Reservoir in SPSR Nellore District	7.005
		(d)	Modernization of DR & DM Channels in Dagadarthi Mandal of SPSR Nellore District	1.104
			Total	**91.449**

APPOINTMENT OF QUALIFIED CANDIDATES AS SGTs

LAQ No. 734(46)

SRI RAPAKA VARA PRASADA RAO, MLA

Will the Hon'ble Minister for Education may please state:

a) Whether it is a fact that several candidates have been qualified to be appointed as SGTs in the recruitment conducted through the DSC in 1998;
b) If so, the District wise details thereof.
c) Whether there are any proposal with the Government to appoint the said candidates as SGTs and do justice to them;
d) If so, the details thereof?

HON'BLE MINISTER FOR EDUCATION (DR. AUDIMULAPU SURESH):

a) Yes Sir. Total 18,008 candidates were qualified to be appointed as SGTs against 22,542 vacancies in the DSC 1998, leaving 4,534 vacancies unfilled due to non availability of the SGT candidates against the various reserved categories.
b) Annexure-I Enclosed.
c) Yes Sir.
d) 6 candidates proposal was sent to Government for active consideration.

JUDICIAL ENQUITY ON CALL MONEY

LAQ No. 686(47)

SMT. R.K. ROJA, SRI JOGI RAMESH, SRI MALLADI VISHNU, MLAs

Will the Minister for Home be pleased to state:

a) Whether the Government has any proposal to appoint Judicial Enquiry on Call Money and Sex Racket; and
b) If so, the details thereof?

HON'BLE MINISTER FOR HOME & DISASTER MANAGEMENT (SMT. MEKATHOTI SUCHARITHA):

a) No, Sir.
b) Not Applicable.

DETAILS OF PENDING BILLS

LAQ No. 516(48)

SARVASRI NIMMAKAYALA CHINNA RAJAPPA, DR. NIMMALA RAMA NAIDU, GORANTLA BUTCHAIAH CHOWDARY, ATCHANNAIDU KINJARAPU, KARANAM BALARAMA KRISHNA MURTHY, MLAs

Will the Minister for Finance be pleased to state:

a) Whether it is a fact that Bills are pending in all Engineering Departments in the State;
b) If so, the Department –wise-details of pending bills thereof;
c) Whether the Government has noticed the progress of construction works are affected with paucity of funds; and
d) The steps taken by the Government in this regard.

HON'BLE MINISTER FOR FINANCE & PLANNING, LEGISLATIVE AFFAIRS (SRI BUGGANA RAJENDRANATH):

a) Yes, Sir.
b) Sir, The Department wise details of Bills pending in all the Engineering Departments in the State, as on 09-12-2019 is annexed to the reply.

c &d) Sir, the Government has noticed that large number of engineering works were sanctioned in violation of the FRBM norms resulting in a huge burden on the State exchequer.

Therefore, vide the Finance Department U.O.Note.No.FIN01 – FMU0ASD(WR.1)/80/2019, dt: 29.05.2019, instructions were issued to all the Departments to (a) Cancel the works sanctioned prior to 01.04.2019, which are not grounded & (b) Review afresh, the works grounded but where the expenditure is less than 25% of the originally estimated value.

By taking several measures, like the above, the Government is making all efforts to streamline the execution of works & make timely payment of the work bills.

ROADS IN POLAVARAM CONSTITUENCY

LAQ No. 740(49)

SRI TELLAM BALA RAJU, MLA,

Will the Minister for Roads & Buildings be pleased to state:

a) Whether it is a fact that Roads in Polavaram Constituency are in bad condition;
b) If so, whether there are any proposals to sanction funds to improve the said roads; and
c) If so, the details thereof?

HON'BLE MINISTER FOR ROADS AND BUILDINGS (SRI DHARMANA KRISHNA DAS):

a) Yes, Sir. Certain Road stretches are in bad condition. However, the roads are being kept in traffic worthy condition.
b) Yes, Sir.
c) Annual Maintenance works for the year 2019-20 were sanctioned for Rs.144.00 Lakhs towards maintenance of 359km length of Roads in Polavarm Constituency, One NABARD work with an estimated cost of Rs.3.00 Crores is in progress. Widening of Narsapur – Aswaraopeta road which passes through Polavaram Constituency is sanctioned for

Rs.23.40Crores under Central Road Fund Scheme. Strengthening of Jeelugumilli – Kovvur road (NH 365 BB) for Rs.15.00Crores for a length of 26 km is approved by the Ministry of Road Transport & Highways and tenders will be invited shortly. Periodical repairs to Jeelugumilli – Kovvur road (NH) for Rs.5.00Crores for a length of 15 km is proposed and approval is awaited from the Ministry. Under FDR grant Rs.40.00lakhs has been sanctioned for carrying out repairs from Km 24/0 to 25/0 of Jeelugumilli-Kovvur Road and 2nd call tenders are being invited.

INSURANCE AMOUNT TO ELIGIBLE NOMINEES

L.A.Q.No.555 (50)

SARVASRI ASHOK BENDALAM, DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY, P.G.V.R. NAIDU, ANAGANI SATYA PRASAD, MLA's

Will the Minister for Labour Employment, be pleased to state:

a) Whether it is fact that Insurance amount is not being paid to the eligible nominees of the deceased persons from the month of June, 2019 under Chandranna Bima;
b) If so, the reasons therefor;
c) The number of those to whom the said Insurance amount has to be paid; and
d) If so, the time by which it will be paid?

HON'BLE MINISTER FOR LABOUR EMPLOYMENT, TRAINING, FACTORIES (SRI GUMMANUR JAYARAM):

a) No, Sir.
The Insurance amount is being settled by LIC of India and United Insurance Company to the eligible nominees of the deceased policy holders under YSR Bima.
b) Does no arise.
c) As pm 10th December, 2019, 38,119 claims have to be settled by the Insurance companies.
d) The process of de-duplication has been taken up by the insurance companies. The LIC of India has taken up the process for the pending claims from 28.10.2019 and the process of settlement o f the pending claims by United India Insurance Company is in progress.

SPANDANA PROGRAMME

RULE 51(SNQ) No: 725-C

SRI KUNDURU NAGARJUNA REDDY, MLA

Will the Minister for Finance be pleased to state:

a) Whether it is a fact that the request recorded in Spandana Applications are available only at State Level/District Level for viewing;
b) The details of the benefits of Spandana Programme;

HON'BLE MINISTER FOR FINANCE & PLANNING, LEGISLATIVE AFFAIRS (SRI BUGGANA RAJENDRANATH):

a) No sir. The requests recorded in Spandana Applications are available at State/District Level and also at Mandal level for viewing.
b) Government is implementing Spandana, a grievance redressal programme on every Monday right from the Mandal level to the State Level. The Spandana programme ensures that a systematic process is followed right from receiving a petition till the grievance is redressed.
Regular reviews by Hon'ble Chief Minister with the District Collectors and Police Officials on the status of grievances and thereby making the departments and officials concerned more accountable is helping the public to have trust in the government. Majority of the grievances relate3 to felt needs of a common man and these are essentially related to pension, ration cards, house pattas, housing and welfare endowments.

MR.SPEAKER: All papers included in the agenda are deemed to be laid on the table of the House.

PAPERS LAID:

"A copy in each of the following Notifications:

i) G.O.Ms.No.66, Backward Classes Welfare (F) Department, dated 30th August, 2019, as required under Section 18(3) of the Andhra Pradesh State Commission for Backward Classes Act, 2019.
ii) G.O.Ms.No.74, Backward Classes Welfare (F) Department, dated 16th September, 2019, as required under Section 9(2) of the Andhra Pradesh (50 percent Reservation to BCs, SCs, STs and Minorities in Works Contracts and Service Contracts given on Nomination) Act, 2019.
iii) G.O.Ms.No.75, Backward Classes Welfare (F) Department, dated 17th September, 2019, as required under Section 8(2) of the Andhra Pradesh (50 percent Reservation to Women in Works Contracts and Service Contracts given on Nomination) Act, 2019.
iv) G.O.Ms.No.76, Backward Classes Welfare (F) Department, dated 27th September, 2019, as required under Section 7(2) of the Andhra Pradesh (50 percent Reservation to Women in all the Nominated Posts) Act, 2019.
v) G.O.Ms.No.77, Backward Classes Welfare (F) Department, dated 27th September, 2019, as required under Section 8(2) of the Andhra Pradesh (50 percent Reservation to BCs, SCs, STs and Minorities in all the Nominated Posts) Act, 2019."

On behalf of Minister for Roads and Buildings I request the Minister for Transport to move the motion.

(ప్రతిపక్ష నాయకులు, సభ్యులు తమ స్థానాలలో కూర్చున్నారు)

SRI PERNI VENKATA RAMAIAH: Sir, On behalf of the Hon'ble Minister for Roads and Buildings I beg to move:

"రోడ్లు భవనాల శాఖ తరఫున ప్రతిపాదిస్తున్నాను అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్య విధాన, కార్యక్రమ నిర్వహణ, నియమావళిలోని నియమాల కింద ఆవశ్యకమైన విధంగా దక్షిణమధ్య రైల్వేకి సంబంధించిన జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో పనిచేయుటకు గాను వారిలో ఒక సభ్యుడను ఎన్నుకొనుటకు ఈ సభ సభ్యులు ఉపక్రమిస్తున్నారు."

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"రోడ్లు భవనాల శాఖ తరఫున ప్రతిపాదిస్తున్నాను అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్య విధాన, కార్యక్రమ నిర్వహణ, నియమావళి లోని నియమాల కింద ఆవశ్యకమైన విధంగా దక్షిణమధ్య రైల్వేకి సంబంధించిన జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో పనిచేయుటకు గాను వారిలో ఒక సభ్యుడను ఎన్నుకొనుటకు ఈ సభ సభ్యులు ఉపక్రమిస్తున్నారు."

The Motion was adopted. I have an announcement to make.

ANNOUNCEMENT

I am to announce to the House that for the conduct of Election of One Member from Andhra Pradesh Legislative Assembly to serve on each of the following re-constituted Zonal Railway Users Consultative Committee of South Central Railway, I fix the following programme;

I. Zonal Railway Users Consultative Committee:
South Central Railway

1.	Last date for filing of Nominations	:	1.00 P.M. to 5.00 P.M. on 13-12-2019 (Friday)
2.	Date for Scrutiny of Nominations	:	4.00 P.M. on 14-12-2019 (Saturday)
3.	Last date for withdrawal of Nomination(s)	:	5.00 P.M. on 16-12-2019 (Monday)
4.	Date on which a poll shall, if necessary, be held	:	From 9.00A.M. to 4.00P.M. on:17-12-2019(Tuesday)

వాయిదా తీర్మానం

రాష్ట్రంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను దారి మళ్లింపు మరియు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ శ్రీ అనగాని సత్యప్రసాద్ మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల నుండి లేశారు.)

GOVERNMENT BILLS

MR.SPEAKER: Now, let us take up Government Bills.

1. THE ANDHRA PRADESH STATE COMMISSION FOR SCHEDULED CASTES BILL, 2019

MR.SPEAKER: I shall now request the Minister for Social Welfare to move the motion for the introduction of “The Andhra Pradesh State Commission for Scheduled Castes Bill, 2019.”

SRI PINIPE VISWARUPU(MINISTER FOR SOCIAL WELFARE): Hon’ble Speaker Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh State Commission for Scheduled Castes Bill, 2019.”

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh State Commission for Scheduled Castes Bill, 2019.”

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

(వేలాది కూలీలు నష్టపోతున్నారు.“ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించాలి“ “ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించాలి“ అంటూ పోడియం ముందు ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు”)

2. THE ANDHRA PRADESH STATE COMMISSION FOR SCHEDULED TRIBES BILL, 2019.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister(Tribal Welfare) to move the motion for the introduction of “The Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2019”.

SMT.PUSHPA SRIVANI (DEPUTY CHIEF MINISTER (TRIBAL WELFARE)): Hon’ble Speaker Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2019.”

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2019.”

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

3. THE ANDHRA PRADESH DISHA BILL-ANDHRA PRADESH SPECIAL COURTS FOR SPECIFIED OFFENCES AGAINST WOMEN AND CHILDREN BILL, 2019

MR.SPEAKER: I shall now request the Minister for Home to move the motion for the introduction of the Andhra Pradesh Disha Bill-Andhra Pradesh Special Courts for Specified Offences against Women and Children Bill, 2019.

SMT.MEKATHOTI SUCHARITHA(MINISTER FOR HOME & DISASTER MANAGEMENT): Hon'ble Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Disha Bill-Andhra Pradesh Special Courts for Specified Offences against Women and Children Bill, 2019."

MR. SPEAKER: Motion moved.

Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Disha Bill-Andhra Pradesh Special Courts for Specified Offences against Women and Children Bill, 2019."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

MR. SPEAKER: I shall now request the Minister for Home to move the motion for taking into consideration the Andhra Pradesh Disha Bill-Andhra Pradesh Special Courts for Specified Offences against Women and Children Bill, 2019.

SMT.MEKATHOTI SUCHARITHA (MINISTER FOR HOME & DISASTER MANAGEMENT): Hon'ble Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Disha Bill-Andhra Pradesh Special Courts for Specified Offences against Women and Children Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the Minister will explain the salient features of the Bill.

శ్రీమతి మేకతోటి సుచరిత (SMT. MEKATHOTI SUCHARITHA): అధ్యక్షా ఈ రోజు మహిళల భద్రత పట్ల చారిత్రాత్మక బిల్లును ప్రవేశపెట్టే అవకాశాన్ని, అదృష్టాన్ని కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. మా ముఖ్యమంత్రి గారు మహిళా పక్షపాతి. దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత మహిళను హోమ్ మంత్రిగా చేయడం, గిరిజన మహిళను ఉప ముఖ్యమంత్రిగా చేయడం జరిగింది. అదేవిధంగా అనేక మంది మహిళలకు శాసనసభ్యులుగా అవకాశం కల్పించడం, ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలకు నామినేటెడ్ పోస్టుల్లో కానివ్వండి, నామినేటెడ్ పదవులలో 50శాతం అవకాశాలు కల్పించినటువంటి ఘనత మా ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. ఈరోజు దేశ వ్యాప్తంగా ప్రజలందర్నీ కుదిపేసే సంఘటనలు కొన్ని జరుగుతూ ఉన్నాయి. ఢిల్లీలో నిర్భయ ఘటన, జమ్మూకశ్మీర్‌లో కథువాలో జరిగిన ఒక బాలికపై జరిగిన ఘటన, అలాగే ఈమధ్య హైదరాబాదులో

జరిగినటువంటి దిశ ఘటన. ఈ ఘటన చూసి దేశవ్యాప్తంగా మానవత్వం ఉన్న ప్రతిఒక్కరూ కూడా చలించిపోవడం జరిగింది. అలాగే ఆడపిల్ల ఉన్న ప్రతి తల్లిదండ్రులు కూడా ఆ దిశ స్థానంలో తమ బిడ్డను ఊహించుకుని భయపడే పరిస్థితి వచ్చింది. అర్ధరాత్రి ఆడది ఒంటరిగా తిరిగినప్పుడే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు అని మహాత్మాగాంధీ చెప్పిన మాటలు ఏవైతే ఉన్నాయో.. కనీసం పట్టపగలు కూడా మహిళ స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు ఈరోజు దేశంలో నెలకొని ఉన్నాయి.

ఉ.11.40

(అప్పటికే పోడియం వద్దకు వచ్చిన కొంతమంది ప్రతిపక్ష సభ్యులు ఉపాధి హామీ బిల్లులను చెల్లించనందున నిరసన తెలియజేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.)

మా గౌరవ ముఖ్యమంత్రిగారు "దిశ" ఘటనతో పూర్తిగా చలించిపోయారు. మన రాష్ట్రంలో మహిళా రక్షణకు ప్రత్యేక చట్టాలను తీసుకురావలసిన ఆవశ్యకత ఉందని గౌరవ ముఖ్యమంత్రిగారు చిత్తశుద్ధితో ఈ బిల్లును తీసుకురావడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలందరికీ "జగనన్న ఒక రక్ష, ఎవరైనా మహిళల మీద చేయి వేస్తే – పడుతుంది కఠిన శిక్ష" అనే విధంగా ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ బిల్లును తీసుకురావడం జరుగుతోంది. ఏదైనా నేరం జరిగితే వారిని నాలుగు నెలల వరకూ కూడా విచారణ జరపకుండా, శిక్షలు పడకుండా ఉన్న సంఘటనలు జరుగుతూ ఉన్నాయి. దానివల్ల నేరం చేసిన వాళ్లు నిర్భయంగా సమాజంలో తిరుగుతోన్న పరిస్థితుల్ని కూడా మనం చూస్తున్నాము. అలాంటి పరిస్థితుల్లో ఎవరైతే నేరం చేశారో వారిని 14రోజుల్లో విచారణ పూర్తిచేసి, 21రోజుల్లో శిక్షపడేలాగా ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడమేకాకుండా ప్రత్యేక కోర్టులు ఏర్పాటుచేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ దిశగా ఈరోజు ఈ బిల్లును ప్రవేశపెట్టడం, ఈ బిల్లుద్వారా రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ కూడా రక్షణ కల్పించి ఒక తోబుట్టువుగా ముఖ్యమంత్రిగారు భద్రత కల్పించాలనుకోవడం ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలందరూ చేసుకున్న అదృష్టం.

ఎందుకంటే మనం చూస్తూ ఉన్నాం. ఈరోజు చిన్నపిల్లల దగ్గరనుండి, పెద్దవాళ్ల వరకూ మహిళలందరూ కూడా ఎంతో అభద్రతాభావంతో ఉన్నారు. మహిళల మీద ఏ నేరాలు చేసినా గానీ ఏవిధమైన శిక్ష పడకుండా తప్పించుకోవచ్చు అని నిర్భయంగా తిరుగుతోన్న పరిస్థితులు ఈరోజు రాష్ట్రంలో, దేశంలో ఉన్న పరిస్థితుల్లో మన రాష్ట్రంలో ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ భద్రత కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు పూనుకున్నందుకు ఈ రాష్ట్ర మహిళలందరి తరఫున ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ప్రతి జిల్లాలో ఒక ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుచేయాలని ఈ బిల్లు ద్వారా తీసుకురావడం జరిగింది. తద్వారా ఎవరైతే నేరానికి పాల్పడ్డారో వారందరికీ త్వరితగతిన కఠినమైన శిక్షలు అమలుపరిచేందుకు అనుగుణంగా కూడా ఈ చట్టం చేయబోతున్నారు. ఎవరైతే మహిళల పట్ల సామాజిక మాధ్యమాల్లో

కానివ్వండి, ఏవైనా ఇతర మాధ్యమాల ద్వారా గాని, ఫోన్ల ద్వారా అసభ్యంగా మాట్లాడినా, ప్రవర్తించినా వాళ్లకు రెండు సంవత్సరాలు కారాగార శిక్షతోపాటుగా లక్ష రూపాయల జరిమానా విధించే విధంగా సెక్షన్ 354(ఇ) తీసుకురావడం జరుగుతుంది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ సెక్షన్‌ను ఉల్లంఘించి శిక్ష పడినవాళ్లు బయటకొచ్చి మళ్లీ అటువంటి నేరాలకే పాల్పడితే వారికి నాలుగు సంవత్సరాలు కఠిన శిక్ష పడే అవకాశాన్ని ఈ చట్టం ద్వారా కల్పించడం జరుగుతుంది.

అదేవిధంగా 354(ఎఫ్). దీనివల్ల బాలలు కానివ్వండి, బాలికలు కానివ్వండి వారిపట్ల ఎవరైతే అసభ్యంగా ప్రవర్తిస్తారో వాళ్లమీద అత్యాచారానికి గాని, అఘాయిత్యాలు చేయడానికి గాని ఎవరైతే ప్రయత్నంచేస్తారో, అలాంటి ప్రయత్నం చేసిన వారికి పది సంవత్సరాల నుంచి పద్నాలుగు సంవత్సరాల వరకు గరిష్టంగా కారాగార శిక్ష విధించే విధంగా ఈ చట్టంలో మార్పులు తీసుకురావడం జరిగింది.

అదేవిధంగా 354(జి) సెక్షన్ ద్వారా అధికారులు కానివ్వండి, అంటే హాస్టల్స్‌లో ఉన్న పిల్లల మీద హాస్టల్ వార్డెన్స్ కానివ్వండి, పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినీ విద్యార్థుల పట్ల పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు కానివ్వండి, లేదంటే ఏదైనా జైలు శిక్ష పడి ఉన్న మహిళా ఖైదీల పట్ల అక్కడున్న పోలీసులు కానివ్వండి, ఎవరైనా అత్యాచారయత్నం చేసినట్లయితే వాళ్లకు కఠినమైన శిక్షలు విధించే విధంగా 354(జి)తీసుకురావడం జరగుతుంది. ఇవన్నీ కూడా రాష్ట్రంలో ప్రతి మహిళ తెలుసుకోవాల్సిన చట్టాలు. ఆంధ్రప్రదేశ్ మహిళల పట్ల అభయాంధ్రప్రదేశ్‌గా ఉందని నిరూపించేవిధంగా ఈ చట్టాలను తీసుకురావడం జరిగింది. ఇవన్నీ కూడా సమర్థవంతంగా వినియోగించి ప్రతి మహిళ కూడా రక్షణ పొందాలని, ఇటువంటి చట్టాల ద్వారా మహిళకు రక్షణ కల్పించే దిశగా చర్యలు తీసుకున్న మా గౌరవ ముఖ్యమంత్రిగారికి మరొకసారి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): బిల్లుల కాపీలు సభ్యులందరికీ ఇవ్వండి.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT.PAMULA PUSHPA SRIVANI) : ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు శాసనసభలో ఇంత గొప్ప మహిళా భద్రత చట్టాన్ని తీసుకొచ్చినందుకు ఈ రాష్ట్ర ప్రజలందరి తరఫున ముఖ్యంగా మహిళలందరి తరఫున మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. అధ్యక్షా, తొలి అసెంబ్లీ సమావేశాల నుంచి ఎన్నో చారిత్రాత్మక చట్టాలను చేస్తున్నందుకు సభాపతిగా మీకు కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. అధ్యక్షా ఈరోజు ఈ చట్టాన్ని ఒక డెప్యూటీ సిఎంగానే కాకుండా ఒక సామాన్య కుటుంబానికి చెందిన మహిళగా కూడా నా సంపూర్ణ మద్దతను తెలుపుతున్నాను. దేశం మొత్తం “దిశ” ఘటన తర్వాత స్టేట్‌మెంట్లకే

పరిమితమైపోతే మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు మాత్రం ఈ దేశానికే దిశా నిర్దేశం చేసే చట్టాన్ని రూపొందించినందుకు గర్వపడుతున్నాము.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇంత గొప్ప మహిళాపక్షపాతి అయిన జగన్మోహన్‌రెడ్డిగారి మంత్రివర్గంలో డెప్యూటీ సిఎంగా గిరిజన మహిళను అయిన నాకు అవకాశం ఇచ్చినందుకు గర్వపడుతున్నాను. నా జీవితాంతం జగన్మోహన్‌రెడ్డిగారికి రుణపడి ఉంటానని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ చట్టం మాలో ఒక నమ్మకాన్ని కలిగించింది. నిత్యం నరకంలో నడిచే యావత్తు మహిళా లోకానికి నమ్మకాన్ని కలిగించింది. ఆ నమ్మకం ఎలాంటిదంటే ఈ చట్టం వలన న్యాయస్థానంలో న్యాయదేవత కళ్లకు గంతలు తెరుచుకుని ఆడవాళ్లపై అఘాయిత్యాలకు పాల్పడినవారిపై ఆదిపరాశక్తిగా మారి శిక్షిస్తుందన్న నమ్మకం కలిగింది. అధ్యక్షా, ఈ చట్టం పోలీసుల తలమీద కనిపించే మూడు సింహాలు, కనిపించని నాల్గవ సింహం ఒక్కటై ఆడవాళ్లను హింసించే మానవ మృగాలను వెంటపడి, వేటాడతాయన్న నమ్మకం కలిగించింది.

అధ్యక్షా, ఈ చట్టం అనాదిగా, అల్లరిమూకలు, ఆకతాయిలు, అరాచకశక్తుల రాక్షసక్రీడకు బలైపోతున్న మహిళల గుండె మంటల్ని చల్లార్చి, ధైర్యాన్ని నింపిందన్న నమ్మకాన్ని కలిగించింది. అధ్యక్షా, స్త్రీ అంటే అవసరాలు తీర్చే యంత్రంగానో, అవమానాల కోసమే పుట్టే ప్రాణంగానో, రేపిస్టులకు ప్రయోగశాలగానో భావించే ఈ సమాజంలో ఆ స్త్రీకి ఒక రక్షణకవచంగా ఈ చట్టం ఒకటి వచ్చిందన్న నమ్మకం ఈరోజు కలిగింది. నిన్నటివరకూ ఈ రాష్ట్రంలో గానీ, ఈ దేశంలో గానీ మహిళల మానసిక స్థితి చాలా దయనీయంగా ఉండేది. దిశ అత్యాచారం, హత్య చూసినతర్వాత ఒక్కసారిగా మహిళల మానసిక సంఘర్షణ రోడ్డుకు ఎక్కింది. తండ్రి వయస్సులో ఉన్నోళ్లు, తమ్ముడిలా చూసినోళ్లు, స్నేహితులుగా మెలిగినోళ్లు, పాఠాలు చెప్పే లెక్చరర్లు, గుర్తు తెలియనివాళ్లు, ఇలా ఎవరుబడితే వాళ్లు ఆడవాళ్ల జీవితాలను అడవిమృగాల లాగా దారుణాతిదారుణంగా అత్యాచారాలు చేసి చంపేస్తున్నారు. మనం ఏమి చేసినా ఎవడూ అడిగేవాడులేడులే అన్న పొగరుతో రెచ్చిపోతున్నారు. కానీ ఈరోజు అలాంటివాళ్లకు బలైపోతోన్న ఆడవాళ్ల తరఫున అడిగే చట్టం ఒకటి వచ్చిందన్న విషయాన్ని తెలియజేస్తూ, ఆ చట్టాన్ని అమలుచేసే దమ్మున్న ముఖ్యమంత్రి మన వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారే అనే నమ్మకం ఈరోజు యావత్తు మహిళాలోకానికి కలిగింది. నిన్నటివరకూ నాకే కాదు, ఈ దేశంలోని ఏ మహిళకు కూడా ఆ నమ్మకం లేని పరిస్థితి ఉంది. ఇప్పటివరకూ మనకు అనేక చట్టాలున్నాయి. నిర్భయ చట్టం, పోక్సో చట్టం, వరకట్న వేధింపుల చట్టం, ఇండియన్ పీనల్ కోడ్ గొప్ప న్యాయవ్యవస్థ, పటిష్టమైన పోలీసు వ్యవస్థ అన్నీ ఉన్నాయి. కానీ "దిశ" సంఘటన జరిగిన తర్వాత ఆ చట్టాలు శిక్షిస్తాయన్న నమ్మకం ఎవరికీ కలుగలేదు.

ఉ.11.50

అందుకే దిశను చంపిన మృగాలు దిక్కులేని కుక్క చావులా తక్షణమే చావాలని దేశంలోని ప్రతి మహిళా గుండెలు అవిసేలా గొంతెత్తి నినదించింది. దిశను దారుణంగా చంపిన ఆ నలుగురు ఎన్‌కౌంటర్ అయితే ప్రతి మహిళా శభాష్ పోలీస్ అన్నారు. చట్టమంటే భద్రతా, భయం రెండూ కలిగించాలి. అలా కానపుడు ఆ చట్టం బలవంతులకు చుట్టం అవుతుంది గానీ, బలహీనులకు న్యాయం చేసే చట్టం అవ్వదు. అందుకే ఈ పరిస్థితుల్లో మార్పు తెచ్చేందుకు మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఒక గొప్ప చట్టాన్ని తీసుకువచ్చారు.

మా నాయకుడి పాదయాత్ర సమయంలో నేను గానీ, మా పార్టీ నాయకులు గానీ, ఈ రాష్ట్రంలోనున్న ప్రతి వైఎస్సార్ పార్టీ కార్యకర్త గానీ ఒక మాట చెప్పేవాళ్లం. అన్న వస్తున్నాడు, మనకు అండగా నిలుస్తాడు అని చెప్పేవాళ్లం. ఈరోజు ఈ చట్టం చూసిన తరవాత, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆడబిడ్డకి నిజంగానే మా అన్న వచ్చాడు అన్న విశ్వాసం కలిగింది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఇద్దరు ఆడబిడ్డల తండ్రిగా మొన్న శాసనసభలో దిశా ఘటనపై చలించిపోయినపుడు మహిళలుగా ఇక్కడున్న నేను, మా మంత్రులు, మా ఎమ్మెల్యేలే కాదు ఈ రాష్ట్రంలోనున్న ప్రతి ఆడబిడ్డ ఇన్నాళ్లకు మన కన్నీళ్లు తుడిచే అన్న వచ్చాడు అన్న నమ్మకం కలిగించింది. ఆరోజు జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడినపుడు ముఖ్యమంత్రి గారిలో ఒక ఆడ కూతురికి అన్యాయం జరిగితే స్పందించే ఒక తండ్రి కనిపించాడు. ఒక చెల్లిపై ఆఘాయిత్యం జరిగితే స్పందించే ఒక అన్న కనిపించాడు. ఒక అక్కపై ఆఘాయిత్యం జరిగితే స్పందించే ఒక తమ్ముడు కనిపించాడు.

చందమామలో మనం వెన్నెలను, అందాన్ని చూస్తాం, కొంతమంది మాత్రం చందమామలో ఉన్న మచ్చనే చూస్తారు. గౌరవ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారికి ఆరోజు టోల్‌గేట్ మాత్రమే కనిపించింది. అది చందమామలో ఉన్న మచ్చ కాదు, వాళ్ల మనసులో ఉన్న మచ్చ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఎన్నికల ఫలితాల తరవాత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గారు బెజవాడ దుర్గమ్మ సాక్షిగా ఆయన తల్లి విజయమ్మ సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. తన భర్త వైఎస్సార్ అంత గొప్పవాడు తన బిడ్డ అయ్యాడని ఉద్వేగంతో ఆరోజు విజయమ్మ గారు కన్నీళ్లు పెట్టుకున్నారు. అమ్మ కన్నీళ్లు పెడితే ఒక్క క్షణమైన ఆగలేని జగనన్న ఆరోజు ఆమె కన్నీళ్లను తుడిచి ఓదార్చిన సందర్భం తలచుకుంటే మన కళ్లల్లో ఈరోజుటికి కూడా నీళ్ళ సుడులు తిరుగుతాయి. తన తల్లి కన్నీళ్లు పెడితే

ఎలా స్పందించి ఆ కన్నీటిని తుడిచారో ఈరోజు ఈ రాష్ట్రంలో ఏ తల్లి కన్నీళ్లు పెట్టినా అలాగే స్పందిస్తాడన్న నమ్మకం ఈ చట్టంద్వారా జగనన్న కల్పించారన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అమ్మలోని మొదటి అక్షరం, నాన్నలోని రెండవ అక్షరం కలిపితే 'అన్న' అవుతుంది. విజయమ్మ గారిలో మమకారం వైఎస్సార్ గారిలోని మానవత్వం రెండూ కలిపితే మా జగనన్న అవుతారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఈ రాష్ట్రంలో మహిళలకు 'అన్న' ఉండవచ్చు, ఉండకపోవచ్చు, కానీ కన్నీళ్లు కార్చే ప్రతి ఆడబిడ్డకు జగనన్న అండగా ఉంటారన్న నమ్మకం ఈ చట్టాన్ని చూస్తే అర్థం అవుతుంది. ఈ చట్టంపై ఎందుకు ఇంత నమ్మకం కల్గిందంటే, మన రాష్ట్రంలో ఈ చట్టం చేయమని ప్రతిపక్షం వాళ్లు అడగలేదు, ఏ ప్రజా సంఘం, మహిళ సంఘం నిలదీయలేదు, ఏ మహిళా రోడ్డు ఎక్కలేదు, కానీ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఆడవాళ్లపై జరుగుతున్న అకృత్యాలు చూసి, చలించి, క్రూరమృగాలు మనుషుల మధ్య తిరగడం భావ్యం కాదని భావించి ఈరోజు ఈ చట్టాన్ని తీసుకొచ్చారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ చట్టం మహిళలకు నమ్మకాన్ని ఇవ్వడమే కాదు, మృగాలకు భయాన్ని కూడా పుట్టిస్తుందని తెలియజేస్తున్నాను. ఇప్పటివరకు ఎక్కడా జరగని విధంగా ఆడవాళ్లపై అత్యాచారం, హత్య జరిగినట్లు తేలితే మొదటివారంలోనే కేసు విచారణ, మూడు వారాల్లోనే శిక్షపడేలాగా, అది కూడా మరణ శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు.

అదేవిధంగా ఈనాడు సోషల్ మీడియాలో మహిళలపై దారుణంగా పోస్టింగ్స్ పెట్టేవాళ్లకు మొదటిసారి చేస్తే రెండేళ్లు శిక్ష, రెండోసారి చేస్తే నాలుగేళ్లు శిక్ష విధించే విధంగా ఈ చట్టాన్ని రూపొందించారు. అదేవిధంగా ప్రతిజిల్లాలో కూడా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటుచేస్తామన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

మొన్న మహిళా భద్రతపై చర్యను అడ్డుకున్న చంద్రబాబు నాయుడు గారిని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను. వారి 40 ఏళ్ల రాజకీయ జీవితంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఏనాడైనా మహిళల భద్రత కోసం ఇంత పటిష్టమైన చట్టం తీసుకురావాలన్న ఆలోచన వారికి రాలేదు. ఈరోజు మహిళల భద్రతపై తీసుకొస్తున్న ఈ చట్టంపై స్పందించడానికి ఇష్టంలేక వాకౌట్ చేసి వెళ్లిపోయారు. వీరికి మహిళలపట్ల ఎంత చిత్తశుద్ధి ఉందనేది తెలుస్తోంది. వీళ్ల (ప్రతిపక్ష) ప్రభుత్వ హయంలో ఎంతోమంది మహిళలపై ఎన్నో అకృత్యాలు, అఘాయిత్యాలు జరిగాయి. దానికి ఉదాహరణ నేను కూడా బాధితురాలిని అధ్యక్షా. ఎన్నికల రోజు వాళ్ల పార్టీకి సంబంధించి ఎమ్మెల్సీ సమక్షంలో తెలుగుదేశం పార్టీకి

చెందిన జెడ్‌పిటిసి భర్త, ఎంపీపీ భర్త, అక్కడకున్న తెలుగుదేశం నాయకులందరూ కూడా ఆరోజు నాపై దాడి చేసి చట్టాన్ని చేతిలో తీసుకుని, చట్టంలోనున్న లూప్‌హోల్స్‌ను అడ్డం పెట్టుకొని, కనీసం చార్జ్‌షీట్ కూడా వేయకపోతే జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని ఆధారాలు సమర్పించి, జూన్ నెలలోనో, జూలై నెలలోనో చార్జ్‌షీట్ వేశారంటే మహిళలకు వీళ్లు ఇచ్చే భద్రత ఏ రకంగా ఉందో అర్థం అవుతుంది.

చివరగా ఒక్క మాట చెబుతాను. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువుతీరుతుంటారని అంటుంటారు. ఈ చట్టం వచ్చిన తరవాత ఈ రాష్ట్రంలో మహిళలు గౌరవింపబడతారని నేను ఘంటాపథంగా చెబుతున్నాను.

జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ఈ రాష్ట్రంలో దేవతలు కొలువుతీరుతారన్న నమ్మకం మాకు కలిగింది. దిశ ఘటన తరవాత గొప్ప బిల్లును తీసుకొచ్చి ఈ దేశానికే దిశా నిర్దేశంగా నిలిచిన ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఒక మహిళా మంత్రిగా నా జీవితంలో ఇక ఎప్పటికీ ఇంతకంటే గొప్ప బిల్లు వస్తుందని నేను అనుకోవడం లేదు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అలాంటి మహిళా భద్రతా చట్టాన్ని నేను సంపూర్ణంగా బలపరుస్తూ యావత్ మహిళా లోకం తరఫున జగన్మోహన్ రెడ్డి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీమతి తానేటి వనిత (SMT. TANETI VANITHA)ః ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు మన ఆంధ్రప్రదేశ్‌లో మహిళలందరికీ అండగా ఉండడానికి గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారు ఒక కొత్త బిల్లు తెచ్చారు. ఆ బిల్లుపై మాట్లాడే అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మహిళలందరి తరఫున కూడా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

చాలా కాలంగా మన రాష్ట్రంలో చాలామంది మహిళలు, చిన్నపిల్లలు, యువతులు ఎంతో ఇబ్బందిపడడం చూశాం. భారతదేశంలో కూడా రోజురోజుకు చాలాకేసులు నమోదు అవుతున్నాయి. ఈరోజున మహిళలకు భద్రత లేకుండా పోయింది. అలాంటి పరిస్థితుల నుంచి మహిళలందరికీ కూడా భద్రత కల్పిస్తూ, మీ అందరికీ అండగా ఉన్నానని, మీ అందరికీ భరోసా ఇస్తున్నానంటూ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక కొత్త చట్టాన్ని తీసుకురావడం అనేది మొత్తం మహిళాలోకం అంతా హర్షిస్తోంది.

మనం కొన్ని కేసులు చూశాం, 2012లో నిర్భయ కేసు చూశాం, కొద్దిరోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన దిశ కేసు చూశాం. కొన్ని మాత్రం మీడియా ముందుకు రావడంవల్ల అవి అందరికీ తెలియడం, ప్రపంచానికి తెలియడం జరుగుతుంది. కానీ చాలామంది మహిళలు, చాలామంది యువతులు, బాలికలు, పసికందులకు సంబంధించిన ఎన్నో కేసులు బయటికి రానివి ఉన్నాయి. అలాంటి వాళ్లందరినీ దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రివర్యులు చట్టం తీసుకొచ్చారు. చట్టం చేయమని ఎవరూ కూడా ఆయన దృష్టికి తీసుకువెళ్లలేదు. మహిళలందరి పక్షాన ఎంతో మానవత్వంతో ఆలోచించి ఈరోజు చక్కటి చట్టాన్ని తీసుకొచ్చారు.

మ.12.00

ముఖ్యంగా మనదేశంలో మహిళందర్నీ గౌరవిస్తున్నారు. మహిళలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు ఉంటారని తెలుసు. మనందరం పరాయి స్త్రీలో మాతృమూర్తిని చూస్తూ, గౌరవిస్తూ మాతృమూర్తికి ఎంతో ప్రాధాన్యం ఇవ్వవలసిన అవసరముంది. మహిళలు ఆదిపరాశక్తిగా, దేవతగా పూజింపబడిన ఈ గడ్డపై నిత్యం ఏదో ఒక చెడు వార్త వింటునే ఉన్నాం. లైంగిక వేధింపులు, లైంగిక దాడులతోపాటు హత్యలు కూడా చేయడం చూస్తున్నాం. ఇలాంటివి చూస్తుంటే సమాజం ఎటువైపు వెళుతుందనే భయం మనకు వేస్తోంది. మనదేశం అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోటీ పడుతున్నా కూడా ఇంకా ఇలాంటి భయంకరమైన సంఘటనలు జరగడం వలన ఆడపిల్లల తల్లిదండ్రులు భయపడే పరిస్థితులు ఉన్నాయి. విశాఖ జిల్లాలో మాడుగుల మండలం, వాకపల్లి గ్రామానికి చెందిన శ్రీదేవి అనే గిరిజన మహిళపై అత్యాచారం జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక శాసనసభ్యుడు వనజాక్షి అనే ఒక ఎమ్మార్వో విధి నిర్వహణలో భాగంగా ఇసుక ర్యాంపుల దగ్గరికి వెళితే, ఆవిడను ఈడ్చి, కొట్టి ఎంత ఇబ్బంది పెట్టారో మేమంతా చూశాం. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్ర బాబునాయుడు గారు ఏమాత్రం కూడా మహిళలకు అండగా నిలబడకుండా, వాళ్ల శాసనసభ్యుడిని మాత్రం వెనుకేసుకొని రావడం అనేది చాలా బాధాకరం. ఈరోజున మేమందరం ముక్తకంఠంతో అలాంటి సంఘటనలను వ్యతిరేకిస్తున్నాం. ఈరోజున దిశ సంఘటనలో చాలా మంది మహిళలు రోడ్డు మీదకి రావడం జరిగింది. దిశ సంఘటనలో ఎవరైతే నిందితులు ఉన్నారో వారందర్నీ కూడా వెంటనే శిక్షించాలనే అభిప్రాయాన్ని ముక్తకంఠంతో తెలియజేయడం జరిగింది. ఆ సందర్భంలో చాలా మంది ప్రజలు వారిని వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలనే అభిప్రాయాన్ని తెలిపారు. నిజంగా ఈరోజున చిన్నపిల్లల మీద జరుగుతున్న దాడుల్ని చూస్తుంటే అలాంటి వారిని వెంటనే ఎన్‌కౌంటర్ చేస్తే బాగుంటుందనే ఆలోచన ఒక మహిళగా, ఒక తల్లిగా నాక్కూడా కలిగింది. అయితే ఈరోజున అత్యాచారాలకు గురవుతున్న మహిళందరికీ ముఖ్యంగా పసికందులకు, బాలికలకు అండగా, జగనన్న ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడం మాఅందరికీ ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది. గత ప్రభుత్వ పరిపాలనా కాలమంతా ఒక

*** కాలమే. సాధారణ మహిళ దగ్గర నుంచి, ఒక జిల్లాకి ప్రథమ పౌరురాలైన జిల్లా ప్రజాపరిషత్తు చైర్‌పర్సన్ వరకు, చిరుద్యోగుల వరకు కూడా ఇలాంటి వేధింపులకు గురి కావడం ఆరోజు ప్రభుత్వంలో చూశాం. అలాగే గుంటూరు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని దాచేపల్లిలో 9సంవత్సరాల మైనర్ బాలి కపై ఒక వృద్ధుడు లైంగిక దాడి చేసినప్పుడు ప్రభుత్వం ఏవిధంగా స్పందించిందో మనందరికి తెలుసు.

అంతేగాక, గత ప్రభుత్వం పాలు పోసి పెంచిన కాలనాగు కాల్‌మనీ *** వందలాది కుటుంబాలను, వేలాది మందిని శారీరకంగా హింసించి, మానసిక క్షోభకు గురి చేసి, ఏవిధంగా తెలుగు తమ్ముళ్లు ఇబ్బంది పెట్టారో మనకు తెలుసు. అలాంటి కేసుల్లో కూడా వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కాల్‌మనీ కేసులో మనుషులు ఎక్కడ దొరికిపోతారో అని ఆరోజున అంబేద్కర్ స్మృతివనం అని చెప్పి ఇప్పు డున్న ప్రతిపక్షనేత సభను డైవర్ట్ చేయడం జరిగింది. ఈరోజుకీ అంబేద్కర్ గారికి స్మృతివనం కట్టించిందే లేదు, 125అడుగుల విగ్రహాన్ని పెట్టించిందీ లేదు, ఈ కాల్‌మనీ కేసులో విచారణ జరిపించిందీ లేదు. నేను మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని ఈకాల్‌మనీ కేసులో విచారణ జరిపించాలని కోరుతున్నాను. గతప్రభుత్వంలో నేరస్తులపై తీసుకున్న చర్యల కంటే నేరాన్ని నిలదీసిన వారిపై తీసుకున్న చర్యలు అధికం. ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు ఆరోజున కాగితాలకే పరిమితం చేశారు. ఆ ఘనత ప్రతిపక్షనేతకే దక్కింది. గత ప్రభుత్వ హయాంలో తెలుగుతమ్ముళ్లు వీధి వీధినా బెల్టు షాపులు పెట్టి మంచినీళ్లు దొరికాయో లేదో గానీ మద్యం మాత్రం ఏరులైపారింది. మా నియోజకవర్గంలోనే మద్యంశాఖ మంత్రిగారు ఉండేవారు. ఆయన బీరును హెల్త్ డ్రింక్‌గా కూడా ప్రమోట్ చేశారు. అప్పటి ముఖ్యమంత్రిగారు మా నియోజకవర్గానికి వచ్చి ఒక మీటింగు కండక్ట్ చేసినప్పుడు ఇక్కడ బెల్టుషాపులు ఉంటే బెల్టు తీస్తానని చెప్పిన మాట వాస్తవం. ఈరోజు వరకు కూడా ఎక్కడా బెల్టుషాపులను రద్దు చేయలేదు. కానీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఏ వీధిలో చూసినా, ఎక్కడ చూసిన, బెల్టుషాపులు లేకుండా చేసిన ఘనత మన ముఖ్యమంత్రిగారికే దక్కింది. ఈరోజున మద్యం వల్ల రాష్ట్రానికి ఎంతో ఆదాయం వస్తుందని తెలుసు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంకా ఇబ్బందిగా ఉన్నప్పటికి కూడా గౌ.ముఖ్యమంత్రి వర్యులు మహిళా కుటుంబాలు సంతోషంగా ఉండాలని, మహిళల ముఖాల్లో ఆనందం చూడాలని, ఈ బెల్టుషాపులను కూడా రద్దు చేయడం జరిగింది. అంతేకాక మద్యం షాపులు సగానికి తగ్గించి, మిగిలిన షాపులు ప్రభుత్వం నడిపే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఆయన మద్యపాన నిషేధాన్ని నాలుగు దశల్లో అమలు చేస్తానని చెప్పడం జరిగింది. దానికి మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈరోజున మహిళందరూ ఎంతో సంతోషంగా ఉన్నారు. మేము గడపగడపకి వెళ్లినప్పుడు కొంతమంది మహిళలు డైరెక్టుగా చెప్పడం జరిగింది. వారు వేరే పార్టీకి చెందిన వారైనప్పటికి, మీ ప్రభుత్వం వస్తే మేము మీకు సపోర్టు చేస్తాం మీరు బెల్టుషాపులు తీయించేయండని చెప్పడం జరిగింది. నిజంగా పార్టీలకు అతీతంగా మహిళలందరూ కూడా ఈ మద్యం నియంత్రణను స్వాగతిస్తున్నారు. ఈరోజు చాలా కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తుందంటే దానికి

*** Expunged as ordered by the Chair

కారణం మన గౌరవ ముఖ్యమంత్రివర్యులని చెప్పడానికి సందేహం లేదు. అభం శుభం తెలియని బాలికల మీద లైంగిక దాడులు జరుగుతున్నాయి. మన భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలు బీటలు వారుతున్నాయి. ఇలాంటి చర్యలను అంతమొందించడానికి సమర్థవంతమైన, వేగవంతమైన దర్యాప్తు అవసరం అవుతుంది. వీరికి కఠిన శిక్షలు వేయవలసిన అవసరం ఉంది. మనమందరం కూడా చదువుకునే రోజుల్లో పాఠాల్లో చరిత్రను చదువుకున్నాం. చరిత్ర గురించి విన్నాం. అయినా ఇప్పటివరకు కూడా చరిత్రలో కనీవినని సంఘటనలు, మనరాష్ట్రంలో మనకు చేసి చూపిస్తున్న యువ నాయకుడు, మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఒక్కొక్కసారి చాలా ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. ముందుగా మన జగన్ అన్నకి పేరు పెట్టేటప్పుడు రాజశేఖర్ రెడ్డిగారు ఏం ఆలోచించి పెట్టారో తెలియదు. కానీ నిజంగా జగన్మోహన్ అంటే అర్థం ఈరోజున ప్రపంచమంతా కూడా అభిమానం పొందే విధంగా, ఆయన చేసిన సంక్షేమ పథకాలు, ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచమంతా ఒకసారి ఆంధ్రప్రదేశ్ వైపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారి వైపు చూసేలా చేస్తున్నాయి. నిజంగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు అందరికీ ఆశ్చర్యం కలిగే విధంగా ఉన్నాయి. ఇంత చిన్న వయసులో, ఇంత తక్కువ కాలంలో, ఇంత చక్కటి పరిపాలన చేస్తున్నారని ఇతర రాష్ట్రాలు మన ఆంధ్రప్రదేశ్ వైపే చూస్తున్నాయంటే దానికి కారణం మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారని చెప్పడానికి గర్వపడుతున్నాను.

మొదటి కేబినెట్ దగ్గర నుంచి డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి ఆశయాలు నేరవేర్చే దిశగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలందరికీ కూడా 60శాతం రిజర్వేషన్లు కల్పించి, ఈరోజున ఒక దళిత మహిళని హోం మినిస్టర్‌గా చేయడం అలాగే ఒక గిరిజన మహిళని డిప్యూటీ సిఎంగా చేయడం చూశాం.

మ.12.10

గత ప్రభుత్వంలో గిరిజన శాఖకు అసలు మంత్రే లేకుండా చేశారు. కానీ మన గౌరవ ముఖ్యమంత్రి ఒక గిరిజన మహిళకి ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చి, గిరిజన శాఖను ఇవ్వడం అనేది చాలా హర్షించదగ్గ విషయం. ఈరోజున కేబినెట్‌లో మేము ముగ్గురు మహిళలం ఉన్నాం. గౌరవముఖ్యమంత్రి మహిళలకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారనేది కేబినెట్‌ని చూస్తేనే అర్థమవుతుంది. మాకు ఇచ్చిన బాధ్యతలను మేము నెరవేర్చడానికి కృషి చేస్తామని మీద్వారా ముఖ్యమంత్రివర్యులకి తెలియజేస్తున్నాం. ఆరోజున దివంగత నేత రాజశేఖర్‌రెడ్డిగారు హోంశాఖని ఒక మహిళకి ఇస్తే ఈరోజున మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు తండ్రిని మించిన తనయుడిగా రెండు అడుగులు ముందుకు వేసి మా దళిత మహిళకి హోంశాఖ ఇవ్వడమనేది నిజంగానే చరిత్ర.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల వారికి నామినేటెడ్ పదవులు, నామినేటెడ్ పోస్టులలో 50శాతం కేటాయించడమే కాకుండా అందులో మా మహిళలకి 50శాతం కేటాయించడమనేది చాలా అభినానించదగ్గ విషయం. ఇదివరకు రోజులలో డిసిసిబిలను చూసినా, ఏఎంసిలను చూసినా, మైనర్ ఇరిగేషన్ కమిటీలను చూసినా, స్కూల్ కమిటీలు చూసినా, గుడికి సంబంధించిన కమిటీలు చూసినా ఎక్కడా కూడా మహిళలకి ప్రాధాన్యత ఉండేది కాదు. అలాంటి కమిటీలలో ఈరోజున మా మహిళలు ఉంటున్నారంటే దానికి కారణం మన గౌరవముఖ్యమంత్రి. నిజంగా ముఖ్యమంత్రిగారు మహిళా పక్షపాతి అని చెప్పడానికి ఇవన్నీ చాలా తక్కువ. రాష్ట్రంలో ఏదైనా సంఘటన జరిగితే దానికి వచ్చే ఫలితాల వలన ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటాయి. కానీ మన రాష్ట్రంలో ఎలాంటి సంఘటనలు జరగకపోయినా పక్క రాష్ట్రంలో జరిగిన సంఘటనలు చూసి అలాంటి సంఘటనల వలన మన రాష్ట్రంలో ఆడపిల్లలు, మహిళలు ఇబ్బంది పడకూడదని చక్కటి చట్టాలను తీసుకువచ్చి ఈరోజున అందరికీ కూడా ఆదర్శప్రాయంగా నిలిచారు మన గౌరవముఖ్యమంత్రి.

(ప్యానల్ చైర్మన్ శ్రీ అంబటి రాంబాబు అధ్యక్షస్థానం వహించారు)

గత ప్రభుత్వంలో బాబు వస్తే, జాబు వస్తుందనే నినాదాలతో వాళ్లు అధికారంలోకి వచ్చారు. వాళ్లు వచ్చిన తరవాత ఎవరికీ ఉద్యోగాలు రాలేదు కానీ ఉన్న ఉద్యోగాలు పోయాయి. అదే మనప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్ల వ్యవస్థ, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. అంటే ఏ గ్రామానికి వెళ్లినా, నిరుద్యోగ యువత ఈరోజు ఉద్యోగం సంపాదించి బాబు పోయాడు కనుక నాకు జాబు వచ్చిందని వాళ్లు ఎంతో సంతోషంగా, ఉత్సాహంగా చెబుతున్నారు. ఈరోజున నిరుద్యోగులు అందరూ కూడా ఉద్యోగస్తులు అయ్యారంటే ఇది ఒక చరిత్ర. ఏదైనా ప్రభుత్వాలు వస్తే ఖాళీగా ఉన్న పోస్టులను నింపడం ఆనవాయితీ. కానీ మన గౌరవముఖ్యమంత్రి కొత్త ఉద్యోగాలను సృష్టించారు. ఈరోజున ముఖ్యమంత్రిగారిని మనం సృష్టికర్త అని చెప్పవచ్చు. ఎందుకంటే నిజంగా వాలంటీర్ల వ్యవస్థ, గ్రామ సచివాలయ వ్యవస్థ ఒకటి ఉంటుంది. ఈ రెండింటి వ్యవస్థ వలన పరిపాలన అనేది ప్రజల వద్దకే వెళ్లి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉంటున్నాయి అని చెప్పడానికి, ఈ రెండు వ్యవస్థల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి ప్రజలకి అందుబాటులో ఉండే విధానాన్ని, ప్రజలకి అవసరమైన పనులు చేయడానికి ఆయన ఎంత ఆరాటపడుతున్నారో, ఎంత తాపత్రయపడుతున్నారో మనకి అర్థం అవుతుంది.

డా.బి.ఆర్.అంబేద్కర్, జ్యోతిరావు పూలే, గాంధీ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు స్వయంగా మన ముఖ్యమంత్రిగారు వెళ్లడమే కాకుండా వాళ్ల ఆలోచన విధానాలని, వాళ్ల ఆశయాలని కార్యాచరణ క్రిందకు తీసుకురావడానికి ఎంతగా కృషి చేస్తున్నారన్నది ఈ ఆరు నెలల పరిపాలనే మనకు నిదర్శనం. జ్యోతిరావుపూలే గారికి ఉన్న ఆశయాలు స్త్రీ విద్యను ప్రోత్సహించడం. విద్యను ప్రోత్సహించడం కోసం మన గౌరవముఖ్యమంత్రివర్యులు పిల్లలందరూ చక్కగా చదువుకోవాలి, ఎక్కడా కూడా బాలకార్మిక వ్యవస్థ

ఉండకూడదు, డ్రాప్‌అవుట్స్ అంతకన్నా ఉండకూడదనే మంచి ఉద్దేశ్యంతో అమ్మఒడి అనే పథకాన్ని పెట్టి ప్రతీ విద్యార్థి చదువుకోవడానికి ఈరోజున ప్రోత్సహిస్తున్నారు. అంతేకాకుండా ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకూ కూడా ఇంగ్లీషు మీడియంను పెట్టడం అనేది హర్షనీయం. అలాగే మా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళలు గర్భం దాల్చిన దగ్గర నుండి 100రోజుల వరకూ కూడా చక్కటి పౌష్టికాహారాన్ని ఇస్తూ రాబోయే తరం ఆరోగ్యవంతంగా ఉండాలని ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలను తీసుకుంటుంది. అంతేకాకుండా పిల్లలు చదువుకోవడానికి అమ్మఒడి అనే పథకం ద్వారా వాళ్లకి ఆర్థిక సహాయం అందించడమే కాకుండా యుక్త వయస్సు ఆడపిల్లలకు పెళ్లి కానుక ద్వారా కూడా సపోర్ట్ చేయడం జరుగుతుంది. మహిళల పేరు మీదనే ఇళ్ల పట్టాలు ఇవ్వడం, రేషన్‌కార్డులు ఇవ్వడం అలాగే వాళ్లకి భరోసా కింద ఈ నాలుగు సంవత్సరాలలో రూ.75,000లు ఇవ్వడం జరుగుతుంది. మహిళలందరికీ కూడా ఆరోగ్యం మంచిగా ఉండాలని వాళ్లందరిపట్ల ప్రభుత్వం శ్రద్ధ కలిగి ఉంది. ఈరోజున ఈ మహిళా బిల్లు ప్రపంచంలోనే ఒక నవశకాన్ని ప్రారంభించినట్లు మహిళలతో అమానుషంగా ప్రవర్తించే వారికి మనస్సులో సైతం చెడు ఆలోచన రాకుండా నియంత్రిస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి చేపట్టిన, ప్రవేశపెట్టిన ఈ దిశ బిల్లు నిర్ణీత కాలంలో దర్యాప్తు చేపట్టడం వలన, నిర్ణీత గడువులోగా శిక్ష విధించడం అనేది ఒక చరిత్రాత్మకమైన నిర్ణయం. ఈరోజున అనేక రకాల సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండడం వలన వేగవంతమైన దర్యాప్తు సాధ్యమవుతుంది. నిర్దిష్ట సాక్ష్యాధారాలు లభ్యమయినప్పుడు నిర్ణీత గడువులో శిక్ష విధించడం కూడా సాధ్యమవుతుంది. శిక్ష కాలం స్థాయిని పెంచడం స్వాగతించాల్సిన అంశం. చిన్న పిల్లలను లైంగికంగా వేధిస్తే 14 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తారు. అలాగే పోక్సో చట్టం కింద శిక్షను మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల వరకూ పెంచడం అనేది నిజంగా హర్షించదగ్గ విషయం. మహిళలను అవమానించినా, అసత్య ప్రచారాలు చేసి సోషల్ మీడియాలో పోస్టు చేసినా శిక్షలు వేసేలా బిల్లును ప్రవేశపెట్టడం నిజంగా మహిళలందరికీ కూడా చాలా అండగానూ, భరోసాగానూ ఉంటుంది. అసత్య ప్రచారానికి మొదటి తప్పుకు రెండు సంవత్సరాలు అయితే తరవాత తప్పుకు నాలుగు సంవత్సరాలు శిక్ష వేయడం కూడా ఈరోజున మహిళలకి చాలా సపోర్టుగా ఉంటుంది. అత్యాచార కేసులో ఆధారాలు ఉన్నప్పుడు ఏడు రోజులలో దర్యాప్తు, పద్నాలుగు రోజులలో వాదన, 21రోజులలో శిక్ష విధించడం అనేది నిజంగా ఈరోజు అత్యాచారానికి గురవుతున్న మహిళలందరికీ కూడా చాలా ఊరటగా ఉంటుంది. ఇటువంటి కేసులను విచారించడానికి అన్ని జిల్లాలో ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయడంవలన నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులలో భయం కలుగుతుంది. నేరం చేయాలన్న ఆలోచన కూడా వాళ్ల మెదడులోకి కాకుండా పోతుంది. ఆనాడు త్రేతాయుగంలో శ్రీరాముడు పరిపాలించిన అయోధ్య ఒక ఆదర్శ రాజ్యమైతే ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు తీసుకున్న నిర్ణయాల వలన ఆంధ్రరాష్ట్రం ఒక ఆదర్శ రాష్ట్రంగా చరిత్రలో నిలుస్తుందని చెప్పడానికి ఏమాత్రం సందేహం లేదు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఈ చట్టం మా మహిళలందరికీ కూడా శ్రీరామరక్షగా ఉంటుందని ఆశిస్తూ ఈ చట్టం మాకు ఇచ్చి, అండగా నిలబడిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

శ్రీమతి రెడ్డి శాంతి(SMT.REDDY SHANTHI)(పాతపట్నం): అధ్యక్షా,ఈరోజు మహిళా భద్రత, రక్షణ కోసం ఇంత మంచి దిశబిల్లు తీసుకువచ్చిన మన గౌరవముఖ్యమంత్రి, మనందరి నాయకులు జగన్మోహన్‌రెడ్డిగారికి మనస్ఫూర్తిగా చేతులు జోడించి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన భారతదేశంలో ఎన్నో శతాబ్దాలుగా మహిళల పట్ల అన్యాయాలు జరుగుతున్నాయి, అక్రమాలు జరుగుతున్నాయి, దౌర్జన్యాలు జరుగుతున్నాయి, అకృత్యాలు జరుగుతున్నాయి. నేను చిన్నప్పటి నుంచీ ఎన్నో ప్రజా వేదికలు, మహిళా వేదికలు, సామాజిక వేదికలు, రాజకీయ వేదికలు చూశాను.

మ.12.20

నా భర్త ఐఎఫ్ఎస్ ఆఫీసర్. నేను ప్రపంచంలో, దేశంలో మహిళలను ప్రోత్సహించే పలు వేదికలలో విజిటర్స్ గ్యాలరీలలో కూడా కూర్చుని చూశాను. అందరూ మహిళలను ప్రోత్సహించాలని, మనందరికీ మహిళలే నాడి అని, Women are the backbone of the family, Woman is the backbone of the World. Women can achieve any type of highest heights in any field, if she aspires for, she aims for. మహిళలకోసం మాట్లాడడం, మహిళలు పురుషులతో సమానమేనని అన్ని వేదికలలోనూ చెప్పడం జరుగుతున్నది. మహిళలను పొగడ్తలతో, ప్రశంసలతో ముంచెత్తడం, తెలియజెప్పడం జరుగుతుంది. వెంటనే పత్రికల్లో, టీవీల్లో రావడం జరుగుతున్నది. కానీ మహిళలపై అఘాయిత్యం జరిగితే వెంటనే స్పందించాలని, వెంటనే కఠినమైన చట్టాలు తేవాలని అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశ పార్లమెంట్‌లోగానీ, ఇతర రాష్ట్రాలలో గానీ ముఖ్యమంత్రులెవరూ ఇంతవరకు తీసుకురాలేదు. తన సుదీర్ఘమైన పాదయాత్రలో ఎందరో మహిళలను కలిసి వారి బాధలు, కష్టసుఖాలు, నష్టాలు తెలుసుకొని వారి ఆత్మాభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని తాను ముఖ్యమంత్రి అయిన వెంటనే మహిళల స్థితిగతులను మార్చాలని, ధైర్యం కల్పించాలని, మహిళలను ఉన్నతస్థానంలో కూర్చోపెట్టాలని, మహిళలకు పురుషులతో సమానంగా ఆర్థికబలం చేకూర్చాలని, ఉద్యోగ స్ఫూర్తిని ఇవ్వాలని ఈరోజు ఈ సభలో ఆంధ్రప్రదేశ్ దిశ బిల్లు తీసుకొచ్చి యావత్ భారతదేశంలో చరిత్ర సృష్టించారని మహిళా శాసనసభ్యురాలిగా తెలియజేస్తున్నాను.

జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత ఆరు నెలల కాలం చూస్తే ముఖ్యమంత్రిగారు అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాల ఫలం మహిళలకు అందుబాటులో ఉండే విధంగా, మహిళను మహాలక్ష్మిగా పూజించే విధంగా ఆశా వర్కర్ల జీతం పెంచడంలోగానీ ప్రతి విషయంలో ఒక మంచి తండ్రిగా, కొడుకుగా, అన్నదమ్ముడిగా, మంచి ముఖ్యమంత్రిగా మహిళలను ఆదరించిన

నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారేనని నేను ఒక మహిళా శాసనసభ్యురాలిగా మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. మా శ్రీకాకుళం జిల్లాలో మా నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతం, కొండ ప్రాంతం. ఈ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల కాలంలో మా ప్రాంతంలో ఎన్నో మార్పులు వచ్చాయి. 2014 నుంచి 2019వరకు మా ప్రాంతంలో చాలా బెల్టు షాపులుండేవి. మహిళలు దీనాతిదీనంగా ఏడుస్తుండేవారు. అప్పటి ప్రభుత్వానికి బెల్టు షాపుల గురించి ఫిర్యాదు చేసేవారు, ధర్నాలు చేసేవారు. అపుడు ఎలాంటి పరిస్థితి ఉందంటే మద్యమే కుటుంబాన్ని పోషించే వ్యక్తిని తాగుతుందా, లేదా కుటుంబాన్ని పోషించే వ్యక్తి మద్యం తాగుతున్నాడా అనే భయంకరమైన పరిస్థితి శ్రీకాకుళం జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉండేది. జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత మహిళల బాధలను అర్థం చేసుకొని వారి బాధలను పూర్తిగా మొలకలనుంచి వేరుచేయాలని, మహిళల కన్నీటిని తుడవాలని, మహిళల కళ్లల్లో ఆనందం చూడాలని, మహిళల ముఖంలో చిరునవ్వును చిందించాలని మద్యనిషేధం తీసుకొచ్చి బెల్టు షాపులను పూర్తిగా తొలగించడంతోపాటు షాపులను కూడా తగ్గించి, మద్యం కూడా ప్రభుత్వ షాపులద్వారానే అమ్మేలా చేసినందుకు మహిళలు, తమ హృదయాలలో సువర్ణాక్షరాలతో లిఖించుకుంటారని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను.

మంచి మనసున్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు దిశ బిల్లును సభలో ప్రవేశపెట్టినందుకు మహిళగా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను కూడా ఒక తల్లిగా ఉదయం లేచిన దగ్గరనుంచి పిల్లలకు ఉదయం నుంచి మీరు ఎక్కడికి వెళ్తున్నారు, ఏమి చేస్తున్నారనే విషయాన్ని వాట్సప్ పెట్టండని, లొకేషన్ షేర్ చేయండని, వారు ఇంటికి చేరారా, లేదా అని వాట్సప్ చేయండని ఉద్యోగాలు చేస్తున్న, కళాలలలకు వెళ్తున్న బాలికలకు కూడా చెప్తున్నాం. దిశలాంటి సంఘటనలు మన రాష్ట్రంలో జరగకుండా ప్రతి తల్లిని, చెల్లిని ఆదుకోవాలని, ఆడపిల్లల సంఘర్షణను అదుపుచేయాలని, ప్రతి తల్లికి బలం చేకూర్చితే కుటుంబానికి బలం చేకూరుతుందని ఆడపిల్లల పట్ల చెడుగా మాట్లాడినా, వారిపై అఘాయిత్యాలు చేసినా, వారి పట్ల అకృత్యాలు, దౌర్జన్యాలు చేసినా, ఈ చట్టాలు మమ్మల్ని ఏమీ చేయలేవని డబ్బు ఉంది కాబట్టి పెద్దపెద్ద లాయర్లను నియమించుకొని కేసులనుంచి తప్పించుకుంటామని నరరూప రాక్షసులు, కిరాతకులు చేస్తున్న అఘాయిత్యాలకు చరమగీతం పాడాలని, మహిళలకు, కుటుంబాలకు, ప్రజలకు భగవంతుడు పంపించిన దూతలాగా, నింగినుంచి నేలకు దిగివచ్చిన దూత జగన్మోహన్‌రెడ్డిగారని నేను తెలియజేస్తూన్నాను. అలాంటి ముఖ్యమంత్రిగారు ఈనాడు చరిత్రను సృష్టిస్తూ నేరం జరిగిన 21రోజుల్లో నిందితులను శిక్షించేలా ఇంత భయంకరమైన కఠినమైన చట్టం తీసుకొచ్చి తప్పు చేయాలంటే భయపడేలా, మహిళలకు స్వేచ్ఛ ఉండాలనే మంచి భావన మహిళలందరిలో కల్పించడం నేను ఒక మహిళా శాసనసభ్యురాలిగా జగన్మోహన్‌రెడ్డిగారికి శిరస్సు వంచి నమస్కరిస్తామని తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో మహిళలకు ఎలాంటి గౌరవం లేదు, మహిళలు ఏదైనా పోరాటం చేస్తుంటే వారిని పోలీసు స్టేషన్లకు తరలించేవారు. ఈరోజు భారతదేశంలో ఏ రాష్ట్రమూ

చేయనివిధంగా మహిళలకోసం మంచి చట్టాన్ని ముఖ్యమంత్రిగారు సభలో ప్రవేశపెడితే ఈ సభలోని తెలుగుదేశం నాయకులు ఉల్లిపాయలకోసమని, వారిని ఎవరో వ్యక్తిగతంగా తోసివేశారని ఈ సభలో ప్రస్తావన చేయడాన్ని రాష్ట్రంలోని ఎవరూ కూడా క్షమించరని తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రజలను వారు క్షమాపణ కోరాలని ఈ సభద్వారా కోరుతున్నాను. ఇలాంటి మంచి బిల్లును తీసుకొచ్చినపుడు ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వాన్ని అభినందించాలి. లేదంటే ఊరకుండాలి గానీ ఈరోజు ఈ సభలో వారి ప్రవర్తన చూస్తే రాష్ట్ర ప్రజలలో విప్లవం వస్తుంది. నారా చంద్రబాబు నాయుడుగారిని, వారి పార్టీ శాసనసభ్యులు చేసిన ఈ చర్యను భగవంతుడు క్షమించడు, రాష్ట్ర ప్రజలు కూడా క్షమించరు. జగన్మోహన్‌రెడ్డిగారు మహిళల స్వేచ్ఛను కాపాడుతూ ఇలాంటి మంచి చట్టం తీసుకువచ్చినందుకు మనమందరం అదృష్టంగా భావించి, రానున్న కాలంలో అన్ని వర్గాలవారిని బలోపేతం చేసేలా మంచి చట్టాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారు కారణ జన్ములు, మహిళలకు చేయూతనిచ్చిన యుగపురుషుడు. ప్రజలలోకి దిశ చట్టం వెళ్లే ముందు భారతదేశానికి ఇలాంటి చట్టం చేయాలనే దిశానిర్దేశం చేసినందుకు, ఇలాంటి చట్టం తెచ్చినందుకు ఆ యోధుడికి, వీరుడికి మనమందరం ఈ సభలో స్టాండింగ్ ఒవేషన్ ఇవ్వాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

మ.12.30

శ్రీమతి విడదల రజిని(SMT. VIDADALA RAJINI)(చిలకలూరిపేట): ధన్యవాదాలు అధ్యక్ష. ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు తీసుకున్న ఆంధ్రప్రదేశ్ దిశ చట్టం మహిళలకు ఒక రక్షణ కవచం లాంటిదని చెబుతున్నాను. ఈరోజు మనమంతా ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు ఇకపై అబల కాదు, సబల అని గర్వంగా చెప్పుకోవచ్చు. దిశ యాక్టు ఏదైతే మనం చూస్తున్నామో ఈ టైటిల్ చాలా apt. ఎందుకంటే ఇటీవల జరిగిన దిశ సంఘటన దృష్ట్యా టైటిల్ కూడా అదే పెట్టి ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు దీనిని దిశ యాక్టుగా తీసుకువెళ్లడం చాలా ఆనందకరమని చెబుతున్నాను. ఎందుకంటే దిశ సంఘటనలోని నిందితుల ఎన్‌కౌంటర్ ఎప్పుడైతే జరిగిందో, అప్పుడు దిశ ఆత్మ శాంతించినప్పటికీ, మరలా భవిష్యత్తులో నాలాంటి గతి ఏ ఆడపిల్లకూ పట్టొద్దు అని తన ఆత్మ కోరుకుంటుంటే ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగనన్న తన ఆత్మకు దిశ యాక్టు వలన సంతోషాన్ని కలిగించారని తెలియచేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఒక మహిళ ఏదైనా లైంగిక దాడికి గురైతే, ఆ విషయాన్ని నిరూపించే ఆధారాలు ఉంటే సత్వరమే విచారణ, 21 రోజుల్లో ఉరిశిక్ష విధించేలాగా చట్టాన్ని తీసుకువచ్చిన మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారిని యావత్ దేశం హృదయపూర్వకంగా హర్షిస్తున్నది. అనాదిగా మన దేశంలో మగువ తన మానం కోసం ప్రాణాలను పణంగా పెడుతుంది. తన గౌరవానికి ఏదైనా భంగం కలిగితే అందుకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని మహిళ కోరుకుంటుంది. ఎందుకంటే ఒక మహిళగా మహిళల మనోభావాలు తెలిసిన ఒక ప్రజా ప్రతినిధిగా నేను చెబుతున్నాను.

మన పురాణాల్లోకి వెళితే తనను అపహరించుకుని వెళ్లిన రావణాసురుడికి ఎలాంటి శిక్ష పడాలని సీతాదేవి కోరుకున్నదో హనుమంతుడితో అశోకవనంలో చెబుతుంది. తన భర్త శ్రీరాముడు రావాలి, రావణ సంహారం జరగాలి, అప్పుడు నేను ఇక్కడి నుంచి వస్తాను అని సీతాదేవి చెబుతుంది. సీతమ్మను అపహరించుకుని వెళ్లిన రావణాసురుడికి ఏ గతి పట్టిందో మనం చూశాం. అతడి పది తలలు తెగి నేలకొరిగిన సంగతి మనందరికీ కూడా తెలిసిందే. కీచకుడు ద్రౌపది దేవిని బలాత్కారం చేయబోతే ద్రౌపది భీముడు వద్దకు వచ్చి ఏమి చెప్పింది? వెంటనే కీచకుడు హతమై పోవాలని అతడి చావును చూడాలని ద్రౌపది భీముణ్ణి కోరుకున్నది. ద్రౌపది దేవిని బలాత్కారం చేయబోయిన కీచకుడుకి ఎలాంటి కుక్కచావు గతైందో మనమందరం చూశాం.

అధ్యక్షా, మన పురాణాల్లో స్త్రీలు తమకు కష్టం కలిగిన వెంటనే తీర్పును ఆశించారు. మహిళల జోలికి వచ్చిన వారికి కూడా కఠిన శిక్షలు పడ్డాయి. ఇప్పుడు కూడా కఠిన శిక్షలు పడేలాగా చట్టాన్ని తీసుకువచ్చిన మన ప్రభుత్వం ఈరోజు దేశానికి ఆదర్శంగా నిలిచింది. యావత్ మహిళా లోకమంతా సాహో జగనన్న, జయహో జగనన్న అంటూ నినాదాలను చేస్తున్నది. అధ్యక్షా, ఎందుకు చెప్పానంటే ఒక మాట ఉంది. Behind every successful man there is a woman. Every successful man అంటే నిజంగా మన పురాణాల్లో కూడా మహిళలకు చాలా గౌరవం ఉంది. We are talking about great people. అందుకనే అంత గౌరవం ఉంది. అంత ఇంపార్టెన్స్ ఉంది. మహిళలు కోరిన వెంటనే సత్వర న్యాయం జరగాల్సిన పరిస్థితులున్నాయి. అందుకనే ఈరోజు నిజంగా ప్రతీ మ్యాన్‌కి ఒక ఉమెన్ స్ట్రెంగ్త్. కాబట్టి ఈ రెండూ ఉంటేనే బాగుంటుందని ఆ దిశగా మాట్లాడటం జరిగింది. మహిళా ప్రజా ప్రతినిధులుగా సోషల్ మీడియాలో మేము ఎంత ఇబ్బందులు పడుతున్నామో మనమంతా చూస్తున్నాం. మరి సాధారణ కుటుంబంలోని అమ్మాయిల పరిస్థితి ఏమిటి? ఇంత దారుణంగా కించపరుస్తూ పోస్టులు పెట్టడం జరుగుతోంది. మనమంతా ఏమీ చేయలేని నిస్సహాయులుగా నిలిచిపోయాము. ఇకపైన సోషల్ మీడియాలో ఎవరైనా సరే మహిళలను అగౌరవపరుస్తూ తప్పుడు రాతలు రాస్తే జైలుశిక్ష తప్పదని కూడా మన ప్రభుత్వం ఈ చట్టంలో తీసుకుని రావడం చాలా ఆనందకరమని తెలియచేస్తున్నాను. మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు దిశ యాక్టు తీసుకుని రావడం ఒక గొప్ప సాహసమని చెప్పవచ్చు. ఎందుకంటే మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు 3648 కిలోమీటర్ల పాదయాత్ర చేసినప్పుడు ఆ పాదయాత్రలో ప్రజల గోడు విన్నారు. సామాన్యుడి బాధ విన్నారు. ఆ బాధలు కూడా ఉదహరిస్తూ చెబితే పింఛను రావడం లేదని, రేషన్ రావడం లేదని ప్రజలు చెప్పిన సందర్భాలున్నాయి. ఇవన్నీ చిన్న ఉదాహరణలు. ఇటువంటి చిన్న చిన్న బాధలను చూసి నిజంగా సామాన్యుడికి ఇంకా ఈ కష్టాలు కూడా ఉన్నాయని ఆలోచించే పరిస్థితి ఏర్పడింది.

అధ్యక్షా, ఐదు కోట్ల మంది ప్రజల ఆవేదనకు, అభిప్రాయానికి సమాధానంగా వై.ఎస్.ఆర్.సి.పి. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ స్థాయి నుంచి నేను మార్పులు తీసుకుని రావాలి. వీళ్లందరికీ న్యాయం చేయాలని వారు సంకల్పించుకున్నారు. మన పార్టీ అధికారంలోకి వచ్చాక నవరత్నాలనే

తొమ్మిది పథకాలు ప్రవేశపెట్టి ప్రతీ కుటుంబాన్ని ఆదుకుని వాళ్లందరికీ అండగా ఉండే దిశగా మనమంతా నవరత్నాలను మేనిఫెస్టోగా తీసుకున్నాము. నేను ఎందుకు నవరత్నాల గురించి చెప్పానంటే, మనం ఏదైతే దిశ యాక్టు తీసుకున్నామో దానికి న్యాయం జరగాలంటే, 80 percent of these harassments, 80 percent of such things are happening when they are a drunken State. లిక్కర్ తీసుకున్నప్పుడు 80 శాతం ఈ సంఘటనలు జరుగుతున్నాయి. వాళ్లు లిక్కర్ తీసుకున్నప్పుడు ఏమి చేస్తున్నారో వారికే తెలియదు. దానికి న్యాయం చేస్తూ ఈ రోజు దిశ యాక్టుని తీసుకుని వచ్చినప్పుడు దీనిపై కంట్రోల్ కూడా ఉండాలి. నిజంగా ఈ రెండూ బ్యాలెన్స్ అయినప్పుడే ప్రాపర్ ఇంప్లిమెంటేషన్ జరుగుతుందని నేను భావిస్తున్నాను. ఇటువంటి యాక్టును తీసుకురావాలన్నా, అది అమలు జరగాలన్నా ధైర్య సాహసాలతోబాటు ప్రభుత్వం కూడా సహకరించాలంటే మనకు నవరత్నాల్లో మద్యపాన నియంత్రణ అనేది కూడా ఒకటుంది. కాబట్టి నేను గర్వంగా ఫీలవుతున్నాను. ఎందుకంటే ఈరెండింటి ఈక్వేషన్ కూడా బ్యాలెన్స్ అవుతుంది. ఎందుకంటే stringent laws, stringent punishment మనం తీసుకువస్తున్నప్పుడు మద్యాన్ని కూడా మన ప్రభుత్వం కంట్రోల్ చేసి, మద్య నియంత్రణ దిశగా ముందుకు వెళుతున్నప్పుడు రెండింటికీ బ్యాలెన్స్ ఏర్పడినప్పుడు ప్రాపర్ ఇంప్లిమెంటేషన్ జరుగుతుందని నమ్ముతున్నాను.

అధ్యక్షా, రెండు, మూడు ముఖ్యమైన అంశాలు మీ నోటీసుకు తీసుకురావాలని అనుకుంటున్నాను. సమాజంలో ఏవైనా విప్లవాత్మకమైన మార్పులు రావాలంటే సంచలన నిర్ణయాలు ఉండాలి. వరకట్నం, గృహహింస చట్టాలు తీసుకుని వచ్చాక మహిళలపై అత్తింటి వేధింపు కేసులు చాలా వరకు తగ్గాయి. దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా వరంగల్‌లో ఒక విద్యార్థినిపై ముగ్గురు యువకులు యాసిడ్ పోస్తే నిందితులను పోలీసులు ఎన్‌కౌంటర్ చేయడం చూశాము. ఆ తరువాత యాసిడ్ దాడులు చాలా వరకు తగ్గిపోయాయి. సంచలన నిర్ణయాలు తీసుకుంటే సమాజంలో కచ్చితంగా విప్లవాత్మక మార్పులు వస్తాయని చెప్పేందుకి ఇలాంటి ఉదాహరణే సాక్ష్యమని చెబుతున్నాను. మనం తీసుకున్న ఈ చట్టం ఆంధ్రప్రదేశ్ సమాజంలోనే విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని నేను విశ్వసిస్తున్నాను.

అధ్యక్షా, ఈ సభ ద్వారా నేను మన ప్రభుత్వానికి కూడా కొన్ని సూచనలు చేయాలని అనుకుంటున్నాను. ఈ చట్టం గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరి మీదా ఉంది. ఎందుకంటే ఎప్పుడైతే ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నామో అవి పర్‌ఫెక్టుగా రూట్ లెవల్లో అమలైనప్పుడే దీని రిజల్టు చూడగలుగుతాము. దీనిని కచ్చితంగా రూట్ లెవల్లో తీసుకుని పోవలసిన బాధ్యత మనందరి మీదా ఉందని చెబుతున్నాను. ఇప్పటికే మన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మహిళామిత్ర, సైబర్‌మిత్ర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దిశ చట్టాన్ని కూడా చేర్చి పోలీసులు నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో ఈరోజు తీసుకువస్తున్న ఈ చట్టాన్ని కూడా వివరిస్తే బాగుంటుంది అని నేను సూచిస్తున్నాను. అన్ని గ్రామ సచివాలయాల్లో, పోలీసు స్టేషన్లలో, అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో

ఈ చట్టాన్ని వివరిస్తూ పెద్ద పెద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కొద్దిరోజుల పాటు ప్రకటనలు కూడా జారీ చేస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. అలాగే గ్రామాల్లో కూడా ప్రచార రధాల ద్వారా ఈ చట్టం గురించి ప్రజలకు వివరిస్తే బాగుంటుంది. ఈ చట్టం గురించి ప్రజలందరికీ తెలిసేలాగా చేయగలిగితే మహిళలు మరింత ధైర్యంగా ముందుకు సాగుతారని భావిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ దిశ చట్టం ప్రతీ మహిళ చేతిలో ఒక బ్రహ్మాస్త్రం. ఒక పసిపాప సురక్షితంగా ప్రపంచంలోకి అడుగు పెట్టాలంటే తనకు అమ్మపొత్తి కడుపు రక్షత కావాలి. కష్టాలు లేకుండా బతకాలంటే నాన్న ఇచ్చే ఆస్తి ఆర్థిక రక్షణ. సమాజంలో దాడులు ఎదురవకుండా దాడుల పాలు కాకుండా ఉండాలంటే జగనన్న ఇచ్చిన దిశ చట్టం రక్షణ అని చెబుతున్నాను. ఈరోజు మహిళలందరికీ రక్షణ కవచంలా నిలిచే ఇంత మంచి చట్టం తీసుకు వచ్చిన మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి ఈ రాష్ట్ర ప్రజలందరి తరపున నేను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ బిల్లును పూర్తిగా స్వాగతిస్తున్నాను. ధన్యవాదాలు.

మ.12.40

శ్రీమతి నాగులపల్లి ధనలక్ష్మి **(SMT. NAGULAPALLI DHANALAKSHMI)** (రంపచోడవరం): ధన్యవాదాలు అధ్యక్షా ముందుగా మహిళా భద్రత కోసం ఇంత మంచి బిల్లును ప్రవేశపెట్టిన మా అన్న జగన్‌మోహన్‌రెడ్డిగారికి ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాము. ఆడవారిని ఒక తల్లిగా, ఒక చెల్లిగా, ఒక భార్యగా, ఒక దేవతగా గౌరవించే సాంప్రదాయం మనది. యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః అన్న శ్లోకంలో చెప్పిన విధంగా ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలంతా ఆనందతాండవం చేస్తుంటారు. ఇటువంటి భారతదేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో గత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో మహిళలకు ఎటువంటి విలువనిచ్చారు? వాళ్లకు గౌరవమే కాదు భద్రత కూడా లేదని చెప్పడానికి మన అసెంబ్లీనే సాక్ష్యం. ఆర్‌కె రోజా గారు ఆడవాళ్ల మీద జరుగుతున్న అక్రమాల గురించి ప్రశ్నించినప్పుడు ఆమెను సభ నుంచి ఏ విధంగా బయటకు పంపించారో మొత్తం అందరూ చూశారు. అలాగే వారి పార్టీకి సంబంధించిన ఒక శాసనసభ సభ్యుడు వనజాక్షి ఎమ్మార్వో గారు ఇసుక మాఫియాను అడ్డుకోవడానికి వెళ్లినప్పుడు ఆవిడ్ని పబ్లిక్‌గా జుట్టుపట్టుకుని ఈడ్చి కొడితే కూడా ప్రభుత్వం ఏ మాత్రం స్పందించకుండా వాళ్లకు ఏ విధంగా కొమ్ముకాశారనేది తెలుగు రాష్ట్ర ప్రజలు మొత్తం చూశారు. అలాగే ఇదే సభలో గౌరవ సభ్యులుగా ఉన్న ఆయన వియ్యంకుడు గారు, అంటే కొన్ని పదాలను చెప్పడానికి అసహ్యంగా ఉన్నాయి, నాకు కొంత సభ్యతా సంస్కారం అడ్డు వస్తున్నాయి. ఆడ పిల్లను చూస్తే ఏమి చేయాలి, ఎలా చేయాలని అనిపిస్తుందని ఎలా చెప్పారన్నది మొత్తం అందరూ చూశారు. ఇటువంటి వాళ్లను మన నాయకులుగా ఎన్నుకున్నందుకు అప్పట్లో అందరూ సిగ్గు పడ్డారు. ఎందుకంటే ఆడపిల్లలను ఒకప్పుడు తల్లిదండ్రులు బయటకు పంపించడానికి ఇష్టపడేవారు కాదు. రేపు పెళ్లి చేస్తే వెళ్లిపోతుంది కదా, ఎంతో కొంత చదివించి పెళ్లి చేసి పంపించేద్దామని అనుకునేవాళ్లు. అలాంటి పరిస్థితుల నుంచి తల్లిదండ్రులు సమాజాన్ని చూసి

చనిపోయిన తర్వాత తలకొరివి పెట్టి నరకం నుంచి తప్పించేవాడు కొడుకైతే బ్రతికుండగా పట్టెడు అన్నం పెట్టేది కూతురు కాబట్టి కూతురికి కూడా కొడుకుతో సమానంగా విద్య నేర్పించాలి, ఆ అవకాశం ఇవ్వాలి, ఆ స్వేచ్ఛనివ్వాలనే ఉద్దేశంతో గత కొద్ది కాలంగా తల్లిదండ్రులు ఆడ పిల్లల్ని మగ పిల్లలతో సమానంగా బయటకు పంపించి చదివించి, వాళ్లను ఒక ఉన్నతమైన స్థితిలో చూస్తూ నా బిడ్డ అని గర్వపడే పరిస్థితుల నుంచి గత ప్రభుత్వం ఆడవాళ్ల మీద చేసిన అఘాయిత్యాలను చూసి, తల్లిదండ్రులు భయపడి, మా పిల్ల బయటకెళితే తిరిగి జాగ్రత్తగా ఇంటికొస్తుందా? ఏ గ్యాంగ్ రేప్ జరిగి ఇంటికొస్తుందో లేకపోతే చంపేసి ఎక్కడ పడేస్తారో, కనీసం చంపేసిన తర్వాత ఆ శవమైనా మనకు దొరుకుతుందో లేక కాల్చేసిన ఒక మాంసపు ముద్దగా ఇంటికొస్తుందోనని తల్లిదండ్రులు భయపడి ఆడవాళ్లను మరొకసారి బయటకు రానివ్వకుండా ఆపుకుని, భయంతో – ఒకప్పుడు బాధతో ఆపుకునే వాళ్లు ఇప్పుడు భయంతో ఆపుకునే పరిస్థితి వచ్చింది. ఇప్పటివరకు ఆడవాళ్ల మీద జరిగిన అత్యాచారాలు ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా ఎక్కువగా మద్యం మత్తులోనే జరిగాయి. గత ప్రభుత్వంలో పది నెలల పసిపాప దగ్గర నుంచి 70 ఏళ్ల వృద్ధురాలి వరకు అత్యాచారాలకు గురయ్యారు. ప్రతి ఒక్క సంఘటనలో కూడా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలే ఉన్నారు. చంద్రబాబు నాయుడు గారు వీళ్లందర్నీ రక్షించుకోవడానికి చేసిన ప్రయత్నం, ఆడపిల్లల భద్రత కొరకు చేసి ఉంటే క్రైమ్ రేటు ఈ విధంగా పెరిగిపోయేది కాదు. ఎందుకంటే 2015, 2016, 2017 సంవత్సరాల్లో మహిళల మీద జరిగిన అత్యాచారాలను చూసినట్లయితే 50,238 సంఘటనలు జరిగాయి. ఇటువంటివి ఎక్కువగా బీహార్ రాష్ట్రంలో జరుగుతాయని, బీహార్ గురించి చెప్పుకున్నప్పుడు భయంకరంగా చెప్పుకుంటాము. అటువంటి బీహార్ రాష్ట్రంలోనే మహిళల మీద అత్యాచారాల ఘటనలు కేవలం 42,015 జరిగితే, ఈ మూడు సంవత్సరాల్లో ఒక్క మన రాష్ట్రంలోనే 50,238 జరిగాయి. అంటే గత ప్రభుత్వంలో ఆడవాళ్ల మీద జరిగిన దాడులు బీహార్‌ని మించిపోయాయని సభకు తెలియజేస్తున్నాను. ఇవేవో గుడ్డి లెక్కలో కాకి లెక్కలో కాదు. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో అధికారికంగా ప్రచురించిన లెక్కలివి. ఈ జరుగుతున్న అత్యాచారాల మీద చంద్రబాబు నాయుడు గారు దృష్టి పెట్టకుండా, వారి నాయకులను కాపాడుకోవడం మీదనే ఎక్కువగా దృష్టి పెట్టారు. మొన్న జరిగిన దిశ సంఘటన అనేది ఒక్క తెలంగాణా రాష్ట్రాన్నే కాకుండా యవత్ భారతదేశం మీద చాలా ప్రభావాన్ని చూపించింది. ప్రతి ఒక్కరు బయటకొచ్చి ఇటువంటి వాళ్ల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలి, కఠినమైన చట్టాలు రావాలని భారతదేశం మొత్తం రోడ్డు మీదకొచ్చి చెప్పడం జరిగింది. మనకు తెలిసిన ఒక్క దిశా, నిర్భయనే కాదు తెలియని దిశలు, నిర్భయలు ఎంతోమంది ఉన్నారు. వాళ్లందర్నీ కాపాడటం కోసం ఒక పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలని ప్రతి ఒక్కరూ కోరుకున్నారు. జగన్‌మోహన్‌రెడ్డిగారిని మొదటి నుంచి చూస్తున్నాము. ఆయన ఏదైనా ఒక మాట అన్నారంటే అది శిలా శాసనం. ఖచ్చితంగా చేసి చూపిస్తారు. ఎందుకంటే ఆయన ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల కాలంలోనే మనం చూశాము. ఇచ్చిన హామీలను, ఇవ్వని హామీలను కూడా ఎన్నో నెరవేర్చారు. జగన్‌మోహన్‌రెడ్డిగారు ఒక మాట ఇస్తే రామబాణం లాగా అది వెనక్కు రాదు ఖచ్చితంగా జరుగుతుంది. అటువంటి పరిస్థితుల్లో

జగన్‌మోహన్‌రెడ్డి గారు మహిళల భద్రత కోసం ఈ బిల్లును ప్రవేశపెడితే కచ్చితంగా ఇది నూటికి నూరు శాతం చక్కగా అమలవుతుందని తల్లిదండ్రులందరూ వారి ఆడపిల్లల్ని ధైర్యంగా బయటకు పంపిస్తారని నమ్ముతున్నాము.

ఇదేదో జనాల మెప్పు కోసం, ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక మాట ఇవ్వడం కోసం తెచ్చిన చట్టం కాదు. ఎందుకంటే దీని గురించి అన్ని రకాలుగా ఆలోచించి, ఒకటికి పది సార్లు చర్చించి ప్రతి పాయింట్‌ని కూలంకషంగా పరిశీలించిన తర్వాత ఈ బిల్లును జగన్‌మోహన్‌రెడ్డిగారు సభలో ప్రవేశపెట్టడం జరిగింది. కాబట్టి ఈ బిల్లు వల్ల మళ్లీ మహిళలు ఒకప్పటి మాదిరిగా, మళ్లీ బయటకొచ్చి ధైర్యంగా తిరగగలుగుతారు. జగన్‌మోహన్‌రెడ్డిగారు ఆల్‌రెడీ మాకు 50 శాతం రిజర్వేషన్ ఇచ్చారు.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

దాంట్లో భాగంగానే ఒక మహిళకు హోం మినిస్టర్‌గా, మరో మహిళకు గిరిజన సంక్షేమ శాఖ ఉప-ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చారు. ఆ విధంగా మేము కూడా చట్టసభల్లో కూర్చోగలిగాము. అందుకు జగన్‌మోహన్‌రెడ్డిగారికి ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను. చంద్రబాబు నాయుడి గారికి ఆడవాళ్ల మీద ఎంత ప్రేమ ఉందో చెప్పడానికి ఎప్పటివో ఉదాహరణలు అవసరం లేదు. ఈ నాలుగు రోజుల్లో జరిగిన సంఘటనలను గుర్తు చేస్తాను. సోమవారం మహిళల మీద జరుగుతున్న అన్యాయాల గురించి అక్రమాల గురించి సభ జరుగుతుంటే చంద్రబాబు నాయుడు గారు ఉల్లిపాయల కోసం గోల చేస్తున్నారు. ఉల్లిపాయల పంట వేసినప్పుడు వర్షాలు లేవు, పంటను తీసిన తర్వాత వర్షాల కారణంగా పంట నష్టం జరిగి రేటు ఎక్కువై ఉండొచ్చు. ఒక నెల, రెండు నెలలు పోతే కిలో ఉల్లిపాయలు మార్కెట్లో రూ.10 లకు దొరుకుతాయి. పది రూపాయల ఉల్లిపాయలకు ఇచ్చిన విలువ వాళ్లు ఆడ పిల్లకు ఇవ్వలేదు. ఒక ఆడపిల్ల జీవితం గురించి మాట్లాడుతుంటే సభలో ఉల్లిపాయల గురించి గొడవ చేస్తారు. దీనిని బట్టి సభాసాక్షిగా తెలుగుదేశం పార్టీకి మహిళలంటే ఎంత గౌరవం ఉందో అర్థమవుతుంది. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదు.

ఈ ఉల్లిపాయల సమస్య మీద ఆల్‌రెడీ మా జగన్‌మోహన్‌రెడ్డిగారు వివరణనిచ్చారు. ఉల్లిపాయలను మార్కెట్లలో కాకుండా రైతు బజార్లలో సబ్సిడీ మీద రూ.25/- లకు ఇస్తున్నారు. ఆ విషయాన్ని వదిలేసి రెండు మూడు నెలల తర్వాత తగ్గిపోయే ఉల్లి మీద చేసిన లొల్లి ఆడపిల్ల గురించి చేయలేదు. ఇటువంటి నాయకుడు గత 2014 ఎన్నికల్లో ఎన్నో హామీలను ఇచ్చాడు. బాబొస్తే జాబొస్తుందన్నారు, డ్వాక్రా ఋణ మాఫీ అన్నారు, రైతు ఋణమాఫీ అన్నారు, ఇవేవీ చేయలేదు. ఇదంతా చూస్తుంటే నాకొక చిన్న కథ గుర్తొస్తుంది. ఏమంటే ఒక మహారాజు ఉన్నాడంట, ఎప్పుడూ అతని సంతోషం అతని సరదా తప్ప ప్రజల గురించి ఏ రోజు పట్టించుకోలేదంట, పై పెచ్చు ప్రజలు తింటున్నారా ఉంటున్నారా వాళ్లకు అసలు తినడానికి తిండి ఉందా లేదా నా రాజ్యంలోని ప్రజలు ఏ విధమైన కష్టాలు పడుతున్నారనేది, ఏ రోజు పట్టించుకోలేదంట. అలాంటి మహారాజుకు ఒక రోజు

తనను తాను గొప్పగా పొగిడించుకోవాలని సరదా పుట్టిందంట, ప్రజలను పిలిపించుకుని ఒరే.. మీరు నన్ను పొగడండి అన్నాడంట, ఏమని పొగుడుతారు? ఏం పెట్టారని పొగుడుతారు? పొగడకపోతే రాజుగారు ఏమైనా చేయగలరు. ఇక తప్పదు, పొగడాలి కాబట్టి – వాళ్లు అన్నారంట – ఇచ్చినారు ఇచ్చినారు మా రాజుగారు ఏమిచ్చినారంటే ఇంట్లో తినడానికి ఏమి లేకుండా ఉంటే ఇంట్లో అందర్నీ పస్తుండనిచ్చినారు, ఊళ్ల వెంబడిపోయి ముష్టెత్తుకుంటే తిరిగి మళ్లీ మా ఇంట్లోకి రానిచ్చినారు, పడుకోవడానికి పక్క సరిగ్గా లేక చలికి వణుకుతుంటే మాకు చేతులు ముడుచుకోనిచ్చినారు, ఇట్లా ప్రజలెల్లరినీ రక్షించు ఈశ్వరుడు మా ప్రభువు అని చెప్పారంట. అలా ఉంది చంద్రబాబు నాయుడు గారి పద్ధతి.

మ.**12.50**

ఏమీ పెట్టలేదు, ఏమీ చేయలేదు నన్ను పొగడండి, నన్ను పొగడండి అంటారు ఏమి పొగుడుతారు. ఆయన అనుకున్నారంట అహ్ నన్ను పొగిడేశారులే అనుకున్నారంట, ఏమిపొగిడారో, ఏంటో వాళ్లకే తెలియాలి. ఏది ఏమైనప్పటికీ మహిళల కోసం ఇంత మంచి చట్టాన్ని తీసుకువచ్చిన జగన్మోహన్ రెడ్డి గారికి, నాకు ఈ అవకాశం ఇచ్చిన గౌరవ సభాపతి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి ఆదిరెడ్డి భవాని (SMT. ADIREDDY BHAVANI) (రాజమండ్రి నగరం):అధ్యక్షా, ఈ రోజు సమాజంలో స్త్రీకి రక్షణ లేకుండా పోయింది. స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే జీవం లేదు, స్త్రీ లేకపోతే సృష్టేలేదు అని మన పెద్దలు చెబుతూ వస్తున్నారు. స్త్రీ ఎక్కడ కొలువై ఉంటుందో అక్కడ దేవతలు కొలువై ఉంటారని మన పెద్దల కాలం నుండి ఈ మాటలు వింటూ వస్తున్నాము. కానీ ఈ రోజు మనుషుల మధ్యలో తిరుగుతున్న కొన్ని మృగాలకు ఈ మాటలన్నీ ఉట్టి మాటలుగానే మిగిలిపోతున్నాయి. మన రాష్ట్రానికే సంబంధించినది కాదు దేశమంతటా అంటే దేశంలో ఏ మూలకు వెళ్లినా కూడా కశ్మీరు నుండి కన్యాకుమారి వరకు వయస్సుతో సంబంధం లేకుండా మహిళల పట్ల అఘాయిత్యాలు, మహిళల పట్ల దాడులు జరుగుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం వారికి తగిన శిక్ష లభించకపోవడమే. చాలా సులువుగా తీసుకుని పదేపదే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. గతంలో ఢిల్లీలో నిర్భయ సంఘటన కానీ, ఉత్తరప్రదేశ్ ఉన్నావ్ ఘటన కానీ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన దిశ ఘటన కానీ అలా జరిగిన ప్రతీసారి ఒక చర్చ జరుగుతుంది, సమాజంలో పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని రోజులు అయ్యాక తిరిగి ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. అత్యాచారమే కాకుండా చాలా దారుణంగా భయానకంగా హత్యల వంటివి జరుగుతున్నాయి. ఇటువంటివి జరిగిన ప్రతిసారీ ఒక మహిళగా గుండె తరుక్కుపోతుంది. ఉదాహరణకు నేను ఒక ఆడపిల్లగా జన్మించినందుకు నా తల్లిదండ్రులు కూడ అంత మంచి ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ నా తండ్రిగారు నేను చదువుకునే రోజుల్లో కానీ, చిన్నతనంలో కానీ ప్రతిరోజూ

భయపడుతూనే ఉండే వారు. ఈ సమస్య ఎంత పెద్దదో దానినిబట్టి ఊహించుకోవచ్చు. నన్ను కారులో పంపించే స్థోమత ఉన్నా కూడా నా తండ్రి గారు భయపడేవారు. కారులో నాకు సహాయకారిగా డ్రైవర్ ఉన్నా, మరొక సహాయకులు ఉన్నప్పటికీ భయపడేవారు. కళాశాలకు కానీ, వివిధ పనుల కోసం కానీ సాధారణ ప్రజలు, మహిళలు, విద్యార్థినీలు చాలా వరకు ఒంటరిగానే వెళుతుంటారు వారంతా ఎంతటి భయాందోళనకు గురి అవుతుంటారో మనమందరం ఆలోచన చేసుకోవాలి. ఇంటినుండి బయలు దేరింది మొదలు తిరిగి ఆ మహిళ ఇంటికి చేరేవరకు అందరికీ భయంగానే ఉంటుంది. ఆ కుటుంబ సభ్యులు కూడా నిరంతరం భయం వ్యక్తం చేస్తూ ఉంటారు. సమాజంలో ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉన్నదన్నది మనందరం ఆలోచించాలి. ఇటువంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం తోపాటుగా ప్రతిఒక్కరి ఆలోచనా విధానంలో మార్పులు తీసుకురావాలి. విద్యాబోధన ప్రారంభం అయినప్పటి నుండి మహిళలను గౌరవించే విధంగా కుటుంబంలో విలువలు పెంచే విధంగా, పాఠశాల విద్యా బోధన ద్వారా కూడా మహిళల పట్ల గౌరవాన్ని పెంచే విధంగా పాఠాలు చెప్పించాలి. సినిమాలు తీసే సమయంలో కానీ, సామాజిక మాధ్యమాలు చూపించే క్రమంలోకానీ మహిళల పట్ల గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలి తప్ప అది తగ్గించే విధంగా ఉండరాదు, అటువంటి సన్నివేశాలు చూపించ కూడదు. తెలుగుదేశం పార్టీ తరతరాలుగా మహిళ పక్షపాతిగానే వస్తుంది. పార్టీలో మహిళల సంక్షేమం కాని, మహిళల పట్ల గౌరవం కానీ ఇస్తూనే వస్తున్నాము. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించింది మన అన్న గారు నందమూరి తారక రామారావు గారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లను కల్పించిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీదే. అలాగే మహిళా సాధికారిత కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అని కూడా చెబుతున్నాను. మహిళల బధ్రత కోసం తప్పకుండా ఇటువంటి చట్టం రావాల్సిందే అధ్యక్షా. సభలో బిల్ ప్రవేశపెట్టి దిశ చట్టం తీసుకు వస్తున్నందుకు తెలుగుదేశం పార్టీ తరపున స్వాగతిస్తున్నాము. తప్పకుండా ఇటువంటి చట్టాలు రావాలి. చట్టాలు తీసుకురావడంతోపాటుగా చిత్తశుద్ధితో ఆ చట్టాలు అమలు అయ్యేవిధంగా చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము. ఇటువంటి గట్టి చర్యలు తీసుకోవడం ద్వారా ఇటువంటి సంఘటనలు అరికట్టవచ్చని నేను అనుకుంటున్నాను. **Even cyber crime also ....** మిగిలిన సంఘటనలో మనిషి కనిపిస్తారు కానీ సైబర్ నేరాలలో మనిషి కనిపించరు, మహిళలపై దాడులు కానీ అనరాని మాటలు అనడం వంటివి చేస్తూ మహిళలపై విపరీతమైన దాడులు చేస్తున్నారు. ఈ తరహా సైబర్ నేరాలపై కఠినమైన శిక్షలు పడేవిధంగా చట్టాలు వచ్చినట్లైతే మహిళలందరూ ఆనందిస్తారు. ఈ బిల్లును స్వాగతిస్తున్నాను, ఈ చట్టం అమలు చేసేందుకు ప్రభుత్వ చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని కోరుకుంటున్నాను.

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT.VISWASARAYI KALAVATHI)(పాలకొండ): అధ్యక్షా, మహిళల భద్రత గురించి దిశ చట్టాన్ని తీసుకు వస్తూ సభలో బిల్లు ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈతీసుకు మహిళలందరికీ ధైర్యాన్ని, సంతోషాన్ని, నమ్మకాన్ని,

విశ్వాసాన్ని ఇస్తుంది. ఈ బిల్లుకంటే ముందుగా గతంలో ఒక మనసున్న నాయకుడు, వారి తండ్రి గురించి నేను చెప్పాలనుకుంటున్నాను. గతంలో దివంగత నేత రాజశేఖరరెడ్డి గారు మహిళలను అన్నింటా గౌరవించడాన్ని చూశాము. అంతకన్నా ముఖ్యంగా వారి తనయుడు మానవత్వం గల మనిషిగా ఈ రాష్ట్ర ప్రజల నీరాజనాలు అందుకుంటూ గత ఆరు నెలలుగా మహిళలకు అన్నింటా అవకాశాలు ఇచ్చిన విధానాలతోపాటుగా ఈ నాటి దిశ చట్టం తీసుకు రావాలని ఆయన తీసుకున్న నిర్ణయాన్ని సంతోషంగా స్వాగతిస్తున్నాము. దివంగతనేత రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వంలో ఇందిర ప్రభ పేరుతో రాష్ట్రంలో పెద్దఎత్తున 6.22లక్షల మంది మహిళల పేరుతో ఇచ్చారు. పావలా వడ్డీ, 45లక్షల మందికి ఇళ్లు మహిళల పేరుతో ఇవ్వడం జరగ్గా అదే స్ఫూర్తితో వారి కుమారుడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు కూడా అంతకంటే రెండింతలు సాయం చేస్తూ మహిళలకు రక్షణ, గౌరవం, భద్రత కల్పిస్తున్నారు. మహిళలకు అన్నింటిలో యాభై శాతం కన్నా ఎక్కువ అవకాశాలు కల్పించడం ద్వారా మాకు ఈ స్థానం కల్పించారు. సోదర భావంతో మమ్మల్నిచూసే విధానం మాకెంతో భరోసా కల్పిస్తోంది. మహిళల కోసం మరిన్ని చట్టాలు తీసుకువచ్చి న్యాయం చేస్తారన్న నమ్మకం, విశ్వాసం ఈ రాష్ట్ర ప్రజలకు ఏర్పడింది. గతంలో భౌతిక దాడుల వంటి సంఘటనలు జరిగినప్పటికీ కూడా ఇటువంటి నిర్ణయం ఎవరూ తీసుకోలేదు. ఈ చట్టాన్ని తీసుకువస్తూ త్వరితగతిన నేరస్తులకు 21 రోజుల్లోనే శిక్షలు పడే విధంగా చట్టం అమలుపర్చి, ప్రసార మాధ్యమాల ద్వారా నేరాలకు పాల్పడిన వారికి పడే శిక్ష ఐదు సంవత్సరాలకు పెంచడం వంటి మంచి నిర్ణయాలు తీసుకున్నారు.

మ. 1.00

ఇందుకు దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్క మహిళా హర్షిస్తుంది. ధైర్యంగా బ్రతకాలన్న ఆశ చిగురిస్తుందని కూడా మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మా దళితుల పట్ల గతంలో స్త్రీలకు ఇచ్చే గౌరవం గానీ, మరేవీ కూడా పునరావృతం కాకుండా ఉండాలంటే గత ప్రభుత్వంలో ఏమీ చేయలేదని గత ప్రభుత్వంలో మేనిఫెస్టోలో ఎక్కువగా మహిళలకు ఇచ్చేటట్టుగా రూపకల్పన చేసి, సెల్‌ఫోన్లు కూడా మహిళలకు ఇస్తానని చెప్పడం హాస్యాస్పదం. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో ఎటువంటి సిగ్నలింగ్ వ్యవస్థ లేనప్పుడు దానిగురించి గత ఐదు సంవత్సరాల్లో ఏమీ ఆలోచించకుండా మాకు ఎక్కడా కూడా భద్రత, రక్షణ లేకుండా చేసిన పరిస్థితిలో, ఈ ప్రభుత్వం మాకు అన్నింటా రక్షణ కల్పించడం, “దిశ” చట్టాన్ని ఇంత చక్కగా ఈ సభలో ప్రవేశపెట్టి అందరి మద్దతును తీసుకున్నందుకు సంతోషంగా ఉంది. ఇలాగే ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు తీసుకున్న నిర్ణయం కూడా రాబోతుంది. 25లక్షల మందికి ఇండ్లు ఇస్తూ అవి కూడా అక్కచెల్లెమ్మలకు పట్టాలు చేసి ఇస్తాననటం ప్రతి ఒక్క మహిళ ఎంతో సంతోషిస్తుంది. దీనివల్ల ఆర్థిక భద్రత కల్పిస్తుంది. అలాగే నాలుగు విడతల్లో రుణమాఫీ అంతకుముందు చేస్తానని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం కంటే ఈరోజు నవరత్నాల్లో ప్రతి ఒక్క విషయంలో 50శాతం కంటే ఎక్కువ ఉద్యోగాలు కల్పించి, చదువుల విప్లవం, అన్నింటిలో కూడా ఇస్తున్నందుకు ఎంతో సంతోషిస్తున్నాము. మహిళలందరి తరపున హృదయపూర్వకమైన నమస్కారాలు,

మా నియోజకవర్గ ప్రజలు, అలాగే ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలందరి తరఫున హృదయపూర్వక నమస్కారాలను తెలియజేస్తున్నాను.

అలాగే మధ్యపాన నిషేధం, ముఖ్యంగా జీరో ఎఫ్ఐఆర్ ద్వారా ప్రభుత్వం మాకు ఎంతో భద్రత కల్పిస్తుంది. జీరో ఎఫ్ఐఆర్ వలన, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు పెడతాననటం వీటన్నిటిద్వారా చాలా వరకు న్యాయం జరుగుతుందని, స్త్రీ ఉన్నతికి ఇవి ఎంతో తోడ్పడతాయని మీద్వారా తెలియజేస్తున్నాము.

మహిళల కోసం చేసిన చట్టాలు ఇంకా అనేకం ఉన్నాయి. బాలల విషయంలో గానీ, దివ్యాంగుల విషయంలో గానీ, వరకట్న బాధితులు కానీ, వృద్ధులు కానీ ఇటువంటివారికి సంబంధించి ప్రతి ఒక్క చట్టంలో కూడా ఏదైనా తేడా ఉంటే వాటిని కూడా సవరించి మహిళలకు ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో కూడా ఇటువంటి చట్టాలను ఆదర్శవంతంగా తీసుకుని ఈ ప్రభుత్వం మంచి పరిపాలన చేస్తుందని చెప్పేవిధంగా ప్రచారం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

అలాగే నాకు ఇంకొక అదృష్టం. జగనన్న మమ్మల్ని ఎంతో గౌరవించి మహిళలకు చట్ట సభల్లో అవకాశాలు ఇచ్చినప్పుడు, మరి నా నియోజకవర్గానికి వచ్చినప్పుడు "మా అక్క కళావతి" అని నన్ను సంబోధించడం వల్ల కూడా చాలామంది జగన్మోహన్‌రెడ్డిగారి పట్ల, వారి తాలూకు మంచితనం పట్ల వారు ఒక మంచి మానవత్వం గల మనిషిగా, ఒక సోదరభావంతో ఉండడం వలన ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతిఒక్కరూ నన్ను కూడా ఒక సోదరీభావంతో, ఒక మహిళకు ఇచ్చే గౌరవాన్ని నేను కూడా పొందుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. జగనన్న ఈ రాష్ట్రంలో ఉన్న వారందరికీ కూడా మంచి చేసే విధంగా, మంచి పరిపాలన, ప్రజలు మెచ్చే పరిపాలనతో ఈ ఆరు నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు మహిళలకు న్యాయంచేసే విధంగా రూపకల్పన చేశారు. రానున్న రోజుల్లో కూడా పూర్తి స్థాయిలో మహిళలకు అండగా ఉండి ఈ రాష్ట్రంలో ఎవరూ చేయని విధంగా జగన్మోహన్‌రెడ్డిగారు ఒక మంచి మనసున్న మహరాజుగా చరిత్రలో నిలిచిపోతారని మేమందరం కూడా ఎంతో సంతోషిస్తున్నామని తెలియజేసుకుంటూ ఈ "దిశ చట్టాన్ని" ఇంకా అనేక చట్టాలను కూడా మా కోసం, మా రక్షణ కోసం నమ్మకంతో ప్రజలెంతో ఆశగా చూస్తోన్న ఈ చట్టానికి సంపూర్ణమైన మద్ధతు తెలియజేసుకుంటున్నాను. దీనిని అందరూ కూడా ఆమోదించి ప్రజల్లోకి తీసుకెళ్లి చక్కగా మహిళలకు ఉపయోగపడే విధంగా అందరూ చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుకుంటూ, నాకు అవకాశం ఇచ్చిన మీ అందరికీ హృదయపూర్వక నమస్కారాలను తెలియజేస్తున్నాను.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీమతి కె.వి. ఉషశ్రీచరణ్ **(SMT. K.V. USHASRICHARAN)** (కళ్యాణదుర్గం): **Respected Speaker Sir**, దిశ చట్టం మహిళలకు వజ్రాయుధం. ఆకాశంలో సగం కాదు, ఆకాశమంతా మనదే అనే విధంగా యావత్తు ఆంధ్రప్రదేశ్ మహిళా లోకమంతా కూడా మన గౌరవ

ముఖ్యమంత్రి జగనన్నగారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నారు. గృహ హింస గానీ, లైంగిక హింస గానీ, లైంగిక వేధింపులు, అత్యాచారాలను అరికట్టాలని "దిశ చట్టం" ద్వారా కఠినమైన చర్యలు, కఠినమైన శిక్ష, effective monitoring of Police, ప్రతి జిల్లాలో కూడా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు, అదేవిధంగా 21రోజుల్లోనే తీర్పు అని పేర్కొంటూ ఉంది. "దిశ చట్టం" వల్ల స్కూల్‌కు వెళ్లే చిన్నారుల్లో, కాలేజీకు వెళ్లే అమ్మాయిల్లో, ప్రొఫెషనల్ గర్ల్స్‌లో అదేవిధంగా మహిళల్లో అఖండమైన ఆత్మవిశ్వాసం నింపుతూ మహిళలందరూ కూడా స్వయంప్రకాశమై ఒక వెలుగు వెలుగుతారు. జగనన్న వల్లే ఈరోజు మహిళాలోకమంతా కూడా inhale courage and exhale fear అనే ఒక మంత్రాన్ని పఠిస్తున్నారు. "దిశ చట్టం" ద్వారా అత్యాచారాలకు తోడ్పడే, పాల్పడే క్రిమినల్స్‌లో, కల్‌ప్రిట్స్‌లో చెడు ఆలోచించే వ్యక్తిలో, చెడు చేయాలనే వ్యక్తిలో, పబ్లిక్‌లో టోటల్‌గా ఈ సిస్టంలో ఒక భయం ప్రతిధ్వనిస్తుంది. ఈ భయం వల్లనే ఈ సమాజంలో మనకు మార్పు వస్తుందని నేను బలంగా నమ్ముతున్నాను. Men & Women have rules. Rules are different for men and Rules are different for women but Rights are equal for both men and women అని ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ "దిశ చట్టం" ద్వారా ప్రూవ్ చేశారని చెబుతున్నాను. ఇకపైన ఎవరైనా సోషల్‌మీడియాలో, సైబర్‌క్రైంలో ఫొటోమార్ఫింగ్, ప్రొఫైల్ హాకింగ్, రాంగ్ మెసేజెస్, వల్గర్ మెసేజెస్ పెడితే ఈ క్రిమినల్స్‌ను రెండు నుంచి నాలుగు సంవత్సరాల వరకు జగనన్న జైలు లోపలికి తోసేస్తాడన్న దడ వారిలో పుడుతుంది అని చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

I being a mother to a daughter and elder sister to my sisters can understand the fear and agony of a woman. ఆంధ్రప్రదేశ్‌లో ఇకపై మహిళలందరం కూడా ఉక్కు మహిళలుగా తయారై నిర్భయంగా అడుగు వేస్తూ ఈరోజు "దిశ చట్టం" మహిళల ధైర్యం, మహిళల చైతన్యం, మహిళల సురక్ష, మహిళల ఆత్మబలం, మహిళల భరోసా అని మేము నిర్భయంగా అడుగు వేస్తామని చెబుతున్నాము. Disha Bill is a historic event and I am very proud to be a part of this historic event and I am also proud and happy to be a soldier in the Army (The Army led by Chief Minister Sri Jaganmohan Reddy). The Disha Bill, 2019 introduced by Chief Minister of Andhra Pradesh is a revolutionary Bill. The Bill has attracted nation wide attention and nationwide recognition towards his concern for the Rights of Women in the society. In turn, we women have showered lots of love, praises and blessings on our Chief Minister. Chief Minister Sir, India salutes you. Thank you Chief Minister Sir, thank you Hon'ble Speaker Sir and thanks to the Members.

డా.ఉండవల్లి శ్రీదేవి (DR. UNDAVALLI SRIDEVI) (తాడికొండ): ధన్యవాదాలు అధ్యక్షా. మనం పురాణాల్లో చూసుకుంటే "యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః" అని ఒక ఆర్యోక్తి ఉంది. అంటే ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడే దేవతలు ఉన్నారని అర్థం. మరి ఇంక కొన్ని సూక్తులు చూసుకుంటే మాతృ దేవోభవ, పితృ దేవోభవ, ఆచార్య దేవోభవ అని అంటాం. అంటే మాతృ మూర్తికి మన పురాణాల్లో అంత విలువ ఉంది. అంటే భారతగడ్డ మీద పరాయి స్త్రీని కూడా ఎంతో

గౌరవిస్తున్న నానుడి మనది. అయితే ఇంత గొప్ప చరిత్ర ఉన్న మన భారతగడ్డ మీదున్న స్త్రీలకు మాత్రం భద్రత కరువైంది. మహిళలను దైవంగా పూజించే దేశంలో లైంగిక దాడులు, దౌర్జన్యాలు, నేరాలు, ఘోరాలు నిత్యకృత్యాలయ్యాయి. అర్ధరాత్రి ఒంటరిగా తిరిగినప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని గాంధీజీ చెప్పారు. అర్ధరాత్రి సంగతేమో గానీ, పట్టపగలే మహిళలు రోడ్లపై తిరగలేకపోతున్నారు. ప్రతి 15 నిమిషాలకు ఒక రేప్ జరుగుతుంది. యావరేజ్‌గా చూసుకున్నా, మల్టిప్లై చేసి చూసుకున్నా చాలా ఎక్కువ ఉంటాయి. అయితే ఒక స్త్రీ బయటకు వెళ్లిందంటే మళ్లీ ఎప్పుడు వస్తుందో కూడా మనకు తెలియని పరిస్థితి. అలాంటి నీలినీడలు మన దేశంలో చోటుచేసుకున్నాయి. నిర్భయ చట్టం, వరకట్న నిషేధ చట్టం, గృహహింస నిరోధ చట్టం, లైంగిక వేధింపుల నిషేధ చట్టం ఇన్ని చట్టాలు వచ్చినా గానీ మనకు జరిగింది మాత్రం శూన్యం. ప్రతి రోజూ మనం పేపర్ చూసుకుంటే ఒక బాలికపై గానీ, లేక ఒక మహిళపై గానీ ఎలాంటి అత్యాచారం జరగలేదు అనే వార్త లేని వార్తాపత్రిక లేకుండా పోయింది.

మ.1.10

అంటే ప్రతిరోజూ ఏదో ఒకచోట ఆకృత్యం జరుగుతూనే ఉంది. జరిగిన తరవాత బాధితుడిని జైల్లో పెట్టడం, మూడు పూటలా భోజనం పెట్టడం జరుగుతుంది. ఇక బాధితురాలు విషయం ఏమిటి? నేరస్తుడికి నేరం రుజువై కోర్టు తీర్పు ఎప్పుడు వస్తుందని ఆమె ఎదురుచూడడమే సరిపోతుంది. **Sessions Court Judgment** పైన **High Court** లో అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది.

దుశ్శాసనుడి కీచకపర్వం గురించి మనందరకీ తెలుసు. కురు సభలో ద్రౌపది మానాన్ని శ్రీకృష్ణుడు ఎలా కాపాడాడో మనకు తెలుసు. శ్రీకృష్ణుడి చెల్లి అయిన ద్రౌపదికి చీరలు పంపించి ద్రౌపది మానాన్ని కాపాడుతాడు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ చెల్లెలు అయినా ఆపదలో ఉందంటే 112 అనే నంబర్‌కు డయల్ చేస్తే మహిళా భద్రత కింద ఆ అమ్మాయికి తక్షణమే సహాయం అందించబడుతుంది. నేరాలు, ఘోరాలు జరగకుండా నివారించవచ్చు, ఆ అమ్మాయికి న్యాయం జరుగుతుంది. ఆపదలో ఒక అమ్మాయి ఉందంటే తక్షణమే గుర్తొచ్చే వ్యక్తి **the one and the only Chief Minister Jaganmohan Reddy garu** అని సభాముఖంగా ఎంతో ధైర్యంగా చెబుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

గతంలో చంద్రబాబు నాయుడు గారి పాలనలో మహిళా చట్టాలు ఎంతో కఠినంగా తీసుకొచ్చి జీపీఆర్ఎస్ ద్వారా **monitor** చేస్తూ, **Women Protection Court** పెట్టి వెంటనే న్యాయం చేస్తానని చెప్పాడు. మేనిఫెస్టోలో అయితే ఊదరగొట్టారు. అక్కడితో ఆగకుండా 'బాబు.. మళ్లీ మీరే రావాలి.. మళ్లీ మీరే రావాలి..మీరు ఉంటేనే మాకు భయం ఉండదు, మీరు వస్తేనే బాగుటుంది, మళ్లీ వస్తాడు' అని 2014 లో టీవీ యాడ్స్‌తో ఊదరగొట్టేశారు. మహిళలపై ఎవరైనా చేయి వేస్తే వాళ్లకు చేతులు కట్

చేస్తానని చాలా కఠినంగా చట్టాలు తీసుకొస్తానని చాలా హడావిడి చేశారు. సీన్ కట్ చేస్తే.. 2018లో ఏం జరిగిందో చూద్దాం. NCRB report లో మహిళా నేరాల్లో 8వ స్థానం వచ్చింది. ఇక Niti Aayog report లో ప్రతి లక్ష మందిలో దేశంలో అరవై ఐదు మంది నేరాలు, ఘోరాలకు గురి అవుతుంటే మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి లక్ష మందిలో డెభై ఐదు మంది వాటికి గురి అవుతున్నారు. బీహార్, నాగాలాండ్, ఉత్తరాఖండ్, జార్ఖండ్ రాష్ట్రాలన్నింటికంటే ఆంధ్రప్రదేశ్‌లో ఈ నేరాల సంఖ్య ఎక్కువగా ఉందని చెబుతున్నారు. Architecture student Rishiteswari, Medico Sandhyarani, Junior Doctor Silpa, Call Money Sex Racket and MRO Vanajaakshi ఇలా చెప్పుకుంటూ పోతుంటే నారావారి కాలంలో ఎక్కడ చూసినా అబలలపై అత్యాచారాలు మనకు కనబడతాయి. మహిళలపై నేరాలు, ఘోరాలు చేసిన వాళ్లల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు టాప్‌లిస్ట్‌లో ఉన్నారని ADR report చెబుతుంది. మహిళల్ని అందరూ గౌరవించాలి అని పోలీసులు గోడలపై, బస్సులపై మహిళల్ని గౌరవించడం మన సంప్రదాయం అంటూ తెలుగుదేశం ప్రభుత్వంలో చాలా నీతి మాటలు రాశారు. కానీ మహిళల్ని అగౌరవపరచడంలో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో ఉందని చెప్పడానికి నేనెంతో బాధపడుతున్నాను.

2014 నుంచి 2018 సంవత్సరం వరకు జరిగిన 82,502 కేసుల్లో నేరాలు, ఘోరాలు చూసుకుంటే అందులో అత్యాచారాలు, కిడ్నాపులు, బహుభార్యత్వం, గృహహింసలకు సంబంధించి ఉన్నాయి. మహిళలపై అత్యాచారాలు మాత్రం దానిలో సగానికి సగం వరకు 44,000 కేసులకు పైగా ఉన్నాయి.

వేధింపులకు గురైన రిశితేశ్వరి గురించి ఒక కమిటీ వేస్తే ప్రిన్సిపాల్ బాబూరావు గారిని కాపాడడానికి తెలుగుదేశం పార్టీ వాళ్లు సహాయపడ్డారు తప్ప ఆ నేరానికి గురైన అమ్మాయికి మాత్రం ఎలాంటి న్యాయం జరగలేదు. ఇక సిట్ కేసుతో శిల్పా కేసును దారి మళ్లించారు. ఆనాడు ఆ అమ్మాయి గవర్నర్ నరసింహం గారిని, మంత్రిగా ఉన్న నారా **లోకేశ్** గారిని న్యాయం అడిగింది. సిట్‌లో ఎస్వీ మెడికల్ కాలేజ్ సభ్యులను వేస్తే వాళ్లు చేసింది ఏమీ లేకపోగా జరిగింది ఉత్తితి మాటలే అని చెప్పారు. ఆ అమ్మాయి థియరీలో పాస్ అయింది కానీ ప్రాక్టికల్స్‌లో ఫెయిల్ చేశారు, అందుకనే ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది అని కట్టుకథ అల్లారు.

గుంటూరులో సంధ్యారాణి కేసు తీసుకుంటే, గుంటూరు మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న ప్రొఫెసర్ లక్ష్మీ, ఆమె భర్త విజయసారథి ఇద్దరూ కూడా హడావిడి చేస్తే గత ప్రభుత్వం వారిద్దరినీ రక్షించింది. ఇక కాల్‌మనీ సెక్స్ రాకెట్ తీసుకుంటే 2014, 2015 మధ్య కాలంలో విజయవాడలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, కార్యకర్తలు చేసిన హడావిడి మనందరికీ తెలుసు. మహిళల్ని లొంగతీసుకోవడం, ఎక్కువ రేటుకు వడ్డీలు ఇవ్వడం, ఆ ముఠాకు ఆర్థిక వనరులు కల్పించింది అప్పట్లో

ప్రభుత్వంలో ఉన్న తెలుగుదేశం పార్టీయే. తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లు ఆ కేసుల్లో ఉన్నారని ఆ కేసును సగంలోనే క్లోజ్ చేశారు.

ఇసుక మాఫియా జరుగుతుంటే తహశీల్దార్ అయిన వనజాక్షి గారు దానిని అడ్డుకుంటే ప్రభుత్వ విప్ అయిన చింతమనేని ప్రభాకర్ గారు 2015లో ఆమెపై దాడి చేసి జుట్టుపట్టుకొని లాగడం అందరికీ తెలిసిన విషయమే. అప్పట్లో చంద్రబాబు నాయుడు గారు ప్రకటనల్లో మాత్రం మహిళలపై నేరాలు, ఘోరాలు జరగడానికి వీలు లేదు, వారిపై చేయి వేస్తే కఠిన శిక్షలు తీసుకుంటాం అన్న వ్యక్తి ఆయన కాలంలో జరిగిన సంఘటనలు మరచిపోయారు. ఆయన ఉదాసీనత వల్ల తెలుగుదేశం పార్టీ నాయకులు రెచ్చిపోయారు.

రాజ్యాంగంలో షెడ్యూల్ 14 చూస్తే స్త్రీ పురుషులకు సమాన హక్కులు ఉండాలని చెబుతుంది. ఈనాడు మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్నారు. విద్య, వైద్య, క్రీడా రంగాల్లో మగవారి కంటే కూడా మహిళలు ఎక్కువ ఆధిక్యతలో ఉన్నారు. సమాన హక్కుల సంగతేమో గానీ స్వేచ్ఛగా తిరగలేకపోతున్నారు.

నేరాలు, ఘోరాల్లో 59 శాతం మహిళలపై అత్యాచారాలు కనిపిస్తున్నాయి. స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రతి మహిళకు కూడా మన ప్రభుత్వం న్యాయం చేస్తోంది. మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మహిళలకు పెద్దపీట వేశారు. ఈ ప్రభుత్వంలో ఒక దళిత మంత్రి హోంమంత్రిగా, మంచి సామర్థ్యం కలిగివుందని జగన్మోహన్ రెడ్డి గారు ఆమెను ఆశీర్వదించారు. She has so much dedication, కుల ప్రాతిపదికగా తీసుకోకుండా సామర్థ్యాన్నిబట్టి కూడా ఆమెను మంత్రివర్గంలో తీసుకున్నారు. తానేటి వనిత గారికి మంత్రిపదవి ఇవ్వడం, ఆదిమూలపు సురేశ్ గారిని విద్యామంత్రిగా చేశారు. మహిళలకు యాభై శాతం నామినేటెడ్ పోస్టులు, పనుల్లో రిజర్వేషన్స్ ఇచ్చారు. మహిళలు ఆకాశంలో సగం, అవనిలో సగం, మీరు మాత్రం పదవుల్లో సగం ఎందుకు కారాదని ముఖ్యమంత్రి గారు మహిళల్ని ఆశీర్వదించారు.

ఇటీవల నన్నయ్య విశ్వవిద్యాలయంలో ఒక అమ్మాయి నన్ను వేధింపులకు గురచేస్తున్నారని చెబుతూ జగన్మోహన్ రెడ్డి గారికి ఒక లెటర్ రాస్తే వెంటనే స్పందించి, ఆగ్రహం తెలియజేసి వెంటనే చర్యలు తీసుకుంటే ఆ అమ్మాయికి సత్వర న్యాయం జరిగింది.

దిశ చట్టం గురించి మనం ఇప్పుడు మాట్లాడుకుంటున్నాం. ఈ చట్టం ఎందుకు తీసుకొచ్చారంటే ఈ చట్టంలోని కొన్ని లోపాలను సరిచేస్తూ తీసుకురావడం జరిగింది. ఈ చట్టంలో ఏముందంటే మహిళలకు అండగా చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం ఒకటి, దిశ కేసులో తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో తొండుపల్లి గ్రామంలోని టోల్‌ప్లాజా దగ్గర అమ్మాయిని అత్యాచారాన్ని చేసి, ఆమెపై పెట్రోలు పోసి, అగ్నికి ఆహుతి చేశారు. ఇలాంటి ఘోరాలు నగరాల్లో,

పట్టణాల్లో, గ్రామాల్లో అని కాకుండా ఒక రోడ్డా, రోడ్డు చివరా, నిర్మానుష్యమైన ప్రదేశమా లేదా ఎక్కడపడితే అక్కడ మహిళలపై నేరాలు, ఘోరాలు జరుగుతున్నాయి. వాటిపై పోలీసులు వెంటనే స్పందించినట్లైతే ఆ అమ్మాయికి కొంత న్యాయం జరిగేదని తల్లిదండ్రులు చెప్పారు. జగనన్న వెంటనే స్పందించి.. ముఖ్యమంత్రి గారిని నేను నిన్నదాకా 'సార్' అన్నాను, కానీ ఈరోజు 'అన్న' అంటున్నాను ఎందుకంటే మహిళలకు మొట్టమొదటిగా తండ్రి అండగా ఉంటే, తరవాత బాధ్యత 'అన్న' చూసుకుంటాడు కనుక దిశ ఘటనపై జగనన్న వెంటనే స్పందించి, జీరో ఎఫ్ఐఆర్‌ను ప్రవేశపెట్టి, ఏ రాష్ట్రంలో కూడా తీసుకోని సంచలనమైన చట్టాలు తీసుకొచ్చారు. ఈ జీరో ఎఫ్ఐఆర్ వల్ల కేసు ఆయా స్టేషన్ పరిధిలో లేకపోయినా **166A** ప్రకారం అక్కడున్న పోలీస్ స్టేషన్‌లో ఆ ఎఫ్ఐఆర్‌ను నమోదుచేయాలి, దీన్నే కాగ్నిజబుల్ నేరాలు అంటారు. నేరం యొక్క తీవ్రత కఠినంగా ఉంటే వెంటనే ఎఫ్ఐఆర్‌ను బుక్ చేయడం తరవాత 156ఏ ప్రకారం ఆ కేసు ఏ స్టేషన్ పరిధిలో వస్తుందో కేస్ రిపోర్ట్‌ను మొత్తం అక్కడికి పంపాల్సివుంటుంది.

2012 నిర్భయ చట్టం వచ్చినప్పటికి కూడా, పోక్సో చట్టాలు ఎంత కఠినంగా ఉన్నా గానీ మనకు న్యాయం జరగలేదు. 1976 నుంచి కూడా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కేసు స్టేషన్ పరిధిలో లేకపోయినా ఎఫ్ఐఆర్‌ను బుక్ చేయమని చెప్పారు కానీ న్యాయం జరగలేదు. అంత చేసినా జరగని న్యాయం ఈ జీరో ఎఫ్ఐఆర్ ద్వారా జరుగుతుంది. జగన్మోహన్ రెడ్డి గారు ఒక బిల్లు పెట్టి చట్టం చేస్తే అది సత్వరమే ప్రజల్లోకి పోతుంది. ఈ చట్టానికి చాలా తొందరగా పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని నేను అనుకుంటున్నాను.

మహిళలపై ఎంతో ఆదరణ చూపించి, ఈ చారిత్రాత్మకమైన బిల్లును ఏపీ కేబినెట్‌లో ఆమోదించడం, Special Court for Specified Offences Against Women and Children Act.

మ.1.20

వారం రోజుల్లోనే దర్యాప్తు చేయాలి, 14రోజుల్లోనే విచారణ చేయాలి, 21రోజుల్లో జడ్జిమెంట్ ఇవ్వాలి. నాలుగు నెలలు ఉన్న ప్రాసెస్‌ని 21రోజులకు కుదిస్తూ ఇలాంటి చట్టాలు తీసుకురావడం జరిగింది. దిశ కేసు హైదరాబాదులో జరిగింది. మన రాష్ట్రంలో దీనిపైన ఇంత రెస్పాన్స్ వచ్చినందుకు, **we all should be proud of young Chief Minister Jaganmohan Reddy**. సామాజిక మాధ్యమాల్లో మహిళలను కించపరిచే విధంగా, అగౌరవపరిచే విధంగా పోస్టింగులు పెడుతున్నారు. సోషల్ మీడియాలో ఎవరైనా ఇలాంటి పోస్టింగులు పెడితే 354(ఈ) సెక్షన్ కింద ఒకసారి తప్పు చేస్తే రెండు సంవత్సరాలు, రెండోసారి తప్పు చేస్తే నాలుగు సంవత్సరాల శిక్ష అని పెట్టారు. ఇక పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడితే 354(ఎఫ్). ఇదివరకు ఇది **3 to 5 years** ఉండేది. దానిని ఇప్పుడు **5 to 7 years**కు పెంచారు. మహిళా మిత్ర, సైబర్ మిత్ర. సైబర్ మిత్రాలో ఎవరైనా పోలీస్‌స్టేషన్‌కి రాకపోతే వెంటనే 91212 11100 ఫోన్ నెంబర్‌కి డయల్ చేస్తే ఎఫ్ఐఆర్ బుక్ చేస్తారు. మహిళా భద్రతకు కఠినమైన చర్య జీరో ఎఫ్ఐఆర్ బుక్ చేస్తారు.

ఆల్‌రెడీ a special fast track court for 13 districts. మహిళా హెల్ప్ లైన్ 100112181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098. అభయ్ పైలెట్ ప్రోగ్రాం. This is more important because రాత్రి 9గం.ల నుంచి ఉదయం 5గం.లవరకు కూడా ఈ నేరాలు, ఘోరాలు ఎక్కువ జరుగుతున్నాయి. కనుక దగ్గర దగ్గరగా 8ఫోర్ వీలర్స్, 70 టూ వీలర్స్ పెట్టి మహిళా ఆఫీసర్స్‌ని పెట్టి తరువాత ఆమెకి వాకీటాకీ ఇచ్చి ఎవరైనా అమ్మాయి ప్రమాదంలో ఉండి కాల్‌చేస్తే వారిని ఇంటికి డ్రాప్ చేస్తారు. ఇంత మంచి బిల్లుని పెట్టినందుకు గౌరవసభ్యురాలిగా జగనన్నకు నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

4. <u>THE ANDHRA PRADESH DISHA BILL-CRIMINAL LAW (ANDHRA PRADESH AMENDMENT) BILL, 2019.</u>

MR.SPEAKER: I shall now request the Minister for Home & Disaster Management to move the motion for the introduction of "The Andhra Pradesh Disha Bill-Criminal Law (Andhra Pradesh Amendment) Bill, 2019".

SMT.MEKATHOTI SUCHARITHA (MINISTER FOR HOME & DISASTER MANAGEMENT) : Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Disha Bill-Criminal Law (Andhra Pradesh Amendment) Bill, 2019."

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Disha Bill-Criminal Law (Andhra Pradesh Amendment) Bill, 2019."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Home & Disaster Management to move the motion for taking into consideration the Andhra Pradesh Disha Bill-Criminal Law (Andhra Pradesh Amendment) Bill, 2019.

SMT.MEKATHOTI SUCHARITHA (MINISTER FOR HOME & DISASTER MANAGEMENT) : Sir, I beg to move:

"That the Andhra Pradesh Disha Bill-Criminal Law (Andhra Pradesh Amendment) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, discussion on salient features of the Bill.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) : అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం ఆడపిల్లల భద్రత పైన ఒక ప్రత్యేక చట్టంను తీసుకురావడం జరిగింది. దీనికి దిశ చట్టంగా నామకరణం చేయడం. దీనికి తెలుగుదేశం పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. అదేమారిగా, ఇప్పటికే కొన్ని చట్టాలు కూడా ఉన్నాయి. నిర్భయ చట్టం ఉంది. దేశమంతా కూడా పెద్ద అవేర్‌నెస్

వచ్చింది. నిర్భయ చట్టం దేశంలోనే ఒక సంచలనం తీసుకువచ్చింది. కానీ దానిని అమలు చేయడంలో కొన్ని లోటుపాట్లు గానీ కొంత డిలే జరిగింది. దానివల్ల నిర్భయ చట్టం వచ్చినా, నిర్భయ కేసులోని నిందితులను శిక్షించడానికి ఏడు సంవత్సరాలు పట్టింది. ఎప్పుడూ కూడా, చట్టాలు తీసుకురావడం ఎంతముఖ్యమో, ఆ చట్టాలను అమలు చేయడంలో కూడా, ఎక్కడికక్కడ ఉన్న సమస్యలను అధిగమిస్తూ ముందుకు పోవాల్సినవసరముంది. ఈరోజు లా అండ్ ఆర్డర్ గురించి ప్రభుత్వం చూసిందని అనుకుంటున్నాను. ఎప్పుడూ కూడా లా అండ్ ఆర్డర్ Concurrent List లో ఉంటుంది. కొన్ని చట్టాలను మనం చేస్తాం. కొన్ని కొన్ని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వం concurrence కావాల్సి వస్తుంది. అటువంటి జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పి నేను ఆశిస్తున్నాను. ఈ బిల్లులో మీరు ఏవైతే తీసుకువచ్చారో, 21రోజుల్లో కేసు establish చేయడం. అవన్నీ కూడా ఉన్నాయి. అదే సమయంలో మొన్న చీఫ్ జస్టిస్ ఒక మాట మాట్లాడారు. ఆయన మాట్లాడిన మాట instant న్యాయం. సత్వరమైన న్యాయం చేయాలి. కానీ సత్వరంగా న్యాయం చేస్తే చాలా ప్రమాదం వస్తుందని కూడా చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా కామెంట్ చేశారు. ఇది కూడా మనం పరిగణలోనికి తీసుకొని దోషులు ఎంతటి గొప్పవారైనా, ఎవరైనా మనం యాక్షన్ తీసుకునే పరిస్థితిలో ఉండాలి. దానిపైన ప్రభుత్వం ఈ రూల్స్ ఫ్రేమ్ చేయడం గానీ కోర్టులు ఎస్టాబ్లిష్ చేయడం గానీ, ఏదైతే ఎవిడెన్స్ ముఖ్యమంత్రిగారు clinching evidence అన్నారు. నేను ఆ విషయం గురించి కూడా చెబుతాను. ఎందుకంటే, ప్రతీ ఒక్కరికి కోపం ఉంటుంది, ఆవేశం ఉంటుంది, దాన్ని అమలు చేసే విధానం చాలా ముఖ్యం. మా పార్టీ తరఫున నేను సహకరిస్తున్నాను. ఇవన్నీ స్టడీ చేసి, దేశంలో ఉండే చట్టాలు గాని, కేంద్రప్రభుత్వంలో ఉండే చట్టం గానీ, ఈరోజు వారు అదనంగా తీసుకువచ్చినవన్నీ మీ దగ్గర ఉండే డిపార్ట్‌మెంట్ గానీ లేకపోతే ఎవరైతే మీకు లాయర్స్ గానీ, పి.పిలు గానీ అందరూ కలిసి వెట్టింగ్ ఇచ్చారని అనుకుంటున్నాను. ఇది ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా కేంద్రం నుంచి క్లియరెన్సులు కావాలి. నాకు తెలియదు, మీరు ఇప్పుడే ఇచ్చారు. మేము పూర్తిగా స్టడీ చేసే అవకాశం లేదు. మళ్లీ అమెండ్‌మెంట్ తీసుకువచ్చారు. దానిని కూడా మేము ఆమోదిస్తున్నాం. అయితే అన్నీ క్లియరెన్సులు తెప్పించి ఇవన్నీ కూడా సెట్ చేయాలంటే జ్యుడీషియరీ చాలా ముఖ్యం. స్పెషల్ కోర్టులు పెట్టించాలి. మనం చేసేవన్నీ మళ్లీ కూడా కోర్టుకు పంపించాలి. ఇప్పుడు ఏదైతే మీరు ఉత్సాహంగా తెచ్చారో, ఇదే ఉత్సాహంతో దీనిని అమలు చేయడంలో చూపించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అదేమారిగా, దీనిపైన ప్రజల్లో కూడా అవగాహన తీసుకురావాలి. ఎందుకంటె, చట్టం ఎంత ముఖ్యమో, చట్టాన్ని అమలు చేసే మనం ఒక ఆదర్శంగా ఉండటం, ఫరంగా ఉండటం చాలా ముఖ్యం. నిన్న POCSO Act గురించి ముఖ్యమంత్రి గారు చూపించారు. Section 16, 17, 18, 19 ప్రకారం dowry murders ఎన్ని ఉన్నాయి, dowry deaths ఎన్ని ఉన్నాయి, abetment of suicides, harassment, murder of women, DP act, Rape cases, kids abductions గానీ, outraging of modesty గానీ, bigamy గానీ ఇలాంటివన్నీ డిఫరెంట్ క్రైమ్‌ల క్రింద క్లాసిఫికేషన్‌లో 2016లో 13,948 కేసులు ఉంటే, 2017లో 14,696 కేసులు కొద్దిగా పెరిగాయి. అదేమారిగా 2018లో 14,048 కేసులు నమోదు అయ్యాయి. ఇవి జనవరి నుంచి

డిసెంబర్ వరకు కౌంట్ చేస్తారు. అయితే 2019లో 12,653 కేసులు నమోదు అయ్యాయి. అక్టోబర్ అయింది. నవంబర్, డిసెంబర్ రెండునెలల్లో యావరేజ్‌గా తీసుకున్నా మళ్లీ 2,000 కేసులు పెరిగే అవకాశముంది. అన్ని సంవత్సరాల కంటే ఈ **నాలుగో సంవత్సరం** చాలా పెరిగే అవకాశముంది. ఒక సోదరి మణి ఒక విషయం చెప్పారు. నేను వారిని అభినందిస్తున్నాను. ఆ రిపోర్టు వారి చదివితే ఎలెక్షన్ వాచ్ డాగ్ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడిఆర్). వీళ్లు దేశంలో ఉండే ఎమ్మెల్యేలు, దేశంలో ఉండే ఎంపిలు క్యాండిడేట్స్ ఎవరైతే అఫిడవిట్స్ వేస్తారో, అదేమారిగా ఎమ్మెల్యేలు ఎలెక్టు అయ్యారో ఆ అఫిడవిట్స్ అన్నీ తీసుకొని అనలైజ్ చేస్తారు. ఇది వేరే వాళ్లు చెప్పిన కేసులు కాదు. వాళ్లు వేసిన అఫిడవిట్స్ పైన ఎవరిపైన ఎన్ని కేసులు ఉన్నాయనేది **assess** చేస్తారు. దాంట్లో 21 మంది బిజేపీ వాళ్లు టాప్‌లో ఉన్నారు, దాని తరవాత 16 మంది కాంగ్రెస్ ఉన్నారని, దాని తరువాత మ్యాగ్జిమమ్ ఉండే కేసులు చూస్తే 7మంది వైసిపి నాయకులు ఉన్నారు.

(షేం షేం అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

(మమ్మల్ని కొట్టి మాపైన కేసులు పెట్టారు, మీరు పెట్టించిన కేసులే కదా అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

నేను చెప్పే రిపోర్టు కాదు. మీరుంటే కౌంటర్ చేయండి నాకేమి బాధలేదు అంటే ఆ రిపోర్టు గురించి చెబుతున్నాను. 2002లో **concerned** ఏమంటే మిమ్మల్ని పొగడతానికి మేము ఇక్కడ లేం. వాస్తవాలు చెబుతున్నాను, కరెక్టు చేసుకోమని చెబుతున్నాను. ముఖ్యమంత్రి ఫరంగా ఉండాలని చెబుతున్నాను. అది మావాళ్లైనా,మీ వాళ్లైన తన, మన అనే బేదం లేకుండా చట్టం మనకు చుట్టం అయితే చాలా సమస్యలు వస్తాయి.

మ.1.30

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): చట్టాన్ని చట్టంగా ఆమోదింప చేస్తే, యాక్షన్ తీసుకుంటే సమస్యలు ఉండవు.

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

నేను చెప్పేది ఏమిటంటే మీ అఫిడవిట్ చూసుకోండి. మళ్లీ మాట్లాడమని చెప్పండి. ఎందుకు మధ్యలో.

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

నేనేమీ ఆరోపణలు చెయ్యడం లేదు. (మైకు కట్ చేయబడింది)

శ్రీ పినిపె విశ్వరూపు (SRI PINIPE VISWARUPU): అధ్యక్షా, ముఖ్యమంత్రి ఒక సంస్థగా ఉండాలని గౌరవ ప్రతిపక్షనాయకులు చంద్రబాబునాయుడు గారు చెబుతున్నారు. వనజాక్షి అనే

ఎమ్మార్వో మీద దాడి జరిగితే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పరిపాలనలో ఉన్నప్పుడు ఏవిధంగా చేశారు? నిన్న కాక మొన్న నెల్లూరులో ఒక సంఘటన జరిగితే మాపార్టీకి చెందిన శాసనసభ్యుడని కూడా చూడకుండా జైలులో వేయించారు.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

పార్టీ అని, స్వార్థమని మీకు ఉంది తప్ప మా ముఖ్యమంత్రిగారికి ఎక్కడ, ఎవరినీ కూడా ఉపేక్షించే పరిస్థితి లేదు. ఎవరైనా కూడా న్యాయం న్యాయంగానే, చట్టం చట్టపరంగానే అమలు చేస్తారు తప్ప ఎవరినీ మీలాగా ఉపేక్షించరని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (**DR. CHEVIREDDY BHASKAR REDDY**): అధ్యక్షా, మహిళా ఎమ్మార్వో పైన బహిరంగంగా దాడిచేస్తే వారి మానస పుత్రిక అయిన తన పత్రికలోనే స్టేట్ మొత్తం కనపడే హెడ్డింగ్‌లో రాస్తే, తెలిసి కూడా అతని దగ్గరికి వెళ్లి అతనిని ఓదార్చి అతన్ని ఆదర్శంగా తీసుకోండి అంటే మహిళలపైన ఎవరైతే దాడులు చేశారో వాళ్లని ఆదర్శంగా తీసుకోమని చెప్పిన మహానుభావులు చంద్రబాబునాయుడుగారు. ఎవరైతే దాడికి గురి అయ్యిందో ఆవిడని ఆఫీసుకి పిలిపించుకున్నాడు. దాడి చేసిన వ్యక్తి ఇంటికి అయ్యగారు వెళ్లారు. వెళ్లి నువ్వు ఈ రాష్ట్రానికి ఆదర్శం కావాలన్నాడు. తను ఈరోజు మాట్లాడుతున్నాడు.

(శభాష్ రెడ్డిగారు బాగా మాట్లాడారు అని ప్రతిపక్షసభ్యులు అచ్చెన్నాయుడు అన్నారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (**SRI NARA CHANDRABABU NAIDU**) : అధ్యక్షా, నేను ఏమంటున్నానంటే వాళ్లకి నేను కొంత సమాచారాన్ని ఇస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయగా, మా సొంత కవిత్వం కాదు ఇది అని ప్రతిపక్షసభ్యులు అచ్చెన్నాయుడు అన్నారు)

యాక్షన్ తీసుకోవడానికి, ఇంకా జాగ్రత్తగా ఉండడానికి, జగన్మోహన్‌రెడ్డిగారి సంకల్పాన్ని నేను సందేహించడం లేదు. అదే సందర్భంలో మీరు ఆచరించే విధానాన్ని తప్పుపడుతున్నాను. అదేవిధంగా మీకు సమాచారాన్ని ఇస్తున్నాను. మీరు అవసరమైతే తీసుకోండి. తీసుకోకపోతే మీ ఇష్టం.

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

ఇప్పుడేమిటంటే ఇది నేను చెప్పిన విధానం కాదు. నేను చెప్పిన విషయం కాదు. నేను ఒక రిపోర్టు గురించి మీకు చెప్పాను. మీరు ఇక్కడ ఉండే అందరి ఎమ్మెల్యేల అఫిడవిట్‌లు తీసుకోండి. రాష్ట్రంలో ఉండే ఎంపీల అఫిడవిట్‌లు తీసుకోండి. మీకే ఒక అవగాహన వస్తుంది. మీకు అవగాహన వస్తే, నేను చెప్పింది కరెక్టు కాదు అంటే తీసెయ్యండి.

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

మేము చెప్పింది కరెక్టు అయితే మీరు కరెక్టు చేసుకోమని చెబుతున్నాం.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఎంపీల అఫిడవిట్‌లు, ఎమ్మెల్యేల అఫిడవిట్‌లు బాగుంది. ఇక్కడ 20మందికి పైగా ఎంపీలు ఉన్నారు. ముగ్గురు ఎంపీలు అక్కడ ఉన్నారు. కాబట్టి ఆటోమేటిక్‌గా అఫిడవిట్‌లు ఎక్కువగా కనపడతాయి. కాకపోతే ఒక ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్, an IPS Officer of the rank of Inspector-General of Police who subsequently became Additional Director General of Police, Sri N. Balasubramanyam ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్‌గా ఉంటే, విజయవాడ నడిబొడ్డున ఉండే ఆఫీసులో ఉండగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎంపీ, ఒక ఎమ్మెల్యే, ఒక ఎంఎల్‌సీ వెళ్లి డైరక్ట్‌గా అతని షర్ట్ కాలర్ పట్టుకున్నారు.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

పట్టుకున్న తరవాత బాలసుబ్రహ్మణ్యం గారు కంప్లైట్ ఇచ్చారు. కంప్లైట్ ఇస్తే, కంప్లైట్ రిజిష్టర్ చేసుకోకుండా పిలిపించి పంచాయితీ చేసి, నేను పంచాయితీ చేశానని కూడా గర్వంగా చెప్పుకున్నారు. ఇది ఎక్కడైనా విన్నామా. ఒక ఐజిపి ర్యాంక్ ఆఫీసర్, ఆయన ఆఫీసుకు వెళ్లి, ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే, ఒక ఎంఎల్‌సీ దాడి చేస్తే, కంప్లైట్ ఇస్తే, కంప్లైట్ రిజిష్టర్ చెయ్యకుండా ఆపి పంచాయతీ చేసి పంచాయితీ చెయ్యడం కూడా అవసరమని సమర్థించుకున్నారంటే ఎంత ఆలోచన చిత్తశుద్ధి సమాజం మీద అనేది ఇక్కడ అర్థమవుతుంది. ఇక్కడ జరుగుతున్నది ఏమిటి? బిల్లు. బిల్లు దేనిమీద..

(అధికార, ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ప్రాక్టికల్‌గా ఆయన అనుభవంతోపాటు ప్రతిపక్షనాయకులు ఆయన అనుభవం జతచేసి ఇంకా మంచి క్లాజ్‌లు పెడితే బాగుంటుందని చెబితే బాగుంటుంది కానీ 2004-2005లో ఇట్లా ఉన్నా. మనం కూడా ఒకొక్కటి తీస్తే అఫిడవిట్‌లు అందరివీ వస్తాయి. ఇక్కడ అఫిడవిట్‌ల గురించి కాదు కదా చర్చ జరుగుతున్నది. చర్చ జరుగుతున్నది బిల్లు గురించి. దయచేసి మంచి సలహా ఇవ్వమని కోరుతున్నాను.

MR.SPEAKER: Chandrababu Naidu garu, please confine to the Bill.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) : అధ్యక్షా నేను ఒక్క ఇంచ్ కూడా డీవియేట్ కావడం లేదు. మహిళలపైన జరిగే అత్యాచారాలపైన మాట్లాడుతూ అదే సమయంలో ముఖ్యమంత్రిగారికి తెలియకపోతే కొంత సమాచారాన్ని ఇస్తున్నాను. ఎందుకంటే ఆయన చూడలేదేమో. చూసి ఉంటే ఆయన కూడా గట్టిగా ఉంటారనుకుంటున్నాను. ఆయనకి తెలియకపోతే

ఆయన దృష్టికి తీసుకువస్తే న్యాయం జరుగుతుంది. ఏదైతే ప్రత్యేక చట్టం తీసుకువచ్చిన తరవాత ఎవరైనా మన ఎమ్మెల్యేలు కానీ, ఎంపీలు కానీ ఉంటే అది కూడా వాళ్లకి రిఫర్ చెయ్యాలి కదా. దానికోసం వారికి సమాచారాన్ని ఇస్తే వారు ఫాస్ట్‌గా యాక్ట్ చేస్తారనే ఉద్దేశ్యంతో వారికి missing links అన్నీ ఇస్తున్నాను.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ఇక్కడ చూస్తే మొత్తం దేశంలో మహిళలపైన ప్రజాప్రతినిధులు దాడులు చెయ్యడంలో, అత్యాచారాలు చెయ్యడంలో మూడవస్థానంలో వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ ఉంది అంటే ఒకసారి వైఎస్సార్‌సీపీ ఆత్మవిమర్శ చేసుకోవాలి.

(అధికారపక్షసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

ఉపన్యాసాలు మీరు చెబుతున్నారు. బాగానే ఉంది. అదేవిధంగా 4,000.........(మైకు కట్ చేయబడింది)

(అధికారపక్షసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చంద్రబాబునాయుడుగారు బిల్లులో కూడా మనం రాజకీయ కోణాలకు వెళితే the spirit of the Bill is going to be killed. అది వద్దండి. బిల్లుకి కన్‌ఫైన్ అయ్యి మాట్లాడండి.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): బిల్లుకే వస్తున్నాను. నేను బిల్ గురించే చెబుతున్నాను.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ఏడు మంది........... మీ ముఖ్యమంత్రిని ఒకసారి చూసుకోమంటున్నాను. Association for Democratic Reforms (ADR report) ని ఒకసారి జత చేశారు. మీ ఎంపీలు ముగ్గురు, ఎమ్మెల్యేలు నలుగురి పైన తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని వారు వేసిన అఫిడవిట్‌లోనే వాళ్లే చెప్పుకున్నారు కాబట్టి ఆ ఏడు ఎఫిడవిట్‌లు తెప్పించుకుని మీరు యాక్షన్ తీసుకోవాలని అంటున్నాను. ఆ విషయమే చెబుతున్నాను. (మైకు కట్ చేయబడింది)

(అధికార, ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

(దేవదాయశాఖామంత్రి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మినిస్టరు గారు చెప్పండి..

శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు(SRI VELLAMPALLI SRINIVASA RAO): అధ్యక్షా, అనుభవం ఉన్న మాజీ ముఖ్యమంత్రి గారు మంచి సలహా చెబుతారనుకుంటే కేసుల గురించి మాట్లాడుతున్నారు. తెలుగుదేశంపార్టీలో ఇంతకుముందు నాయకులు ఆడవాళ్లు వంటింట్లో, కారుషెడ్డులో ఉండాలని చెప్పిన వ్యక్తులు సార్ వీళ్లందరూ కూడా. అదేవిధంగా ఎంపీగా ఉన్న మురళీమోహన్‌గారు ఆడవాళ్ల బట్టలు అలా వేసుకోబట్టే మగవాళ్లు ఇలా వేస్తారని చెప్పి ఒకసారి అనడం స్వయానా వాళ్ల బావమరిది గారు అయితే ఆడపిల్లలు కనపడితే ముద్దు పెట్టాలని చెప్పి అనడం. అటువంటి పార్టీవాళ్లు సలహాలు ఇస్తారా సార్?

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

సలహాలు ఇమ్మంటే అక్కర్లేని కేసుల గురించి మాట్లడతారు. మీరు ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నారా చెప్పండి. సూచనలు చెప్పండి. అంతే తప్ప అలా కాకుండా ఇలా వైఎస్సార్ సీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు మీకంటే కేసులు ఎవరి దగ్గర ఉన్నాయి. మీ దగ్గర ఉన్న నాయకులు అందరికీ కూడా కేసులే. కాల్‌మనీ కేసులు లేవా?

(అధికార,ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

విజయవాడ నగరంలో కాల్‌మనీ కేసులు చేసింది వీళ్లందరూ కాదా ! అమ్మాయిలందర్ని తీసుకువచ్చి సెక్స్‌రాకెట్, కాల్‌మనీ చేసిన వ్యక్తులు. సలహాలు, సూచనలు చెప్పండి తప్ప మహిళల గురించి అవమానించే విధంగా...ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నారా, ఈబిల్లుని ఆమోదిస్తున్నారా చెప్పండి మీరు..

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT. PAMULA PUSHPA SRIVANI): అధ్యక్షా, ఇంత చారిత్రాత్మకమైన మహిళా భద్రతా చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారిని అభినందించడం మానేసి ఈరోజు రాజకీయాలు చేస్తున్న చంద్రబాబునాయుడు గారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, ఆయన చదివిన Association for Democratic Reforms (ADR report) రిపోర్టు ఏదైతే ఉందో అదే రిపోర్టులో ఆయన సిఎంగా ఉన్నప్పుడు అచ్చెన్నాయుడు గారిమీద, దేవినేని ఉమాగారి మీద మహిళా వేధింపులు కేసులు ఉన్నాయని చెప్పి ఆరోజు చెప్పడం జరిగింది. వాళ్ల మీద ఆయన యాక్షన్ ఎందుకు తీసుకోలేదో చెప్పాలని చంద్రబాబునాయుడు గారిని డిమాండ్ చేస్తున్నాను.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

శ్రీ సీదిరి అప్పల రాజు(SRI SEEDIRI APPALARAJU)(పలాస): అధ్యక్షా, మన జిల్లాలో మాజీ మంత్రివర్యుల మీద ఉన్న కేసు గురించి చెప్పాలి.

మ.1.40

కూరపాటి కళ్యాణి అనే ఆర్‌అండ్‌బి ఉద్యోగి అచ్చెన్నాయుడుగారు తనను తన్నారని, టెక్కలి సిఐ, ఎస్ఐ తనను వేధించారని అప్పటి ముఖ్యమంత్రిగారి వద్దకు ఆమె వెళ్లింది. ముఖ్యమంత్రిగారు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ఇదే సచివాలయం వద్ద నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. ఆ సంఘటనపై ఏరకమైన చర్యలు తీసుకున్నారో చెప్పాలి. అపుడు ఐపిసి 354 సెక్షన్ కింద మరియు క్రిమినల్ ఫోర్స్ టు డిమాలిష్ ఎ విమెన్ అని కేసు బుక్ చేశారు. అచ్చెన్నాయుడుగారు మాజీ ముఖ్యమంత్రిగారి వెనుకే కూర్చున్నారు. వారేమో నిలబడి నీతులు చెబుతున్నారు కాబట్టి ఆ కేసులను తిరిగి పర్యూ చేయమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ కేసు విషయం కూడా పర్యూ చేయమని హోంమంత్రిగారికి చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చంద్రబాబు నాయుడుగారూ, మీరు వైండ్ అప్ చేయండి.

(శ్రీ కె.అచ్చెన్నాయుడు తన పేరు ప్రస్తావించారు కాబట్టి తనకు అవకాశమివ్వాలని కోరసాగారు)

శ్రీ కె.అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, నేను ఎక్కడైనా మహిళలను ఇబ్బంది పెట్టినట్లుగా ఏదైనా సరే......

(శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వరరావునుంచి అంతరాయం)

అధ్యక్షా, కొడాలి నానిగారిని ఎర్రగడ్డ తీసుకెళ్లి జాయిన్ చేయకపోతే మనకు చాలా ప్రమాదం జరుగుతుంది. ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు, మేం వినలేకపోతున్నాం. నేను గట్టిగా మాట్లాడతాను గానీ ఎపుడూ అన్‌పార్లమెంటరీగా మాట్లాడలేదు. పలాస శాసనసభ్యులు కొత్తగా ఈ సభకు ఎన్నికయ్యారు. ఆయనకు వెనుక ముందు ఏమీ తెలియడంలేదు. కొద్దిరోజుల్లో వారి సంగతంగా తెలుస్తుంది. ఉపముఖ్యమంత్రిగారు వారి ఇష్టానుసారం మాట్లాడారు. నామీద ఏమైనా కేసులుంటే వారు చర్యలు తీసుకోవడంలో నాకేమీ అభ్యంతరం లేదు. నామీద కేసులుంటే ఎన్నికల అఫిడవిట్‌లో పెడతాను. నేను అఫిడవిట్‌లో పెట్టకపోతే వారి దగ్గర ఆధారాలుంటే నామీద ఎన్నికల పిటీషన్ వేయండి. దానిలో తప్పులేదు. సీఎం గారు ఒకమాట చెప్పారు, అది నా సొంత కవిత్వం కాదు. ఆ తరవాత అందరి నోటి వెంటా నా పేరే. వారు చేసిన తప్పులు ఎత్తిచూపడం నేను చేసిన తప్పా, నేను అసెంబ్లీలో మాట్లాడడం తప్పా? ఉపముఖ్యమం(ంతిగారు చాలా తప్పు మాట్లాడారు. ఆవిడ అసలు ఎస్టీ కాదు. ఆవిడ ఎస్టీ కాకుండా శాసనసభ్యురాలిగా ఎన్నికై తరవాత డిప్యూటీ ముఖ్యమంత్రి అయ్యారు. వారు నా గురించి

మాట్లాడుతుంటే నేనేమనాలి? నేనేమైనా విమర్శలు చేశానా, నామీద కేసులు పెట్టుకోండి. (మైక్‌కట్ చేయబడింది)

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (SRI KODALI SRI VENKATESHWARA RAO): అధ్యక్షా, నన్ను ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేర్చమని అచ్చెన్నాయుడుగారు చెప్పారు. ఆయనను ఎక్కడైనా వెటర్నరీ ఆసుపత్రిలో చేర్పిస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం మానసిక వైకల్య కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిందని మా శ్రీకాంత్‌రెడ్డిగారు చెబితే విన్నాను. దానిని వారి నాయకుడి పేరుమీద అనగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు మానసిక వైకల్య కేంద్రమని పెట్టాలి. చంద్రబాబు నాయుడుగారిని మొట్టమొదటి రోగిగా ఆయనతోబాటు కొంతమంది పిచ్చెక్కి మార్షల్స్‌ను కొడుతూ తిరుగుతున్నారు.

శ్రీ సిదిరి అప్పలరాజు(DR. SEEDIRI APPALARAJU): అధ్యక్షా, నాకు నిజంగా చాలా ఆనందంగా ఉంది. అచ్చెన్నాయుడుగారు నా గురించి మాట్లాడుతూ ముందూ వెనకా ఏమీ తెలియదని అన్నారు. నాకు ముందూ, వెనుకా జగన్‌గారే ఉన్నారు. మాకైతే ఏలాంటి భయం లేదు. నాకేమీ తెలియదని అన్నారు. ఏమి తెలిస్తే ఇక్కడకు వస్తారో తెలియజేయమనండి. పదో తరగతిలో నాకు రాష్ట్రంలో నాల్గో ర్యాంక్ వచ్చింది. మాజీ ముఖ్యమంత్రిగారే నా మెడలో బంగారు పతకం వేశారు. ఆ తరవాత ఎంబీబీఎస్, ఆ తరవాత ఎండీ చేశాను. ఆ తరవాత అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్‌గా పనిచేశాను. ఇప్పటికి సర్వీసులో ఉండి ఉంటే ప్రొఫెసర్ అయ్యేవాడిని. ప్రొఫెసర్ అంటే ఇలాంటివారికి పాఠాలు చెప్పేవాడిని. ఆయనకున్నన్ని ఆస్తిపాస్తులు లేవు, ఆయనకున్నంత బాడీ లేదు, బ్రెయిన్ సైజ్ మాత్రం సేమ్ టు సేమ్. ధన్యవాదాలు.

శ్రీ అంబటి రాంబాబు(SRI AMBATI RAMBABU): అధ్యక్షా, ఈ సభలో కొన్నింటిని రికార్డుల నుంచి తొలగించాలి. వారిని పశువుల ఆసుపత్రిలో చేర్చాలని, వీరిని ఎర్రగడ్డలో చేర్పించాలనే మాటలు తొలగించాలని కోరుతున్నాను. అచ్చెన్నాయుడుగారికి అనడం, అనిపించుకోవడం సరదా అయిపోయింది. నానిగారిని ఎర్రగడ్డలో చేర్పించాలన్నారు, ఆయన లేచి ఈయనను పశువుల ఆసుపత్రిలో చేర్పించాలన్నారు. పెద్దాయనను తీసుకెళ్లి మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలన్నారు. ఇంత మందిని ఇలా చేర్పించడం ఏమిటి? సమస్యను వదలివేసి చర్చను పక్కదోవ పట్టిస్తున్నారు. మహిళల రక్షణకు సంబంధించి బిల్లు పెట్టడానికి కారణం సాక్షాత్తూ ప్రధాన ప్రతిపక్ష నాయకులు. వారిని సలహా ఇవ్వమంటే వారిమీద కేసులున్నాయన్నారు. వారేమో వీరిమీద కేసులున్నాయని అంటున్నారు. ఎవరి మీద ఏమి కేసులున్నాయో చర్చించేందుకు ప్రత్యేకంగా సభను సమావేశపరచి శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులమీద చర్చిద్దాం. టీవీలలో రిపోర్టులు రావడంలేదా, మేం చూడడం లేదా, ఆ రిపోర్టులను ఈ సభలోకి తీసుకొచ్చి దాని గురించి చెప్పి పైకి లేపి ఒకటి అని పది అనిపించుకుని, ఈయనను పశువుల ఆసుపత్రిలో, ఆయన్ను మెంటల్ ఆసుపత్రిలో చేర్పించి, ఈయనను ఎర్రగడ్డలో చేర్పించడం అంత అవసరమా? ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కాస్త హద్దులు దాటకుండా ఎక్కడ ఏది

అవసరమో అక్కడవరకే మాట్లాడే కార్యక్రమం చేయాలి తప్ప గిల్లడం, జోలపాడడం మానుకోవాలి. ఆ తత్వాన్ని పెద్దలు, గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడుగారు మానుకోవాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో అధికారపక్షం ఎపుడూ వారు చేసే చర్యలను సమర్థించుకుంటారు. దానిలో తప్పులున్నప్పుడు వాటిని ఎత్తి చూపించడం ప్రధాన ప్రతిపక్షంగా మా బాధ్యత. ఇపుడు సభ్యులు రాంబాబుగారు మాట్లాడినట్లు మేమేమీ చెప్పకుండా వారు చెప్పినట్లు మేం చెప్పడానికి కాదు. **YSRC lawmakers 3rd in the list of abusers**. నలుగురు ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారని చెప్పారు. నేను గిల్లాలనుకోలేదు కాబట్టి పేర్లు చెప్పలేదని గుర్తుపెట్టుకోవాలి. మామూలుగా రామజపం అన్నట్లుగా వారెవరు మాట్లాడినా నా పేరు ఎత్తకుండా ఉండడంలేదు. ఆవిధంగా చంద్రజపం అయిపోయింది. మీ దృష్టికి ఒక విషయం తెస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మంచి ఉద్దేశంతో బిల్లు తీసుకొచ్చారు. మొన్న దిశ సంఘటన విషయంలో మాట్లాడినప్పుడు అక్కడ క్లించింగ్ ఎవిడెన్స్ ఉన్నప్పుడు వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. దానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. అది కన్‌క్లూజివ్ ఎవిడెన్సా కాదా అని వెరిఫై చేసుకోవాల్సిన బాధ్యత ఉంది. కన్‌క్లూజివ్ ఎవిడెన్స్ ఉన్నప్పుడు యాక్ట్ చేయాలి. ఈదేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలు కూడా గుర్తుంచుకోవాలి. బాధితులకు ఇన్‌స్టంట్ న్యాయం ఉండదు, దానిని కరెక్ట్‌గా చేయకపోతే నిర్దోషులు కూడా శిక్షించబడే అవకాశముంది కాబట్టి జాగ్రత్తగా చేయాలని వారు ఒక మాటన్నారు.

మ.1.50

అధ్యక్షా, వారు చెప్పిన అభిప్రాయాలు కూడా మనం తీసుకుని ఎక్కడా తప్పులేకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఈరోజు ఈ సభలో నేను ఒకవిషయం రిక్వెస్ట్ చేశాను. ముఖ్యమంత్రి గారు "ఒక ప్రభుత్వ ఉద్యోగిని చంద్రబాబు *** అన్నారు" అని అన్నారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః అది అయిపోయిన ఎపిసోడ్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): వినండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః దానిని అప్రాప్రియేట్‌గా నేను యాక్షన్ తీసుకుంటానని అన్నాను కదా?

*** Expunged as ordered by the Chair

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): కాదండీ నా మీద ఆరోపణలు చేసినప్పుడు కన్‌క్లూజివ్ ఎవిడెన్స్ ఉన్నప్పుడు కరెక్టు కాదని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): నో.. దానిమీద మాట్లాడవద్దు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): నేను ఏమీ చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దానిమీద రిజాల్వ్ చేసే అధికారం నాకు సభ ఇచ్చింది. దానిమీద అప్రాప్రియేట్ యాక్షన్ నేను చెబుతానని అంటున్నాను. ప్లీజ్...

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): (మైకు లేకుండా) అంతా మీ ఇష్టమేనా, మా ఇష్టం లేదా? ఎవిడెన్స్ లేకుండా పనిష్‌మెంటు ఇస్తారా? మేము చెప్పకూడదా? సభను వన్‌సైడెడ్‌గా రన్ చేయడం కరెక్టు కాదు. నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు ఇచ్చారు కదా, దయచేసి కూర్చోండి. I am not allowing.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): (మైకు లేకుండా) నేను అనని మాటలు అన్నాను అని తీర్మానం చేయడం ఏమిటి? దానికి ముఖ్యమంత్రి గారిని సమాధానం చెప్పమనండి.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : అధ్యక్షా, వక్రీకరణలో వీళ్లను మించిన వాళ్లు లేరు. గౌరవ ప్రతిపక్ష నాయకులు ఆ పదం గౌరవ ముఖ్యమంత్రి గారు ఆపాదించినట్లు చెబుతున్నారు. అది తప్పు. మేమందరం దాదాపుగా 40 నిమిషాల పాటు మీ సమక్షంలో వీడియో చూశాము. పదే పదే చూశాము. చాలా దారుణంగా మాట్లాడి క్షమాపణలు చెప్పాల్సింది పోయి కావాలని సిఎమ్ గారు ఆపాదించినట్లుగా రికార్డుల్లోకి పంపిస్తున్నారు. చాలా తప్పు. ఆయన ఆపాదించలేదు. నిజాన్ని మేమందరం చూశాము. మీరు, ముఖ్యమంత్రి గారితోపాటు మేమందరం చూశాము. ఇక్కడికిక్కడే రెండు, మూడు గంటల్లోనే ఇంత వక్రీకరణ చేయడం చాలా తప్పు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): క్లోజ్ చేసిన అంశం మీద దానిని రీఓపెన్ చేసే పరిస్థితి లేదు. అదే కాకుండా House has resolved and they have given me that power. దాని మీద మరలా డిస్కషన్ చేయవద్దు.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : సార్, నా రిక్వెస్ట్ ఏమిటంటే ఈయన చెప్పిన దానిని రికార్డుల నుంచి తొలగించండి. దాంట్లో ముఖ్యమంత్రి గారు ఆపాదించినట్లుగా చెబుతున్నారు. అది తప్పు. మేము అందరం చూశాము. దయచేసి ఆయన చెప్పింది రికార్డుల నుంచి

తొలగించకపోతే భవిష్యత్తులో ముఖ్యమంత్రి గారు ఆపాదించారు అనుకునే ప్రమాదం ఉంటుంది. ఈ రికార్డింగ్ దాంట్లోకి వెళ్లరు. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి మంచి పేరు వస్తుందంటే చంద్రబాబు నాయుడు గారు తట్టుకోలేరు. దిశ లాంటి యాక్టుని ఎవరెవరో పొగుడుతున్నారు. ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రికైనా దమ్ముందా? పక్క రాష్ట్రంలో సంఘటన జరిగితే ఇక్కడ చట్టం చేసిన ముఖ్యమంత్రి. ఆ రాష్ట్రంలో చట్టం చేయలేకపోయారు. వేరే రాష్ట్రాల్లో చేయలేకపోయారు. అధ్యక్షా, ప్రజలు ఏమి కోరుకుంటే, ఆ తీర్పుని జనం ఆహ్వానిస్తే అటువైపు ప్రతీ ఒక్కరూ ఆలోచిస్తారు. ముఖ్యమంత్రి గారు మొన్న మా మంత్రివర్గ సహచరులందరికీ చెప్పారు. అలాంటి తీర్పులు ఇవ్వడమనేది కరెక్టు కాదు. కానీ 21 రోజుల్లో దానిని కన్‌క్లూజన్‌కు తీసుకుని వచ్చి చట్టపరమైన శిక్షలు పడకపోతే మంచిది కాదు. అధ్యక్షా, **delayed justice is denied justice** అంటారు. ఎంత కాలం? నిర్భయ నిందితుల్లో వాడు లోపలకు వెళ్లినప్పుడు ఎలా ఉన్నాడు? బయటకు వచ్చినప్పుడు ఎలా ఉన్నాడో చూడండి. కండలు పెంచుకుని సిక్స్‌ప్యాక్‌తో జైలు నుంచి వచ్చాడు. వాళ్లనా మనం సమర్థిస్తాము? మూడు వారాల్లో కచ్చితంగా వాళ్లను శిక్షించాలని దమ్మున్న నాయకుడిగా ఒక చట్టం సభలో ప్రవేశపెడితే దానిని వదిలేసి....అసలు మీరు మద్దతిస్తున్నారా, లేదా చెప్పండి. దానిని ఎలా చేయాలో చెప్పండి.

అధ్యక్షా, ఈ సందర్భంలో ఒక విషయం మీదృష్టికి తీసుకువస్తున్నాను. ఈరోజ సోషల్ మీడియాలో ఎంత భయంకరమైన కుట్ర జరుగుతున్నదంటే నాయకుల మీద కాదు, వాళ్ల ఇళ్లల్లో ఉన్న మహిళల మీద, వారి కుటుంబ సభ్యుల మీద తప్పుడు ప్రచారం, మార్ఫింగ్స్, ఇష్టానుసారంగా చేస్తున్నారు. అధ్యక్షా, ఏంటిది? మహిళలకు గౌరవం వద్దా? మీ ఇళ్లల్లో మహిళలకు ఒకటి, వేరే ఇళ్లల్లో మహిళలకు ఒక న్యాయం ఉంటుందా? సోషల్ మీడియాలో తప్పుడు పోస్టింగ్‌లు చేస్తే రెండు సంవత్సరాలు కఠినంగా శిక్షిస్తాము. రెండవసారి మరలా చేస్తే నాలుగు సంవత్సరాలు శిక్షిస్తామని ఈ దేశంలో మొట్ట మొదటిసారిగా ఈ చట్ట సభకు తీసుకువచ్చింది గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు. దానిని ఖండిస్తారా చెప్పమనండి. మనం రాజకీయాల్లో ఉన్న కారణంగానో, ముఖ్యమైన హోదాలో ఉన్న కారణంగానో వాళ్ల ఇళ్లల్లో ఉన్న మహిళలను వారి భార్యలను, చెల్లెళ్లను అవమానిస్తారా? తల్లులను అవమానిస్తారా? మీకు అది సిగ్గనిపించడం లేదా? కచ్చితంగా అలాంటి చట్టానికి ఏ వంకలూ పెట్టకుండా ఎలాంటి చర్చా లేకుండా మీరు చేయాల్సిన సిఫారసులు మీరు చేసి జగన్మోహన్ రెడ్డి గార్ని అభినందించి మీరు ఇక్కడి నుంచి వెళితే మీకు గౌరవం పెరుగుతుంది.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మహిళలు కనబడితే కడుపైనా చేయాలి, ముద్దైనా పెట్టుకోవాలి అనుకున్న వాళ్లు శాసనసభ్యులుగా ఉన్నారు. అవి వాళ్ల పార్టీ నుంచి వచ్చిన సుభాషితాలు. లేదని చెప్పమనండి. అలాంటి సుభాషితాలు చెప్పిన వాళ్లు ఆ పార్టీలో ఉన్నారు. వారికి అవేమీ కనిపించవు. ఎక్కడి నుంచో పేపర్ కటింగ్‌లు తేవడం వాటి గురించి మాట్లాడటం చేస్తున్నారు. అధ్యక్షా, పబ్లిక్ ఒకటే కోరుకుంటున్నారు. ఏ అమ్మాయి వంకైనా తప్పుగా చూస్తే వాళ్లను కఠినంగా శిక్షించాలి, చూడటానికి

భయపడాలని కోరుకుంటున్నారు. చూడటానికే భయపడాలంటే వెంట వెంటనే చంపేస్తామని కాదు. చట్టపరంగానే ఏది చేసినా చేస్తాము. వారికి కఠినంగా శిక్ష పడాలి. ఒక తప్పు చేస్తే కనీసం 20 సంవత్సరాలు జైల్లో ఉండాలి లేకపోతే మరణ దండన విధించాలని జగన్మోహన్ రెడ్డి గారు ఒక గొప్ప సంస్కరణకు ఈరోజు తెరతీశారు. ఎన్నాళ్లు నడుస్తాయి. ఈ రాష్ట్రంలో రేప్ కేసుల్లో నిందితులు ఏ విధంగా ఉన్నారో చూస్తున్నాము. జైల్లో వాళ్లను అతిధుల్లాగా సంవత్సరాల కొద్దీ చూస్తున్నాము. ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో ఉరిశిక్షలు చాలా తక్కువ సందర్భాలో పడ్డాయని ఎవరో చెప్పారు. ఎప్పుడూ న్యాయం ఒకేలా ఉండదు. జనం ఏది కోరుకుంటే అది చేయాల్సిన బాధ్యత చట్ట సభల్లో ఉన్న ప్రజా ప్రతినిధులది. దయచేసి అంత అనుభవజ్ఞులు చర్చను పక్కదారి పట్టించకుండా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఏదైతే ఒక గొప్ప సదుద్దేశంతో ఈ బిల్లును ఇక్కడ ప్రవేశపెట్టారో దానికి పూర్తిగా మద్దతు ఇచ్చే విధంగా మాట్లాడాలి. అధ్యక్షా, ఒకసారి ఈ బిల్లులో చూస్తే వారికి అర్థమవుతుంది. వారు పూర్తిగా చదివినట్లుగా లేదని నేను అనుకుంటున్నాను.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు, అచ్చెన్నాయుడు గారు, రామానాయుడు గారు ముగ్గురే నాయుళ్లు. ఆ పార్టీలో మిగతా వాళ్లెవరూ మాట్లాడరు. వాళ్లే మాట్లాడుతుంటారు. డిస్టబ్ చేస్తుంటారు. నాయుడు అని పేరుంటే తప్ప ఆయనకు ప్రయారిటీ లేదు.

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (మైకు లేకుండా): నాయుళ్లు అంటే మీకు కోపం అందుకే 5 శాతమే రిజర్వేషన్ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రామానాయుడు గారూ దయచేసి కూర్చోండి.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : అధ్యక్షా, బాలలపై లైంగిక దాడులు దేశాన్నే కుదిపేస్తున్నాయి.

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU): నాయుళ్లని అవమానిస్తారా? నాయుడు అని పేరు పెట్టుకుంటే తప్పా? మా తల్లిదండ్రులు పెట్టిన పేరు అది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : దయచేసి కూర్చోండి.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : నాపేరులో కూడా బాబు ఉంది. మా తల్లిదండ్రులు కూడా నాకు బాబు అని పేరు పెట్టారు. చంద్రబాబు, కన్నబాబు చాలా మంది బాబులున్నారు ఇక్కడ. కూర్చోండి. అధ్యక్షా, చివరిగా ఒక మాట చెబుతున్నాను. బాలల మీద లైంగిక దాడులు అనే చట్టం ఒకసారి చూస్తే ఇలాంటి చట్టం తేవాలంటే దమ్ముండాలి. ఎవరైనా చిన్న పిల్లలను కన్నెత్తి చూసినా, తప్పుడు ఆలోచన చేసినా కూడా కఠినంగా శిక్షించడం, వెంట వెంటనే చర్యలు తీసుకోవడం... ఇందాక గౌరవ సభ్యురాలు చెప్పారు. ఆడపిల్లలు బయటకు వెళితే ఇంటికి వచ్చే వరకూ

తల్లిదండ్రులు బిక్కుబిక్కుమనే పరిస్థితి ఉంది. ఆ పరిస్థితి పోవాలంటే ఇంత కఠినంగా చట్టం ఉండాల్సిందే. ఎన్ని వంకలు పెట్టినా, ఎన్ని వక్రీకరణలు చేసినా ముఖ్యమంత్రి గారి సదుద్దేశాన్ని ఈ రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారు. అందరూ ముక్త కంఠంతో జయహో జగన్ అంటున్నారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, కొద్ది రోజుల క్రిందటనే ఈ సబ్జెక్టు మీద చర్చ జరుగుతున్నప్పుడు కొన్ని ఫిగర్స్ కూడా మీ దృష్టికి తీసుకువచ్చాను. ఏ రకంగా crimes against women ఆంధ్ర రాష్ట్రంలో పెరిగిపోయాయో చెప్పాను. ఈ విధంగా పెరిగిపోతున్న నేపథ్యంలో చూస్తూ ఊరుకునే కార్యక్రమం జరగకూడదు.

మ.2.00

ఏదైనా విప్లవాత్మకమైన మార్పులను తీసుకురావాలన్న ఆలోచనతో ముందడుగులు వేశాము. మహిళలపై జరిగిన నేరాలను చూసినట్లయితే 2014లో 13,549 నేరాలు, 2015లో 13,088 నేరాలు, 2016లో 13,948 నేరాలు, 2017లో 14,696 నేరాలు, 2018లో 14,048 నేరాలు మహిళలపై జరిగాయి. ఇందులో రేప్ కేసులు ఎన్ని ఉన్నాయనేది గమనించినట్లయితే, 2014లో 937 కేసులు, 2015లో 1014 కేసులు, 2016లో 969 కేసులు, 2017లో 1046 కేసులు, 2018లో 1096 రేప్ కేసులు నమోదయ్యాయి. ఇంకొక దారుణమైన క్రైమ్ ఏమంటే చిన్న పిల్లల మీద, మూడేళ్ల పిల్లల మీద, ఆరేళ్ల పిల్లల మీద, చిన్న చిన్న పిల్లల మీద కూడా దారుణంగా ఇటువంటివి జరుగుతున్నప్పుడు, పిల్లల్ని ఆడుకోవడానికి బయటకు పంపించాలంటే భయపడే పరిస్థితిలోకి ఇవాళ తల్లిదండ్రులు వస్తున్న పరిస్థితి. అలాగే outraging of modesty కేసులను చూసినట్లయితే, 2014లో 4032 కేసులు, 2015లో 4114 కేసులు, 2016లో 4477 కేసులు, 2017లో 4672 కేసులు, 2018లో 4215 కేసులు నమోదయ్యాయి.

ఇంత ధారుణమైన పరిస్థితుల్లో రాష్ట్రం ఉంది. మేము అధికారంలోకి వచ్చి కేవలం ఆరు నెలలు అయ్యింది. రాష్ట్రంలో ఇంత దారుణమైన పరిస్థితులు ఉన్నప్పుడు, ఇటువంటి పరిస్థితులను మార్చాలని అనుకున్నప్పుడు, ఎక్కడో ఒకచోట విప్లవాత్మకమైన నిర్ణయాలు జరగాలి, విప్లవాత్మకమైన చర్యలను తీసుకోవాలి. అప్పుడే ఈ వ్యవస్థలోకి మార్పు అనేది తీసుకురాగలుగుతాము. ఇటువంటి పరిస్థితుల్లో ఈ మధ్య కాలంలో దేశం మొత్తాన్ని కలచివేసిన సంఘటనను మనమంతా చూశాము. మన ప్రక్క రాష్ట్రంలో ఏ రకంగా ఒక 26 ఏళ్ల వయస్సున్న చిన్నారి, డాక్టరమ్మ ఏ రకంగా టోల్‌గేట్ దగ్గర తనకు జరిగిన అన్యాయాన్ని చూశాము. కెమేరాల సాక్షిగా, క్రైమ్ జరిగిన పరిస్థితులన్నీ సిసి కెమేరాల్లో రికార్డ్ అయ్యింది. ఏ రకంగా అక్కడ టోల్ గేట్ దగ్గర ఆగి ఉన్న ఆ అమ్మాయి వెహికల్‌ని పంక్చర్ చేయడం, దానిని రిపేర్ చేయిస్తామని బలవంతంగా ఆ అమ్మాయిని ఫోర్స్ చేయడం, ఆ తర్వాత ఆ అమ్మాయిని ప్రక్కకు తీసుకెళ్లడం, ఆ తర్వాత ఆ అమ్మాయిని అమానుషంగా రేప్ చేయడమే కాకుండా అన్యాయంగా కాల్చివేసిన పరిస్థితులను మనందరం చూశాము.

ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు నిజంగా బాధనిపిస్తుంది. కారణమేమంటే మనకు కూడా పిల్లలున్నారు, మనకు చెల్లెళ్ళు ఉన్నారు, మనకు అక్కలున్నారు, మనకు చెల్లెళ్ళున్నారు, మనకు తల్లులున్నారు. కానీ మనిషి అనే వాడు రాక్షసుడైనప్పుడు, ఏం చేస్తున్నాడో అర్థం కాని పరిస్థితుల్లో మనిషి తయారైనప్పుడు, రాక్షసుడికి మనిషికి మధ్య తేడా లేకుండా పోతోంది. నిజంగా అక్కడ జరిగిన ఘటన చూసినప్పుడు, ఆ ఘటనకు పాల్పడిన వ్యక్తులను ఏం చేసినా తప్పులేదని సభ్యసమాజం అనుకున్నాము. ఇదే డిస్కషన్ ఆంధ్రరాష్ట్రంలో మన దగ్గర కూడా జరిగింది. ఎమ్మెల్యేలతో మాట్లాడాము, మంత్రుల మధ్య డిస్కషన్ జరిగింది, అందరం కూడా మాట్లాడుతున్నాము. మన ఇళ్లలో కూడా డిస్కషన్ జరిగింది. డిస్కషన్ జరిగిన ప్రతి సందర్భంలో కూడా మళ్లీ ఇటువంటి తప్పులు జరగకుండా ఉండాలంటే మనిషికి ఏదైనా భయం ఉంటేనే ఇటువంటి తప్పులు జరగకుండా ఉంటాయన్న మాట ఆల్‌మోస్ట్ ప్రతి నోటిలో నుంచి వచ్చింది. ఇదే రకమైన ప్రెజర్, ఇదే రకమైన ఒత్తిడి ప్రక్క రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీద కూడా అక్కడి ప్రజలు తీసుకొచ్చారు. ఇదే ఘటన సినిమాల్లో జరిగితే టపా టపా టపా సినిమా హీరో – ఒక పోలీసుగా గానీ, ఒక బాధ్యత గల స్థానంలో ఉండి, తుపాకితో ఆ దోషులను టపాటపా కాల్చేసినట్లయితే మనందరం చప్పట్లు కొడతాము, బాగా చేశాడు, బ్రహ్మాండంగా చేశాడు, ఈ విధంగా చేస్తేనే ఇటువంటి సిస్టంలో కరెక్షన్ వస్తుందని అందరం సంతోషపడతాము. కానీ అదే విధంగా అక్కడి తెలంగాణా ప్రభుత్వం, తెలంగాణా పోలీసులు నిజంగానే ఇటువంటివి జరగకుండా ఉండాలంటే ఒక కఠినమైన చర్య జరిగితేనే ఇటువంటి సంఘటనలకు ఫుల్‌స్టాప్ పడుతుందనే ఉద్దేశంతో they have done something what is historic. Once again I would say on the floor of the House, hats off to Telangana Police Department, Hats off to KCR అని డైరెక్ట్‌గా తెలియజేస్తున్నాను.

కారణమేమంటే వాళ్లు రెస్పాండైన తీరును చూస్తే ఎవరూ కూడా తప్పు పట్టాల్సిన తీరు కాదు. వాళ్లు రెస్పాండయ్యారు. ప్రతి తల్లిదండ్రికి ఒక కాన్ఫిడెన్స్ వచ్చే విధంగా ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల్ని బయటకు పంపించడానికి భయపడే పరిస్థితి రాకుండా ఉండాలనే తపన, తాపత్రయంతో నాలుగడుగులు ముందుకేసి చెయ్యాల్సింది చేశారు. చేసినందువలన ఏమి జరిగింది? నేషనల్ హ్యూమన్‌రైట్స్ కమీషన్ అని ఒక ఎంక్వైరీ వేశారు. అంతటితో ఆగిపోలేదు. సుప్రీం కోర్టు నుంచి మళ్లీ ఎంక్వైరీలు. మళ్లీ జడ్జీలతో కూడా ఒక సిట్ అంట ఒక కమిటీ అంట, వాళ్లొచ్చి మళ్లీ ఎంక్వైరీలు. వీళ్లందరు వచ్చి ఎంక్వైరీ చేసి చేసేదేమిటి? కాల్చిన పోలీసులు తప్పు చేశారు. ఒక అమ్మాయిని ఆ రకంగా ధారుణంగా రేప్ చేసి చంపడం తప్పైనప్పటికీ కూడా మీరు తుపాకీ తీసుకుని కాల్చడం తప్పే అని వీళ్లందరు నిర్ధారిస్తారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక బాధ్యత కలిగిన పోలీస్ ఆఫీసర్ ఏమి చేయాలి? ఒక బాధ్యత గల గవర్నమెంటు ఏమి చేయగలుగుతుంది? చూసి చూడనట్లు వదిలేస్తారు. నిజంగానే రేప్పొద్దున ఇదే ఎన్‌హెచ్‌ఆర్‌సినో, సుప్రీం కోర్టు నుంచి వచ్చిన ఇదే సిట్, వీళ్లంతా పోలీసులను

తప్పు పట్టడం మొదలుపెట్టి – ఆ వ్యక్తులు చేసింది తప్పే, తప్పైనప్పటికీ మీరు కాల్చడం కూడా తప్పే అని అనడం మొదలు పెడితే, రేపొద్దున ఏమి జరుగుతుంది? ఇక ఏ రాష్ట్రంలో కూడా ఎవరూ కూడా ఇటువంటి ఘటనలు జరిగితే మరో దిశ ఎక్కడైనా కూడా ఇటువంటి పరిస్థితుల్లోనే, మన పిల్లలను ఎవరైనా దారుణంగా రేప్ చేసి చంపేసినా కూడా రేపొద్దున వాళ్లను శిక్షించాలంటే ఏ పోలీస్ అధికారి కూడా ముందుకు రాడు. శిక్షించాలంటే ఏ ప్రభుత్వ పెద్దలు కూడా ముందుకు రారు. ఎవరు కూడా ముందుకురాని పరిస్థితుల్లో ఏమవుతుంది? ఏమి జరుగుతాయంటే తప్పు చేసిన వాళ్లు యథేచ్ఛగా మళ్లీ బయటకు వస్తారు. శిక్ష పడదు, ఘటన జరిగిన ఆ కుటుంబం మాత్రం రోదిస్తునే ఉంటుంది. ఇది **exact** గా జరుగుతున్న **situation.** ఇటువంటి పరిస్థితుల నుంచి నిజంగా మార్పు రావాలంటే ఏమి చేయాలి? **What is legally right, what should be done legally** అనే ఆలోచనల్లో నుంచి పుట్టిందే ఈ యాక్ట్. ఇటువంటి ఘటన జరిగినప్పుడు న్యాయం జరగాలి, త్వరగా న్యాయం జరగాలని ఏ వ్యక్తికైనా అనిపిస్తుంది.

మ.2.10

రేపొద్దున ఇటువంటి సంఘటన జరిగితే ఒక తండ్రి లాగా కానీ, అన్న లాగా కానీ తమ్ముడు లాగా కానీ భావించేదేమంటే అటువంటి నేరం చేసిన రాక్షసులకు త్వరగా శిక్ష పడాలని భావిస్తాము, ఎదురు చూస్తాము. ఆ విధంగా త్వరగా శిక్ష పడే కార్యక్రమం ఏమి జరుగుతుందంటే గత ఏడు, ఎనిమిది సంవత్సరాల క్రితం ఇటువంటి సంఘటన జరిగినప్పుడు నిర్భయ చట్టం తీసుకువచ్చారు. ఆ చట్టం తీసుకువచ్చిన తరువాత ఏమి జరిగింది అధ్యక్షా? ఏడు సంవత్సరాలు అయినా అంతటి దారుణంగా రేప్ చేసి చంపినా కూడా ఇప్పటికీ వారికి ఎటువంటి శిక్ష పడని పరిస్థితుల్లో న్యాయం జరగనప్పుడు న్యాయవ్యవస్థపై నమ్మకం ఎక్కడనుండి వస్తుంది? సత్వరమే శిక్షలు పడని సందర్భములో చట్టాలపై, న్యాయవ్యవస్థపై నమ్మకమనేది ఏర్పడదు. అందుకే ఈ చట్టాలలో మార్పులు తీసుకురావాల్సి ఉంటుంది. చట్టాలలో మార్పులు తీసుకువచ్చే దిశగా దేశవ్యాప్తంగా ఆలోచన చేసే దిశగా అడుగులు ముందుకు వేయాలి. ఈ రోజు మనం చేస్తున్న చట్టం **It comes under concurrent list** అంటే **This comes under both State Government and also Central Government**రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం పరిధికి సంబంధించిన అంశాలు కూడా ఇందులో ముడిపడి ఉన్నాయి. కాబట్టి **It comes under concurrent list** కాని **Concurrent list** లోకి మనం తీసుకునిపోయి చట్టాన్ని చేసినప్పుడు కలిగే ప్రయోజనం ఏమిటంటే **this goes to the Presidential accord.** ఎప్పుడైతే ప్రెసిడెంట్ దగ్గరకు ఈ చట్టం పోతుందో **it becomes a national topic.** ఇటువంటి విషయంపై జాతీయ స్థాయిలో చర్చ జరుగుతుంది. తద్వారా ఆమోదం అనేది వెంటనే వచ్చే అవకాశం ఉంది. ఇందులో రెండు చట్టాలు తీసుకువస్తున్నాము. ఒక చట్టానికి ప్రెసిడెంట్ వద్దకు వెళ్లాల్సిన పని లేదు. రాష్ట్ర స్థాయిలోనే చట్టంగా రూపొందుకుంటుంది. రెండవ చట్టం ప్రెసిడెంట్ వద్దకు వెళ్లడం ద్వారా వారి ఆమోదం పొందడంతో చట్టంగా రూపొందుకుంటుంది. ఇందులో ముఖ్యమైనదేమంటే ఇంత వరకు

ఎటువంటి డెడికేటెడ్ కోర్టులు కూడా లేవు. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లకు సంబంధించి 13డెడికేటెడ్ కోర్టులు ఏర్పాటు చేసే కార్యక్రమం జరుగుతుంది. అధ్యక్షా, ఈ Special Courts ఏవైతే ఉన్నాయో Very few States have the Special courts but not in every district. These designated courts are not exclusive in nature. కానీ మనం పెట్టబోయేదేమంటే 13 జిల్లాలకు సంబంధించి 13 Special courts pertaining to the offences against women ఏర్పాటు చేయనున్నాము. దీనిద్వారా to ensure speedy trial, Government is to establish exclusive special courts in each district. These courts will exclusively deal with cases of offences against women and children including rape, gang rape, acid attacks, stalking, Verizon, Social Media harassment of women, Sexual harassment and all classes under POCSO Act. వీటికి సంబంధించిన కేసులను పరిశీలించేందుకు 13 జిల్లాలలో ఈ కోర్టులు పనిచేస్తాయి. ఆ ప్రత్యేక న్యాయస్థానాలలో వీరికి సహాయపడే విధంగా special police teams నియమించనున్నాం. వీటిని ఫెసిలిటేట్ చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను కూడా నియమించనున్నాం. District Level Special Police Teams will be headed by DSP for investigation of offences related to women and children. ఇందుకోసం ప్రత్యేకంగా Special Public Prosecutors కేటాయిస్తున్నాము. ఒక వైపు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తూనే చట్టంలో మార్పులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాము. అందులో ముందుగా చేస్తున్న మార్పు ఏమంటే ఇటువంటి దారుణమైన నేరాలకు పాల్పడి conclusive గా evidence అంటే red handed గా పట్టుబడిన కేసులు ఎక్కడైతే ఉంటాయో అటువంటి కేసుల్లోని నేరస్తులకు కచ్చితంగా మరణశిక్షనే వేసేవిధంగా చట్టంలో మార్పులు తీసుకు వస్తున్నాము. ఇందుకోసం Provision is made for amending Section 376 of IPC. ఇండియన్ పీనల్ కోడ్ చట్టంలో మార్పులు తీసుకువచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. రెండవ మార్పు ఏమంటే ఈ చట్టంలో pertaining to rape, with substantial conclusive evidence అంటే ఏదైతే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడతారో, కంక్లూజివ్ ఎవిడెన్స్ ఎక్కడైతే ఉంటుందో అక్కడ జడ్జిమెంట్ పీరియడ్ మొత్తాన్ని కూడా 21 పనిదినాలకు కుదిస్తునాం.This is one revolutionary decision we have taken. ఇటువంటి కేసులో investigation అన్నది ఏడు పని దినాలలో పూర్తి చేయ్యాలని చట్టాలలో మార్పులు తీసుకు రాబోతున్నాం. ఏమేమి ఎవిడెన్స్ తీసుకోవాల్సి ఉందో అవన్నీ ఏడు పని దినాలలో పూర్తి చేసుకునే విధంగా చట్టాలలో మార్పులు తీసుకు వస్తున్నాం. 21 పని దినాలలో దారుణమైన నేరాలకు పాల్పడిన, రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన నేరస్తులకు మరణ శిక్ష పడే విధంగా చట్టంలో మార్పులు తీసుకువస్తున్నాము. దీనికోసం we are making amendments to Section-173 and Section-309 Code of Criminal Procedure 1973. ఇటువంటి నేరాలే కాకుండా ఆడవాళ్లు, చిన్న పిల్లలపై అన్యాయమైన sexual harassment, assaults చూస్తున్నాం. In cases of molestation, in cases of sexual assault on children under POCSO Act ప్రకారం శిక్ష అన్నది కనీసం మూడు సంవత్సరాలు గరిష్టంగా ఏడు సంవత్సరాలు అని చెబుతుంది. ప్రస్తుతం మనం తీసుకువస్తున్న చట్టంలో మార్పులు ఏమంటే apart from rape, in cases of molestation in cases of sexual assault

on children ఇటువంటి నేరాలకు పాల్పడిన వారికి జీవితకాలం శిక్ష విధించే విధంగా చట్టంలో మార్పులు తీసుకువస్తున్నాము. ఇందుకోసం సెక్షన్ 354-ఎఫ్ , 354-జి , sexual assault on children is being inserted, we make these changes. సోషల్ మీడియా అన్నది ఏ స్థాయిలోకి వెళ్లిపోయిందో మనం చూస్తున్నాము. ఇష్టానుసారంగా మహిళ ప్రాణాలతోనూ, మానాలతోను ఆడుకునే కార్యక్రమాలు చేస్తున్నారు. మార్ఫింగ్ చేస్తున్నారు, అప్రతిష్టపాలు చేసే కార్యక్రమాలు చేస్తున్నారు, ఆడవాళ్లకు భద్రత లేదు.

మ. 2.20

ఇటువంటి క్రైమ్స్‌ను డీల్ చేసే దానికోసం **unfortunately** మన వ్యవస్థలో ఎటువంటి చట్టమూ లేదు. **There is no such provision in existing IPC to deal with such kind of cases.** ఇటువంటి పరిస్థితిని పూర్తిగా మార్చే కార్యక్రమం చేస్తున్నాము. **In cases of harassment of women through male social media, Digital mode or any other form, the guilty shall be punishable with imprisonment.** ఇటువంటి కార్యక్రమాలు ఎవరైనా చేస్తే **the guilty will be punishable through imprisonment. The imprisonment will be for a term of two years** మొదటిసారిగానీ తప్పు చేస్తే రెండవసారి మళ్లీ అదే తప్పు రిపీట్ చేస్తే ఆ శిక్ష కాలం నాలుగు సంవత్సరాలు ఉంటుంది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఆడవాళ్ల మీద ఇష్టమొచ్చినట్లుగా ఎవరైనా సోషల్‌మీడియాను ఉపయోగించి దుష్ప్రచారం చేయడం మొదలుపెడితే వాళ్లకు మొదటి నేరం కింద రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుంది, రెండవ నేరం మళ్లీ చేస్తే నాలుగేళ్ల జైలు శిక్ష విధించే కార్యక్రమంగా మార్పు తీసుకొస్తున్నాము. దీనికోసం ఒక కొత్త సెక్షన్‌ను తీసుకొస్తున్నాము. 354(ఇ) **harassment of women is being headed in IPC.** దీనికోసం అని చెప్పి మార్పు తీసుకుని వస్తున్నాం.

అధ్యక్షా, ఇదికాక **Special Courts, Special Police Teams, Special Public prosecutors** గురించి కూడా ఇంతకముందు చెప్పడం జరిగింది. ఇవికాక **Introduction of Women and children offenders registry, Government of India launched a National registry on Sexual offenders, but the data base is not digitalised.** దీనివల్ల ఏమవుతుందంటే, ఈ డేటాబేస్ డిజిటలైజ్ కాలేదు కాబట్టి ఎవరైతే ఇటువంటి తప్పులు చేస్తున్నారో, ఇటువంటి అన్యాయం చేసేవాళ్లకు, ఇటువంటి దారుణాలు చేసేవాళ్లకు ఎటువంటి **adverse publicity** కూడా రాని పరిస్థితి ఉంది. కానీ ఇప్పుడు మనం దానిని పూర్తిగా డిజిటలైజ్ చేసి దానిని ఇటువంటి **Women & Children offenders** ఎవరైతే చేస్తారో వాళ్లకు సంబంధించి **Digital Registry** పెట్టి వాళ్లకు సంబంధించినంతవరకూ అన్నిరకాలుగా వీళ్లు ఇంత దారుణమైన వాళ్లు అని చెప్పి పబ్లిసిటీ ఇవ్వడమే

కాకుండా వీళ్లందరి కోసం The Registry will also be available to the law enforcement agencies.

అధ్యక్షా, ఇవన్నీ కూడా మార్పులు ఎందుకు చేస్తున్నామంటే, ఈ వ్యవస్థలోకి మార్పులు రావాలి. ఎక్కడైనా ఏదైనా తప్పు జరిగితే మన మెంటాలిటీ ఏమిటంటే తప్పు జరిగినప్పుడు అందరం కూడా బాధపడతాం, అందరం కూడా ఓహో జరిగింది, ఓహో జరిగింది అని ఒక వారం రోజులపాటు మనమంతా కూడా కోరస్ కలుపుతాం. కానీ దాని తర్వాత ఇష్యూ subside అయిపోతుంది. ఆ తరవాత అందరం కూడా దీనిగురించి మర్చిపోతాం. కానీ ఎక్కడో ఒకచోట దీనిగురించి మర్చిపోకుండా, దీనిగురించి నాలుగు అడుగులు ముందుకు వేసి మన ఇంట్లో మన పాపకు ఇటువంటిది ఏదైనా జరిగితే, మన ఇంట్లో మన చెల్లెలికో, లేకపోతే మన ఇంట్లో మన కూతురికో ఇటువంటిది జరిగితే ఒక తండ్రి ఎలా స్పందిస్తాడో, ఒక తండ్రి ఎలా రియాక్ట్ అవుతాడో అనే ధోరణితో చూసినప్పుడే దీనికొక పర్మనెంట్ సొల్యూషన్ అనేది వస్తుంది. ఇది చేయడం కోసం శాయశక్తులా నా చేతనైనంతవరకు నాలుగు అడుగులు ముందుకేసే కార్యక్రమం చేస్తున్నాను. దేవుడు ఆశీర్వదించి అందరి చల్లని దీవెనలతో రేప్పొద్దున ఒక మంచి చట్టం తీసుకొచ్చి ఒక మంచి కార్యక్రమం దేవుడి దయతో జరుగుతుందని ఆశిస్తున్నాను. థాంక్యూ అధ్యక్షా.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరుస్తూ జై జగన్ అన్నారు)

(గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత మహిళా సభ్యులంతా గౌరవ ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి తమ ధన్యవాదాలను తెలియజేశారు.)

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Disha Bill - Andhra Pradesh Special Courts for Specified Offences against Women and Children Bill, 2019 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is:

"That Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

“The motion was adopted and Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.”

MR.SPEAKER: I shall now request the Minister for Home to move the motion for passing the Bill.

SMT.MEKATHOTI SUCHARITHA (MINISTER FOR HOME & DISASTER MANAGEMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Disha Bill - Andhra Pradesh Special Courts for Specified Offences against Women and Children Bill, 2019 be Passed”.

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Disha Bill - Andhra Pradesh Special Courts for Specified Offences against Women and Children Bill, 2019 be passed”.

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: Now, the question is:

“That the Andhra Pradesh Disha Bill-Criminal Law (Andhra Pradesh Amendment) Bill, 2019 be taken into consideration.”

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

CLAUSE 2

MR.SPEAKER: There are two official amendments to Clause 2 and they are before the House.

SMT. MEKATHOTI SUCHARITHA (MINISTER FOR HOME & DISASTER MANAGEMENT): Sir, I beg to move:

"That in Chapter III sub Clause (iv) for the words **"three months"** the words substitute with **"forty five days**."

MR.SPEAKER: Motion moved.

Now the question is:

"That in Chapter III sub Clause (iv) for the words **"three months"** the words substitute with **"forty five days**."

(PAUSE)

The Motion was adopted and the amendment was carried.

SMT. MEKATHOTI SUCHARITHA (MINISTER FOR HOME & DISASTER MANAGEMENT): Sir, I beg to move:

"That in Chapter III sub Clause (v) for the words **"three months"** the words substitute with **"forty five days**."

MR.SPEAKER: Motion moved.

Now the question is:

"That in Chapter III sub Clause (v) for the words **"three months"** the words substitute with **"forty five days**."

(PAUSE)

The Motion was adopted and the amendment was carried.

MR.SPEAKER: The question is:

"That Clause 2 as amended do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clause 2 as amended was added to the Bill.

MR.SPEAKER: There are no amendments to Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill "

(PAUSE)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Home to move the motion for passing the Andhra Pradesh Disha Bill - Criminal Law (Andhra Pradesh amendment) Bill, 2019.

SMT.MEKATHOTI SUCHARITHA (MINISTER FOR HOME & DISASTER MANAGEMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Disha Bill - Criminal Law (Andhra Pradesh amendment) Bill, 2019 be passed".

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Disha Bill - Criminal Law (Andhra Pradesh amendment) Bill, 2019 be passed.

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: Congratulations. మొత్తానికి మీ బిల్లుని పాస్ చేసుకున్నారు.

మ. 2.30

5. THE ANDHRA PRADESH TOURISM, CULTURE AND HERITAGE BOARD (AMENDMENT) BILL, 2019.

MR.SPEAKER: I shall now request the Minister for Tourism to move the motion for leave to introduce the Andhra Pradesh Tourism, Culture and Heritage Board (amendment) Bill, 2019.

SRI MUTTAMSETTI SRINIVASA RAO (MINISTER FOR TOURISM, CULTURE AND YOUTH ADVANCEMENT): Sir, I beg to move.

"That leave be granted to the Andhra Pradesh Tourism, Culture and Heritage Board (amendment) Bill, 2019.

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tourism, Culture and Heritage Board (amendment) Bill, 2019".

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Tourism to move the motion for taking into consideration the Andhra Pradesh Tourism, Culture and Heritage Board (amendment) Bill, 2019.

SRI MUTTAMSETTI SRINIVASA RAO (MINISTER FOR TOURISM, CULTURE AND YOUTH ADVANCEMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Tourism, Culture and Heritage Board (amendment) Bill, 2019 be taken into consideration".

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Tourism, Culture and Heritage Board (amendment) Bill, 2019 be taken into consideration".

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clause 2 and Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

The Clause 2 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(PAUSE)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Tourism to move the motion for passing the Bill.

SRI MUTTAMSETTI SRINIVASA RAO (MINISTER FOR TOURISM, CULTURE AND YOUTH ADVANCEMENT): Sir, I beg to move.

"That the Andhra Pradesh Tourism, Culture and Heritage Board (amendment) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Tourism, Culture and Heritage Board (amendment) Bill, 2019 be passed."

(PAUSE)

The motion was adopted and Bill was Passed.

MR.SPEAKER: Now, Short discussion on Transparency, Eradication of Corruption, Judicial Preview and Reverse Tendering. Irrigation Minister garu.

SHORT DISCUSSION

2019, డిసెంబరు 13వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో స్వల్ప వ్యవధి చర్చ కోసం పారదర్శకత – అవినీతి నిర్మూలన – న్యాయబద్ధ పూర్వ సమీక్ష – రివర్స్ టెండరింగ్ పై వివరణ

I. పారదర్శకత – అవినీతి నిర్మూలన

అవినీతి నిరోధక శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతికి సంబంధించిన అంశాలతో వ్యవహరించే ఒక ప్రత్యేక ఏజెన్సీ.

ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతి రుగ్మతను నిర్మూలించడానికి అవినీతి నిరోధక శాఖ ట్రాప్ చేసి ఆదాయానికి మించిన ఆస్తుల సేకరణ కోసం కేసులను నమోదు చేస్తున్నది. చెడు నడత ప్రభుత్వ సంస్థల దుర్వినియోగానికి పాల్పడుతున్నందుకు ఇతర కేసులను నమోదు చేస్తున్నది. అవకతవకలు / అవినీతి కార్యకలాపాల గురించి సమాచారం అందిన మీదట ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తున్నది. 2019 సంవత్సరంలో (12-12-2019 వరకు) మొత్తంగా 87 ట్రాప్ కేసులలో 21 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులను నమోదు చేయడమయింది. 30 ఆకస్మిక తనిఖీలను చేపట్టడమయింది.

2014-2019 కాలంలో, 866 మందిపై వారు ఫిర్యాదుదారుల నుండి లంచాన్ని డిమాండు చేసి, దానిని అంగీకరించిన సమయంలో 731 ట్రాప్ కేసులను చేపట్టడమయింది.

సంస్థ 01-01-2014 నుండి 12-12-2019 వరకు గల కాలంలో రూ.1000/-ల నుండి రూ.5,00,000/-ల వరకు లంచం మొత్తం ప్రమేయం గల ట్రాప్ లను చేసింది.

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు

01-01-2014 నుండి 12-12-2019 వరకు సంస్థ 188 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులను నమోదు చేసింది. ఫలితంగా రూ. 525.95 కోట్ల విలువ గల అక్రమ ఆస్తులను గుర్తించడం జరిగింది.

ఆకస్మిక తనిఖీలు

2014 నుండి 2019 వరకు (12-12-2019 వరకు) గల కాలంలో సంస్థ 308 ఆకస్మిక తనిఖీలను చేపట్టింది.

2014 నుండి ఈ రోజు వరకు అంటే 12-12-2019 వరకు 757 కేసులలో అంటే, 656 ట్రాప్ కేసులు, 60 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, 41 నేరపూరిత చెడునడత కేసులలో ఛార్జి షీటులను సంస్థ దాఖలు చేసింది.

ప్రాసిక్యూషన్ కేసులలో దోషనిర్ధారణ శాతం

సత్వర విచారణ జరిపి, అవినీతి కేసుల పరిష్కారానికి వీలుగా మరియు పరిపాలనలో అవినీతిని తగ్గించడంలో గణనీయమైన ప్రభావాన్ని కలిగివుండేందుకు రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కర్నూలు, రాజమండ్రిలలో 5 ప్రత్యేక కోర్టులను కలిగివుంది.

అవినీతిని అరికట్టడానికి సంస్థ ఈ క్రింది చర్యలను తీసుకుంటున్నది

1. ఫిర్యాదుపై సత్వర, న్యాయసంబంధ చర్య.
2. అట్టడుగు స్థాయి అవినీతిపై నేర్పుగా వ్యవహరించడం.
3. సంక్షేమ పథకాలలో లొసుగులను కనిపెట్టడానికి ఆకస్మిక తనిఖీలు.
4. ప్రభుత్వ రాబడి లీకేజీ, అవినీతిని గుర్తించడానికి ఆకస్మిక తనిఖీలు.

పరిపాలనలో పారదర్శకతను తీసుకొని వచ్చి, అవినీతిని తొలగించాలనే ఉద్దేశంతో సంస్థ ఈ క్రింది చర్యలను చేపడుతున్నది.

ఎ) క్రమం తప్పకుండా సమావేశాలను నిర్వహిస్తూ, సిబిఐ, ఆదాయపు పన్ను, ఇడి & ఎఫ్ఐయులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం.

బి) ఫిర్యాదుదారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ట్రాప్ మొత్తాన్ని ట్రాప్ తేదీనుండి ఒక నెలలోపు రీయింబర్స్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

సి) ప్రజలలో అవగాహన కల్పించడానికి అక్టోబర్ / నవంబర్ నెలలో సంస్థ ప్రతి సంవత్సరం నిఘా అవగాహన వారోత్సవాన్ని నిర్వహిస్తూ ఈ క్రింది కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.

ఏసిబి ఈ క్రింది వాటిని కూడా నిర్వహిస్తుంది :

ఎ) ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాలలో వ్యాసరచన పోటీ.

బి) వక్తృత్త పోటీ

సి) విద్యార్థులలో క్విజ్ పోటీ

డి) అవినీతి వ్యతిరేక పోరాటంలో పాల్గొనేందుకు ప్రజలను చైతన్యపరచడానికిగాను వారికి అవగాహన కార్యక్రమం.

సామాజిక మాధ్యమం :

ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని బ్యూరో ఉద్దేశిస్తుంది మరియు సమాచారాన్ని స్వేచ్ఛగా అందించడం కోసం అన్ని అవసరమైన చర్యలను చేపడుతున్నది. అందులో భాగంగా, బ్యూరో ఇప్పటికే క్రింది సమాచార సాధానాలను కలిగివుంది మరియు వాటి ద్వారా గత మూడు నెలల్లో అందిన, పరిష్కరించిన ఫిర్యాదులను వివరంగా చూపడమయింది.

వరుస సంఖ్య	అంశం	అందిన ఫిర్యాదుల సంఖ్య	పరిష్కరించిన ఫిర్యాదుల సంఖ్య	పెండింగులో ఉన్న ఫిర్యాదుల సంఖ్య
1	ఇ-మెయిల్ అకౌంట్ dg acb@ap.gov.in	108	0	0
2	వాట్స్ యాప్ 8333995858	631	503	128
3	ట్విట్టర్ అకౌంట్			
4	ఫేస్‌బుక్ పేజ్			
5	ముఖ్యమంత్రి కార్యాలయ టోల్ ఫ్రీ నెం.14400 (స్పందన)	799	656	143
	గమనిక : 25-11-2019 తేదీన స్పందన 14400 కాల్ సెంటర్‌ను ప్రారంభించిన తరువాత, బ్యూరో 2 ట్రాప్ కేసులను నమోదు చేసింది మరియు మొత్తం 14 విచారణలకు గాను 3 రెగ్యులర్ విచారణలను మరియు విచక్షణాత్మక విచారణలను చేపట్టింది.			

పరిపాలనలో పారదర్శకతను కలిగివుండాలనే దృష్టితో, ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతి కార్యకలాపాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది చర్యలను చేపట్టింది :

ఎ) ఇ-ప్రొక్యూర్ మెంట్, సమాచార హక్కు చట్టాన్ని ఖచ్చితంగా అమలుచేయడం, ఇ-సేవా కేంద్రాలు మొదలగు వాటి ద్వారా ప్రభుత్వం సమకూర్చిన పౌర సేవల స్వీయ ఆటోమేషన్‌తో సహా ప్రభుత్వ లావాదేవీలన్నింటిలో పారదర్శకతను మెరుగుపరచడం. తద్వారా ప్రజలు మరియు ప్రభుత్వ ఉద్యోగుల మధ్య ప్రత్యక్ష పరస్పర చర్యను కనీస స్థాయికి తగ్గించడం మరియు అవినీతికి పాల్పడే అవకాశాన్ని తగ్గించడం.

బి) రాష్ట్రంలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతిని సమర్ధవంతంగా అరికట్టడానికి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్‌వెస్టిగేషన్‌కు ప్రభుత్వం ఇటీవలే సాధారణ సమ్మతిని ఇచ్చింది.

ఐఐఎంతో అవగాహన ఒప్పందం – అహ్మదాబాద్

వివిధ శాఖలు అంటే రెవెన్యూ, పురపాలక పరిపాలన, హోం, పంచాయతీరాజ్ మొదలగు వంటి శాఖలలోని అవినీతిని అధ్యయనం చేయడానికి ఐఐఎం-అహ్మదాబాద్‌తో బ్యూరో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నది.

II. న్యాయబద్ధ పూర్వ సమీక్షపై వివరణ

న్యాయబద్ధ పూర్వ సమీక్ష ద్వారా రాష్ట్రంలోని మౌలిక సదుపాయాల బిడ్డింగ్ ప్రక్రియలో పారదర్శకతను తెచ్చేందుకు ప్రభుత్వం 2019, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల (న్యాయబద్ధ పూర్వ సమీక్ష ద్వారా పారదర్శకత) (2019లో 34వ చట్టం) చట్టాన్ని చేయడమయింది. ఈ చట్టం ప్రభుత్వ వనరులను పూర్తిగా వినియోగించు కొనేటట్లు కట్టుదిట్టం చేస్తుంది. సదరు చట్టం 20-08-2019 నుండి అమలులోకి వచ్చింది.

ఆయా సమయాలలో రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం నిర్ధిష్టపరచిన కార్యవిధానాలు, నియమావళులు మరియు మార్గదర్శకాలు అనురూపంగా ఉండేటట్లు చూడటానికిగాను 100 కోట్లు రూపాయలు మరియు ఆ పైబడిన విలువ గల ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య (పిపిపి) ప్రాజెక్టులతోపాటు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులన్నింటి కోసం టెండర్లను పిలవక ముందే న్యాయబద్ధ పూర్వ సమీక్షను చేపట్టడం కోసం సదరు చట్టంలోని 3వ విభాగం యొక్క 1వ ఉప విభాగం ప్రకారం, ప్రభుత్వం ప్రకటన ద్వారా గౌరవ హైకోర్టు జడ్జి లేదా ఆ హోదా కలిగిన ఒక వ్యక్తిని ఏర్పాటుచేయాలి.

28-08-2019 తేదీగల ఐఐఐ & సి (విమానాశ్రయాలు) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.69 ద్వారా 2019, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల (న్యాయబద్ధ పూర్వ సమీక్ష ద్వారా పారదర్శకత) చట్టంలోని 16వ విభాగంలోని 1వ ఉప విభాగం క్రింద ప్రభుత్వం నియమావళిని జారీ చేసింది.

11-09-2019 తేదీగల ఐఐఐ & సి (విమానాశ్రయాలు) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.76 ద్వారా న్యాయబద్ధ పూర్వ సమీక్ష ప్రక్రియను చేపట్టేందుకు ప్రభుత్వం గౌరవ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బి. శివశంకర రావును నియమించింది. ఆయన 14-09-2019 తేదీన బాధ్యతలు చేపట్టారు.

టెండరు ప్రారంభించే శాఖ ఈ క్రింది విధులను నిర్వర్తించాలి.

(i) చట్టం పరిధిలో విధులను నిర్వహించడం కోసం గౌరవ న్యాయమూర్తికి సహాయ పడేందుకు నిపుణుల జాబితాను సమకూర్చాలి.

(ii) కేసుకు కేసు అనే ప్రాతిపదికపై గౌరవ న్యాయమూర్తి కోరిన విధంగా, చట్టంలోని 4(3) విభాగం ప్రకారం సహాయం కోసం ప్రముఖ వ్యక్తుల హాజరు మరియు భాగస్వామ్యం ఉండేలా చూడాలి.

(iii) ఈ నియమావళిలోని 6వ నియమం క్రింద నిర్దిష్టపరచిన విధంగా న్యాయబద్ధ పూర్వ సమీక్ష కోసం కార్యవిధానాన్ని అనుసరించాలి.

న్యాయబద్ధ పూర్వ సమీక్ష కోసం నిర్దేశిత నిబంధనలు

గౌరవ న్యాయమూర్తి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సమీక్షించాలి :

(i) ఏదేని మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కోసం టెండరు నియమ నిబంధనలను పరీక్షించి మరియు అవసరమని భావించిన విధంగా తగిన సిఫారసులు చేయాలి.

(ii) టెండరు సంబంధిత డాక్యుమెంటు, అవి సముచితంగా, న్యాయబద్ధంగా, పారదర్శకంగానూ మరియు అవి సమాన అవకాశాలను సమకూర్చేలా ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించదానికి వీలుగా చట్టంలోని లక్ష్యాలను సాధించడానికి అవసరమైన టెండర్ సంబంధిత డాక్యుమెంట్లలో ఏవేని మార్పులకు సంబంధించి టెండర్‌ను ప్రారంభించే శాఖకు సముచిత సిఫారసులను చేయడం.

(iii) రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యవిధానాలు, నియమాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా టెండర్‌లోని నియమాలు, షరతులు ఉండేలా చూడటానికి సరిచూసుకోవడం సిఫారసులను చేయడం.

(iv) సందర్భాన్నిబట్టి టెండరు ప్రారంభించే శాఖల ప్రయోజనాలను పరిరక్షించడం కోసం ప్రతిపాదించిన ఒప్పందాలు నిష్పక్షపాతంగా, సముచితంగా ఉన్నాయా అని, తగిన నిబంధనలు చేరి ఉన్నాయా అని సరిచూసుకోవడం.

(v) చట్టం క్రింద నిర్దేశించదగునట్టి ఏదేని మౌలికసదుపాయాల ప్రాజెక్టు కోసం టెండర్‌లోని ఏదేని నిర్దిష్ట షరతు లేదా అంశం లేదా ఏదేని ఆహ్వానించని ప్రతిపాదన లేదా సుమోటో ప్రతిపాదనను పరిశీలించడం లేదా

(vi) నిర్దిష్టపరచిన ఏవేని ఇతర నిర్దేశిత నిబంధనలు

న్యాయబద్ధ పూర్వ సమీక్ష కోసం కార్యవిధానం

(i) మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కోసం ఒక టెండరు ప్రక్రియను ప్రారంభించాలని ఉద్దేశించే టెండరు ప్రారంభించే శాఖ టెండర్ సంబంధిత డాక్యుమెంట్లను రూపొందించి, న్యాయబద్ధ పూర్వ సమీక్షకు అనుబంధాలతో పాటుగా ఫారం-I (జత చేసిన) లో సమర్పించాలి.

(ii) ఫారం-I అందిన తర్వాత, తక్షణమే టెండరుకు సంబంధించిన డాక్యుమెంట్లను గౌరవ న్యాయమూర్తి పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి. www.transparency_jp@ap.gov.in అనే ఇమెయిల్ ద్వారా లేదా లిఖితపూర్వకంగా గౌరవ న్యాయమూర్తి కార్యాలయానికి ప్రజల నుండి సలహాలను స్వీకరించడం కోసం ఏడు (7) పని దినాల వరకు డాక్యుమెంట్లను బహిరంగంగా ఉంచడమవుతుంది.

(iii) గౌరవ న్యాయమూర్తికి అందిన సలహాలు / ఆక్షేపణలను సాధ్యమైనంత వరకు అదే రోజు టెండరు ప్రారంభించే శాఖకు పంపాలి.

(iv) ముద్రణ కాలం చివరన, టెండరు ప్రారంభించే శాఖ సమర్పణలను తగువిధంగా పరిగణలోనికి తీసుకొని ఎనిమిది (8) పని దినాలలోపు సదరు అంశాన్ని ముగించేలా గౌరవ న్యాయమూర్తి న్యాయబద్ధ పూర్వ సమీక్ష ప్రక్రియను నిర్వహించాలి. పూర్వ సమీక్ష కాలపరిధి చివరన, ఫారం-II లో టెండరు ప్రారంభించే శాఖకు ఇందుకు సంబంధించిన కారణాలతో పాటుగా గౌరవ న్యాయమూర్తి సిఫారసులను తెలియజేయాలి.

(v) ఫారం-II అందిన ఏడు (7) స్పష్టమైన పని దినాల లోపు ఫారం-III లో అదే విషయాన్ని తగువిధంగా గౌరవ జడ్జిగారికి తెలియజేస్తూ, టెండర్ సంబంధిత డాక్యుమెంట్లలో

పూర్వ సమీక్ష సిఫారసులను టెండరు ప్రారంభించే శాఖ పాటించాలి. అనుబంధం జత చేయడమయింది.

(vi) గౌరవ న్యాయమూర్తి సముచితమైనదిగా భావించిన విధంగా అట్టి తదుపరి కార్యవిధానాన్ని పాటించనగును.

న్యాయమూర్తి అధికారాలు :

1. గౌరవ న్యాయమూర్తి, చట్టం పరిధిలో ఏదేని విచారణ లేదా ఏదేని పరిశీలన నిమిత్తం ఈ క్రింది అంశాల విషయంలో **1908**, సివిల్ ప్రొసీజరు కోడ్ (**1908** లో **5**వ చట్టం) క్రింద సివిల్ కోర్టులో సంక్రమింప జేసినట్లు అవే అధికారాలను కలిగివుంటారు. అవేవంటే,

   i. ఎవరేని వ్యక్తిని హాజరుకావలసిందిగా పిలవడం మరియు అమలు చేయడం.
   ii. సాక్ష్యంగా సమర్పించదగిన ఏదేని పత్రం లేదా ఇతర విషయాన్ని కనుగొనడం మరియు సమర్పించడం.
   iii. ఏదేని ప్రభుత్వ రికార్డును కోరడం.
   iv. న్యాయబద్ధ పూర్వ సమీక్ష సజావుగా మరియు త్వరితగతిన నిర్వహించేటట్లు చూడటానికి వీలుగా గౌరవ న్యాయమూర్తిగా అవసరమైన పత్రాలు మరియు రికార్డులను సమకూర్చడానికి టెండరు ప్రారంభ విభాగం బద్ధులై ఉండాలి.

2. గౌరవ న్యాయమూర్తి చట్టం పరిధిలో న్యాయబద్ధ పూర్వ సమీక్ష లక్ష్యాన్ని ఆటంకపరచేందుకు, జాప్యం చేసేందుకు మరియు తద్వారా విఫలం చేయడానికి దురద్దేశ్యంతో వ్యవహరించడాన్ని పరిష్కరించేందుకు తగిన కార్యవిధానాన్ని లేదా యంత్రాంగాన్ని నిర్ధిష్టపరచవచ్చును.

III. రివర్స్ టెండరింగ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవినీతిని నిర్మూలించడానికి, (i) న్యాయబద్ధ పూర్వ సమీక్షా చట్టాన్ని చేయడం, (ii) రివర్స్ టెండరింగ్ ప్రక్రియ ద్వారా పనులు / ప్రాజెక్టులు / మౌలిక సదుపాయాలను చేపట్టడం ద్వారా మౌలిక సదుపాయాల బిడ్డింగు ప్రక్రియలో పారదర్శకతను తీసుకురావడానికి చర్యలను తీసుకొంటున్నది.

టెండర్ కం రివర్స్ వేలం లేదా రివర్స్ టెండరింగ్

ప్రభుత్వం 01-07-2003 తేదీగల సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి (పిడబ్ల్యు.సిఓడి) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.94 ద్వారా టెండరింగ్ ప్రక్రియపై సవివర మార్గదర్శకాలను జారీ చేసింది.

కొనసాగుతున్న / నూతన పనులను చేపట్టడం కోసం పోటీ బిడ్డింగు ప్రక్రియ ద్వారా సముచిత ధరను అన్వేషించాలనే భావించి ప్రాజెక్టులు / పనులలోని పనులను చేపట్టడంలో టెండర్ కం రివర్స్ వేలం ప్రక్రియ లేదా రివర్స్ టెండరింగుకు వెళ్లాలని ప్రతిపాదించడమయింది. ఈ ప్రక్రియలో మొదటి దశలో సాధారణ టెండరింగ్ ప్రక్రియ ప్రకారం టెండర్లను ఆహ్వానించడమవుతుంది. అతి తక్కువ బిడ్డరును గుర్తించడమవుతుంది. రెండవ దశలో, టెండరింగు ప్రక్రియలో పాల్గొన్న మరియు రివర్స్ టెండరింగ్ ప్రక్రియ కోసం గరిష్టంగా అనుమతించదగు బిడ్ ధరగా ఎల్1 బిడ్డరుచే కోట్ చేయబడిన ధరను ప్రాతిపదికగా (టెండరింగు ప్రక్రియలో అతి తక్కువ) తీసుకొంటూ రివర్స్ వేలం ప్రక్రియలో పాల్గొనడానికి అంగీకరించిన పోటీ బిడ్డర్లందరికీ వేలంపాట ప్రక్రియలో అతి తక్కువ బిడ్డరును గుర్తించడమవుతుంది. ప్రక్రియ ప్రారంభంలో గరిష్టంగా అనుమతించదగు బిడ్ ధరను నిర్ణయించడమవుతుంది. బిడ్డర్లు వారి బిడ్లను ఆన్‌లైన్ వేదికలో సమర్పించాలి. బిడ్డర్లు / టెండర్ల పేర్లను ప్రక్రియలో తెలియపర్చకుండా, టెండర్లకు తగిన అనామక పేర్లను ఇవ్వడమవుతుంది. బిడ్డర్లందరికీ ప్రస్తుత ఎల్1 బిడ్ మాత్రమే కనపడుతుంది. ప్రక్రియ పూర్తయ్యేంతవరకు వారి బిడ్లను సవరించుకోవచ్చును.

ఆ ప్రకారంగా, రివర్స్ టెండరింగ్ ప్రక్రియపై ప్రభుత్వం ఇంజనీరింగ్ శాఖలన్నింటికి నోడల్ శాఖగా ఉన్న జల వనరులు (సంస్కరణలు) శాఖచే 16-08-2019 తేదీగల జల వనరుల (సంస్కరణలు) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం. 67 లో ఉత్తరువులను జారీ చేసింది. రివర్స్ టెండరింగ్ ఉత్తరువుల ఆధారంగా పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ సైతం రివర్స్ టెండరింగ్ పై మరియు ఏపి టిడ్కోలో కొనసాగుతున్న పనులు, తాజా పనుల కోసం టెండరింగ్ ప్రక్రియ కోసం కొన్ని సవరణలతో 16-10-2019 తేదీగల జి.ఓ.ఎంఎస్.నెం. 271, 16-10-2019 తేదీగల జి.ఓ.ఎంఎస్.నెం. 272 ద్వారా కొన్ని ఉత్తరువులను జారీ చేసింది. అంతేగాక, 'అమరావతి హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టు' పనులను చేపట్టడం కోసం 25-11-2019 తేదీగల పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం. 296 ద్వారా ఉత్తరువులు జారీ చేసింది.

ప్రస్తుతం రివర్స్ టెండరింగ్ ప్రక్రియ, కాంట్రాక్టుల అమలు మరియు న్యాయ సంక్లిష్టతలలో అస్పష్టతను నివారించడానికి ప్రక్రియ, ప్లాట్‌ఫాం గరిష్టపరిమితితో కలుపుకొని ఇమిడివున్న అన్ని సంబంధిత అంశాలకు తగురీతిగా వర్తింపు చేస్తూ రివర్స్ టెండరింగుపై సాధారణ జి.ఓ. జారీ చేయాలని ప్రతిపాదించడమయింది. 09-12-2019 తేదీన జరిగిన చీఫ్ ఇంజనీర్ల బోర్డు సమావేశంలో ఈ విషయాన్ని చర్చించడం జరిగింది. ప్రతిపాదనలను ఇంకా రూపొందించాల్సి ఉంది.

రివర్స్ టెండరింగుపై ఉత్తరువులను జారీ చేసిన దరిమిలా, 7 పనుల కోసం టెండర్లను పిలిచి, ఇప్పటివరకు దిగువ పేర్కొన్న విధంగా జల వనరుల శాఖ (మూడు పనులు), పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ (నాలుగు పనులు) ఏపిఎస్ఆర్టిసిలో 108 అద్దె బస్సుల ఇ-వేలం పనులను ఖరారు చేయడమయింది.

వరుస సంఖ్య	శాఖ		పని పేరు	ఆదా అయిన మొత్తం (రూ.కోట్లలో)
1	2		3	4
1	జల వనరుల శాఖ	(ఎ)	పోలవరం సాగునీటి ప్రాజెక్టు ప్రధాన పనులు – ప్యాకేజీ నెం. 65 – సుమారు 919 మీటర్ల పొడవు గల సాగునీటి సొరంగం నిర్మాణం, ఎడమ పార్శ్వం ప్రధాన రెగ్యులేటర్, నావిగేషన్ లాక్, అప్రోచ్ కాలువలు, ఎగ్జిట్ కాలువలు మరియు నావిగేషన్ కాలువల త్రవ్వకం	58.54
		(బి)	పవర్ హౌస్‌తో సహా పోలవరం సాగునీటి ప్రాజెక్టు ప్రధాన డ్యామ్ ప్యాకేజీ	779.97
		(సి)	వెలుగొండ ప్రాజెక్టులో సొరంగం - 2	61.76
			మొత్తం	900.27
2	పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ (ఏపి టిడ్కో)	(ఎ)	చిత్తూరు జిల్లాలో మొత్తం 5808 ఇడబ్ల్యుఎస్‌డియులు / ఫ్లాట్ల నిర్మాణం	40.85
		(బి)	కర్నూలు జిల్లాలో మొత్తం 2064 ఇడబ్ల్యుఎస్‌డియులు / ఫ్లాట్ల నిర్మాణం	14.35
		(సి)	జివిఎంసి & నర్సీపట్నంలో మొత్తం 3424 ఇడబ్ల్యుఎస్‌డియులు / ఫ్లాట్ల నిర్మాణం	28.83
		(డి)	విజయనగరం జిల్లాలోని మొత్తం 3072 ఇడబ్ల్యుఎస్-డియులు / ఫ్లాట్ల నిర్మాణం	21.89
			మొత్తం	105.92
3	రవాణా, రోడ్లు & భవనాల శాఖ (ఏపిఎస్ఆర్‌టిసి)		2019, సెప్టెంబరులో ఇ-ఆక్షన్ ద్వారా తీసుకున్న 108 అద్దె బస్సుల టెండరు	1.61
			వెరశి మొత్తం	1007.80

అంతేగాక, టెండర్లు అందాయి మరియు జల వనరుల శాఖలో ఖరారు చేయబడిన నాలుగు పనులు క్రింద చూపడమయినది :

వరుస సంఖ్య	శాఖ	పని పేరు		ఆదా (రూ.కోట్లలో)
1	2	3		4
1	జల వనరుల శాఖ	(ఎ)	ఒంగోలు పట్టణంలో పోతురాజు నాలాను బాగు చేయడం	15.62
		(బి)	ఆల్తూరుపాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం	67.81
		(సి)	సోమశిల ప్రాజెక్టు – కావలి కాలువ (బిపిఆర్ కాలువ) – ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లాలో చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ తీర ప్రాంతంలో 48.559 కి.మీ. నుండి 52.950 కి.మీ. వరకు మళ్లింపు కాలువ నిర్మాణం	7.005
		(డి)	ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లాలోని దగదర్తి మండలంలో డిఆర్ & డిఎం కాలువల ఆధునీకరణ	1.014
			మొత్తం :	91.449

అంతేగాక, వివిధ శాఖలలో కొన్ని ఇతర పనుల కోసం ఆహ్వానించిన టెండర్లు క్రింది విధంగా ఉన్నాయి :

వరుస సంఖ్య	శాఖ	పని పేరు		రిమార్కులు
1	2	3		4
1	జల వనరుల శాఖ	(ఎ)	పోలవరం సాగునీటి ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ప్యాకేజీ 5ఎ	టెండర్లు ఇంకా అందవలసి ఉంది.
		(బి)	జిఎన్ఎస్ఎస్ ఫేజ్ – II – ప్యాకేజీ నెం. 1	టెండర్లు ఇంకా అందవలసి ఉంది.
		(సి)	జిఎన్ఎస్ఎస్ ఫేజ్ – II – ప్యాకేజీ నెం. 2	టెండర్లు ఇంకా అందవలసి ఉంది.
		(డి)	గుంటూరు కాలువ ఆధునీకరణ	టెండర్లు ఇంకా

				అందవలసి ఉంది.
		(ఇ)	టిజిపి ప్రధాన కాలువ 0.000 కి.మీ. నుండి 18.200 కి.మీ. వరకు సిసి లైనింగ్ ఏర్పాటు చేయడం మరియు 18.200 కి.మీ.ల నుండి 42.566 కి.మీ.ల మధ్య మిగిలివున్న పని	టెండర్లు ఇంకా అందవలసి ఉంది.
		(ఎఫ్)	సోమశిల ప్రాజెక్టు – ఆనం సంజీవరెడ్డి ఉన్నత స్థాయి కాలువ ఫేజ్ – II	టెండర్లు అందాయి.
		(జి)	మల్లిదేవి ప్రధాన మురుగు నీటి కాలువలు మరియు వాటి మధ్యతరహా మరియు ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లాలోని పెన్నార్ డెల్టా వ్యవస్థ క్రింద చిన్నతరహా మురుగునీటి కాలువల ఆధునీకరణ	టెండర్లు అందాయి.
2.	ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ (ఆంధ్రప్రదేశ్ వైద్య సేవల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ)	(ఎ)	కిడ్నీ పరిశోధన సంస్థతో సహా 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మరియు శ్రీకాకుళం జిల్లా, పలాస (వి) లో దయాలసిస్ యూనిట్, చిత్తూరు జిల్లాలో మొత్తం 5808 ఇడబ్ల్యుఎస్ డియులు / ఫ్లాట్ల నిర్మాణం	రూ. 50.00 కోట్ల అంచనా
		(బి)	విశాఖపట్నం జిల్లాలోని అగనంపూడి సిహెచ్‌సి (50-100 పడకలకు) స్థాయిని పెంచడం	రూ.16.50 కోట్ల అంచనా
		(సి)	విశాఖపట్నం జిల్లాలోని కె. కోటపాడులో సిహెచ్‌సి ఆసుపత్రి స్థాయిని 30 పడకల నుండి 50 పడకలకు పెంచడం	రూ.5.60 కోట్ల అంచనా
		(డి)	వైఎస్ఆర్ కడప జిల్లాలోని రాజంపేటలో సిహెచ్‌సి స్థాయిని 50 నుండి 100 పడకలకు పెంచడం	రూ.22.00 కోట్ల అంచనా

పోటీ బిడ్డింగ్ ధరను కలిగివుండేందుకు రివర్స్ టెండరింగ్ ప్రక్రియలో కొన్ని ఇతర పనులను చేపట్టడానికి కూడా దీనిని ప్రతిపాదించడమయింది.

క్రింది లక్ష్యాలతో రివర్స్ టెండరింగ్ ప్రక్రియను ప్రారంభించడమయింది.

ఎ) ఆంధ్రప్రదేశ్‌ను ఒక అవినీతిరహిత రాష్ట్రంగా ఉండేటట్లు చేయడం.

బి) మౌలిక సదుపాయాల బిడ్డింగ్ ప్రక్రియలో పారదర్శకతను పెంపొందించడం.

సి) ప్రభుత్వ వనరులను గరిష్టంగా వినియోగించుకొనేలా చూడటం.

రివర్స్ టెండరింగ్ ప్రక్రియ విశిష్ట లక్షణాలను కలిగివుంది.

ఎ) గణనీయమైన ధర తగ్గింపు సదుపాయాలు – బిడ్డర్‌లకు స్పష్టమైన ఎల్1 ధర మరియు ధరను తగ్గించేందుకు బిడ్డర్లను ప్రోత్సహించడమయింది.

బి) బహిరంగ మరియు పారదర్శక ప్రక్రియ – భాగస్వాములు వాస్తవిక సమయంలో ప్రక్రియను తనిఖీ చేసుకోవచ్చు.

సి) పక్షపాతరహితం – మొత్తం ప్రక్రియ కోసం బిడ్డర్లను గోప్యంగా ఉంచడమయింది.

డి) మానవ ప్రమేయాన్ని మరియు తప్పిదాల సంఖ్యను తగ్గిస్తూ సత్వర ప్రక్రియ – ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్‌లో నిర్వహించడమయింది.

శ్రీ పోలుబోయిన అనీల్‌కుమార్ (SRI POLUBOINA ANILKUMAR)ః అధ్యక్షా, పారదర్శకత, అవినీతి నిర్మూలన, న్యాయబద్ధ పూర్వ సమీక్ష మరియు రివర్స్ టెండరింగ్‌పై ఈరోజు చర్చపెట్టాం. ఈరోజు భారతదేశంలో అన్నిటికంటే పెద్ద వ్యాధిని, ఆర్థిక ఎదుగుదలను ఆటంకపరిచేది ఏదైనా ఉంది అంటే అది అవినీతి. మా ముఖ్యమంత్రి గారు అధికారం చేపట్టగానే ప్రమాణస్వీకారం రోజే ప్రాజెక్ట్ పనుల్లో పారదర్శక ప్రభుత్వం ఉండాలని, వాటిల్లో న్యాయబద్ధమైన సమీక్ష ఉండాలని, అన్ని పనుల్లో పారదర్శకత ఉండాలని చెప్పారు.

రాజకీయాల్లో ముఖ్యంగా మన దేశంలో ఒక నాయకుడికి, ఒక ముఖ్యమంత్రికి అతి కష్టమైన, అతి ప్రమాదకరమైన పని ఏమంటే అవినీతిపై ఉక్కుపాదం మోపడం. అవినీతి నిర్మూలన చేయాలంటే ఒక నాయకుడికి ధైర్యం, నిజాయితీ, చిత్తశుద్ధి, సంకల్పం, పట్టుదల ఉండాలి. ప్రతి పని పారదర్శకంగా

ఉండాలని భారతదేశంలో మొట్టమొదటగా అడుగులు వేస్తున్న మొట్టమొదటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు గత ఆరు నెలల్లో తీసుకున్న చర్యలు, కార్యక్రమాలు చూస్తే భారతదేశంలో ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రతి నాయకుడు మన ముఖ్యమంత్రి గారిని ఫాలో అయ్యే పరిస్థితులున్నాయి. మేము మంత్రులు, శాసనసభ్యులు, ప్రతి ఒక్కరూ మన ముఖ్యమంత్రి గారి అడుగుజాడల్లో నడుస్తున్నామని సగర్వంగా చెప్పగలుగుతాం.

గత ప్రభుత్వంలో వేలాది కోట్ల పనులు టెండరింగ్ విధానంలో ఎక్కువ రేట్లతో తీసుకున్నారు. వాటిని జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరవాత రివర్స్ టెండరింగ్ విధానంలో అనేక వేల కోట్లు ప్రభుత్వానికి మిగిల్చారు. అందులో భాగంగా ప్రతి పనిని జుడీషియల్‌గా సమీక్షించాలని, రూ.10 లక్షలు దాటిన పని రివర్స్ టెండరింగ్‌కు వెళ్లాలని, రూ.100 కోట్లు దాటిన ప్రతి వర్క్ జుడీషియల్ సమీక్షకు రావాలని, దానికి ఒక రిటైర్డ్ జడ్జి బి.శివశంకర్ గారిని నియమించి పారదర్శకంగా సమీక్షించి, పనుల్లో జుడీషియల్ సమీక్ష చేయాలనే విధానం భారతదేశంలోనే జగన్మోహన్ రెడ్డి గారు తీసుకొచ్చారని, వారికి హ్యాట్సాఫ్ తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వంలో ఏ పని తీసుకున్నా నాలుగు శాతం ఎక్కువగా వేసుకుంటూ పోయారు. మా ప్రభుత్వం వచ్చిన తరవాత రివర్స్ టెండరింగ్‌లో ఇప్పటిదాకా తీసుకున్న పనుల్లో దాదాపు రూ.1,400 కోట్లు ప్రభుత్వానికి ఆదా చేశాం. ఉదాహరణకు కొన్ని పనులు చెబుతాను. పోలవరానికి సంబంధించిన టన్నెల్ పనులు Max Infra కు ఇచ్చి దాదాపు రూ.230 కోట్లకు సంబంధించిన పనుల్లో రివర్స్ టెండరింగ్ ద్వారా దాదాపు రూ.55 కోట్లు ఆదా చేశాం. గతంలో అదే పనులు నాలుగు శాతం ఎక్సెస్‌తో రావడం జరిగింది.

పోలవరంలో జరిగిన అవినీతిని మేము గతంలో ప్రస్తావిస్తే ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఇప్పుడు ప్రతిపక్ష సభ్యులు చాలా మాట్లాడుతున్నారు. ఏదైతే Life Line Project for Andhra Pradesh అని అనుకుంటామో దానిని రివర్స్ టెండరింగ్‌కు వెళితే దాదాపు రూ.750 కోట్లు ఆ ఒక్క పోలవరం ప్రాజెక్ట్‌లో మిగుల్చుకున్నాం.

వెలుగొండ ప్రాజెక్ట్‌కు సంబంధించి రూ.550 కోట్ల పనులల్లో రివర్స్ టెండరింగ్‌కు వెళితే దాదాపు రూ.67 కోట్లు మిగుల్చుకున్నాం. ఇవే కాకుండా రెండు రోజుల క్రితం మా జిల్లా (నెల్లూరు)లో అల్తూరుపాడు రిజర్వాయర్‌కు దాదాపు రూ.250 కోట్ల వర్క్స్, అది గతంలో నాలుగు శాతం ఎక్సెస్ అయిన పని, రివర్స్ టెండరింగ్‌కు వెళితే దాదాపు 26 శాతం తక్కువ కోట్ చేశారు, దానివల్ల రూ.68 కోట్లు ప్రభుత్వానికి ఆదా చేశాం.

ఇవే కావు, నాలుగు హౌసింగ్ ప్రాజెక్ట్‌లకు సంబంధించి టెండర్స్ దాదాపు రూ.700 కోట్లకు పిలిస్తే 15 నుంచి 20 శాతం తక్కువ కోట్‌తో దాదాపు రూ.105 కోట్లు ప్రభుత్వానికి ఆదా చేశాం. గత ప్రభుత్వంలో ఏ ప్రాజెక్ట్ అయినా నాలుగు శాతం ఎక్సెస్ కంటే తక్కువ లేదు. వేల కోట్ల రూపాయలు ఎక్సెస్‌తో పిలిచారు. ఈ టెండర్స్ రివర్స్ కాదు రిజర్వ్ అని మాట్లాడారు. దానికి కూడా చిన్న ఉదాహరణ చెబుతాను. ఇవి రివర్సా, రిజర్వా అనేది వాళ్లే (ప్రతిపక్షం) తేల్చుకోవాలి.

వెలిగొండ ప్రాజెక్ట్‌కు సంబంధించి గతంలో Ritwik Company కు 4.5 శాతం ఎక్సెస్‌కు కట్టబెట్టిన కంపెనీ కూడా ఈ రివర్స్ టెండరింగ్‌లో పాల్గొన్నారు. వాళ్లు కూడా 6.5 శాతం తక్కువకు వెళ్లారు.

(షేం..షేం..షేం.. అని అధికారపార్టీ సభ్యులు అన్నారు)

అల్తూరుపాడు రిజర్వాయర్ ప్రాజెక్ట్‌కు టెండర్స్ పిలిస్తే గతంలో HES Company వెళ్లిందో 4.6 ఎక్సెస్ వేసిందో ఇప్పుడు రివర్స్ టెండరింగ్‌లో దాదాపు 25 శాతం తక్కువకు పాల్గొంది. పోలవరానికి సంబంధించి గతంలో నాలుగు శాతం ఎక్సెస్‌కు తీసుకున్న MAX Infra Company ఇప్పుడు 15 శాతం తక్కువకు తీసుకున్నారు.

ఈవిధంగా గతంలో టెండర్స్ ఎవరికైతే నాలుగు శాతం ఎక్సెస్‌తో కట్టబెట్టారో వాళ్లే ఈరోజు దాదాపు 15, 20, 25 శాతం తక్కువకు టెండర్స్ వేసుకొని పనులు తీసుకొనే పరిస్థితులు ఉన్నాయి. మీ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల్లో దాదాపు ఐదు వేల, ఆరు వేల కోట్లల్లో రూ.1,400 కోట్లు మేము మిగిలించగలిగామా లేదా అని ఈరోజు సూటిగా నేను ఒకటే పతిపక్ష సభ్యులను అడుగుతున్నాను. మా ముఖ్యమంత్రి గారు చిత్తశుద్ధితో రివర్స్ టెండరింగ్‌కు వెళ్లి రూ.1,400 కోట్లు ప్రభుత్వానికి ఆదా చేయకపోయివుంటే ఆ రూ.1,400 కోట్లు ఎవరి జేబులోకి పోయివుండేవి?

మ. 2.40

పెదబాబా, చినబాబా? ఈ అసెంబ్లీలో గతంలో ఛాలెంజ్‌లు చేసి బయట ఉన్న ఇంకో బాబు జేబులోకి వెళ్లి ఉంటాయా అని వారు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈరోజు ఒకటి అడుగుతున్నాను. కేవలం ఐదు మంది. ఈ ఐదుమందికే కేవలం రూ.1400కోట్లు మేము మిగిల్చగలిగాం. ఈ ఐదుమందికి ఆ రూ.1400కోట్లు, వాళ్ల జేబుల్లోకి వెళ్లి రూ.1000కోట్లు వీళ్లకు వెళ్లి ఉంటుంది. మా ముఖ్యమంత్రిగారు ఎన్ని సంక్షేమ పథకాలు ఈరోజు తీసుకొస్తున్నారంటే ఉదాహరణకు ఒక చిన్న విషయం చెబుతాను. కేవలం రూ.1150కోట్లు అగ్రిగోల్డ్ బాధితులకు ఇస్తే దాదాపు 20లక్షల కుటుంబాల్లో వెలుగు నింపొచ్చు.దాదాపు రూ.1150కోట్లు ఖర్చుపెడితే దాదాపు 20లక్షల మంది రైతుల్లో ఈరోజు వెలుగులు నింపొచ్చు. ఈ రూ.1400కోట్లు ఖర్చుపెడితే దాదాపు అమ్మఒడి పథకంలో దాదాపు 20లక్షల మంది ప్రజల్లో వెలుగులు నింపొచ్చు. కేవలం ఆరేడు మంది జేబుల్లోకి డబ్బులు నింపి ఆ డబ్బుల్లోంచి

కమీషన్లు గత ప్రభుత్వం తీసుకుంటే నీరు-చెట్టు కింద రూ.20వేలకోట్ల రూపాయలు. రూ.20,000కోట్లలో 20శాతం ఎక్సెస్ తీసుకుంటే ఒక నాలుగైదు వేల కోట్లు పోయి ఉంటాయి. ఇంకా హౌసింగ్‌లో కొన్ని వేల కోట్ల రూపాయలు వాళ్ల జేబుల్లోకి వెళ్లిన మాట వాస్తవం కాదా? ఇదేవిధంగా గతంలో ఉన్న ముఖ్యమంత్రిగారు చిత్తశుద్ధితో చేసి ఉంటే ఈరోజు వేల కోట్లు రూపాయలు మిగిలే అవకాశం ఉండేది.

ఇదేకాదు, ఇంకా కూడా రూ.1500కోట్లు వస్తుంది. ఈరోజు గత ప్రభుత్వంలో ఏదితీసుకున్నా, అది హౌసింగ్ కావచ్చు, ఇరిగేషన్‌లో కావచ్చు, లేకపోతే మునిసిపాలిటీల్లో కావచ్చు ఎక్కడ చూసినా కరప్షన్ తప్ప ఇంకేమీ లేని పరిస్థితి. ఎక్కడ తాకినా, ఏమి చూసినా లంచం. మాకు ఎంతిస్తారు, మీకెంతిస్తారనే పరిస్థితి ఉండేది. కానీ ఈ ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి వచ్చిన తర్వాత కరప్షన్ మీద ఉక్కుపాదం మోపటం కోసం చర్యలు తీసుకోవడం జరిగింది. ఈవిధంగా రివర్స్ టెండరింగ్‌తోపాటు ఈరోజు కరప్షన్. ఈరోజు నిజంగా చెబుతున్నాము. మా ముఖ్యమంత్రిగారు మొట్టమొదటిరోజు కలెక్టర్స్, ఎస్పీల కాన్ఫరెన్స్‌లో వాళ్లకు క్లియర్‌గా ఆదేశాలివ్వటం జరిగింది. అది ఎవరైనా గానీ, మా మంత్రులు అయినా, మా ఎమ్మెల్యేలు అయినా గానీ కరప్షన్‌కు ఎవరూ కూడా సహకరించాల్సిన అవసరం లేదని చెప్పి క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చిన ముఖ్యమంత్రి మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారని మీ అందరికీ తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అదే గత ముఖ్యమంత్రి గారు మా కార్యకర్తలను కాపాడండి, మా నాయకులను బాగా చూసుకోండని చెప్పేవారు కానీ మా ముఖ్యమంత్రిగారు ఒకవైపు అయితే కరప్షన్‌కు సహకరించాల్సిన అవసరం లేదు, ఏ ఎమ్మెల్యే అయినా, ఏ మంత్రి అయినా గానీ మీదగ్గరకు కరప్షన్‌కు వస్తే మాత్రం కచ్చితంగా పనిచేయవద్దని చెప్పింది మా ముఖ్యమంత్రిగారని ఈరోజు గర్వంగా తెలియజేస్తున్నాను.

కేబినెట్ మీటింగ్‌లో గాని, ప్రతి ఒక్క కార్యక్రమంలో కూడా కరప్షన్ చేస్తే సహించేది లేదని, కరప్షన్ చేస్తే అది మంత్రులు కానీ ఎవరైనా కానీ పీకి పారేస్తానని సగౌరవంగా చెప్పిన ముఖ్యమంత్రి మా ముఖ్యమంత్రి అని ఈరోజు గర్వంగా చెప్పగలుగుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజు అట్లాంటి ముఖ్యమంత్రి కింద మంత్రులుగా పనిచేస్తున్నందుకు, ఇట్లాంటి సభలో శాసనసభ్యులుగా ఉన్నందుకు మేము గర్వంగా తలెత్తుకుని తిరుగుతున్నామని తెలియజేస్తున్నాను. అంతెందుకు, ఆరు నెలలు మా ముఖ్యమంత్రిగారి పరిపాలనలో కనీసం కరప్షన్ ఎలిగేషన్ చేసే దమ్ము ఈరోజు ప్రతిపక్షానికి లేదంటే, అట్లాంటి చిత్తశుద్ధి ఈరోజు మా పరిపాలనలో ఉందని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం లేదని తెలియజేస్తున్నాను. ఈరోజు కరప్షన్ మీద ఉక్కుపాదం మోపాలని చెప్పి

"14400" అనే కాల్‌సెంటర్‌ను తీసుకొచ్చారు. ఎందుకంటే, పేదవాడు గతంలో జన్మభూమి కమిటీలు పెట్టి పెన్షన్ తీసుకోవాలన్నా లంచం, ఇల్లు తీసుకోవాలన్నా లంచం, ఏమి కావాలన్నా లంచం, లంచం, లంచం, లంచం తప్ప జన్మభూమి కమిటీలు ఈరోజు లేవు. అందుకే ఆ జన్మభూమి కమిటీల్లో లంచం, లంచం అనబట్టే ఈరోజు 23సీట్లతో మిగిలారని తెలియజేస్తున్నాను. అది ఉండకూడదని చెప్పి ప్రతి ఒక్క సంక్షేమ పథకంగానీ, ప్రతి ఒక్క కార్యక్రమం గానీ నేరుగా పేదవాడికి వెళ్లాలి. ఎక్కడా కూడా అవినీతికి తావుండకూడదు. ఎవరైనా సరే, నేరుగా పనిచేసుకునే విధానం ఉండాలని చెప్పి గ్రామ సచివాలయం నుంచి వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ఎక్కడా కూడా పూర్తిగా ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలని చెప్పి తీసుకొస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఈరోజు జుడీషియల్ ప్రివ్యూ. ఇందాకే చెప్పాను. రూ.100కోట్లు పైన ఈరోజు ఏ ఒక్క కాంట్రాక్టు అయినా వర్క్‌లు చేసేందుకు ఎక్కడా షరతులు లేవు. ఎవరైనా జుడీషియల్ ప్రివ్యూలో మాకు ఇట్లాంటి సంబంధించింది కావాలంటే ఒక జుడీషియల్ ప్రివ్యూ నుంచి వాళ్లకు వచ్చిన తర్వాతనే టెండరుకు వెళ్తుంది. ఇంత క్లియర్‌గా, ట్రాన్స్‌పరెంట్‌గా ఒక రిటైర్డ్ జడ్జి శ్రీ బి. శివశంకరరావుగారిని వేసి ఒక టెక్నికల్ టీమ్‌ను అటాచ్ చేయడం భారతదేశంలోనే ఎక్కడైనా చేశారా? ఎక్కడా లేదు. ఎక్కడా సిండికేట్‌కుగానీ, ఎక్కడా రింగ్‌కు గానీ, తావు లేకుండా ఒక ట్రాన్స్‌పరెంట్ విధానంతో ఈరోజు జుడీషియల్ ప్రివ్యూతో వస్తున్నది. ఇది భారతదేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉందని తెలియజేస్తున్నాను.

అదేకాకుండా, ఈరోజు ఎవరైనా అధికారుల దగ్గరకు పని నిమిత్తం వెళ్లినా, లంచం ఎవరైనా అడిగినా 14400 అనే నంబరుకు ఫోన్ చేస్తే చాలు. ప్రతీదీ కూడా ఒక డేటా సిస్టంలోకి రావడం, ఆ జిల్లాలకు సంబంధించి ఏసీబీ అధికారులకు వెళ్లటం, ఏసీబీ అధికారులు వెళ్లిన తర్వాత పూర్తిగా 15రోజుల లోపలే దానికి పూర్తిగా న్యాయం చేసే కార్యక్రమం ఈరోజు మా ముఖ్యమంత్రిగారు ప్రారంభించడం జరిగింది. ఇది దేశంలో ఎక్కడా లేదు. ఇలాంటి అనేక కార్యక్రమాలు ఉన్నాయి. అధికారులకు ఎక్కడినుంచైనా లాగిన్ చేసుకునే అవకాశం తీసుకొచ్చింది మన ముఖ్యమంత్రిగారేనని తెలియజేస్తున్నాను.

ఇదేకాకుండా భారతదేశంలో ఉన్న ప్రెస్టేజియస్ Indian Institute of Management, Ahmedabad వాళ్లతో ఒప్పందం కూడా చేసుకోవడం జరిగింది. రాష్ట్రంలో ఎక్కడ అవినీతి జరుగుతోంది, రెవెన్యూ గాని, మునిసిపాలిటీల్లో గాని, అనేక డిపార్ట్‌మెంట్లల్లో ఉన్న చిన్న,చిన్నవాళ్లు ఇబ్బందులు పడుతున్నారు, ఎక్కడ ఎక్కువ కరప్షన్ జరుగుతోందో, అవన్నీ కూడా అధ్యయనం చేసి ఫిబ్రవరి కల్లా ఒక రిపోర్టు ఇవ్వమని చెప్పడం జరుగుతోంది. మన ప్రభుత్వం కరప్షన్ ఏవిధంగా తగ్గించాలని ఫోకస్ చేస్తోంది. అది గ్రామ సచివాలయం ద్వారా గ్రామ వాలంటీర్లని మనం ప్రెస్టేజియస్‌గా తీసుకున్నామో, దాంట్లో కూడా వారికి ట్రైనింగ్ ఇచ్చి, అవినీతిని పూర్తిగా తగ్గించాలని చెప్పి ఈరోజు

ప్రెస్టేజియస్ ఇనిస్టిట్యూట్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్న ప్రభుత్వం మనది. ఇట్లాంటి అనేక కార్యక్రమాల్లో ఒక ట్రాన్స్‌పరెన్సీ, కరప్షన్ అనేది లేకుండా భారతదేశంలో ముందుకు వెళుతున్నది మన రాష్ట్రమని కచ్చితంగా చెబుతున్నాను. మన ముఖ్యమంత్రిగారినే ఫాలో అయ్యే రోజు ఇక స్టార్ట్ అయింది. ప్రతి రాష్ట్రంలో కూడా దీనిపై చర్చించుకునే రోజులు వస్తున్నాయి. ప్రతిఒక్కరూ దీనిని ఫాలో అవుతున్నారు. ఇదేకాకుండా డెవలప్‌మెంట్ మీద గానీ, అన్నీ కూడా ఏదైతే IIM, Ahmedabad తో ఒప్పందం కుదుర్చుకుందో ఫిబ్రవరి నుంచి అది అమలులోకి వస్తుంది. ఈరోజు జుడీషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్, ప్రతీ ఒక్క కార్యక్రమాన్ని తీసుకున్నాం. ఈరోజు భారతదేశంలోనే ఇవన్నీ కూడా సినిమాల్లో చూస్తుంటాం. గత 6,7 సంవత్సరాల నుంచి సినిమాలు ఎక్కువ అయిపోయాయి. కరప్షన్ మీద సినిమా తీసినా, ఏదైనా రాజకీయ నాయకుడు ఒక ముఖ్యమంత్రి పాత్ర పోషించి ఒక రీఫార్మ్స్ తీసుకొచ్చినా రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఆ సినిమాలన్నీ కూడా బాగా హిట్ అవుతున్నాయి. కారణమేమంటే జనాలందరూ కూడా ఈ లంచం ఎప్పుడు పోతుంది, ఇట్లాంటి ముఖ్యమంత్రి ఎప్పుడు వస్తారు? వస్తారా, రారా ఇవన్నీ సినిమాల్లోనే తప్ప నిజ జీవితంలో జరగవని ఊహించుకుని 7, 8 సినిమాలు చూసి ఉంటారు. ఈరోజు సాక్షాత్తు జగన్మోహన్‌రెడ్డిగారి రూపంలో భగవంతుడు జగన్మోహన్‌రెడ్డిగారిని పంపిస్తారని మాత్రం ఎవరూ అనుకొని ఉండరు. ఎందుకంటే మేము చూశాము. ఈరోజు ఎడ్యుకేషన్ మీద తీసుకుందాం. Nobody would have thought it. ఇట్లాంటి ఒక రీఫార్మ్స్ తీసుకొస్తారు, ప్రతి బిడ్డను చదివించేందుకు , ప్రతి తల్లికి రూ.15,000లు ఇస్తారు, వాళ్లను బడికి పంపిస్తారని ఎవరూ ఊహించి ఉండరు. అది ఇక్కడ చూస్తున్నాము. ఈరోజు చాలా సినిమాలు చూస్తుంటాము. ఇందాకే మహిళ తల్లుల బిల్లు మీద అంతపెద్ద చర్చ జరిగింది. రేప్ చేసినా, కన్నెత్తి చూడాలన్నా వంటి డైలాగులు చాలామంది చెబుతారు. బయట కూర్చొని, కళ్లు పెరికేస్తాం, కళ్లు తోడేస్తాం, అది చేస్తాం, ఇది చేస్తాం అని చెబుతారు కానీ ఆచరించే దమ్ము మాత్రం ఒక్కరికే ఉంటుంది. అది మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి మాత్రమేనని ఈరోజు ధైర్యంగా చెబుతున్నాను. మనం చాలా సినిమాల్లో కూడా చూశాం. ఇప్పుడే అట్లాంటి బిల్లు తీసుకువచ్చాం. ఈరోజు ఎవరైనా గానీ రేప్ చేస్తే నిలువునా ఉరి వేయమని చెప్పి అట్లాంటి చట్టం కూడా తీసుకురావడం జరిగింది. అనేక కార్యక్రమాలు, ఏదైనా కరప్షన్ గురించి ఇవాళ చూసినా గాని ఇట్లాంటి స్పాట్ డెసిషన్స్, ఒక బోల్డ్ డెసిషన్స్ గానీ తీసుకున్న ముఖ్యమంత్రి ఉన్నారంటే అది మా ముఖ్యమంత్రిగారని సగౌరవంగా ఈ రాష్ట్రంలో చెప్పుకోగలుగుతున్నామంటే ఈరోజు మనందరం కూడా సాక్షాత్తూ చూస్తున్నాం. ఈరోజు కచ్చితంగా చెబుతున్నాం. గతంలో దివంగతనేత రాజశేఖరరెడ్డిగారిని చూశాము. జగనన్న ఎప్పుడూ బయట అంటుంటారు. రాజశేఖరరెడ్డిగారు రెండు అడుగులు వేశారు, నాలుగు అడుగులు నేను వేస్తానని. రెండు కాదు, నాలుగు కాదు, ఈ భారతదేశం గర్వపడేవిధంగా లెక్క పెట్టుకోలేనన్ని అడుగులు మా ముఖ్యమంత్రిగారు వేశారని చెప్పి ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

మ. 2.50

ప్రతిపక్షం వాళ్లు ప్రభుత్వం మీద ఆరు నెలలు అయినా ఏ ఒక్క శాఖమీద కూడా ఒక్క కరప్షన్ ఎలిగేషన్ చేయాలంటే భయపడే పరిస్థితి ఉంది అని గర్వంగా చెబుతున్నాం. ఎందుకంటే కరప్షన్ ఇక్కడ ఏమీ లేదు. Our Chief Minister was very clear and transparent. మంత్రులకు, ఎమ్మెల్యేలందరికీ మా ముఖ్యమంత్రిగారు అంటే గౌరవం. మా ముఖ్యమంత్రిగారి స్థాయిని, మా ముఖ్యమంత్రిగారు అనుకున్న దానిని ముందుకు తీసుకువెళ్లే దాంట్లో ప్రతీ ఒక్కరం కూడా సైనికులుగా ఉంటాం. కోట్లాదిమంది ప్రజల యొక్క సంతోషం చూడడానికి ఏ ఒక్క కార్యక్రమం తీసుకున్నా, ఏ ఒక్క నిర్ణయం తీసుకున్నా దానికి ఈరోజు అడుగులు వేస్తాం. భారతదేశంలోనే కరప్షన్‌ని అట్టడుగు స్థాయినుంచి తీసివేయడానికి అడుగులు వేసే మా ముఖ్యమంత్రి గారికి భగవంతుడు ఆశీస్సులు ఇవ్వాలి. పేదప్రజలకై నిండు నూరేళ్లు బాగుండాలని, ఆ భగవంతుడు ఆశీస్సులు ఇవ్వాలని చెప్పి కోరుకుంటున్నాను. ఈరోజు నేను ఒకటే అడుగుతున్నా. గత ఐదు సంవత్సరాలలో వేల కోట్ల రూపాయల కరప్షన్ ఉంది. అవన్నీ కూడా సంక్షేమ పథకాల కోసం ఉపయోగించి ఉంటే బాగుండేది. వాటన్నింటినీ తొందర్లోనే కక్కిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU): అధ్యక్షా, ఈరోజు నీటిపారుదల శాఖామంత్రిగారు పారదర్శకత, అవినీతి నిర్మూలన, పూర్వ న్యాయపరిశీలన, రివర్స్ టెండర్లమీద స్వల్పవ్యవధి చర్చను ప్రారంభింపచేశారు. దానిలో మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు ముందుగా నా హృదయపూర్వక ధన్యవాదాలు. అధ్యక్షా, ఈ చర్చ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు చూడవలసిన, వినవలసిన అవసరం ఉంది. ఎందుకంటే అవినీతి అనేది ముఖ్యంగా ఈ సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఒక క్యాన్సర్ లాంటి వ్యాధి. దీనికి మందు వేయవలసిన అవసరం, దీనిని పూర్తిగా నిర్మూలించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇక్కడ కొంత బాధ కలిగించే అంశం ఏమిటంటే ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదు సంవత్సరాల పరిపాలన కాలంంలో అవినీతి అనేది పరాకాష్టకు చేరింది. ఇంత భయంకరమైన అవినీతిని భారతదేశంలో ఏ రాష్ట్రం ఎదుర్కోలేదు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఆంధ్రరాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున అవినీతి కార్యక్రమాలు జరగలేదనేది పెద్దలు చెప్పిన అంశం. ఈ సందర్భంగా నాకు ప్రహ్లాద చరిత్రలోని ఒక ఘట్టం గుర్తుకు వస్తుంది. అది ఏమిటంటే హిరణ్యాక్షుడు ప్రహ్లాదుడి తండ్రి. ప్రహ్లాదుడు ఎప్పుడూ "హరి హరి హరి" అని స్మరిస్తూ ఉంటే ఎక్కడ ఉన్నాడురా నీ హరి అంటాడు. అంటే అప్పుడు ప్రహ్లాదుడికి ఐదు సంవత్సరాలు.

ఇందుగలడు అందులేడను

సందేహము వలదు చక్రి సర్వోపగతుం

డందెందు వెదకి చూచిన

అందందే గలడు దానవాగ్రణి, వింటే

రాక్షస రాజా నీవు వింటే ఇందుగలడు అందులేడని సందేహము వలదు హో ఉన్నాడా ఇదిగో ఈ స్తంభాన ఉన్నాడా అంటాడు. ప్రహ్లాదుడు ఉన్నాడు అంటాడు. అతని దగ్గర ఉన్న గదను పెట్టి ఆ స్తంభాన్ని కొడితే దానిలో నరసింహ అవతారంలో వచ్చి ఆ రాక్షసున్ని సంహరిస్తాడు. ఇది గుర్తుకు వస్తుంది. ఎందుకు ఈ సందర్భంలో ఇది చెప్పాను అంటే చంద్రబాబునాయుడుగారు ఎక్కడుంది అవినీతి అని అంటారు. ఇందుగలదు అందులేదని సందేహము వలదు ఆంధ్రరాష్ట్రంలో సర్వం వ్యాపించింది. ఎందెందు వెదకి చూసినా అందందే గలదు చంద్రబాబుగారు వింటే. మీరు వింటే ఎక్కడ వెతికినా ఉంది. మీరు అనవచ్చు ఇక్కడ ఉందా అని. ఈ మైకులో ఉంది, మైకు కొన్న దానిలో ఉంది. ఈ బల్ల కొన్న దానిలో ఉంది. ఆ లైట్లలో ఉంది. ఈ బిల్డింగులో ఉంది, ప్రతీ గోడలోనూ అవినీతే, అసెంబ్లీలో అవినీతి, అసెంబ్లీ ఏర్పాటు చేసిన రాజధానిలో అవినీతి, సచివాలయ భవనాలలో అవినీతి, రోడ్లలో అవినీతి. నాకు ఎంత ఆశ్చర్యం వేస్తుందంటే సీడ్ యాక్సెస్ రోడ్‌లో ఒక కిలోమీటరు రోడ్డు వెయ్యడానికి రూ.42కోట్లు.

(రూ.32కోట్లు అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

రూ.32కోట్లు అట. రూ.40కోట్లు పోనీ రూ.32కోట్లు అనుకుందాం.

(ప్రతిపక్షసభ్యులు గిరిధర్‌గారిచే అంతరాయం)

మా గిరిధర్‌గారికి అవకాశం ఇవ్వండి. తరవాత నేను మాట్లాడతాను. లేకపోతే మీ చంద్రబాబునాయుడు గారిని పిలవండి తేలుస్తారు. నేనది ఏమిటంటే ఒక కిలోమీటరు రోడ్డు వెయడానికి రూ.42కోట్లు మాములుగా, జనరల్‌గా నేషనల్ హైవేలో చూస్తే రూ.10కోట్లు, రూ.15కోట్లు. పోని చంద్రబాబునాయుడుగారు చాలా అద్భుతంగా చేస్తారనుకుంటే రూ.20కోట్లు. రూ.42కోట్లు అంటే దాంట్లో ఎంత మింగెయ్యాలని ఆలోచన.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, ఇంకొక అంశం ఏమిటంటే....

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

వినండి, విన్న తరవాత చంద్రబాబునాయుడు గారు మీకు అవకాశం ఇస్తారు. మాట్లాడండి.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ఇక్కడ బిల్డింగులు కట్టారు. అడుగుకి ఎంత రూ.1500 పోనీ చంద్రబాబునాయుడు గారి మార్కు, లేదా వాళ్ల అబ్బాయి గారి మార్కు చూస్తే పోనీ అడుగుకి రూ.2000 లేదూ రూ.2500లు. అడుగుకి రూ.6000 నుంచి రూ.11,000లు భారతదేశ చరిత్రలో ఎక్కడైనా ఉందా? చ.అకి రూ.11,000లు ఇచ్చి ఎంత బొక్కేశారు. ఇంత అవినీతా? ఇక్కడే కాదు. రాష్ట్రంలో మీరు ఎక్కడికైనా వెళ్లండి. నియోజకవర్గాలకు

వెళ్లండి. అప్పుడు ఉన్నటువంటి ఎమ్మెల్యేలందరికీ కూడా దోచుకోవడమే పని. అంతేకాదు. అవేవో కమిటీలు వేశారు. జన్మభూమి కమిటీలు, మాతృభూమి కమిటీలు. ఏమిటి వాళ్ల పని? అవినీతి. పూర్తి అవినీతి కార్యక్రమాలు చేసిన పరిస్థితిని మనం చూస్తున్నాం. రాష్ట్రంలో ఇంత భయంకరమైన అవినీతి జరిగింది. ఇందాక మా మంత్రిగారు చెప్పినట్టుగా, ఒక పరాకాష్టకు చేరిన తరవాత ఎప్పుడైనా కూడా ఎక్కడో ఒకచోట విరుగుడు వస్తుంది. ఆ విరుగుడు ఎవరో కాదు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వచ్చిన జగన్మోహన్‌రెడ్డిగారని ఆ భగవంతుడు పంపించాడనే భావన కలుగుతుంది. ఎందుకంటే ఒక దశకు వెళ్లిన తరవాత దానిని సంహరించవలసిన అవసరం ఉంటుంది. చంద్రబాబునాయుడుగారు ఎన్నికల్లో చాలా చెప్పారు.. జగన్మోహన్‌రెడ్డిగారిని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇదొక అవినీతికరమైన రాజకీయ పార్టీ అని విమర్శించారు. జైలుకి వెళ్లారని జగన్మోహన్‌రెడ్డిగారిని ఇప్పటికీ విమర్శిస్తున్నారు. ఇవన్నీ ప్రజలకు తెలుసు. అన్నీ తెలిసిన తరవాతే 151 సీట్లు ఈ ప్రభుత్వానికి ఇచ్చారు. మిమ్మల్ని తుక్కుతుక్కుగా ఓడించారు. మర్చిపోతే ఎలాగండి?

(సార్ చూద్దాం అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

అయితే నేను ఇక్కడ మనవి చేసేదేమిటంటే జగన్మోహన్‌రెడ్డిగారు చాలా చిన్న వయసులో ఈరాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. భగవంతుడి ఆశీస్సులో, లేదా ప్రజల ఆశీస్సులో అనండి చాలా కఠోరమైనటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు. నిజంగా మాలో చాలామందికి ఆశ్చర్యం వేస్తుంది. చాలా కఠోరమైన నిర్ణయాలు. ఎన్నికల్లో కూడా చెప్పారు. ఏమని చెప్పారంటే ఈ వ్యవస్థ చెడిపోయింది. ఈ వ్యవస్థలో ప్రతీ అణువు అవినీతికి పాల్పడుతున్నది. ఈ అవినీతిని నిర్మూలిస్తాను. నన్ను ముఖ్యమంత్రిగా ఎన్నుకోండి అని చెబితే ఏదో ఎన్నికల్లో చెప్పారులే అనుకున్నాం. కానీ మనం ఈ ఆరునెలల పాలన చూస్తున్నాం. అవినీతిని పూర్తిగా కూకటివేళ్లతో పెకలించి వేయాలని ఒక దృఢ సంకల్పంతో అడుగులు వేస్తున్న జగన్మోహన్‌రెడ్డిగారిని మీ ద్వారా ఆంధ్రరాష్ట్ర ప్రజానీకాన్ని అడుగుతున్నాను. బలమివ్వండి. ఆశీర్వదించండి. ఇలాంటి యువకుణ్ణి ఆశీర్వదించకపోతే అవినీతి వృక్షం ఈ దేశంలో, ఈరాష్ట్రంలో, పెరిగిపోతుంది. ఈరాష్ట్రాన్ని ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి జగన్మోహన్‌రెడ్డిగారు నడుంకట్టి ముందుకు వెళుతున్నప్పుడు ఆశీర్వదించకపోతే తప్పు అవుతుంది. అధ్యక్షా, అవినీతి గురించి ఏదో జరుగుతుంది అని మాటలు పక్కనుండి వింటున్నాం. నేను కొన్ని ఉదాహరణలు చెబుతాను. NCAER(National Council of Applied Economic Research), 2016 లో దిల్లీ బేస్డ్ సంస్థ స్టడీ చేసి ఒక నివేదిక ఇచ్చింది.

మ.3.00

ఆ నివేదికలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో అవినీతిలో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో ఉందని చెప్పింది. దానికి ఏమి సమాధానం చెబుతారు? ఇది సాక్షి పత్రికలో వచ్చిన వార్త కాదు, వైఎస్సార్‌సీపీ చెప్పిన మాట కూడా కాదు. ఎన్‌సిఏఈఆర్ అనే సంస్థ 2016లో ఈ నివేదిక ఇచ్చింది. 2017లో సెంటర్

ఫర్ మీడియా స్టడీస్ కూడా దేశవ్యాప్తంగా సర్వేచేసి దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం అవినీతిలో రెండో స్థానాన్ని ఆక్రమించిందని చెప్పింది. ఎంత పరాకాష్టకు వెళ్లిందో చూడండి. అంత పరాకాష్టకు వెళ్లింది కాబట్టే జగన్మోహన్‌రెడ్డిగారి లాంటి యువకుడు కావాలని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన ఈ ఆరు నెలల కాలంలో జగన్మోహన్‌రెడ్డిగారు వారి దృష్టిని దేనిమీద కేటాయించారో మనమందరం చూస్తున్నాం. సంక్షేమ కార్యక్రమాలను పూర్తిగా అమలుచేయాలనే దృఢసంకల్పంతో చేస్తున్నారు. అవినీతి గురించి చెప్పేటప్పుడు పెదాలతో కాకుండా నేను గుండెతో మాట్లాడతాను. ఈ రాష్ట్రాన్ని అవినీతిరహితంగా చేయాలనే దృఢసంకల్పంతో జగన్మోహన్‌రెడ్డిగారు ప్రయత్నం చేస్తున్నారు. దానికొకటే ఉదాహరణగా మనందరికీ చాలా స్పష్టంగా చెప్పారు. మనం అధికారంలోకి వచ్చాం కాబట్టి రాజకీయ అవినీతి ఉండడానికి వీలులేదని చెప్పారు. ఇంతకు ముందు శాసనసభ్యులు, మంత్రులు బదిలీలలో, కాంట్రాక్టు పనులలో డబ్బులు తీసుకొనేవారు.

దీనిలో చంద్రబాబు నాయుడుగారి గురించి ఒక ఉదాహరణ చెప్పాలి. జమ్మలమడుగు నుంచి గెలిచిన మా పార్టీ శాసనసభ్యులను వారి పార్టీలోకి తీసుకెళ్లారు, తరవాత మంత్రిపదవి కూడా ఇచ్చారు. ఆ స్థానంలో ఎప్పటినుంచో ఉన్న రామసుబ్బారెడ్డిగారికి, ఆదినారాయణరెడ్డిగారి మధ్య రాజీ కుదిర్చారు. రాజీ కుదుర్చుతూ చంద్రబాబు నాయుడుగారు వారికి ఏమి చెప్పారో స్వయంగా ఆదినారాయణరెడ్డిగారే చెప్పారు. ఒక కాంట్రాక్టులో చెరొక పావలా తీసుకోమని సర్దిచెప్పారట చంద్రబాబు నాయుడుగారు. అలాంటి అవినీతికరమైన పంచాయతీలు ముఖ్యమంత్రే చేస్తే ఇంక శాసనసభ్యులు రాష్ట్రంలో దోచుకుంటే తప్పేముందనే పద్ధతుల్లో దోచుకో, దోచుకో అని ఇష్టం వచ్చినట్లుగా దోచుకున్నారు. ఇంత దుర్మార్గమైన పాలన అందించిన చంద్రబాబు నాయుడుగారు ఇవాళ ఏదో చెబుతున్నారు. ఇందాక మంత్రిగారు చెప్పినట్లుగా డబ్బులు ఎక్కడుంటే అవినీతి అక్కడుంటుంది. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చాలా నీటిపారుదల ప్రాజెక్టులను ప్రారంభించారు. మనది వ్యవసాయక రాష్ట్రం కాబట్టి ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసుకోవాలని, ఈ రాష్ట్రాన్ని బాగుచేయాలనే దృక్పథంతో ఎన్నో ప్రయత్నాలు చేశారు. చంద్రబాబు నాయుడుగారు అధికారంలోకి వచ్చిన కొత్తలో నీటిపారుదల ప్రాజెక్టుల మీద శ్వేతపత్రం విడుదల చేశారు. అందులో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తి కావాలంటే రూ.17,368కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆ శ్వేతపత్రంలో తెలిపింది. వారు అధికారంలో ఉన్న అయిదు సంవత్సరాల కాలంలో రూ.67,500కోట్లు ఖర్చుచేసినా ఆ ప్రాజెక్టులు పూర్తి కాలేదు. రూ.17,368 కోట్లు అవుతుందని అంచనా వేసి రూ.67,500కోట్లు ఖర్చు పెట్టినా పూర్తి కాలేదంటే ఇంతకన్నా పచ్చి దగా, అవినీతికి తార్కాణం ఏమి కావాలి? తన పార్లమెంటు సభ్యులకు, శాసనసభ్యులకు నాలుగు శాతం అదనంగా లేదంటే పదిశాతం అదనంగా టైలర్ మేడ్ పద్ధతుల్లో వారికి పనులు అప్పగించడం, బ్యాగులు తీసుకోవడం చేశారు. దానిని నిరూపించాలని తొందరపెడుతున్నారు. ఆరు నెలల్లోనే సంబరం అయిపోదు, వాస్తవాలన్నీ ప్రజలకు తెలుసు కాబట్టే కదా

ప్రజలు వారిని తుక్కుతుక్కుగా ఓడించింది. ఈవిధమైన అన్యాయమైన పరిపాలన అందించిన విషయం ఎవరికి తెలియదు?

అవినీతిని నిర్మూలన చేయకపోతే ఆ సమాజం అభివృద్ధికాదు. సమాజం అభివృద్ధి చెందాలంటే అవినీతి అంతం కావాలనే పట్టుదల కావాలి. అవినీతి అంతం అవుతుందా, కాదా, ఎంతవరకు అవుతుంది, ఎంతవరకు మనం ప్రయత్నం చేస్తాం, సమాజం ఎంతవరకు సహకరిస్తుంది అది అనేది వేరే అంశం. అవినీతిని అంతం చేయాలనే దృఢసంకల్పం రాజుకు, పాలకుడికి, నాయకుడికి ఉండాలి. ఆ నాయకుడిని ఇవాళ ఎన్నుకున్నారు. ఆ సంకల్పంతో ముందుకు వెళ్తున్న జగన్మోహన్‌రెడ్డిగారి మీద అనేక పద్ధతుల్లో సహజంగానే మాట్లాడుతున్నారు. ఈ ఆరు మాసాలలో అవినీతిని మాత్రమే నిర్మూలిస్తానని చెప్పారా, ఏమి చేశారో కూడా పరిశీలించాలి. ప్రధాన ప్రతిపక్షం, ప్రజలు, మేధావులు కూడా ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతుందని పరిశీలించాలి. అంతకు ముందు చంద్రబాబు నాయుడుగారు టైలర్ మేడ్ పద్ధతిలో టెండర్లను ఎలా కేటాయించారో అందరికీ తెలుసు. రాజధానిలో స్విస్ ఛాలెంజ్ విధానాన్ని ప్రవేశపెట్టగా కొందరు కోర్టుకు వెళ్లగా కోర్టు చివాట్లు పెట్టింది. దానితో ఆగకుండా దానిని మరలా సవరించి ఎవరికి ఇవ్వాలో వారికే ఇచ్చేలా చేశారు. ముందుగానే కాంట్రాక్టరును మాట్లాడుకొని మీకు రూ.150కోట్ల విలువైన పనులు ఇస్తాం, దానిలో ఇరవై కోట్లో, ఇరవై ఐదు కోట్లో మాకు ఇవ్వండని టైలర్ మేడ్ పద్ధతుల్లో చేసే కార్యక్రమం చేశారు.

రివర్స్ టెండరింగ్‌తోబాటు దీనిని ఎదుర్కోవడానికి జుడీషియల్ ప్రివ్యూ ప్రక్రియను పెట్టారు. ముందస్తు న్యాయసమీక్షలో జుడీషియల్ విధానాన్ని పెట్టి అందుకు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తిని నియమించి రూ.100కోట్ల రూపాయలకు పైగా విలువైన ఏదైనా టెండర్లను వారికి పంపించి, పరిశీలించి టైలర్ మేడ్ విధానం లేకుండా ఎవరైనా పాల్గొనవచ్చుననే విధానంలో దానిలో ఎక్కడైనా కుషన్ సరిగా పెట్టుకున్నారా, లేదా, వర్కవుట్ అవుతుందా, లేదా అని జుడీషియల్ ప్రివ్యూ చేసిన తరవాత మాత్రమే అధికారులు టెండర్లు పిలిచే విధానం పెట్టారు. మొట్టమొదటి దశలోనే అవినీతిని అడ్డుకోవాలనే చేసిన విప్లవాత్మకమైన చర్యను భారతదేశం మొత్తంలో తొలిగా ప్రవేశపెట్టిన ఘనత ఈ రాష్ట్రానికి, జగన్మోహన్‌రెడ్డిగారికి దక్కుతుంది.

రివర్స్ టెండరింగ్ గురించి చెబితే నిజంగా చంద్రబాబు నాయుడుగారు సిగ్గుతో తలదించుకోవాలి. వారు టెండర్లు పిలిచి కోట్ల రూపాయలు ఇవ్వగానే జగన్మోహన్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరవాత వాటిని ఆపమన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆపివేశారు, రాజధాని నిర్మాణ పనులు ఆపేశారని అంటున్నారు. వాటి నిర్మాణాన్ని ఆపివేసి దానిలోని అవినీతి ఏమిటో తెలుసుకొని దానిలో ఆదాచేసి తరవాత అభివృద్ధివైపు వెళ్లాలి. అవినీతిని ముందుగా ఆపివేస్తే తరవాత ఆటోమేటిక్‌గా అభివృద్ధి జరుగుతుందనే సంకల్పంతో రివర్స్ టెండరింగ్ పెట్టారు. నవంబర్ 10వ తేదీవరకు రివర్స్ టెండరింగ్‌లో రూ.1213.33కోట్లు ఆదా అయినది. రివర్స్ టెండరింగ్ వలన

ఇప్పటికి రూ.1400కోట్లు ఆదా అయినది, రాబోయే కాలంలో ఎంత ఆదా అవుతుందో చెప్పలేం. ఈ రూ.1400కోట్లు ఎవరి జేబులలోకి, ఎక్కడికి వెళ్లాయి? కాంట్రాక్టర్లను పిలిచి నువ్వు వేసుకో, ఎవరూ టెండర్ వేయరు, నాకింత కొట్టు నీకింత కొడతాను అనే పద్ధతులకు స్వస్తి పలికేలా రివర్స్ టెండరింగ్ విధానంలో రూ.1400కోట్ల రూపాయలు ఆదా చేసిన జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వాన్ని మెచ్చుకొనే హృదయం వారికి ఉందా అని అడుగుతున్నాను. ఆయనకు ఆ హృదయం లేదు. ఎక్కడ సందు దొరికితే అక్కడ గిల్లుదాం, గిల్లి మా పత్రికలు ఉన్నాయి కాబట్టి బ్రహ్మాండంగా రాయించుకుందాం అనుకుంటున్నారు. పత్రికల్లో రాసినవన్నీ ప్రజలు నమ్మితే ప్రజలు మమ్మల్ని గెలిపించరు. వారికి చాలా పత్రికలున్నాయి. ఆ పత్రికలు చాలా బ్రహ్మాండంగా వారే గెలవబోతున్నారని రాశాయి. కానీ ప్రజలు అబద్ధాలు రాసే పత్రికలను నమ్మరు. వాస్తవాలు తెలుసుకొని ముందుకు వెళతారని చరిత్ర చెప్పిన సత్యం.

ఇసుక విషయమై ఎంతోగందరగోళం చేశారు. మా ప్రభుత్వం రాగానే శాసనసభ్యులుగా మమ్మల్ని కూడా తవ్వుకోమంటే మేం కూడా తవ్వుకొనేవారం. ఇసుక ఉచితమని ఎవరికి ఉచితంగా ఇచ్చారు? ఎక్కడ ఇసుకరేవులు ఉంటే అక్కడ శాసనసభ్యులకు ఉచితం కాబట్టి వారు తవ్వుకుని అమ్ముకున్నారు. ఇసుకలో ఎన్ని కోట్ల రూపాయలు సంపాదించారో తెలియదు. ఒక పద్ధతి ప్రకారం ప్రక్రియ జరగాలని ఇసుక తవ్వకాలని ఆపేశారు. ఈలోపు వరదలు రాగానే ఇసుకను అంతా అమ్మేసుకున్నారని ప్రచారం చేశారు. ఎవరు అమ్ముకున్నారో జగన్మోహన్‌రెడ్డిగారికి వివరాలు చెప్పమనండి, నిరూపించమనండి. ఏ నాయకుడైనా ఇసుక అమ్ముకుంటే వారిని శిక్షించకపోతే అడగండి. వారిలాగా పంచాయతీలు చేయడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా లేదు.

మ. 3.10

అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు ఈయన ఇసుక అమ్ముకున్నాడు, ఆయన బురద అమ్ముకున్నాడు అని ఎవరు దొరికితే వాళ్లమీద గుడ్డకాల్చి ముఖాన వేసే కార్యక్రమం చేస్తున్నారు. ఎక్కడా ఎలాంటి తప్పిదం జరగడానికి వీలులేదనే పద్ధతుల్లో మేము చేస్తున్నాం. అధ్యక్షా, ఇసుక విధానం తప్పు అన్నారు. ఇవాళ ఆ విధానం అమలవుతున్నది. వరదలు తగ్గాయి. ఇసుక ఫ్రీ అయింది. ప్రభుత్వానికి ఎంత ఆదాయం వచ్చింది, ఆ ఆదాయం మీకాలంలో ఏమైపోయింది? ఆదాయం అంతా ప్రభుత్వ ఖజానాలోకి రాలేదు. మీ దొర జేబుల్లోకి పోయాయి. ఇది ప్రజలు గమనిస్తున్నారు. ఇవాళ కాకపోతే రేపు వాస్తవాలు తెలుసుకుంటారు. కాబట్టి నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మద్యం విధానం గురించి చెప్పారు. ఇసుక, మద్యం, క్లబ్బులు వీటిలో డబ్బులున్నాయి. ఎక్కడో ఒకచోట డబ్బులు కొట్టేయవచ్చు. మద్యంలో కూడా పాడుకున్న వాడిని పిలిచి పెద్దలు చాలా మంది సగం వాటా ఇవ్వమన్నారు. అక్కడ (ప్రతిపక్షం వైపు చూపిస్తూ) కూర్చున్న పెద్దలు కూడా చేశారు. ఆ అవినీతిని అంతం చేయడం కోసం, అంతేకాకుండా రెండవ విధానం ఏమిటంటే దశల వారీగా

మద్యాన్ని నిషేధించాలనే ఒక దృఢ సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి గారు మొత్తాన్ని గవర్నమెంటు సిస్టమ్‌లోకి తీసుకు వచ్చారు. ప్రైవేటు పరంగా దుకాణాలు ఏవీలేవు. చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వమే సారా అమ్ముతుందని అంటున్నారు. ఇది వరకు రూ.25/-లు ఉన్న మద్యం బాటిల్ ఇవాళ రూ.200/-లు అయింది. రూ.150/-లు అయింది తాగుబోతులందరూ తిట్టుకుంటున్నారు అన్నారు. తాగుబోతులు తిట్టుకోవడమే మా విధానమని మనవి చేస్తున్నాను. తాగుబోతులు బాటిల్ పట్టుకుంటే షాక్ కొట్టాలి అదే మా విధానం. మా నాన్న తాగడం మానేసాడని ఒక పిల్లవాడు అనుకోవాలి. నా భర్త జగన్మోహన్ రెడ్డి గారు వచ్చిన తరువాత త్రాగుడు మానేసాడని అనుకోవాలి. మా ఆయనకు బాటిల్ పట్టుకుంటే షాక్ కొడుతుంది నిన్న మానేశాడు, ఇవాళ మానేశాడు, నిదానంగా మానేస్తాడు అనే ఒక నమ్మకం కలిగించడం కోసం మేము చెప్పాము. ఎన్నికల్లో కొత్తగా చెప్పింది కాదు. మందు పట్టుకుంటే షాక్ కొట్టే విధంగా రేట్లు పెంచుతామని చెప్పి చేస్తున్నాము దీనిలో దాపరికం ఏముందని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఇవాళ ఇంకో విషయం మనవి చేస్తున్నాను. మద్యం రాబడి పెరిగింది. రేట్లు పెరిగాయి. ఆదాయం మాత్రం అలాగే వస్తున్నది. కానీ మద్యం వాడకం మాత్రం తగ్గింది. రెండు పెగ్గులు తాగినవాడు ఒక పెగ్గు తాగి పడుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఇవాళ ఒక పెగ్గు తాగుతాడు, రేపు అర పెగ్గు తాగుతాడు ఆ తరువాత తాగడం కంటే ఇంటికి వెళ్లి పడుకోవడం మంచిదని నిర్ణయం చేసుకుంటాడు. అలాంటి మానసిక స్థితికి తీసుకు రావడం కోసమే వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఈ విధానాన్ని అవలంబిస్తుంటే పోలీసులే అమ్మేస్తున్నారు, ఆబ్కారీ వాళ్లే అమ్మేస్తున్నారు అని అంటున్నారు. ఇదేంటి నాకర్థం కాలేదు. చంద్రబాబు నాయుడు గారి ఆలోచనా విధానమేమిటో నాకు అర్థం కాని పరిస్థితులు కనిపిస్తున్నాయి. అంతే కాదు నేను సవాలు చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో పేకాట క్లబ్బులు ఆపిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారని అంటే అది జగన్మోహన్ రెడ్డి గారని మనవి చేస్తున్నాను. ఏ ఇంటికి వెళ్లినా ఆడవాళ్లు హాయిగా ఉన్నారు. మా ఆయన పేకాట ఆడి, మందు తాగి రాత్రి రెండు గంటలకు వచ్చి తలుపు కొట్టి గందరగోళమైన పరిస్థితులన్నీ ఇప్పుడు లేవు. శుభ్రంగా ఇంటికి వస్తున్నాడని ఆనందంగా ఉన్నారు. దీనిని హర్షించాలి. సమాజంలో ఒక మార్పు తీసుకుని రావడానికి ఒక యువకుడు ప్రయత్నం చేస్తుంటే దానిని హర్షించాల్సింది పోయి కాళ్లు పట్టుకుని లాగుదాం, చేతులు పట్టుకుని లాగుదాం అనే ప్రయత్నం వయసులో పెద్ద వారు చేస్తున్నారు.

అధ్యక్షా, 60 శాతం బార్లను తగ్గించారు. మరలా చాలా చోట్ల నాకు తెలిసి ముఖ్యమంత్రి గారు గమనించారో లేదో నాకు తెలియదు గానీ ఒకచోట 60 బార్లు ఉంటే 50 బార్లకే అప్లికేషన్స్ వచ్చాయి. అంటే బార్లు పెట్టాలంటేనే ఇబ్బందికరమైన పరిస్థితిని క్రియేట్ చేశాము. గత ప్రభుత్వాల విధానం ప్రజలకు ఎక్కువ తాగించాలని. మా విధానం ప్రజలకు తక్కువ తాగించాలి. రేపు మరింత తక్కువ తాగించాలి. ఐదు సంవత్సరాల తరువాత అసలు తాగించనేకూడదని ఒక నూతన విధానంతో, ప్రామిస్ చేసిన విధంగా ముందుకు వెళుతుంటే ఎందుకో ఆయన గందరగోళ పడుతున్నారని నేను మనవి

చేస్తున్నాను. ఈ విధానాన్ని ప్రజలే కోరుతున్నారు. శాసనసభ ద్వారా ప్రజలందర్నీ కోరుతున్నాను. జగన్మోహన్ రెడ్డి గారిని ఆశీర్వదించండి. ఇంత మంచి పనులు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి గారిని నిండు మనసుతో ఆశీర్వదించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

నేను ముగించే ముందు చంద్రబాబు నాయుడు గారి గురించి రెండు మాటలు చెబుతాను. ఎంత దురదృష్టం అంటే చంద్రబాబు నాయుడు గారు చాలా చాలా మాట్లాడుతున్నారు. ముఖ్యంగా ఆయన చాలా గొప్పవాడని, దేనినైనా ఎదుర్కోగల శక్తి ఉందని, పధ్నాలుగు సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా చేశానని 150 మందిని ఒక్కసారిగా ఎదుర్కోగలనని మాట్లాడుతున్నారు. నాకు ఈ సందర్భంలో స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావు గారు ఒకానొక సందర్భంలో మాట్లాడిన మాటలు గుర్తుకువస్తున్నాయి. ఆయన ఏమన్నారంటే.....

"స్వీయ లోపంబు లెరుగుట పెద్ద విద్య
లోపమెరిగిన పూర్ణుడు మానవుడు"

అధ్యక్షా, తన లోపాలేమిటో తాను తెలుసుకోగలిగితే తన తప్పులు ఏమిటో తాను తెలుసుకోగలిగితే వాడికన్నా మించిన మానవుడు, పూర్ణుడయ్యేవాడు మరొకడు లేడు అన్నారు. ఎన్‌టి రామారావు గారిని ఉద్దేశించి మాట్లాడుతూ నాగేశ్వరరావు గారు అన్నారు. నాగేశ్వరరావు గారికి ఉండే గొప్పతనం నాగేశ్వరరావు గారికి ఉంది. ఎన్‌టి రామారావు గారికి ఉండే గొప్పతనం ఎన్‌టి రామారావు గారికి ఉంది. నాలో లోపాలున్నాయి. రాముడి వేషం వేయాలంటే నావల్ల కాదు. భీముడి వేషం వేయాలంటే, రావణాసురుడి వేషం వేయాలంటే నావల్ల కాదు. ఏదో లవ్‌సీన్లు, రెండు పాటలు పాడటమే నా ఉద్దేశం తప్ప అలాంటి వేషాలు నేను వేయలేను అనే మాట చెప్పారు. "స్వీయ లోపంబులు ఎరుగుట పెద్ద విద్య" పాపం ఆయనకు స్వీయ లోపములు తెలియవు. నాకు తెలియక అడుగుతున్నాను. మీద్వారా వారిని కూడా అడుగుతున్నాను. వారు (శ్రీ నారా చంద్రబాబు నాయుడు నుద్దేశించి)టీవీల్లో చూస్తుంటారు. అసలు ఎప్పుడైనా మొత్తం వారి రాజకీయ చరిత్రలో వారు సొంతంగా నిలబడి గెలిచారండీ. సిపిఐని పట్టుకునో, సిపిఎమ్‌ని పట్టుకునో లేకపోతే ఆ కళ్యాణ్‌నో, ఎవర్నో ఒకర్ని పట్టుకుని గెలవడం తప్ప అసలు వారి బలమేమిటో తెలుసా? మొన్న జరిగిన ఎన్నికలే వారి బలం. మొన్న సింగిల్‌గా వెళ్లారు కేవలం 23 సీట్లు మాత్రమే వచ్చాయి. అది వారి బలం. అది గుర్తు పెట్టుకోవాలి.

(మాకు 40 శాతం ఓట్లు వచ్చాయి అని తెలుగుదేశం సభ్యులు డా.నిమ్మల రామానాయుడు అన్నారు)

40 శాతమో, 50 శాతమో తరువాత సంగతి. స్వీయ లోపములు తెలుసుకోకుండా మీరేదో మాట్లాడటం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. అంతేకాదు. నాకు ఇంకోటి కూడా గుర్తు వస్తున్నది. చాలా సందర్భాల్లో చంద్రబాబు నాయుడు గారికి ఇంగ్లీషు రాదు అంటున్నారు. చాలా తప్పు అధ్యక్ష. ఆయనకు ఇంగ్లీషు రాదని అనడం సమంజసం కాదు. ఎందుకంటే బిల్ క్లింటన్, బిల్‌గేట్స్, టోనీబ్లెయిర్

లాంటి పెద్దలు వచ్చి ఆయన ఇంగ్లీషు చూసి ఆశ్చర్యపోయి పుంఖానుపుంఖాలుగా కథలు రాశారు. ఆ కథలన్నీ పేపర్‌లో పడ్డాయి. అవి మీరు చూడలేదు. కాకపోతే ఇక్కడ బాధాకరమైన విషయం ఏమిటంటే ఆయనకు ఒరిజినల్ ఇంగ్లీషు రాదు. ఆయనకు బట్లర్ ఇంగ్లీషు వచ్చు. ఆ బట్లర్ ఇంగ్లీషుతోనే ఆయన కాలం గడుపుతున్నాడు. మంచిదే నేను కాదనడం లేదు. అధ్యక్షా, ఇంకొక విషయాన్ని చెబుతాను. వారు ఇంగ్లీషు, తెలుగు రెండూ సమానం అని భావించిన మహానుభావుడు. మీ అందరికీ తెలుసు. హైదరాబాద్‌లో ఉమ్మడి రాజధానిలో ఉన్నప్పుడు ఇంగ్లీషును, తెలుగును రెండింటినీ కలిపి ఒక ప్రయోగం చేశారు. ఏమి ప్రయోగం అంటే అది సంకర ప్రయోగం, హైబ్రిడ్ ప్రయోగం చేశారు. దానిలో ఒక అందమైన వాక్యాన్ని కనిపెట్టారు. అదేమిటో తెలుసా **everything** మనవాళ్లు బ్రీఫ్డ్ **me** అనే ఒక తెంగ్లీ భాషను కనిపెట్టినటు వంటి మహానుభావులు మన మాజీ ముఖ్యమంత్రి గారు. అధ్యక్షా, ఒక విషయం చెప్పాలి. **Everything** మనవాళ్లు బ్రీఫ్డ్ **me** అని కనిపెట్టబడిన వాక్యము దశ దిశలా వ్యాపించింది. ప్రతీచోటా ప్రతి టీవీ మారుమోగిపోయింది. ఇది మోగిపోయిన తరువాత ఈ పండితుడిని చూసి తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ ప్రజలు సన్మానం చేయాలని నిర్ణయించుకున్నారు. అది వేగుల ద్వారా మనవారు తెలుసుకుని సన్మానం అంటే గిట్టక అర్ధరాత్రి పూట చాపా, చంకా సర్దుకుని రపీమని పారిపోయి వచ్చి ఇక్కడ రాజధానిలోపడ్డారు. అంత గొప్పవారు. ఆయనకు ఇంగ్లీషు రాదనడం సమంజసం కాదని నా ఉద్దేశం. ఆయనకు వచ్చింది బట్లర్ ఇంగ్లీషు. దీనిని మనం గమనించాలని ఈ సందర్భంగా నేను చెప్పదలచుకున్నాను. మొన్న సభా నాయకులు మాట్లాడుతూ కుక్క తోక వంకర అన్నారు. ఇది మామూలు తోక కాదండీ. కుక్కకు ఒక కర్ర కడితే కనీసం ఆ కర్ర ఉన్నంత సేపైనా వంకర తగ్గుతుంది. దీనికి కర్ర కడితే కర్ర కూడా విరిగిపోతుంది. రాడ్డు కడితే రాడ్డు కూడా వంగిపోతుంది. అంత బలమైనది. ఇక్కడ నాకు ఒక సుభాషితం గుర్తుకు వస్తున్నది.

> "తివిరిసమున తైలంబు తీయవచ్చు,
> తవిలి మృగతృష్ణలో నీటిని త్రాగవచ్చు
> తిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చు''

చేరి మన ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీశ్రీశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని రంజింపలేము" ఇది గుర్తు పెట్టుకోవాలి. నేను మొట్ట మొదట ఆయన్నేదో మార్చవచ్చు, మారుస్తారు అని అనుకున్నాను. ఆయన మారడు. వీళ్లను కూడా మారనీయడు. ఎంతసేపూ చెప్పిందే చెప్పి.. నేను మనవి చేస్తున్నాను. దిశకు సంబంధించిన చట్టంలో మమ్మల్ని ఎక్కడ పొడుద్దాం, జగన్ గారిని ఎక్కడ పొడుద్దాం, వై.ఎస్.ఆర్.సీపీని ఎక్కడ పొడుద్దాం అన్న దుర్బుద్ధే తప్ప దీంట్లో ఇది కరెక్టు, ఇది తప్పు, దీనిని ఇలా చేయండి అనే ఒక అనుభవజ్ఞుడైన వ్యక్తి ఇవ్వాల్సిన సలహాలు ఇవ్వకుండా అంతా అయిపోయిన తరువాత నా సంగతేంటి అంటారు. నన్ను సస్పెండ్ చేస్తారా, ఉంచుతారా నా సంగతేంటి తేల్చండి కన్‌క్లూజివ్ ఎవిడెన్స్ ఉందా లేదా ఇవి మాట్లాడుతున్నారు.

మ.3.20

(ప్యానల్ ఛైర్మన్ శ్రీ మల్లాది విష్ణు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఒక అవినీతికరమైన ప్రభుత్వం పోయి ఒక మంచి ప్రభుత్వం వచ్చింది. అది ప్రజల ముందుకు దూసుకు వెళుతున్నది. నేను మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా సరే గౌరవ ప్రతిపక్ష నాయకులు చాలా అనుభవం ఉన్న పెద్దలు. ఆశీర్వదించే కార్యక్రమం చేయాలి. దీనిని ముందుకు తీసుకుపోయే కార్యక్రమం చేయాలి. మంచి సలహాలను ఇచ్చే కార్యక్రమం చేయాలి. మంచి సలహాలను ఇవ్వడానికి మనస్కరించకపోతే కామ్‌గా కూర్చోవాలి తప్ప కెలికే కార్యక్రమాలను చేయవద్దని ఈ సందర్భంగా వారికి తమరి ద్వారా సవినయంగా మనవి చేస్తూ తమరి ద్వారా శాసనసభ ద్వారా ఆంధ్రరాష్ట్ర ప్రజానీకానికి అందరికీ నేను సవినయంగా మనవి చేస్తున్నాను. జగన్‌మోహన్‌రెడ్డి గారిని నిండు మనస్సుతో ఆశీర్వాదించాల్సిందిగా కోరుతూ, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి (**SRI THOPUDURTHI PRAKASH REDDY**): అధ్యక్షా ఈ రోజు సభ ద్వారా గత ప్రభుత్వానికీ అధికారంలో ఉన్న ఈ ప్రభుత్వానికీ మధ్య ఉన్న తేడా గురించి చెప్పే అవకాశాన్ని నాకు కల్పించినందుకు ధన్యవాదాలు. ట్రాన్స్‌పరెన్సీ గురించి మాట్లాడుతున్నారు. చంద్రబాబు నాయుడు గారి ఐదు సంవత్సరాల పరిపాలన కాలంలో టెండర్ల ప్రక్రియలో ఎన్నడు ట్రాన్స్‌పరెన్సీ అనే పదానికి అర్థం లేకుండా టెండర్ల ప్రక్రియ జరిగింది. ఆ ఐదేళ్ల పరిపాలనలో రెండు లక్షల 30 వేల కోట్ల రూపాయల పనులకు టెండర్లను పిలవడం జరిగింది. ఆ రోజు సరాసరి 4.8 పర్సెంట్ ఎక్సెస్ కోట్ చేయడం జరిగింది. ఇందాక మంత్రిగారు చెప్పారు జగన్‌మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ విధానాన్ని అనుసరించి నిన్న ఆల్తూరుపాడు టెండర్ వరకు ఆదా చేసిన మొత్తం రూ.1486 కోట్ల 47 లక్షలు. ఇందులో పోలవరం హెడ్ వర్క్స్ లెఫ్ట్ కనెక్టివిటీ, జన్కో బొగ్గు రవాణా, వెలిగొండ టన్నెలు, డెస్క్‌టాప్ కంప్యూటర్లు, ప్రింటర్ల కొనుగోలు, 4జి సిమ్ కార్డుల కొనుగోలు, టిడ్కోకు సంబంధించిన రివర్స్ టెండరింగ్, గ్రామ వార్డ్ సచివాలయాలకు సంబంధించిన స్మార్ట్ ఫోన్ల కొనుగోలు, ఆల్తూరుపాడు తదితర టెండర్లు. అంటే గతంలో 5 పర్సెంట్ ఎక్సెస్ కోట్ చేసే పరిస్థితి నుంచి ఈరోజు దాదాపు యావరేజ్‌గా 15 పర్సెంట్ లెస్ కోట్ చేసే పరిస్థితికి వచ్చింది. టెండర్ల ప్రక్రియలో ట్రాన్‌పరెన్సీని తీసుకురావడం వల్ల ఇది సాధ్యమైంది. ప్రీక్వాలిఫికేషన్ గతంలో చంద్రబాబు నాయుడు గారి హయాంలో కేవలం కొద్ది కంపెనీలకు మాత్రమే ఉండేలా ఫిక్స్ చేసేవాళ్లు, అంటే టన్నెల్స్ సంబంధించి ఒక కంపెనీ, షార్ట్‌గ్రిడ్ పనులకు ఇంకొక కంపెనీ, హెడ్ వర్క్స్‌కి ఇంకొక కంపెనీ ఈ విధంగా ఒక్కొక్క టైప్ ఆఫ్ వర్కుకి ఒక్కొక్క కంపెనీని ఫిక్స్ చేసుకునేవారు. అలాగే బిల్డింగులకు సంబంధించిగానీ, ఈ రాష్ట్రంలో అమరావతి నిర్మాణానికి సంబంధించి గానీ, షాపూర్‌జీ పల్లోంజీ లాంటి కంపెనీలు కూడా బిల్డింగుల నిర్మాణానికి **square feet** కి రూ.11 వేలు కోట్ చేసిన పరిస్థితుల నుంచి నిన్న జరిగిన టిడ్కో

టెండర్స్‌లో రూ.707 కోట్ల టెండర్లను రూ.601 కోట్లకు కోట్ చేశారు. రూ.106 కోట్లు సేవింగ్ వచ్చింది. square feet కి యావరేజీగా రూ.1310 కోట్ చేశారు. గతంలో ఉన్న రూ.11 వేలకు ఇప్పుడున్న రూ.1300/-లకు ఉన్న తేడాను గమనించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విధంగా అప్పటి అయిదు పర్సెంట్ ఎక్సెస్ ఇప్పటి 15 పర్సెంట్ లెస్‌ని చూస్తే 20 పర్సెంట్ వ్యత్యాసం వస్తుంది. అంటే చంద్రబాబు నాయుడు గారి హయాంలో టెండర్లు జరిగిన రూ.2 లక్షల 30 వేల కోట్ల పనుల్లో దాదాపు 20 శాతం తేడా అంటే దాదాపు రూ.46 వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం జరిగింది. ఈ రోజు మీరు గమనించండి. గత ప్రభుత్వం అప్పగించిన బాకీలు, పేమెంటు చేయాల్సినవి రూ.43 వేల కోట్లు ఉన్నాయి. అంటే అప్పట్లో చంద్రబాబు నాయుడు గారు జాగ్రత్తలు తీసుకుని నిజంగా ఆయన తన సొంత ఖజానాను పెంచుకునే విధంగా, వారి పార్టీ ఎమ్మెల్యేల ఆస్తులను పెంచే విధంగా వ్యవహరించకుండా ప్రజాధనాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకుని ఉంటే ఈరోజు ఈ రూ.43 వేల కోట్ల బకాయిలు మన మీద రుద్దే పరిస్థితి ఉండేది కాదు. దాదాపు రూ.43 వేల కోట్ల బకాయిలను ఈరోజు చెల్లించాల్సిన పరిస్థితి మన కొత్త ప్రభుత్వానికి వచ్చింది. దీంట్లో కేవలం ఆశ్రిత పక్షపాతం టెండర్ల ద్వారా ప్రజాధనం దుర్వినియోగం చేయడం, అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల్లో ఐదు తరాలకు సంబంధించిన ఆదాయాన్ని పొందాలనే ఒక దురాశ, పేరాశ తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. రివర్స్ టెండరింగ్‌కి పూర్వం ఏ విధంగా ఉందనేది గౌరవ మంత్రిగారు చెప్పడం జరిగింది. హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా ఆరు లక్షల ఎకరాలకు సాగు నీటిని తీసుకురావాలి. గత ప్రభుత్వ పెద్దలు అధికారంలోకి రాగానే చేసిందేమంటే మొట్టమొదట జీఓనెం.22ను జారీ చేశారు. అందులో కాంట్రాక్టర్లు పనులకు ప్రొసీడ్ అయ్యే దానికి ముందు పని చేసుకుంటు పోయే దానికి వాళ్లకు నష్టం కలుగకుండా కొంత లిబరలైజేషన్ ఇచ్చే కార్యక్రమం చేశారు. అయితే అది అమలు చేయకుండానే రివర్స్ బిడ్డింగ్ విషయంలో ఆ రోజుల్లో 60-సి అనే నిబంధనను తీసుకొచ్చి కాంట్రాక్టర్లను రద్దు చేయడం జరిగింది. ఆ విధంగా రద్దు చేసిన పనులన్నీ, ఉదాహరణకు గాలేరు-నగరిలో ప్యాకేజీ -28 రూ.11 కోట్లతో పూర్తి చేయాల్సిన, మిగిలిపోయిన పనిని రూ.113 కోట్లకు పెంచి తమ అస్మదీయులకు ఇచ్చుకున్నారు. అదే విధంగా హంద్రీ-నీవా ప్యాకేజీ-2 రూ.10 కోట్లకు సంబంధించి మిగిలిపోయిన పనిని రూ.97 కోట్లకు ఇచ్చారు. ఈ విధంగా ఏ ప్యాకేజీలో చూసినా ఐదు రెట్లకు, పది రెట్లకు అంచనాలను పెంచుకుని దోపిడీ చేసే కార్యక్రమం చేశారు. అంటే గత ప్రభుత్వంలో 60 సి క్రింద నామినేషన్ మీద ఇచ్చిన కార్యక్రమాలు కూడా ఉన్నాయి. అందులో గొల్లపల్లి రిజర్వాయర్ గానీ ప్యాకేజీ-8 హంద్రీ-నీవాకు సంబంధించి గానీ నామినేషన్ మీద దాదాపు రూ.200 కోట్ల పనులను నామినేషన్ మీద ఇచ్చారు. అదేవిధంగా కొత్త పథకాలకు ఏవైతే టెండర్లను పిలుచుకున్నారో, మా అనంతపురం జిల్లాకు సంబంధించి బైరవానితిప్ప ప్రాజెక్టుగానీ, అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు గానీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, అప్పట్లో మేము ఛాలెంజ్ చేశాము. అప్పర్ పెన్నార్ ప్రాజెక్టుకు కొత్త స్కీములు ఏమీ లేకుండా నీళ్లు ఇవ్వగలుగుతామని, ఈ రోజు మన ముఖ్యమంత్రి గారు జీఓను ఇవ్వబోతున్నారు, పెరూర్ డ్యామ్‌కి ఒక టిఎంసి నీటిని ఇవ్వడానికి, అంటే ఏ ప్రాజెక్టును కూడా ఇంతవరకు చేపట్టకుండానే

ఉన్న ప్రాజెక్టుల ద్వారా మడకశిర బ్రాంచ్ కాలువ ద్వారా నీళ్లిచ్చే దానికి అవకాశం ఉన్నప్పటికీ ఆ విధంగా చేయలేదు. అదే విధంగా బిపిపికి సంబంధించిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నుంచి పెరూర్ డ్యామ్‌కు నీళ్లివ్వడానికి అవకాశం ఉన్నప్పటికీ కూడా ప్రత్యేకంగా ఆ ప్రాంత శాసన సభ్యుల కోరిక మేరకు రూ.1300 కోట్లతో అంచనాలను తయారు చేయడం జరిగింది. ఆ రోజు ప్రతిపక్ష పార్టీ అయిన మేము పత్రికలు అన్నీ కూడా దుయ్యబడుతుంటే దానిని దాదాపు రూ.590 కోట్లకు టెండర్లను పిలిచారు. రూ.590 కోట్ల పనుల్లో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 25 పర్సెంట్ below executed వర్క్స్‌ను అన్నింటినీ కూడా స్టాల్ చేయమని చెప్పినప్పటికీ, పనులు చేస్తున్న ఆ కంపెనీకి సంబంధించిన పనుల్లో ఇప్పటి వరకు మేము పరిశోధన చేసిందేమంటే రూ.260 కోట్ల మిగులు ఎస్టిమేట్‌లో అడిషనల్‌గా కోట్ చేసిన అమౌంట్ ఉంది. మేము మా ముఖ్యమంత్రి గారిని అడిగాము. సార్ మీరు అనుమతి ఇవ్వండి, మాకు అదనంగా డబ్బులు ఇవ్వొద్దండి, గత ప్రభుత్వం ఏదైతే టెండర్లను పిలిచిందో అందులోనే అదనంగా ఒక రెండు రిజర్వాయర్లను కట్టుకుంటాము. అందులో పుట్టకనుమా అనే చిన్న రిజర్వాయర్, పాయింట్ సిక్స్ టిఎంసి కెపాసిటీ కలిగిన రిజర్వాయర్‌కి రూ.200 కోట్లు ఇచ్చారు. అందులోనే మేము మూడు నాలుగు టిఎంసిలకు సంబంధించి మొత్తం మూడు రిజర్వాయర్లను కట్టుకుంటాము అంటే అదెలా సాధ్యమంటే ఆ రోజు అవసరం ఉన్నా లేకపోయినా ప్రతి కాంట్రాక్ట్‌లో కూడా 40 పర్సెంటు, 50 పర్సెంటు ఎక్సెస్ మొత్తాన్ని కోట్ చేసి టెండర్లను పిలిచారు. ఇవన్నీ కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంది. స్కీమ్స్ అన్నింటికీ ఇపీసీ విధానంలోనే టెండర్లను పిలవాల్సిన అవసరం ఉంది. రాజశేఖరరెడ్డి గారి హయాంలో మనం చూశాము. రాజశేఖరరెడ్డిగారు 75 ఇరిగేషన్ ప్రాజెక్టులను ముందుకు తీసుకొచ్చి ఆ రోజు ఇపీసీ విధానంలో 60 నుంచి 70 శాతం పనులను ఐదు సంవత్సరాల్లో పూర్తి చేయించగలిగారంటే ఇపీసీ టెండర్ల వల్లనే అది సాధ్యమైంది. ఇపీసీ విధానంలో కాంట్రాక్టర్లకు ఒక బాధ్యత ఉంటుంది. ల్యాండ్ ఎక్విజిషన్ తనే సొంతగా చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఎకనామికల్‌గానూ టెక్నికల్‌గాను ఫీజిబుల్‌గా కూడా డిజైన్స్‌ని తనే చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. కాంట్రాక్టర్ ఆ పనిని పూర్తి చేసుకునే దానికి అన్నీ తానై వ్యవహరించుకునే అవకాశం ఉంది కాబట్టి ఆ రోజు ఆ అవకాశం ఉంది. ఇప్పుడు మన అదృష్టం, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి గారి లాంటి వ్యక్తి ఇక్కడ ఉండగా ఎక్కడా కూడా ఒక్క రూపాయి కూడా అవినీతికి తావు లేని పరిస్థితుల్లో ఏ కాంట్రాక్టరైనా ఎవరైనా ట్రాన్స్‌పరెంట్‌గా ముందుకొచ్చి కోట్ చేసే దానికి ప్రీక్వాలిఫికేషన్ చాలా లిబరల్‌గా పెట్టారు. గతంలో టైమ్ పీరియడ్ 12 నెలలని పెట్టేవారు, కానీ అది పదేళ్లైనా పని పూర్తయ్యేది కాదు. ల్యాండ్ ఎక్విజిషన్ కూడా పూర్తయ్యేది కాదు. కేవలం కాంట్రాక్టర్ల మధ్య కాంపిటీషన్‌ను తగ్గించి, తమకు సంబంధించిన కాంట్రాక్టర్లకు మాత్రమే మేలు జరిగే విధంగా కార్యక్రమం జరిగేది. మన ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలో మనం లిబరల్‌గా టెండర్లను పిలుచుకుంటున్నాం కాబట్టి ఈ రోజు కేవలం మూడు నాలుగు నెలల వ్యవధిలో దాదాపు రూ.1480 కోట్లను ఆదా చేయడం జరిగింది. అదే విధంగా ట్రాన్స్‌పరెన్సీ గురించి చెప్పుకోవాలంటే గ్రామ సచివాలయం. గ్రామ సచివాలయాల్లో ఉద్యోగాలను ఇవ్వడమంటే బయట అంతా ప్రచారాలను చేశారు. ఆ ఎమ్మెల్యేకి ఐదు

లక్షలు ఇవ్వాలి, ఈ ఎమ్మెల్యేకి పది లక్షలు ఇవ్వాలి, ఈ రకంగా లక్షలులక్షలకు అమ్ముడు పోతున్నాయని ప్రచారం చేశారు. తీరా ఫలితాలను చూస్తే తెలిసిందేమంటే ఆయ్యా ఇంత బాగా జరుపుతారని మేమైతే అనుకోలేదని తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వాళ్లు తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తే వాళ్లు కూడా ఎంతో సంతోషించారు.

మ.3.30

ముఖ్యమంత్రి అంటే ఇలా ఉండాలి, ఇంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించారు అంటున్నారు. పారదర్శకంగా నిర్ణయం తీసుకున్నారు అన్నారు, అభినందనలు కూడా తెలియజేశారు. ఇసుక విషయంలో గత ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణలు అంత ఇంత కాదు. గత ప్రభుత్వ పరిపాలనలో ఏ శాసనసభ్యులను చూసినా, పార్లమెంట్ సభ్యులను చూసినా కూడా ఇసుక మీదనే బ్రతికే పరిస్థితి ఉండగా తరువాత ప్రాజెక్టులు వచ్చాయి. ఈ ప్రభుత్వం ఏ కాంట్రాక్టరు అయినా, ఎవరైనా సరే టన్ను కిలోమీటరుకు రూ.4.90తో ఎవరైనా రవాణా చేసుకోవచ్చు ఎవరైనా ఇసుక నిల్వ కేంద్రాలకు తీసుకురావచ్చని పిలుపును ఇచ్చిన ప్రభుత్వం ఇది. గత ఐదు సంవత్సరాల్లో వరదలు రాలేదు చాలా తక్కువ. గత ఆరు మాసాలుగా శ్రీశైలం జలాశయం ఆరు సార్లు నిండటం జరిగింది. గోదావరికి తరచూ వరదలు రావడం చూస్తున్నాం. అందువలన ఇసుక కొరత వచ్చిన మాట వాస్తవమే. రాష్ట్రవ్యాప్తంగా ఇసుక కొరతను అధిగమించి వినియోగదారులకు సరఫరా చేయగలిగామంటే అది పారదర్శక విధానం ద్వారా చేయగలిగాము. ఏ శాఖకు పనుల కోసం వెళ్లినా పనులు జరుగుతున్నాయి. అవినీతికి తావు లేదు. ముఖ్యమంత్రి గారు అవినీతి విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నారు మనం పనులు చేయాల్సిందే అని అధికారులలో భయం ఏర్పడింది. ఎప్పుడూ ఇటువంటి ముఖ్యమంత్రిని చూడలేదు. సోదర సభ్యులు చెప్పినట్లుగా సినిమాల్లో చూశాం, వ్యవస్థల్లో మార్పులు తీసుకు వస్తారు, అవినీతిని నిర్మూలిస్తారు అని చెప్పారు. నిజంగా సినిమాల్లో చూసిన విధంగానే అటువంటి ముఖ్యమంత్రి ఇప్పుడు వచ్చారు జగన్మోహన్ రెడ్డి, గారి నాయకత్వంలో పని చేస్తున్నందుకు మేమంతా గర్వపడుతున్నాం. ఎవరూ ఊహించని విధంగా రాబోయే ఐదు సంవత్సరాల్లో చేస్తారని చెప్పగలుగుతున్నాం. ఎందుకంటే అవినీతి రహిత, పారదర్శక పరిపాలన, ప్రభుత్వ సేవలు ఎప్పుడైతే ప్రజల ముందుకు వస్తుందో ఆ రోజు ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుంది. ఈ విధంగా ప్రజల్లో నమ్మకం పెరుగుతుందనే ప్రతిపక్షాలు ఉదయం సభ ప్రారంభం కాగానే సభను స్తంభింప చేస్తున్నారు. ప్రజా సమస్యలపై చర్చలు జరగడం లేదు. సభను పక్కదారి పట్టించే కార్యక్రమం చేస్తున్నారు. మీడియాను తమవైపుకు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ప్రజలు జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వానికి, ప్రభుత్వానికి అండగా నిలబడి ఉన్నారు. దిశ కేసు పొరుగు రాష్ట్రంలో జరిగినా కూడా మన రాష్ట్రంలో మహిళల భద్రతా చట్టం తీసుకువచ్చేందుకు సభలో బిల్లు ప్రవేశపెట్టింది ఈ ప్రభుత్వం. అటువంటి heroic image ను రాష్ట్రం తోపాటు జాతీయ స్థాయిలో గమనిస్తున్నారు. ఆ ప్రభుత్వం కంటే ముందుగా స్పందించి జీరో ఎఫ్ఐఆర్‌ను తీసుకువచ్చింది. చట్టం కూడా తీసుకు వస్తుంది. అంతే కాదు అధ్యక్షా, రివర్స్ బిడ్డింగ్

విషయంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏ విధంగా చేస్తున్నారో తెలుసుకోవాలని రాజస్థాన్ ప్రభుత్వం ఆసక్తిగా మన ప్రభుత్వాన్ని అడిగి తెలుసుకుంటుంది. మన ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిని దేశ వ్యాప్తంగా ప్రజలు గమనిస్తున్నారు. నలభై సంవత్సరాల పరిశ్రమ అని చెప్పుకునే మాజీ ముఖ్యమంత్రి నుండి నలభై సంవత్సరాల వయస్సు కలిగిన ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే కాదు దేశంలోనే మన రాష్ట్రం అగ్రగామిగా రాబోయే నాలుగు సంవత్సరాలలో ఉండబోతుంది. అందుకు మన ముఖ్యమంత్రి గారు చేస్తున్న అవినీతి రహిత పాలనే నిదర్శనమని చెప్పవచ్చు.

శ్రీ కరణం ధర్మశ్రీ(SRI KARANAM DHARMASRI): అధ్యక్షా, పారదర్శకత, అవినీతి నిర్మూలన, పూర్వ న్యాయ పరిశీలన రివర్స్ టెండరింగ్ షార్ట్ డిస్కషన్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు. అవినీతి లేకుండా నీతి, నిజాయితీగా, నిస్వార్థంగా నిరాడంబరంగా, పారదర్శకతతో కూడుకున్నటువంటి పరిపాలన అందించారని, పాలనాపరమైన ప్రతి అంశంలో నిబద్ధత కనిపించాలని బడుగు బలహీనులు కానీ అల్పసంఖ్యాక, అణగారిన వర్గాలకు గట్టి బధ్రత కల్పించాలని ఆశించారని, అందరికీ ఫలితాలు అందాలని దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న అన్నీ వర్గాలు ఆనందంతో జీవనం గడపాలని ఆకాంక్షతో, ఆర్ధతతో , అవినీతి లేని పరిపాలన ధ్యేయంగా, ఆరు నెలల్లో అంబరాన్ని అంటే సంబరాన్ని చేసుకునే ఒక అద్భుతమైన పరిపాలన అందిస్తున్నారంటే అది గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారేనని నొక్కి వక్కాణించి చెబుతున్నాను. ఆరునెలల పరిపాలనే అయినా అన్ని అనుబంధ వ్యవస్థలతో చూసుకున్నట్లైతే 60 స్కీమ్‌లు పెట్టారు. అందులో ఒక్కొక్కదానికి తొమ్మిది అనుబంధ స్కీమ్‌లు ఉన్నాయి. గతంలో ఒక పెన్షన్ ఏర్పాటు చేస్తే వృద్ధులకో, వికలాంగులకో, వితంతువులకో ఉండేవి. ఇప్పుడు తలసేమియా వ్యాధితో బాధపడే వారికి ఒంటరి మహిళకు, అలా లెక్కేసుకుంటూ పోతే అరవై రకాల పథకాలను ప్రవేశపెట్టారు మా నాయకులు. వారికి చెప్పాము త్వరత్వరగా ఇన్ని పథకాల వద్దు బాధ్యతగా చేద్దాం. సంవత్సరాల వారీగా పథకాలు తీసుకువచ్చి ఐదు సంవత్సరాల్లో నవరత్నాలు అన్నీ అమలు చేద్దామని అన్నాము. లేదులేదు ఇప్పటికే అలస్యం అయింది గతంలో లాగా ఓట్ల రాజకీయాలు కాదు, అవినీతి లేని నీతివంతవంతమైన పరిపాలన అందిద్దామన్నారు మా నాయకుడు. అందుకే మా నాయకుడు చెప్పారు, రంగు, మతం, కులం, పార్టీలు అంతకన్నా చూడమని చెప్పారు. జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కూడా చెప్పారు, “Only Option, No Corruption” అన్న నినాదంతో ముందుకు పోయారు. గత ప్రభుత్వ హయాంలో వచ్చిన నీరుచెట్టు, నీరు మీరు వంటి పథకాలు వారికే జ్ఞాపకం ఉండవు. దీపం అన్నారు ధూపం అయింది, ఆదరణ నిరాదరణ అయింది, మంగలి కత్తి అన్నారు, చాకలి పెట్టె అన్నారు, మహిళకు పొయ్యి అన్నారు, ఇంటి ముందున గొయ్యి అన్నారు. వారికే జ్ఞాపకం లేని పథకాలన్నీ ఆవిరి అయ్యాయి. అన్నింటా అవినీతి మయం. మా ప్రభుత్వం ఆరునెలల కాలంలోనే క్షేత్ర స్థాయి వరకు నీతి వంతమైన పరిపాలనతోపాటు గౌరవంతో కూడుకున్నటువంటి భయం అభయం ఉంది. అవినీతి రహిత నీతివంతమైన పాలన అందిస్తున్నాము. అధికారులలోనూ ప్రజాప్రతినిధులలోనూ మంచి వాతావరణం

కనిపించే విధంగా పరిపాలన అందిస్తున్నటువంటి మాట వాస్తవమా, కాదా ఆలోచించాలని కోరుతున్నాను. ఎన్‌సీఏ సంస్థ అవినీతిలో మన రాష్ట్రం మొదటి స్థానం అని గతంలో అంటే, అది చూసే మన గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. అక్షర క్రమంలో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్, అక్షరాస్యతలో మొదటి స్థానంలో ఉండాలి, అవినీతి నిర్మూలనలో మొదటి స్థానంలో ఉండాలి అని చెప్పారు. అందుకే ఒక కవి చెప్పారు "తప్పుచేసిన తప్పును ఒప్పుకున్నప్పుడు ఆ తప్పు తిప్పలు తప్పి గొప్పవయ్యాయని" చెప్పారు. ఈ రోజుకు కూడా పారదర్శకంగా చర్చలు జరుగుతున్న ఈ సభలో... గతంలో అవినీతి పరిపాలన అందించామని చెప్పనక్కర లేదు, నీతివంతమైన పరిపాలన అందించలేకపోయాము., పారదర్శకతతో కూడకున్న పరిపాలన అందించలేకపోయామని తప్పును ఒప్పుకుంటే చాలా గొప్పగా, మంచిగా ఉంటుందని ఈ సందర్భంగా విన్నవించుకుంటున్నాను. తెలుగుదేశం పాలనలో అవినీతి జరిగిందని బలంగా నాటుకు పోయింది. ఇది అమరావతా అవినీతా అనే భ్రమలో ఉన్నటువంటి పరిస్థితిని గమనించుకోవాలి.

మ. 3.40

ముఖ్యమంత్రిగారు తన స్థాయిలో గానీ, మంత్రిగారి స్థాయిలో గానీ, ఎమ్మెల్యే స్థాయిలో గానీ చిత్తశుద్ధి ఉంటే 50శాతం కరప్షన్ మనం కంట్రోల్ చేయొచ్చని చెప్పారు. దానినే క్షేత్రస్థాయిలోకి మనం తీసుకెళ్లినట్లయితే పెద్దలందరూ కూడా ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకూ నీతిగా ఉన్నారనే ఒక సంకల్ప బలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి మిగిలిన 50శాతం ఆటోమేటిక్‌గా కంట్రోల్ అయిపోతుంది. అవినీతి లేకుండా చేయాలనేది గౌరవ ముఖ్యమంత్రిగారి సత్‌సంకల్పం. కాబట్టి ఈ ఆరు నెలల్లో చూడండి, ఒక్క అవినీతి అయినా సరే జరిగిందా? ఈరోజు ఒక్కరిమీద అయినా అవినీతి, ఆరోపణ చేయగలిగారా ప్రతిపక్షంలో ఉన్నవాళ్లు? చెప్పలేరు. ఎందుకంటే చెప్పడానికి ఏమీ లేదు. ఈరోజు పరిస్థితులు అలా ఉన్నాయి. ఏంటి ఇంత మార్పు అని. ఎందుకంటే స్వర్గీయ రాజశేఖరరెడ్డిగారు ప్రజల గుండెల్లో ఈరోజు కొలువై, దేవుడై ఉన్నారంటే ఆరోజు సంతృప్తికరమైన శాచురేషన్ విధానంలో ప్రవేశపెట్టిన పథకాలు. ఆరోజు కూడా పార్టీలకు అతీతంగా చేశారు కాబట్టే ఈరోజు దేవుడై, కొలువై ఉన్నారు. అదే రీతిలో మన జగన్మోహన్‌రెడ్డిగారు కూడా అదే పరిపాలన అందించాలనే ఉద్దేశంతో ప్రతి ఇంటివద్దకే పరిపాలన అందించాలని, ప్రతి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందివ్వాలనే సదుద్దేశంతో ఈరోజు ఒక మంచి గ్రామ సచివాలయ వ్యవస్థను, గ్రామ వాలంటీర్లను పెట్టారు. వాళ్లూ గతంలో పెట్టారు. జన్మభూమి అన్నారు, కర్మ భూమి అన్నారు, మర్మ భూమి అన్నారు. ఏ భూములు కూడా, అవన్నీ కూడా కరప్షన్‌తో కూడుకున్నవి కాబట్టే వాళ్లు ఎక్కడ పెట్టాలో అక్కడ పెట్టారు. ఈరోజు గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ఒక అద్భుతమైన పని చేశారు. ఇక్కడ ఎందుకు చెబుతున్నానంటే మనం ఒక మాట ఆలోచించాలి. మండల వ్యవస్థలో ఒక మండలంలో 30 పంచాయతీలుంటే, 30 పంచాయతీలకు ఒక ఎండీఓ, ఎమ్మార్వో, ఎస్ఐ, డిఇ, ఎఇ అందరూ కలిపి 20 మంది అధికారులుంటారు. కానీ జగన్మోహన్‌రెడ్డిగారు ఒక పరిపాలనా వ్యవస్థను తీసుకువచ్చి గ్రామ సచివాలయాల్ని, వార్డు సచివాలయాల్ని, గ్రామ

వాలంటీర్లను ఏర్పాటుచేసి ఒక్కొక్క గ్రామానికి 20మంది ఉద్యోగులను పెట్టి నీతిగా, నిజాయితీగా, నిక్కచ్చిగా, నిస్వార్థంగా, నిరాడంబరమైన వ్యవస్థను నిర్మాణం చేసి నిర్మాణాత్మకమైన ధోరణితో ఈరోజు ప్రభుత్వ ఫలాలన్నీ కూడా ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి, ప్రతి కుటుంబానికి అందించాలనే ఉద్దేశంతోనే ఒక్కొక్క గ్రామానికి 20మందిని పెట్టారు. (బెల్)

అధ్యక్షా, ఒక్క రెండు నిమిషాలు. ఇక్కడ ఒక మాట చెప్పాలి. ఎందుకంటే ప్రజల వద్దకు పరిపాలన అందిస్తున్నారు. ప్రతి ఇంటి వద్దకు పాలనా వ్యవస్థను తీసుకెళ్లారు. ఇది ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉంది. అందుకనే నేను ఒక మాటగా చెబుతున్నాను. ఎందుకంటే గతంలోలాగా మండలానికనో, జిల్లా కేంద్రానికనో, ఎమ్మార్వో ఆఫీసుకో ఎవరూ కూడా ప్రదర్శనలు చేయక్కర్లేదు. ఎవరైతే లబ్ధిదారుడు, ఎవరైతే అర్హుడు ఉంటాడో, వాళ్ల చుట్టూ ప్రదర్శన చేసే అవకాశం ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు గ్రామ వాలంటీరు ద్వారా అవకాశం కల్పించారు.

ఈరోజు రివర్స్ టెండరింగ్. **Judicial preview** విషయం గురించి కూడా మనం ఇక్కడ ఒక మాట మాట్లాడుకోవాలి. దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలకు మేలు జరగాలని, అలాగే ప్రజాస్వామ్య వ్యవస్థ ఫరిడవిల్లాలని, పారదర్శకతతో పరిపాలన కొనసాగాలనే ఉద్దేశంతో టెండర్లపై జుడీషియల్ ప్రివ్యూ ఏర్పాటుచేసిన ఏకైక ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం. ఎందుకంటే హైకోర్టు చీఫ్ జస్టిస్ నియమించినవారు ఎవరైతే ఉంటారో వాళ్ల ఆధ్వర్యంలోనే జుడీషియల్ ప్రివ్యూ ఏర్పాటుచేసి న్యాయసమీక్ష చేయాలని. ఎందుకంటే రూ.10లక్షలు దాటితే జుడీషియల్ ప్రివ్యూకు ముందుగానే జడ్జిగారు టెండరు పత్రాలు, ఆ తర్వాత ఏవైనా మంచి సలహాలు, సూచనలు తీసుకోవడం గాని, అలాగే సూచనలు ఖరారు కాగానే పబ్లిక్ డొమైన్‌లో పెట్టడం, టెండరింగ్ విధానం గురించి, రివర్స్ టెండరింగ్ ప్రవేశపెట్టడం ఇవన్నీ కూడా జుడీషియల్ ప్రివ్యూ కింద వస్తాయి. అదే రూ.100కోట్లు దాటితే అవన్నీ కూడా ఏర్పాటుచేసే విధంగా ఇవాళ రివర్స్ టెండరింగ్ పెట్టారు. ఈరోజు రివర్స్ టెండరింగ్ విధానం వల్ల ఒక భద్రత, ఒక బాధ్యత, ఈ వ్యవస్థలో పెరిగింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే కోట్ల రూపాయలు స్వాహా చేయించి ప్రభుత్వ ఖజానాకు గండిపెట్టి, ప్రభుత్వ పెద్దలను ప్రలోభ పెట్టి, ప్రాపర్టీలను పెంచుకోవాలనే ఆత్రుత పడే బడాబాబులకు ఈరోజు దడ పుట్టించే కార్యక్రమం ఈ రివర్స్ టెండరింగ్ అనడంలో ఎటువంటి సందేహం లేదు.

ఎందుకంటే వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తూ ఈరోజు అవస్థలు పడుతున్న సామాన్య ప్రజల తాలూకు అలసత్వాన్ని వాళ్లు ఎన్‌క్యాష్ చేసుకుంటూ పెద్దపెద్ద కాంట్రాక్టర్లు వాళ్ల ఇమేజ్‌ని ప్రభుత్వంలో కొంత మేనేజ్ చేసి ఏదోరకంగా మొబిలైజ్ చేసి ప్రజాస్వామ్యం యొక్క డబ్బుని మొత్తం కొల్లగొట్టింది చూశాం. ఇందాక పెద్దలు రాంబాబుగారు చెప్పారు. క్లబ్బులు, నిబ్బులన్నారు. క్లబ్బులు, నిబ్బులు చూపించుకుంటూ డబ్బులు సంపాదించే వ్యవస్థలు గతంలో ఉండేవి. ఈరోజు అలా కాదు. మద్యపాన నిషేధాన్ని దశలవారీగా తీసుకొస్తున్నారంటే దానిలో మీరు చూసే ఉంటారు. మన ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంత క్రైం రేటు తగ్గింది, లా అండ్ ఆర్డర్ సమస్య తగ్గింది, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తగ్గాయి, గతంలో పెళ్ళిళ్లకు వెళితే చుక్కేస్తే చాలు వాడికి ఇంగ్లీషు ఎక్కడినుంచో వచ్చేస్తుంటుంది. What are you talking అనేవాడు. పరిస్థితులు అలా ఉండేవన్నమాట. చుక్కేస్తే చాలు అలా ఉండేది, కానీ ఈరోజు అలా కాదు. సాయంత్రం బ్రహ్మాండంగా మీటింగ్‌లు పెట్టుకునే అవకాశం ఈరోజు మనకు దొరికింది. అందుకనే మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఇలాంటి అవకాశాలకు ఎట్టి పరిస్థితిలో తావులేకుండా ఒక పటిష్టమైన తోవ నిర్మించేందుకు రూపకల్పన చేశారు.

మన రాష్ట్ర ఖజనాకు ఎంతో ఆదాచేసిన రివర్స్ టెండరింగ్ గురించి ఒక మాట చెప్పాలి. పోలవరం హెడ్‌వర్క్స్ ద్వారా రూ.782కోట్లు, లెఫ్ట్ కనెక్టివిటీ ద్వారా రూ.58కోట్లు, అలాగే జెన్‌కో బొగ్గు రవాణా ద్వారా రూ.186కోట్లు, అర్బన్ హౌసింగ్ నిర్మాణంలో రూ.106కోట్లు, అల్లూరి పవర్ ప్రాజెక్టు ద్వారా రూ.68కోట్లు, ఇలా మొత్తం రూ.1486కోట్లు ఆదా అయింది. ఈ డబ్బు అంతా ఎవరిది ప్రజలది. నిజంగా గానీ మనం రివర్స్ టెండరింగ్ పెట్టకపోతే వాళ్లు నొక్కేసును, ఒకరకంగా బుక్కేసును అని మాత్రం ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

అంతేకాదు, చివరిగా ఇప్పుడు "14400" కాల్‌సెంటర్ ఏర్పాటుచేశారు. ఎక్కడైనా, ఎవడైనా తప్పుచేస్తే, అవినీతికి పాల్పడితే ఇమ్మీడియట్‌గా కాల్‌చేయమని చెప్పారు. ఇలాంటి వ్యవస్థ ఎంత బృహత్తరమైన పథకం, ఎంత మహోత్తరమైన పథకం, ఎంత ఉత్తమమైన ఆలోచనా సరళి, ఈ పరిపాలనా సంస్కరణలను తీసుకొచ్చి ఎవరు తప్పుచేసినా అవినీతికి అవకాశం లేకుండా ఈ కాల్‌సెంటర్‌ను ఏర్పాటుచేయడం. (బెల్)

చైర్మన్ (CHAIRMAN) : కంక్లూడ్ చేయండి.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): అధ్యక్షా, రెండే నిమిషాలు, అయిపోయింది. అక్కడెక్కడ చూసినా సరే అందరూ ఒకటే అన్న విధానంతో ఈరోజు జీరో ఎఫ్ఐఆర్ విధానం ఏర్పాటుచేయడంలో గానీ, రేషన్‌కార్డు విధానంలో గానీ, ఆరోగ్యశ్రీ ఏర్పాటుచేయడంలో గానీ ఇవన్నీ కూడా ఎన్నో కార్యక్రమాలు చేసి, మనం ఎప్పుడైతే రిపోర్టు ఇచ్చామో, అవన్నీ ఇమ్మీడియట్‌గా 15రోజుల నుంచి 30రోజుల లోపు సార్టవుట్ చేసే కార్యక్రమం పెట్టారు.

ఈరోజు రాజధాని పేరు చెప్పి అమరావతి అన్నారు, భ్రమరావతి అన్నారు. ఈరోజు గందరగోళం సృష్టించారు. రోజుకొక డిస్‌ప్లేలు. డిజిటల్ బొమ్మ చూపించి, రోజుకొక బొమ్మ, రోజుకొక దిమ్మ శంకుస్థాపన చేయడం, శంకుస్థాపన చేసి ఓహో గ్రాఫిక్స్‌తో అవన్నీ కూడా గ్రాఫ్ స్టార్ట్ చేస్తున్నారు అనుకున్నారు గానీ, అమరావతికి వచ్చిన తర్వాత తెలిసిందన్నమాట ఇదంతా కూడా బూటకమే, ఇదంతా నాటకమే అని క్లియర్‌గా తేటతెల్లమైన సంగతి మొన్న తెలిసింది.

అలాగే ఇసుక విధానంలో కూడా "14500" టోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటుచేసి ప్రతి గ్రామంలో కూడా హాయిగా, ఆనందంగా మంచిగా ఉండాలని చేస్తున్న కార్యక్రమంలో ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు మళ్లీ అవినీతిని అరికట్టాలని రేపు ఫిబ్రవరి నుంచి కూడా అక్కడ IIM Ahmedabad తో ఒప్పందం కూడా చేసుకున్న పరిస్థితి. మరి ఇలాంటి నిర్మాణాత్మకమైన మార్పులను చూపించడం కోసం 3,648కిలోమీటర్ల పాదయాత్ర చేసిన జగన్మోహన్‌రెడ్డిగారు "నేను ఉన్నాను, నేను విన్నాను" అనే కార్యక్రమం ద్వారా ఈరోజు అన్ని ప్రభుత్వపరమైన కార్యక్రమాలను ఏర్పాటుచేసి నాడు-నేడు, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ, కంటివెలుగు, రైతుభరోసా, మద్యపాననిషేధం, వైఎస్సార్ ఆసరా-అందుకోరా సోదరా అనే నినాదంతో ముందుకువెళ్తున్న మన నవయుగ ముఖ్యమంత్రికి ఆంధ్రప్రదేశ్ బలహీనవర్గాల తరపునుంచి మేం జోహార్లు తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు, హ్యాట్సాప్ తెలియజేస్తూ ఈరోజు భావితరాల వారందరికీ కూడా ఆయన ఒక ఆదర్శమైన ముఖ్యమంత్రి అని తెలియజేస్తూ, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

చైర్మన్ (CHAIRMAN) ః నిమ్మల రామానాయుడుగారు. మీరు 5 నిమిషాల్లో ముగించాలి. ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోండి. 5 నిమిషాల్లో క్లోజ్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రారంభించండి.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU)ః సర్, ఈ సబ్జెక్టు మీద చర్చ ప్రారంభించి ఇప్పటికి రెండు గంటలు అయింది. ప్రతిపక్షం నుంచి ఎవరు మాట్లాడలేదు. టైం లిమిట్ పెడితే ఎలా? రెండు గంటలు. మీరు ఇప్పుడు ఒకదాని గురించి చెప్పినప్పుడు...

చైర్మన్ (CHAIRMAN)ః మీరు 5నిమిషాల్లో క్లోజ్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రారంభించండి.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) ః అది కరెక్ట్ కాదు సార్. ఈరోజు రివర్స్ టెండరింగ్ మీద చర్చ పెట్టిన సందర్భంగా నీటిపారుదల శాఖామాత్యులు మాట్లాడుతూ దీనిమీద పెద్దయెత్తున్న అవినీతి జరిగిందని మాట్లాడటం జరిగింది. ఈ చర్చలో పాల్గొని కనీసం ప్రతిపక్షం అడిగేదానికి ఆయన కూర్చొని సమాధానం చెప్పడానికి కూడా ఇవాళ ఆ నీటిపారుదల శాఖామంత్రిగారికి ఓపిక లేదూ అని అంటే కచ్చితంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నీటిపారుదల శాఖ మీద ఏవిధమైన శ్రద్ధ లేదు.

చైర్మన్ (CHAIRMAN) ః ప్రభుత్వం తరఫునుంచి కేబినెట్ మంత్రులు ఉన్నారు. వాళ్లు నోట్ చేసుకుంటారు.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU)ః రివర్స్ టెండరింగ్ అనేది కేవలం, సార్ సంబంధిత శాఖ మీద మీరు చర్చ పెట్టినప్పుడు చిత్తశుద్ధి ఉండాలి.

(మైకు కట్ చేయబడింది)

అంటే ఈ ప్రభుత్వానికి రివర్స్ టెండరింగ్ మీద కేవలం ఏదైతే సంబంధిత మంత్రిగారు...

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO (NANI) : అధ్యక్షా, నీటిపారుదల శాఖామంత్రి లేరు, ఇంకొక మంత్రి లేరు అని కాదు, ఇది ప్రభుత్వం. ఆయన చెప్పిన ప్రతీదానిని కూడా ఈ ప్రభుత్వం స్వీకరిస్తుంది. ఆలెక్కకు వస్తే ప్రతిపక్ష నాయకుడు కూడా సభలో లేరు. ముఖ్యమంత్రిగారికి విశాఖపట్టణంలో అంతకుముందే ఫిక్స్ అయిన ప్రోగ్రామ్స్ ఉన్నాయి.

చైర్మన్ (CHAIRMAN) ః ప్రభుత్వం తరఫున మంత్రులున్నారు.

మ.3.50

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI) ః అధ్యక్షా, వీళ్లతో (ప్రతిపక్షం) ఇదే సమస్య అధ్యక్షా, సబ్జెక్ట్ చెప్పరు. అనవసర విషయాలకు వెళతారు.

చైర్మన్ (CHAIRMAN) ః ప్రభుత్వం తరఫున ఇద్దరు, ముగ్గురు మంత్రులు సభలో ఉన్నారు. సమయాన్ని వృథా చేయకుండా మాట్లాడండి రామానాయుడు గారు.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI) ః అధ్యక్షా, నీటిపారుదల శాఖ మంత్రి గారు సభలో లేరని సభ్యులు రామానాయుడు గారు చెబుతున్నారు, అలాంటప్పుడు వాళ్లు మాట్లాడడం ఎందుకు, కూర్చోమనండి అధ్యక్షా.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU)ః సంబంధిత మంత్రి గారు సభలో ఉంటే రివర్స్ టెండరింగ్‌పై మాకు సరైన సమాధానం వస్తుందని అంటున్నాను.

(కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నారు వీళ్లు అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) అన్నారు)

చైర్మన్ (CHAIRMAN) ః సభలో మంత్రులు ఉన్నారు కదా, సమాధానం ఇస్తారు. ప్రభుత్వం నుంచి సమష్టి బాధ్యత మంత్రులకు ఉంటుంది, మాట్లాడండి.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU)ః రివర్స్ టెండరింగ్ ద్వారా ప్రభుత్వానికి చాలా ఆదా చేస్తున్నామని ఇప్పుడే మంత్రివర్యులు చెప్పారు. రివర్స్ టెండరింగ్ అంటే కేవలం రిజర్వ్ టెండరింగ్‌గా, తమకు కావలసిన కాంట్రాక్ట్ సంస్థ ఏదైతే ఉందో దానిని ముందుగా రిజర్వ్

చేసుకొని ఆ కాంట్రాక్టర్ ద్వారానే రివర్స్ టెండరింగ్ చేస్తున్నారు. దీని వల్ల రివర్స్ డెవలప్‌మెంట్‌గా చేస్తున్న పరిస్థితులున్నాయి. (బెల్)

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH)ః మనం మాట్లాడేటప్పుడు, ఏదైనా విషయం చెప్పేటప్పుడు అర్థం ఉండాలి. రివర్స్ టెండరింగ్ అంటే రేటు తగ్గుతూ వస్తుంది. అంటే ఉన్న రేటు కంటే తక్కువగా వస్తుంది.

(అధికార, విపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది)

ఉదాహరణకు, గౌరవసభ్యులకు సులభంగా అర్థం కావాలంటే రూ.100 లకు కాంట్రాక్టర్లు ఇప్పటికే టెండర్ కోట్ చేసివుంటే రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.85 లకే వస్తుంది. అది ఎక్కడైనా గానీ కావలసిన వాళ్లకు ఇవ్వడానికి వీలు అవుతుందా? వాళ్లకు (ప్రతిపక్షం) రివర్స్ టెండరింగ్ కాన్సెప్ట్ అర్థం అయినట్లు లేదు.

(మేము మాట్లాడుతున్నప్పుడు, మేము అడిగే వాటికి మంత్రి గారు రాసుకొని సమాధానం చెప్పమనండి అని ప్రతిపక్ష సభ్యులు రామానాయుడు గారు అన్నారు)

(చిల్లరకొట్టు కాదు రాసుకోడానికి అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) అన్నారు)

చైర్మన్ః సభలో ఇరిగేషన్ మంత్రి గారు కూడా ఉన్నారు, రామానాయుడు గారూ మాట్లాడండి.

(సభ్యులు రామానాయుడు గారు అడిగిన సమాచారానికి సమాధానం చెబుతానని, తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని ఇరిగేషన్ మంత్రి గారు గౌరవ ప్యానల్ స్పీకర్ గారిని కోరారు)

రామానాయుడు గారు, మీరు ఇరిగేషన్ మంత్రి గారు సభలో లేనపుడు మాట్లాడారు, ఆయన సభలోకి వచ్చారు, సమాధానం చెబుతారు, మంత్రి గారు మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి

శ్రీ పోలుబోయిన అనిల్‌కుమార్ (SRI POLUBOINA ANILKUMAR)ః చర్చ చాలా సేపటి నుంచి జరుగుతోంది, సభలో బాగా చలిగా ఉంది, వాష్‌రూంకు వెళ్ళాను. అంతలోగా నేను లేనని ఎందుకు టెన్షన్.

చైర్మన్ (CHAIRMAN) ః రామానాయుడు గారూ, మాట్లాడండి, మీరు ఐదు నిమిషాల కన్నా ఎక్కువగా ఇవ్వాలని అన్నారు, అనవసరమైన మాటలతో సమయం వృథా చేస్తున్నారు, ఇప్పుడు సమయం నాలుగు అయింది, సబ్జెక్ట్‌లోకి వచ్చి మాట్లాడండి.

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU)ః రివర్స్ టెండరింగ్ అని ఏదైతే అంటున్నారో అది రిజర్వ్ టెండరింగ్‌లాగా ఉంది.

పోలవరం ప్రాజెక్ట్ ఉంది, ఇది కరవురహిత రాష్ట్రంగా మార్చే ప్రాజెక్ట్ అని మనకందరికీ తెలుసు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో చాలా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఏ ప్రాజెక్ట్ అయినాసరే నదికి అడ్డంగా ఆనకట్ట నిర్మాణం చేస్తాం కానీ పోలవరం ప్రాజెక్ట్ విషయంలో నదిని డైవర్ట్ చేసి నిర్మాణం చేస్తున్నాం. అక్కడ ఉన్న సాయిల్, అక్కడ మందపాటి ఇసుక పొరలు ఉన్నాయి. సాయిల్ కండీషన్స్‌పై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

అత్యంత లోతైన, పొడవైన డయాఫ్రంవాల్, 100 మీటర్ల లోతు, 1440 మీటర్ల పొడువు డయాఫ్రంవాల్ నిర్మాణం చేసుకుంటున్నాం. అదేవిధంగా కాఫర్ డ్యాంలో జెట్ గ్రౌటింగ్ జాగ్రత్తగా తీసుకుంటున్నాం. ఇవన్నీ నేను ఎందుకు చెబుతున్నానంటే ఇన్ని జాగ్రత్తలు మనం తీసుకొని పోలవరం ప్రాజెక్టుని నిర్మాణం చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి గతంలోనున్న కాంట్రాక్టును రద్దు చేసి, రివర్స్ టెండరింగ్ ద్వారా దాదాపు రూ.780 కోట్లు ఆదా చేస్తున్నామని గౌరవ మంత్రివర్యులు చెప్పారు. గతంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు, కిరణ్ కుమార్ రెడ్డి గారు ఎవరు టెండర్స్ పిలిచినా కూడా ఆనాటి టెండర్ కండీషన్స్ ఏవైతే ఉన్నాయో, వాటిని మార్చి రివర్స్ టెండరింగ్‌కు పిలవాల్సిన అవసరం ఏమి వచ్చిందని మీద్వారా మంత్రివర్యులను అడుగుతున్నాను.

ముందుగా టెక్నికల్ బిడ్ చూసి, తరవాత ధరను చూస్తాం. కానీ ఇప్పుడు రివర్స్‌లో ముందు బిడ్ ధరను చూసి టెక్నికల్ బిడ్‌కు రెండవ ప్రాధాన్యత ఇచ్చారు. గతంలో similar work అంటే పోలిన పని చేసివుండాలి అనే అనుభవం ఉండాలి, ఆ similar పదాన్ని ఈనాడు తొలగించారు. 960 M/w Hydel Power Project ఉంది, అందులో యాభై శాతం అంటే 480 మెగావాట్లు చేసిన అనుభవం ఉండాలి. ఈ క్లాజ్‌ను కూడా తొలగించారు. అదేవిధంగా బ్యాంక్ గ్యారంటీ, cash credit facility that too from Rs.193 crores to Rs.111 crores, ఇవన్నీ నేను ఎందుకు చెబుతున్నానంటే ఇంత అత్యంత అవసరమైన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి రీటెండరింగ్‌కు పిలిచేటప్పుడు ఈ కండీషన్‌ను ఎందుకు తగ్గించాల్సివచ్చిందో అడుగుతున్నాను. ఈ రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.782 కోట్లు ఆదా చేస్తున్నామని చెబుతున్నారు.

(బెల్)

In 2017-18, Hydel Power Project లో ఎల్ వన్‌గా నవయుగ కంపెనీ పాల్గొనింది, రూ.3,220 కోట్లు నవయుగ కోట్ చేశారు, ఎల్ టూగా మెగా ఇంజనీరింగ్ కంపెనీ రూ.3,455 కోట్లతో ఆరోజు కోట్ చేశారు. రూ.3,455 కోట్లతో కోట్ చేసిన మెగా ఇంజనీరింగ్ ఈనాడు ఈ ప్రభుత్వం

పిలిచిన టెండర్‌లో కేవలం రూ.2,810 కోట్లకు కోట్ చేశారు. సాధారణంగా రెండు సంవత్సరాల తరవాత ఖర్చులన్నీ కూడా పెరుగుతాయి, దగ్గర దగ్గరగా రూ.645కోట్లు పెరగాల్సివుంది, అంటే ఒకే సంస్థ రూ.645 కోట్లకు ఎందుకు తక్కువకు వేశారో చెప్పమని నేను ఈ ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను. (మైక్ కట్ చేయబడింది)

శ్రీ పోలుబోయిన అనిల్‌కుమార్ (SRI POLUBOINA ANILKUMAR): అధ్యక్షా, మొట్టమొదటగా రివర్స్ టెండరింగ్‌కు పిలిచింది పోలవరం టన్నెల్ చేయడానికి MAX Infra Limited, గతంలో వాళ్ల ప్రభుత్వంలో టన్నెల్ చేయడానికి 4.77 శాతం ఎక్సెస్‌కు ఇచ్చారు. మా ప్రభుత్వం వచ్చిన తరవాత మొదటి టన్నెల్‌కు టెండర్ పిలిచాం. అందులో ఆరు సంస్థలు పాల్గొంటే, గతంలో 4.77 శాతం ఎక్సెస్‌కు ఎవరికైతే టెండర్ కట్టబెట్టారో, అదే కంపెనీ 15 శాతానికి తగ్గించి కోట్ చేశారు. రిజర్వ్ ఎక్కడ ఉందని అడుగుతున్నాను.

ఏదైతే రూ.553 కోట్లతో వెలిగొండ ప్రాజెక్ట్‌కు గతంలో కోట్ చేశారో, ఇది కూడా 4.5 శాతం ఎక్సెస్, గతంలో తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులుగా ఉన్న సి.ఎం.రమేశ్ గారి కంపెనీ రిత్విక్ కంపెనీ. ఎన్నికలు అయిన వెంటనే సేఫ్‌గార్డ్ కోసం ఆయన్ను బీజేపీలోకి పంపారు. దానికి సంబంధించి మళ్లీ టెండర్ పిలిచాం. అందులో రిత్విక్ కంపెనీ కూడా పాల్గొంది. 4.5 శాతం ఎక్సెస్ కాకుండా 6.5 శాతం తక్కువకు పాల్గొంది. అంటే 11 శాతం ఆ కంపెనీయే తగ్గింది.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

(నేను అడుగుతున్న దానికి సమాధానం చెప్పండి అని ప్రతిపక్ష సభ్యులు రామానాయుడు గారు అన్నారు)

తొందరెందుకు పడతారు, అన్నీ చెబుతాను, ముందుంది క్రోకొడైల్ ఫెస్టివల్.

(సభలో నవ్వులు)

రెండురోజుల క్రితం నెల్లూరులో అల్తూరుపాడు రిజర్వాయర్‌కు టెండర్స్ పిలిచాం. HES Company పాల్గొంది, గతంలో 4.6 ఎక్సెస్ వేసిందో ఇప్పుడు రివర్స్ టెండరింగ్‌లో దాదాపు 25 శాతం తక్కువకు పాల్గొంది.

(షేం..షేం.షేం.. అని అధికారపార్టీ సభ్యులు అన్నారు)

అయినా వారికి టెండర్ రాలేదు. ఇవే కంపెనీలు గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎక్సెస్ ధర వేసి కోట్ చేశారు, వాళ్లే టెండర్స్‌ల్లో పాల్గొన్నారు. ప్రతిపక్ష సభ్యులు రామానాయుడు గారి చింత చూస్తున్నాను, అబ్బా... పోలవరం ఆగిపోయిందని పాపం గింజుకుంటున్నాడు, చించుకుంటున్నాడు.

సా.4.00

ఆరు నెలల నుంచి రచ్చ చేశారు. మేము పోలవరం పైన మేము రివర్స్ టెండరింగ్‌కి వెళ్తామని ఆరోజు చెప్పాం. నవయుగ సంస్థను మేము టెండర్‌లో పాల్గొనవద్దని చెప్పలేదు. వెలిగొండలో, రిత్విక్, మాక్స్, ఆల్తురుపాడు హెచ్ఈఎస్ పాల్గోన్నాయి. ఇంకొక సంస్థలో వారు పాల్గోనరు. ఏదైతే బిడ్డింగ్‌కి సంబంధించి వీళ్లు టైప్ చేసి పెట్టారో నవయుగ నామినేషన్‌లో తీసుకుంది గానీ టెండరింగ్‌కి వెళ్లలేదు. అప్పుడే ట్రాన్సపరెంట్‌గా వెళ్లుంటే అంత ప్రాబ్లం ఉండేది కాదు. వీళ్లు నామినేషన్ ఇష్టానుసారంగా చేశారు. ఇందాక ఆయన ఎందుకు క్రెడిట్ ఫెసిలిటి తగ్గించారని అడిగారు. అప్పుగా ఇవ్వాల్సింది తగ్గిస్తే వీళ్లకు బాధేమిటి?

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(అసత్యాలు మాట్లాడుతున్నారని ప్రతిపక్షసభ్యులు అన్నారు.)

హైడల్ ప్రాజెక్టుకి అడ్డంగా 700కోట్ల రూపాయల ప్రాజెక్టు లూటీ జరిగింది. మీ ప్రభుత్వంలో ఎందుకు తగ్గిందని అడిగారు, మా ప్రభుత్వంలో ఎందుకు తగ్గిందంటే పర్సెంటేజ్ తీసుకునే వాళ్లు లేరు. మా ముఖ్యమంత్రిగారి దగ్గరనుంచి మా వరకు కూడా పర్సెంటేజ్‌లు ఆశించడం లేదు. మేము ఎవరం కూడా పర్సెంటేజ్‌లు తీసుకోవడం లేదు కాబట్టి ఏ వర్కు అయినా వీరు రేటు కట్టారు. చిన్న బాబుకింత, పెదబాబుకింత, ఇంకొక బాబుకింతా అని లెక్కలు కట్టారు.

(ప్రతిపక్షసభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

పాపం ఇవన్నీ తడిసి మోపై ఆ **excess** అమౌంట్‌ని వెనక్కి వేసుకుంటున్నారు. కానీ మాప్రభుత్వం వచ్చిన తరవాత ముఖ్యమంత్రిగారు ఈరోజు ప్రభుత్వానికి ఆదా చేయాలి. ప్రభుత్వానికి సంబంధించి మనం ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలి. కరప్షన్ ఉండకూడదని చెప్పిన తరవాత ఏ సంస్థ అయినా సంతోషంగా వచ్చి మంత్రులకు, ముఖ్యమంత్రికి శాసనసభ్యులకు ఎవరికీ మేము డబ్బులు ఇవ్వాల్సినవసరం లేదు కాబట్టి 6,7 సంస్థలు పోటాపోటిగా వచ్చి 15,20శాతం తక్కువకి ఇచ్చి వర్కులు సాధించుకుంటున్నాయి. ఇందాక ఒకాయన హైడ్రో పవర్‌లో మెగా సంస్థ ఉంది అప్పుడెందుకు ఇవ్వలేదని అడిగారు? ఈరోజు ఆ 700కోట్ల రూపాయలు మీకు ఇచ్చే అవసరం మాకు లేదు. కాబట్టి మీకు ఐదారు వందల కోట్ల రూపాయలు ఇవ్వలేక, ఓరి నాయనా వీళ్లు ఎక్కడికి వెళ్లాలని చెప్పి ఆ నవయుగకి 4,5శాతం **excess** ఇచ్చి ఉంటారు. ఈరోజు మా ముఖ్యమంత్రి ట్రాన్సరెంట్‌గా అవినీతి చేసేది లేదు, మాకు కమీషన్లు అవసరం లేదన్నారు. కాబట్టి వారు సంతోషంగా టెండర్ తక్కువకి ఇవ్వడం జరిగింది.

ఇంకొకటి కూడా చెప్పారు. క్రెడిట్ తగ్గించారని అన్నారు. క్రెడిట్ తగ్గిస్తే ఇబ్బంది ఏముంటుంది? 160కోట్ల రూపాయలు ఇచ్చేది 110కోట్ల రూపాయలు క్రెడిట్ పెడితే ఇబ్బంది ఏమిటి? వీళ్లలాగా stringent గా ఒక టెండర్‌లో పార్టిసిపేట్ చేయడానికి ఇద్దరు, ముగ్గురు తప్ప ఎవరూ ఉండకూడదు. జ్యుడీషియల్ ప్రివ్యూ ఎవరైనా ఏ కంపెనీ అయినా they can give the recommendations. మీరు రిలాక్సేషన్ చేయండి. మేము పాల్గొంటాం. మేము టెండర్ పార్టిసిపేషన్‌కి తక్కువ కోట్ చేస్తామంటే బంగారంగా పిలుస్తాం. ప్రభుత్వానికి కావాల్సింది డబ్బును ఆదా చేయడం. ప్రతీ రూపాయిని ఆదా చేస్తున్నాం. మేము ఈరోజు 1400కోట్ల రూపాయలను మిగిలించాం. రివర్స్ టెండరింగ్‌కి పోకుండా ఉండుంటే ఆ 1400కోట్ల రూపాయలు ఏ బాబు జేబులోకి పోయి ఉండేది. *** అని అడుగుతున్నాను. ఇదంతా ప్రజల కష్టం. అది ప్రజలు కట్టే పన్ను, ప్రజల రక్తమని తెలియజేస్తున్నాను. కనీసం రూ.1150కోట్లు అగ్రీగోల్డ్‌కి ఇచ్చి ఉంటే 20లక్షల కుటుంబాలు బాగుపడి ఉండేవి. ఈరోజు 1400కోట్ల రూపాయలు మేము మిగిల్చాం. అదే ఐదు సంవత్సరాల్లో ఏ వర్కు అయినా...

(నేను అడిగిన దానికి సమాధానం చెప్పమనండని డా. నిమ్మల రామానాయుడు అన్నారు)

ఉదాహరణకు హౌసింగ్ తీసుకుంటే మెగా పవర్‌లో అప్పుడెంత, ఇప్పుడెంత వేశారని వారు అడిగారు. అయ్యా, అప్పుడు మీకు పర్సెంటేంజ్‌లు ఇవ్వాలనే భయం ఉండేది. ఇప్పుడు ఆ పర్సెంటేజ్‌లు ఇవ్వాల్సిన భయం లేదు కాబట్టి తక్కువకి ఇస్తున్నారని చెప్పాం. రెండవది, పోలవరం length. ఈయనొక యానే చేసినట్టు, ఈయనే మొత్తం ఇంజనీరింగ్ వర్కు చేసినట్టు that is the design of the project. గత రెండు సంవత్సరాలు తూతూ మంత్రంగా చేశారు. మాట వస్తే పోలవరం గురించి చెప్తారు. రాస్కో, గీస్కో, చూస్కో అన్నవాళ్లందరూ పాపం ఇంట్లో కూర్చొని రాస్కుంటున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు డా. నిమ్మల రామానాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు)

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) : అధ్యక్షా, నేను అడిగిన దానికి సమాధానం చెప్పమనండి. నేను మాట్లాడింది రెండు నిమిషాలు. ఈలోపున బుగ్గన గారు రెండు సార్లు మాట్లాడారు. నాని గారు మాట్లాడారు. ఒక షార్టు నోటీసులో అంశాన్ని చర్చకుపెట్టి ప్రతి పక్ష సభ్యులు మాట్లాడుతుంటే వినడానికి కూడా ఓపిక లేకపోతే ఎలా సర్. మా సైడ్ నుంచి మాట్లాడే వ్యక్తిని నేను ఒక్కరినే. మీరు ఐదారుగురు మాట్లాడారు. మేము చిన్న మాట కూడా మాట్లాడలేదు. మేము ఏదైనా తప్పుగానీ, పొరపాటు గానీ మాట్లాడితే చెప్పమనండి.

రివర్స్ టెండరింగ్‌కి సంబంధించి ఆ మెగా సంస్థ ఎల్-2కి రూ.645కోట్లకి తక్కువకి కోట్ చేసింది. దీనికి ఆ మెగా సంస్థతో ఏ చీకటి ఒప్పందమో, ఏం తాకట్టు పెట్టారని ఈ ప్రభుత్వాన్ని

*** Expunged as ordered by the Chair

అడుగుతున్నాను. అదే మెగా సంస్థ నిన్న కాక మొన్న ఇసుక రేట్లు పెరిగాయి కాబట్టి ఐదువందల కోట్ల రూపాయలు మాకు అదనంగా చెల్లించమని లేఖ రాసిన మాట వాస్తవమా, కాదా? ఎందుకంటే మంత్రి గారు 780కోట్ల రూపాయలు ఆదా చేశామని ఇప్పుడే చెప్పారు. మళ్లీ అదే సంస్థ మాకు అదనంగా 500కోట్ల రూపాయలు అదనంగా ఇవ్వమని అడిగిందంటే మరి దీని వెనకున్న మతలబు ఏమిటి? ఇది నాకు వచ్చిన సందేహం కాదు. దీనిపైన ప్రజలకు సమాధానం చెప్పమని అడుగుతున్నాను.

రెండవది, చాలా పారదర్శకంగా రివర్స్ టెండరింగ్ చేస్తామని చెబుతున్నారు. ఆరోజు పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి ప్రీ బిడ్ మీటింగు పెట్టినప్పుడు ఎనిమిది కంపెనీలు అటెండ్ అయితే ఒక్క మెగా సంస్థ మాత్రమే పార్టిసిపేట్ చేసింది. రిజర్వు టెండరింగ్ అనే అభిప్రాయం ఈరోజు ప్రజలందరికీ ఉన్న పరిస్థితి. రూ.780కోట్లు మేము ఆదా చేశామని చెబుతున్నారు. మీ రివర్స్ టెండ రింగ్ వల్ల ఈ పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి రూ.7500కోట్లు నష్టపోయామని మేము చెబుతున్నాం. మీరు దయఉంచి మంత్రిగారు ఓపికగా వినండి. మీరు merits చెప్పారు. మేము డీమెరిట్స్ గురించి చెబుతున్నాం. డీమెరిట్స్‌ను మీరు విని కరెక్టు చేయండి, తప్పేముంది. నేను రూ.7500కోట్ల రూపాయ లు నష్టపోయామని చెబుతున్నాం. ఎందుకంటే పోలవరంలో హైడల్ ప్రాజెక్టు ఉన్నది, యాక్చువల్‌గా నవ యుగ టెండర్ 2022కల్లా పూర్తి చేయాలి. ఇది కండిషన్. కానీ ఈరోజు మీరు దానిని క్యాన్సిల్ చేసి కొత్తగా మెగాకి ఇచ్చారు. వారికి 2024వరకు సమయం ఇవ్వడం జరిగింది. అంటే సుమారుగా రివర్స్ టెండరింగ్ వల్ల హైడల్ పవర్ మనకు 28నెలలు ఆలస్యంగా వస్తున్న పరిస్థితి ఉంది. 28నెలలు అంటే ఇవాళ హైడల్ పవర్ కనుక 2022లోనే పూర్తి అయిఉంటే ఈ 28నెలలకు 15484మిలియన్ యూనిట్లు మనకు ఉత్పత్తి అయ్యి ఉండేది. ఈరోజు హైడల్ పవర్ మనకు ఒక రూపాయికి వచ్చేది. ఇవాళ 28నెలలకు 15484మిలియన్ యూనిట్లు మనం కోల్పోతున్నాం. కాబట్టి బయట మార్కెట్‌లో మనం ఐదు రూపాయలకు కొనుగోలు చేస్తే ఒక్కొక్క యూనిట్‌కి రూ.4లు. 15484 యూనిట్లు X 4రూపాయలు రూ.6193కోట్లు 28నెలలు ఆలస్యం అవడం వలన మనం నష్టపోతున్నాం.

రెండవది, క్యాన్సిల్ చేసుకోమన్నారు. ప్రభుత్వానికి కనీసం వెయ్యికోట్ల రూపాయల వరకు నష్టపోయే పరిస్థితి ఉంది. పట్టిసీమ ఎత్తిపోతలకు సంబంధించి సంవత్సరానికి 300కోట్ల రూపాయల కరెంటు ఛార్జీలు అవుతున్నాయి. అదే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇక్కడ పోలవరం లిఫ్ట్ అవసరం లేదు. అప్పుడు 300కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలు కలిసి వచ్చేవి. ఒక సంవత్సరం ఆలస్యమైన కూడా పట్టిసీమలో 300కోట్ల రూపాయలు అదనంగా అవుతున్నాయి. సుమారుగా 7493కోట్ల రూపాయలు ఇవాళ నష్టపోతున్న పరిస్థితి ఉంది. నేను లెక్కలతో సహా వాస్తవాలు చెబుతున్నాను. ఇందులో ఎక్కడా తప్పులేవి లేవు. ఈ లెక్కలు కావాలంటే నేను ముఖాముఖి చర్చకు సిద్ధమే... (మైకు కట్‌చేయబడింది)

శ్రీపోలుబోయిన అనీల్‌కుమార్ (SRI POLUBOINA ANILKUMAR): అధ్యక్షా, రామానాయుడుగారు మొదటగా నాలెడ్జ్ నాలెడ్జ్ అని ముందు ఆయన చెబుతుంటారు.. వెనుక ఈయన కూర్చొని నేర్చుకోమని చెబుతారు. రూ.675కోట్లు ప్రభుత్వానికి ఆదా అయితే దాంట్లో లాలూచి అంటారా..

సా. 4.10

రూ.675కోట్లు తగ్గించుకుని ప్రభుత్వానికి ఇవ్వమంటే ఏ బుద్ధి ఉన్నవాడు అయినా వస్తాడా? అది రూపాయో, రెండు రూపాయలో కాదు. రూ.675కోట్లు. గతప్రభుత్వంలో అయితే రూ.675 కోట్లు మీకు ముట్ట చెప్పాల్సి ఉండేది. ఈరోజు రూ.675కోట్లు ఎవరికీ కట్టాల్సిన అవసరం లేదు కాబట్టి స్వేచ్ఛగా ఈ ప్రభుత్వంలో పనిచేసుకోవచ్చు కాబట్టే తక్కువవేసుకున్నాడనేది ఒక క్లారిఫికేషన్. రెండవ క్లారిఫికేషన్ ఏమిటంటే టెండర్ ఒకరే వేశారు అని అంటున్నారు కానీ ఎనిమిది మంది వచ్చారు. ఒకరికి ఫీజిబుల్ కావచ్చు, ఇంకొకరికి కాకపోవచ్చు. నవయుగని మేము రావద్దని చెప్పలేదే. నవయుగకి ఇవ్వవద్దని మేము చెప్పలేదే. నవయుగని కూడా పాల్గొనమన్నాం. నవయుగ ఎందుకు పాల్గొనలేదో, ఎవరితో లోపాయకారి ఒప్పందాలు ఉన్నాయో వాళ్లు, వాళ్లు తేల్చుకోవలసిన అవసరం ఉంది. **When it is going for less, single tenders are also acceptable.** పాపం మా రామనాయుడిగారికి ఆ రూల్ తెలియదు. తెలుసుకోమనండి సార్. మూడవది రూ.700కోట్ల వల్ల ఇంత లాస్ అయిపోయింది. పవర్‌ప్లాంట్లో ఇన్ని యూనిట్లు పోయిందన్నారు. అసలు ప్రాజెక్టే కట్టలేదు. వాటరే రాలేదు. ఇంక పవర్ ఎక్కడ నుంచి వస్తుంది? రెండవది ఒక సంవత్సరం పోయింది. పట్టిసీమ కరెంట్ పోయింది. మాకు ఇది పోయింది. అదిపోయింది ఏదోకటి వేసేస్తే జనాలు నమ్ముతారనుకుంటున్నారు. జూలై నుంచి నవంబర్‌దాకా వర్షాకాలం ఉంటుంది. వరదలు వస్తాయి. దానివల్ల పనులు జరగవు. కాబట్టి నవంబరు 1వ తారీఖున పనిమొదలు పెడతాం అన్నాం. అదేవిధంగా నవంబర్ 1వ తారీఖు నుంచి పనులు మొదలు పెట్టాం. 2021 డిసెంబరు నాటికి కంప్లీట్ చేస్తామని చెప్పాం. మేమేమి రాసుకో జగన్మోహన్‌రెడ్డి సాక్షిలో మేం గ్రావిటీతో నీళ్లు ఇస్తాం అని సత్యదూరమైన మాటలు చెప్పలేదు. ఏదైతే సాధ్యమవుతుందో, అధికారులు ఏదైతే చెప్పారో దాని ప్రకారం యథాతథంగా చెప్పాం. దాని ప్రకారం ప్రాజెక్టుని పూర్తిచేస్తాం. ఇంకొకటి ఇసుక రూ.500కోట్లు అన్నారు. పాత టెండర్‌ని చూసి ఉండాల్సింది లేదా టెండర్‌లో ఏముందో తెలుసుకుని ఉండాలి. ఏమీ తెలుసుకోరు. పాపం పార్టీ ఆఫీసులో నుంచి ఒక స్లిప్ వస్తుంది. ఆ స్లిప్‌లో నుంచి బట్టీ కొట్టి చదివెయ్యడం.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ఎందుకంత టెన్షన్ నీకు? పాత టెండర్లో ఇసుక ఉచితం. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత ఇసుక అనేది ఎక్కడ కూడా ఉచితంగా ఇవ్వట్లేదు. ఇసుకకు మనం ఛార్జ్ చేస్తున్నాం. కాబట్టి ఏదైతే ఈ ప్రాజెక్టుకి సంబంధించి వాళ్లు వాడే ఇసుక ఎంత ఉందో ప్రభుత్వానికి ఎంతైతే చెల్లిస్తున్నారో, గతంలో ఇసుక

ఉచితంగా ఉంది కాబట్టి ఆ మొత్తాన్ని మేము తిరిగి చెల్లిస్తున్నాం తప్ప ఎక్కడా కూడా రూ.500కోట్లు టెండర్స్‌కి కట్టబెట్టలేదు. గతంలో కూడా పోలవరం టెండర్‌లో వాళ్లు ఇచ్చిన నామినేషన్‌లోనే ఇసుక అనేది ఉచితం. అయితే మన ప్రభుత్వం వచ్చిన తరవాత ఛార్జ్ చేస్తున్నాం కాబట్టి వాళ్లు ఇసుకని కొనుక్కుంటున్నారు. ఏదైతే ఇసుకను కొనుక్కుంటున్నారో దానిని we are reimbursing. దాంట్లో ఎక్కడా కూడా ప్రభుత్వానికి నష్టం లేదు. వాళ్లున్నప్పుడు ఇసుక ఉచితం. అది తెలియక పాపం మా రామనాయుడు అన్న లేచి లేచి అరుస్తున్నారు.

(గౌరవంగా మాట్లాడండి అని ప్రతిపక్షసభ్యులు డా. నిమ్మల రామానాయుడు అన్నారు)

నేనేమీ తప్పు అనడం లేదు. నేర్చుకోమని చెప్పా. మేము చిన్న వాళ్లమే. పోయిన సభలో కూడా పోలవరానికి సంబంధించి నిజనిజాలు చెప్పాల్సింది పోయి పచ్చి సత్యదూరమైన మాటలు చెప్పారు.

(ఇష్టానుసారం మాట్లాడకండి సార్ అని ప్రతిపక్షసభ్యులు డా.నిమ్మల రామానాయుడు అన్నారు)

నిజం చెబితే వినలేరు. తట్టుకునే ఓపికా లేదు. ఇది సత్యదూరమైన మాటలు ఒకసారి వెళ్లి క్లారిఫై చేసుకోండి అంటే వినరు. ప్రభుత్వం మీద బురద వేసేస్తే కడుక్కుంటారంటే.. కడుక్కునే వాళ్లు ఎవరూ ఇక్కడ లేరు. మేము నేర్చుకుని వస్తాం. మా ముఖ్యమంత్రిగారు క్లియర్‌గా రివర్స్‌టెండరింగ్‌లో మేము క్లియర్ అండ్ ట్రాన్స్‌పరెంట్‌గా ఎవరైనా రండి పనిచేసుకోండి తక్కువ వేసుకోండి, ఎక్కడ కమీషన్లు లేవు. పెదబాబులేడు, చినబాబులేడు, బయట బాబులేడు, ఏ బాబులేడు ఇక్కడ.

(ఒక్కడేబాబు ఉన్నాడు అని ప్రతిపక్షసభ్యులు డా నిమ్మల రామానాయుడు అన్నారు)

ఎక్కడా కూడా నో కమీషన్స్ అని ఉంది. కాబట్టి బ్రహ్మాండంగా అందరూ వస్తున్నారు. పాడేసుకుంటున్నారు. దక్కించుకుంటున్నారు. రివర్స్ టెండరింగ్‌లో దాదాపు రూ.2000కోట్లకు సంబంధించి వర్క్‌లు రాబోతున్నాయి. దాంట్లో కూడా భగవంతుడి దయవల్ల తగ్గబోతోంది. వాళ్లు చూడబోతున్నారు. ఇదేవిధంగా వాళ్లు చేసి ఉంటే కొన్ని వేల కోట్ల రూపాయలు అప్పుభారం ఉండేది కాదు అని తెలియజేసుకుంటున్నాం. మా ముఖ్యమంత్రిగారు ఏదైతే కరప్షన్ లేకుండా రివర్స్‌బిడ్డింగ్ దగ్గర నుంచి ప్రతీ ఒక్కటి కూడా ట్రాన్స్‌పరెంట్‌గా చేస్తున్నామని మరొకసారి గర్వంగా చెబుతున్నాం. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి దగ్గర పనిచెయ్యడానికి మేమందరం కూడా నిజంగా ఏ జన్మలో పుణ్యం చేసుకుంటేనో ఇట్లాంటి ముఖ్యమంత్రి దగ్గర మేము మంత్రులుగా, శాసనసభ్యులుగా ఈ సభలో ఉన్నామని తెలియజేస్తున్నాం. ఏడు, ఎనిమిది సంవత్సరాల క్రితం ఇలాంటి మంచి సభ ఉండవచ్చు. ఈరోజు కరప్షన్ లేకుండా ప్రభుత్వం సగర్వంగా రేషన్‌కార్డు దగ్గర నుంచి, పెన్షన్ దగ్గర నుంచి, ఇళ్ల దగ్గర నుంచి లోన్ దగ్గర నుంచి లంచం, లంచం, లంచం అని గత ఐదు సంవత్సరాలుగా పట్టిపీడించిన జన్మభూమి కమిటీలకు స్వస్తి పలికి ఈరాష్ట్ర ప్రజలు జగన్మోహన్‌రెడ్డిగారికి 151సీట్లు ఇస్తే ఈ రాష్ట్రంలో ప్రతీఒక్కరికి కూడా పరిపాలన దగ్గర నుంచి ప్రతీ ఒక్కటి నేరుగా ఉండాలని అందించిన ఈ

ప్రభుత్వానికి ప్రజల దగ్గర నుంచి భగవంతుడు కూడా సహకరిస్తారని చెప్పడానికి ఇప్పుడు కురుస్తున్న వర్షాలు, జలకళ ఇంతకంటే సాటి లేదని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: The House is adjourned to meet again on Monday morning at 9.00AM.

(The House then adjourned at 4.16 PM to meet again at 9.00 AM on Monday, the 16th December, 2019)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”